సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 290

'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

శనివారం 10-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఖజానా జ్యూవలరీ

సంక్రాంతి
సంబరాలు
జనవరి 15 వరకు
స్పాట్ గిఫ్ట్స్
1500 పైబడి వస్త్రాల
కొనుగోలు పై
ఉచిత బహుమతులు
సంక్రాంతి షాపింగ్ చేయండి...
వెండి
ఉచితంగా
పొందండి
FREE
SILVER
safari
సంక్రాంతి
కాంబో
ఆఫర్స్
HDFC BANK
5% DISCOUNT*
Get upto 5% Instant Discount*
using EMI on HDFC Bank Credit Cards
and HDFC Bank Debit Cards
Min Txn Rs.5,000 - Max Cap Rs.4,000
A Unit of
marri
Retail Private Limited
ది చెన్నయ్
షాపింగ్ మాల్
1800 309 9989 | 9000 999 444
గుంటూరు - పిడుగురాళ్ల

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+6 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 290

శనివారం 10-1-2026

'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'

డిక్లెర్క్ ధమాకా

ముంబైపై బెంగళూరును గెలిపించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ - 13లో

క్రాష్ మార్కెట్

84 వేల స్థాయి దిగువకు సెన్సెక్స్.. నిఫ్టీకి 194 పాయింట్ల నష్టం - 13లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి టెన్త్‌క్లాస్ స్పెషల్



మ్యాథమేటిక్స్ ముఖ్యమైన ప్రశ్నలు-సమాధానాలు, క్విజ్

- వివరాలు 11,12లో▶

ఏపీ టెట్ ఫలితాల విడుదల

2.48 లక్షల మంది హాజరవ్వగా.. 97,560 మందికి అర్హత

10 లో

• 'సుప్రీం' ఆదేశాలు బేఖాతరు

బాబు కోసం బరితెగింపు

'స్కిల్' కుంభకోణం కేసు అడ్డగోలుగా మూసివేతకు పన్నాగం

'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' ముసుగులో సీఐడీ కుతంత్రం

పూర్తి ఆధారాలతో సహా చంద్రబాబు అవినీతిని అప్పట్లో నిగ్గు తేల్చిన సిట్

బాబు అవినీతికి ఆధారాలు ఉన్నాయన్న ఏసీబీ కోర్టు

- అందుకే చంద్రబాబుకు రిమాండ్ విధింపు
- బాబు పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు, సుప్రీంకోర్టు
- కేసు దర్యాప్తు కొనసాగాల్సిందేనన్న హైకోర్టు
- కేసును కొట్టివేయలేమని స్పష్టంగా చెప్పిన సుప్రీంకోర్టు
- కుంభకోణానికి పాల్పడ్డారన్న ఈడీ.. కాగ్‌ది సైతం అదే మాట
- అయినా కేసు క్లోజ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర
- ఆధారాల్లేవంటూ 'పచ్చ' పాట పాడుతున్న బాబు గూటి సీఐడీ
- 'పెద్ద'ల ఆదేశంతో ప్రభుత్వ అనుమతి లేకుండానే కేసు క్లోజర్ పిటిషన్

2 లో

- కేసు మూసివేత ప్రతిపాదనను సవాల్ చేసిన అప్పటి చైర్మన్ అజయ్‌రెడ్డి
- అసలు ఫిర్యాదుదారుగా ఏసీబీ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు
- విచారణపై జాతీయ స్థాయిలో ఆసక్తి

విజయవాడలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని, చిత్రంలో మేధావులు, వివిధ పార్టీల నాయకులు

ప్రజల ఆస్తులు దోచిపెట్టడానికే పీపీపీ

8లో

ప్రపంచంలో ఎక్కడాచూడని అతిపెద్ద స్కామ్ ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణ

చంద్రబాబు సర్కార్‌పై మేధావులు, వివిధ పార్టీల నాయకుల ఆగ్రహం

బిగిసిన సంకెళ్లకు బెదరని పిడికిళ్లు

- చంద్రబాబు సర్కారుపై గళమెత్తిన విద్యార్థి దళం
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అక్రమ కేసులా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి హామీలు తక్షణం అమలు చేయాలి
- లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం: విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ హెచ్చరిక

8 లో

తృణమూల్‌ను ఓడించే కుట్ర మొదలైంది

బొగ్గు కుంభకోణంలో అమిత్ షా

పెన్‌డ్రైవ్‌లలో సాక్ష్యాధారాలున్నాయి

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

IV లో

కేంద్ర హోం శాఖ కార్యాలయం వద్ద.. తృణమూల్ ఎంపీల ఆందోళన

విశాఖలో మరో ప్రభుత్వ భూమి ప్రైవేటుపరం

- ఎండాడలో ఏపీటీపీసీ స్థలం 'బీవోటీ'లో ప్రైవేటు సంస్థకు..
- 0.52 ఎకరాల్లో వాణిజ్య సముదాయాల నిర్మాణం
- 33 ఏళ్లకు లీజు విధానంలో అప్పగించేందుకు నిర్ణయం
- బిడ్లను ఆహ్వానించిన ఏపీటీపీసీ

5 లో

దరఖాస్తుతో.. 'దేవుడి భూములు'!

పట్టణాల్లో విలువైన వ్యవసాయేతర దేవుడు భూముల పందేరానికి పచ్చ జెండా

8 లో

● 'సుప్రీం' ఆదేశాలు బేఖాతరు

బాబు కోసం బరితెగింపు

> ఈ కేసులో చంద్రబాబు కేవలం సాంకేతిక అంశాలను లేవనెత్తారే తప్ప తాను అవినీతికి పాల్పడలేదని చెప్పలేదు. చంద్రబాబుకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఎలాంటి తప్పు లేదు. సెక్షన్ 17(ఎ)ను ఉటంకిస్తూ ఈ కేసు తనకు వర్తించదన్న చంద్రబాబు వాదన సరికాదు. నిజాయితీపరులైన అధికారులను రక్షించడానికి సెక్షన్ 17(ఎ) ఉద్దేశించిందే తప్ప.. అవినీతి పరులైన పబ్లిక్ సర్వెంట్లను రక్షించడానికి కాదు. ఈ దృష్ట్యా ఈ కేసును కొట్టివేయలేము.
>
> – జస్టిస్ బేలా త్రివేది, సుప్రీంకోర్టు న్యాయమూర్తి

సాక్షి, అమరావతి: చంద్రబాబే నిందితుడిగా, చంద్రబాబే పోలీసుగా సాగుతున్న పచ్చ నాటకం యావత్ దేశాన్ని విభ్రాంతికి గురి చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘిస్తూ, న్యాయ ప్రక్రియను పక్కదారి పట్టిస్తూ సాగుతున్న కుట్ర దేశంలో కొత్త దుస్సంప్రదాయానికి తెరతీస్తోంది. చంద్రబాబు బరితెగించి సాగించిన అవినీతి బాగోతాన్ని అడ్డగోలుగా మూసి వేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వ బరితెగింపు విస్మయ పరుస్తోంది. చంద్రబాబు కుట్రదారు, లబ్ధిదారుగా సాగిన రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్డీసీ) కుంభకోణం కేసు అడ్డగోలుగా మూసివేత కోసం సీఐడీ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోంది. న్యాయస్థానాల ఆదేశాలను బేఖాతరు చేస్తూ మరీ అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంపై న్యాయ నిపుణులే విస్తుపోతున్నారు. ఈ నేపథ్యంలో స్కిల్ స్కామ్ కేసు అడ్డగోలు మూసివేత ప్రతిపాదనను సవాల్ చేస్తూ ఏపీఎస్ఎస్డీసీ అప్పటి చైర్మన్ అజయ్‌రెడ్డి ఏసీబీ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేయడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ పిటిషన్‌పై విచారణ, తదుపరి పరిణామాలపై జాతీయ స్థాయిలో ఆసక్తి నెలకొంది. ఈ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన పలు పిటిషన్లను ఏసీబీ న్యాయస్థానం, హైకోర్టు, సుప్రీంకోర్టు ఇప్పటికే కొట్టివేశాయన్నది గమనార్హం. ఈ అవినీతి కేసు దర్యాప్తు, విచారణ కొనసాగాల్సిందేనని స్పష్టం చేశాయి. ఆ మేరకు ఆ మూడు న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన అంశాలు ఇలా ఉన్నాయి.

స్పష్టంగా ఆధారాలు.. కొట్టేయడం కుదరదు

స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అవినీతిని సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఆధారాలతో సహా నిగ్గు తేల్చింది. అందుకే ఆయన్ను అరెస్టు చేసిన తర్వాత సమర్పించిన రిమాండ్ నివేదికతో విజయవాడ ఏసీబీ న్యాయస్థానం సంతృప్తి చెందింది. రిమాండ్ నివేదికను తిరస్కరించాలన్న చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనను తోసిపుచ్చింది. సిట్ నివేదికతో ఏకీభవిస్తూ చంద్రబాబుకు రిమాండ్ విధించింది. దాంతోనే ఆయన రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో 52 రోజులు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తర్వాత అనారోగ్య సమస్యల కారణంగానే ఆయనకు బెయిల్ మంజూరైంది. కాగా, ఏసీబీ న్యాయస్థానం ఉత్తర్వులను సవాల్ చేస్తూ చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించినా ఆయనకు చుక్కెదురైంది. తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న ఆయన వాదనను హైకోర్టు తిరస్కరించింది. అధికారిక విధుల్లో భాగంగానే స్కిల్ కార్పొరేషన్ నిధుల చెల్లింపునకు అనుమతిచ్చానన్న చంద్రబాబు వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రజాధనాన్ని స్వీయ అవసరాలకు వాడుకోవడం అధికారిక విధుల కిందకు రాదని స్పష్టం చేసింది. దర్యాప్తులో భాగంగా సిట్ 140 మంది సాక్షులను విచారించి, నాలుగు వేల డాక్యుమెంట్లను కూడా సేకరించిందని తన తీర్పులో పేర్కొంది. ఈ కేసు దర్యాప్తులో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది.

'స్కిల్' కుంభకోణం కేసు అడ్డగోలుగా మూసివేతకు పన్నాగం

'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' ముసుగులో సీఐడీ కుతంత్రం

ఆధారాలున్నాయన్న ఏసీబీ కోర్టు

సీఐడీ సమర్పించిన ఆధారాలను పరిశీలించిన ఏసీబీ కోర్టు వాటిపై సంతృప్తి వ్యక్తం చేసింది. చంద్రబాబు ఇతర నిందితులు కలిసి కోట్ల రూపాయల మేర ఖజానాకు నష్టం కలిగించారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని తేల్చి చెప్పింది. ముఖ్యమంత్రిగా తన హోదాను ఉపయోగించి కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను అవినీతి, అక్రమ మార్గాల్లో దుర్వినియోగం చేశారని ఏసీబీ కోర్టు తన రిమాండ్ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. చంద్రబాబుకు, ఇతర నిందితులతో పాటు పలు షెల్ కంపెనీల ప్రతినిధులతో సంబంధాలున్నట్లు కూడా తేల్చింది. సీఐడీ సమర్పించిన ప్రాథమిక ఆధారాలను పరిగణనలోకి తీసుకుంటూ చంద్రబాబు నాయుడిని జుడీషియల్ కస్టడీకి పంపుతూ ఏసీబీ కోర్టు 2023 సెప్టెంబర్ 9న ఉత్తర్వులు జారీ చేసింది.

> and the grounds for extending the judicial or police custody or otherwise. Therefore, the contention of the learned Senior Counsel that the material on record is apparently falsified cannot be considered at this stage.
>
> 13. As far as the offences alleged against accused no.37 are under various substantial offences under IPC r/w Sec.109 and 120-B IPC along with offences under P.C.Act. The above material in the remand report, statement of witnesses, material collected in the CD File and accused alteration memo on record, prima facie shows that Accused no.37 in pursuance of criminal conspiracy, while holding his office as public servant colluded with other accused committed misappropriation of government funds to the tune of Rs.279 crores by corrupt and illegal methods huge loss to the Government Exchequer. There is prima facie material to suffice the nexus of accused no.37 with accused nos.1, 2,6,8, 38 and other representatives of shell companies. Similarly there is prima facie sufficient material eliciting the role of accused no.37 in approval of Skill Development Project and its activities to attract the offences under Secs.409 IPC, and Secs.13 (2) r/w 13 (1) (c) and (d) of P.C.Act. With regard to other offences, at this stage, the court can only proceed with

చంద్రబాబు నాయుడు స్కిల్ కుంభకోణానికి పాల్పడినట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపిన ఏసీబీ కోర్టు

ప్రభుత్వ అనుమతి లేకుండానే దొంగాట

చంద్రబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న స్కిల్ స్కామ్‌ను అర్థంతరంగా మూసివేతకు కూటమి ప్రభుత్వం బరితెగించి వ్యవహరిస్తోంది. ప్రభుత్వ నిబంధనలు, న్యాయ ప్రక్రియ ప్రమాణాలకు విరుద్ధంగా కుట్రకు తెగబడుతోంది. వాస్తవానికి స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుపై కేసు నమోదు, విచారణకు గతంలో ప్రభుత్వం అధికారికంగా సీఐడీకి అనుమతినిచ్చింది. అనంతరమే సీఐడీకి చెందిన సిట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. కాగా ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఆ అధికారిక విధివిధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. స్కిల్ స్కామ్ కేసు మూసివేతకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎటువంటి అధికారిక అనుమతి ఇవ్వలేదు. కానీ సీఐడీ మాత్రం కేసు దర్యాప్తు చేయాల్సిన అవసరం లేదని.. 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ ' ముసుగులో కేసును మూసి వేయడానికి న్యాయస్థానంలో మెమో దాఖలు చేయడం గమనార్హం. ఎందుకంటే అధికారికంగా అనుమతి జారీ చేస్తే తదుపరి పరిణామాలకు సంబంధిత అధికారి బాధ్యుడు అవుతారు. ఆ అధికారిక ఆదేశాలను న్యాయస్థానంలో సవాల్ చేయొచ్చు. అందుకే ప్రభుత్వం అడ్డదారిలో కేసు మూసివేతకు కుట్ర పన్నింది. ప్రభుత్వ అధికారిక అనుమతి లేకుండానే కేసు మూసివేతకు సీఐడీ అధికారులు బరితెగించారు. ఆ అధికారులు భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని న్యాయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

ఇద్దరు ఎండీల పరస్పర విరుద్ధ వాంగ్మూలాలు

ఈ కేసు మూసివేత వ్యవహారంలో ఏపీఎస్ఎస్డీసీ పూర్వ ఎండీ, ప్రస్తుత ఎండీ పరస్పర భిన్న వాంగ్మూలాలు ఇవ్వడం గమనార్హం. గతంలో ఎండీగా వ్యవహరించిన బంగార్రాజును ప్రభుత్వ పెద్దలు తమదైన శైలిలో బెదిరించి లొంగ దీసుకున్నారు. దాంతో ఈ కేసు మూసివేతకు తనకు అభ్యంతరం లేదని ఆయన న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చారు. కాగా ప్రస్తుత ఎండీ గణేశ్ మాత్రం అందుకు విరుద్ధంగా వాంగ్మూలం ఇచ్చారు. ప్రస్తుతం ఎండీగా ఉన్న ఆయన తనకు ఈ కేసుతో సంబంధం లేదని చెప్పారు. అంతే కాకుండా న్యాయపరంగా నిబంధనలను పాటించడంతోపాటు.. ఎలా వ్యవహరించాలనే దానిపై కూడా నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అంటే కేసు మూసివేయవచ్చని.. అందుకు తనకు అభ్యంతరం లేదని ఆయన చెప్పలేదు. నిబంధనలు పాటించాలని చెప్పారు. అంటే సీఐడీ నిబంధనలను పాటించడం లేదనే విషయాన్ని ఆయన పరోక్షంగా స్పష్టం చేశారు. కేసు మూసివేతకు అభ్యంతరం లేదని చెబితే తాను భవిష్యత్‌లో న్యాయ పరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గుర్తించారు. అందుకే ఈ కేసు మూసివేత ప్రతిపాదనను ఆయన సమర్థించ లేదు.

అడ్డగోలుగా మూసివేత ప్రతిపాదన సవాల్ చేసిన అప్పటి చైర్మన్ అజయ్ రెడ్డి

చంద్రబాబు అవినీతి కేసును అడ్డగోలుగా మూసి వేయాలన్న ఆత్రుతలో సీఐడీ నిబంధనలను ఉల్లంఘిస్తోంది. ఈ కుంభకోణంపై ఫిర్యాదుదారును పక్కన పెట్టేసి, తమ గుప్పిట్లో ఉండే అధికారుల ద్వారా కుట్ర కథ నడుపుతోంది. జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ప్రాజెక్టు ముసుగులో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని ఏపీఎస్ఎస్డీసీ అప్పటి చైర్మన్ కె.అజయ్‌రెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. దానిపై స్పందించి సీఐడీ కేసు నమోదు చేసి చంద్రబాబు పాత్రను నిగ్గు తేల్చింది. కాగా, ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ కేసు మూసివేత ప్రక్రియలో అజయ్ రెడ్డిని విస్మరించింది. అప్పటి ఎండీగా ఉన్న బంగార్రాజు ద్వారా పావులు కదుపుతోంది. కేసు మూసివేతపై అభ్యంతరం ఉందా లేదా తెలపాలని సీఐడీ బంగార్రాజుకు నోటీసులు జారీ చేయడమే ఇందుకు నిదర్శనం. ఎందుకంటే ఆయన్ను ప్రభుత్వ పెద్దలు బెదిరించి తమ దారికి తెచ్చుకున్నారు. అందుకే ఆయనకు నోటీసులు ఇవ్వడం.. ఆయన సమ్మతించడం జరిగిపోయింది. అంతా పక్కా పన్నాగంతో కేసు క్లోజర్ కథకు పన్నాగం పన్నారు. కాకపోతే కూటమి ప్రభుత్వ కుట్రను అప్పటి చైర్మన్ అజయ్‌రెడ్డి తిప్పికొట్టారు. ఈ కేసులో అసలు ఫిర్యాదుదారు తానే అని, ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు స్కిల్ కేసు కొట్టివేతను వ్యతిరేకిస్తూ ప్రొటెస్ట్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

కమీషన్లు దండుకున్నవారు అరెస్టు.. కొల్లగొట్టిన చంద్రబాబుపై కేసు క్లోజా!?

స్కిల్ స్కామ్ కేసులో టీడీపీ కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరి విస్మయ పరుస్తోంది. ఈ కుంభకోణంలో పాత్రధారులుగా ఉండీ.. కొల్లగొట్టిన నిధుల్లో కమీషన్లు దండుకున్న వారిని ఈడీ అరెస్టు చేసింది. షెల్ కంపెనీల ప్రతినిధులు సౌమ్యాద్రి శేఖర్ బోస్ అలియాస్ సుమన్ బోస్ (సీమెన్స్ కంపెనీ మాజీ ఎండీ), వికాస్ ఖన్విల్కర్ (డిజైన్ టెక్ కంపెనీ ఎండీ), ముకుల్ చంద్ర అగర్వాల్ (స్కిల్లర్ కంపెనీ ప్రతినిధి), సురేశ్ గోయల్ (చార్టెడ్ అకౌంటెంట్)లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపింది. ఈడీ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆ కుంభకోణం సూత్రధారి, ప్రధాన లబ్ధిదారు చంద్రబాబుపై కేసును ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎలా మూసి వేస్తుందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, లేని ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది ఆయనే. ఇక నిబంధనలకు విరుద్ధంగా నిధుల జారీకి ఆదేశాలు జారీ చేసిందీ చంద్రబాబే. కొల్లగొట్టిన నిధుల్లో సింహ భాగం ఏకంగా రూ.271 కోట్లు చంద్రబాబు ప్యాలస్‌కే చేరాయి. ఈ పరిస్థితిలో చంద్రబాబుపై కేసును తొలగించడం నిబంధనలకు విరుద్ధం.. చట్ట విరుద్ధమని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

రూ.3,300 కోట్లుగా నిగ్గుతేల్చిన సీఐడీ

2014–19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం జరిగింది. రూ.370 కోట్ల మేర అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించిన సీఐడీ, అందుకు అనుగుణంగా కేసు నమోదు చేసింది. చంద్రబాబు, అచ్చెన్నాయుడులతో పాటు పలువురిని నిందితులుగా చేర్చి తదుపరి దర్యాప్తు ప్రారంభించింది. అంతిమంగా ఈ కుంభకోణం విలువను రూ.3,300 కోట్లుగా తేల్చింది. అటు తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది. స్కిల్ కుంభకోణం నిధులను నిందితులందరూ కలిసి షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు మళ్లించినట్లు ఈడీ తేల్చింది. స్కిల్ కుంభకోణం కేసులో ప్రాథమిక ఆధారాలు సేకరించిన సీఐడీ, చంద్రబాబు నాయుడిని 2023 సెప్టెంబర్ 9న అరెస్ట్ చేసి 10న విజయవాడ ఏసీబీ కోర్టు ముందు హాజరుపరిచింది. ప్రాథమిక దర్యాప్తులో సేకరించిన పలు ఆధారాలను రిమాండ్ రిపోర్ట్ రూపంలో కోర్టుకు సమర్పించింది. సాక్షుల వాంగ్మూలాలను సైతం కోర్టుకిచ్చింది. చంద్రబాబును రిమాండ్‌కు పంపాలని కోరింది. 2015లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్–సీమెన్స్ మధ్య కుదిరిన ఒప్పందం మొదలు నిధుల మళ్లింపు వరకు సేకరించిన ప్రాథమిక ఆధారాలను కోర్టు ముందుంచింది.

చంద్రబాబుకు షాక్ ఇచ్చిన హైకోర్టు

తనకు రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ చంద్రబాబు నాయుడు హైకోర్టులో కేవలం మూడు రోజుల లోపే పిటిషన్ దాఖలు చేశారు. అలాగే స్కిల్ కుంభకోణంపై సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కూడా కోరారు. చంద్రబాబు పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేస్తూ 2023 సెప్టెంబర్ 22న తీర్పునిచ్చింది. దర్యాప్తులో భాగంగా సీఐడీ 140 మంది సాక్షులను విచారించిందని, అలాగే 4,000 డాక్యుమెంట్లను కూడా సేకరించిందని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. దర్యాప్తు విషయంలో ఏ రకంగానూ జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. సీమెన్స్‌కు నిధుల చెల్లింపుల నిర్ణయాన్ని అధికారిక విధుల్లో భాగంగానే తీసుకున్నానన్న చంద్రబాబు వాదనను సైతం హైకోర్టు తోసిపుచ్చింది. పబ్లిక్ సర్వెంట్ ప్రజాధనాన్ని తన స్వీయ అవసరాలకు వాడుకోవడం అధికారిక విధుల కిందకు రాదని తేల్చి చెప్పింది.

కేసు కొట్టివేతకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఈ తీర్పును సవాలు చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కోర్టు రిమాండ్ ఉత్తర్వులను ఆయన సవాలు చేశారు. అలాగే తనపై కేసును సైతం కొట్టేయాలని కోరారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా త్రివేదీ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసు విచారణ సందర్భంగా చంద్రబాబు నాయుడు కేసు పూర్వాపరాల్లోకి వెళ్లకుండా, కేవలం సాంకేతిక అంశాలను లేవనెత్తారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని చెప్పలేదు. అవినీతి నిరోధక చట్టం కింద తనపై కేసు నమోదు చేసే ముందు ఆ చట్టంలోని సెక్షన్ 17(ఏ) కింద ముందస్తు అనుమతి తీసుకోలేదన్న వాదనను తెరపైకి తీసుకొచ్చారు. చంద్రబాబు వాదనలు విన్న ఇద్దరు న్యాయమూర్తులు కూడా భిన్న తీర్పులు వెలువరించారు. అయితే ఇరువురు న్యాయమూర్తులు కూడా చంద్రబాబు కుమ్మక్కుకు ప్రాథమిక ఆధారాలున్నాయంటూ ఆయనకు రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సమర్థించింది. ఏసీబీ కోర్టు ఉత్తర్వులను సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఎలాంటి తప్పులేదని తేల్చి చెప్పింది. అంతేకాక చంద్రబాబుపై కేసును కొట్టేసేందుకు సైతం ఇరువురు న్యాయమూర్తులు నిరాకరించారు. సెక్షన్ 17(ఏ) కింద ముందస్తు అనుమతి తీసుకోవాలని జస్టిస్ బోస్ చెప్పగా, అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది చెప్పారు. సెక్షన్ 17(ఏ)ను నిజాయితీపరులైన అధికారులను రక్షించేందుకే తీసుకొచ్చారే తప్ప, అవినీతిపరులైన పబ్లిక్ సర్వెంట్లను రక్షించడానికి కాదని జస్టిస్ బేలా త్రివేది స్పష్టం చేశారు.

అవినీతికి పాల్పడలేదని చంద్రబాబే చెప్పలేదు..

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తనపై స్కిల్ స్కామ్ కేసును కొట్టివేయాలన్న ఆయన పిటిషన్‌ను జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేదిల ధర్మాసనం విచారించింది. చంద్రబాబు 'కేవలం సాంకేతిక అంశాలను లేవనెత్తాడే తప్ప తాను అవినీతికి పాల్పడలేదని చెప్పలేదు' అని న్యాయస్థానం వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ కుంభకోణంలో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఆయనకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు ఉత్తర్వులను సమర్థించింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఎలాంటి తప్పు లేదని తేల్చి చెప్పింది. బాబుపై కేసును కొట్టివేసేందుకు నిరాకరించింది. సెక్షన్ 17(ఎ)ను ఉటంకిస్తూ ఈ కేసు తనకు వర్తించదన్న చంద్రబాబు వాదనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'నిజాయితీపరులైన అధికారులను రక్షించడానికి సెక్షన్ 17(ఎ) ఉద్దేశించిందే తప్ప.. అవినీతి పరులైన పబ్లిక్ సర్వెంట్లను రక్షించడానికి కాదు' అని జస్టిస్ త్రివేది స్పష్టం చేశారు.

> the protection against malicious prosecution which is extended in public interest, cannot become a shield to protect corrupt officials.
>
> 24. The judgment in case of ***Yashwant Sinha and Others vs. Central Bureau of Investigation*** (supra), relied upon by Mr. Salve also would not be of any help to the appellant. Mr. Salve has relied upon the observations made by Hon'ble Justice Joseph in his concurring judgment, which according to Mr. Rohtagi was a discordant note in variance with the main judgment of two judges. Be that as it may, what has been observed by Justice Joseph is that Section 17A constitutes a bar of any enquiry, inquiry or investigation without the previous approval of the concerned authority. The said observation nowhere states that Section 17A shall operate retrospectively or retroactively.

17ఏను విచక్షణ తో ఉపయోగించాలని, ఎలా పడితే అలా వాడకూడదని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న విషయం

> the FIR registered against such public servant.
>
> 29. In the instant case, the Appellant having been implicated for the other offences under IPC also, the Special Court was completely within its jurisdiction to pass the remand order in view of the powers conferred upon it under Section 4 and 5 of the PC Act. There was no jurisdictional error committed by the Special Court in passing the impugned order of remand. The impugned judgment and order passed by the High Court also does not suffer from any illegality or infirmity which would warrant interference of this Court.
>
> 30. In that view of the matter, the appeal being devoid of merits is dismissed.

చంద్రబాబుకు రిమాండ్ విధిస్తూ ఏసీబీ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులు, స్కిల్ స్కాం కేసు కేసు కొట్టి వేయాలన్న చంద్రబాబు పిటిషన్‌ను తిరస్కరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనవే అని సుప్రీంకోర్టు సమర్థించిన అంశం

సీఐడీ క్లోజర్ రిపోర్ట్‌పై నా వాదనలు వినండి

స్కిల్ స్కామ్ ఫిర్యాదుదారు, ఆ కార్పొరేషన్ నాటి చైర్మన్ అజయ్ రెడ్డి ఏసీబీ కోర్టులో ప్రొటెస్ట్ పిటిషన్

సాక్షి అమరావతి : స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో ఫిర్యాదుదారునైన తనకు తెలియకుండానే కేసును మూసి వేయడానికి వీల్లేదని ఆ కార్పొరేషన్ అప్పటి చైర్మన్ అజయ్ రెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ కుంభకోణం కేసుని మూసివేసేందుకు సీఐడీ, ప్రాసిక్యూషన్, నిందితుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుట్ర పన్నారని అయన తన పిటిషన్లో పేర్కొన్నారు. ఈ ముగ్గురూ కుమ్మక్కై కేసును మూసి వేసేందుకు రంగం సిద్ధం చేశారని తెలిపారు. ఈ కుమ్మక్కు కుట్రను అడ్డుకోవాల్సిన బాధ్యత న్యాయస్థానంపై ఉందన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2021 డిసెంబర్ 9న సీఐడీ కేసు నమోదు చేసిందని, ఇందులో చంద్రబాబు నాయుడు 37వ నిందితుడిగా ఉన్నారని చెప్పారు. ఈ కేసులో స్పష్టమైన ఆధారాలు ఉండటంతో సీఐడీ ఆయన్ను 2023 సెప్టెంబర్ 9న అరెస్ట్ చేసిందని, ఆ మరుసటి రోజు అంటే 2023 సెప్టెంబర్ 10న ఏసీబీ కోర్టు రిమాండ్‌కు పంపిందని తెలిపారు. దీన్ని వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చంద్రబాబుకు హైకోర్టు, సుప్రీంకోర్టులో చుక్కెదురైందన్నారు. అనారోగ్యం కారణంగా చంద్రబాబు బెయిల్ పొంది బయటకు వచ్చారని, ఆ తర్వాత ప్రభుత్వ మార్పుతో ప్రస్తుత దర్యాప్తు అధికారి నిందితులతో కుమ్మక్కై క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేశారని చెప్పారు. ఫిర్యాదుదారు అయిన తనకు విచారణ పురోగతి గానీ, క్లోజర్ రిపోర్ట్ దాఖలు గురించి గానీ తెలియజేయలేదన్నారు. ఇది మీనూ కుమారి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధం అని తెలిపారు. ఫిర్యాదుదారుడికి నోటీసు ఇచ్చి వాదనలు వినడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. 'కేసు మూసివేతకు ఐఓ, ప్రాసిక్యూషన్ డైరెక్టరేట్, నిందితులు కలిసి కుట్ర పన్నారు. ఎఫ్ఐఆర్ లో కాలమ్ 6లో ఫిర్యాదుదారుగా నా పేరు స్పష్టంగా ఉంది. హైకోర్టు, సుప్రీంకోర్టు కేసుల్లో కూడా నేను పార్టీగా ఉన్నా. ఈ నేపథ్యంలో ఈ కేసును మూసి వేసేందుకు సీఐడీ క్లోజర్ రిపోర్ట్ దాఖలు చేసినప్పుడు ముందుగా నాకు నోటీసు ఇవ్వాలని సీఐడీ దర్యాప్తు అధికారిని ఆదేశించండి. ఆ క్లోజర్ రిపోర్ట్‌ను వ్యతిరేకిస్తూ ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశాను. ఈ సందర్భంగా నా వాదనలు వినాలి' అని అజయ్ రెడ్డి తన పిటిషన్లో పేర్కొన్నారు.

స్కిల్ స్కామ్‌పై ఏం జరగనుంది.. సర్వత్రా తీవ్ర చర్చ

స్కిల్ స్కామ్ కేసులో తదుపరి పరిణామాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసును అడ్డగోలుగా మూసి వేయాలన్న సీఐడీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అజయ్‌రెడ్డి దాఖలు చేసిన ప్రొటెస్ట్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏసీబీ కోర్టు సోమవారం చేపట్టనుంది. ఈ కేసు విచారణ కేవలం స్కిల్ స్కామ్ కేసు పైనే కాదు.. భవిష్యత్‌లో ప్రజా ప్రతినిధుల అవినీతి కేసులపై కూడా ప్రభావం చూపుతుందన్నది సుస్పష్టం. అందుకే ఈ విచారణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కేసు విచారణలో భాగంగా సిట్ బృందం 40 మందికిపైగా సాక్షులను విచారించింది. చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని వారు చెప్పిన సాక్ష్యాలు, నమోదు చేసిన వాంగ్మూలాలను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. వీడియో సాక్ష్యాలు కూడా ఉన్నాయని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. ఎఫ్ఐఆర్‌లు, చార్జ్‌షీట్లు దాఖలు చేసిన విషయం ప్రస్తావనార్హం. ఏకంగా నాలుగు వేల పేజీల డాక్యుమెంట్లలో పేర్కొన్న విషయాల్లోని ప్రామాణికతను కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో దర్యాప్తు కొనసాగాలని, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టులే తేల్చి చెప్పిన విషయం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యమంత్రి హోదాలో పాల్పడిన అవినీతి కేసులను అడ్డగోలుగా మూసి వేయడం ఒక దుస్సంప్రదాయానికి తెరతీసినట్టు అవుతుందని న్యాయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అదే జరిగితే మునుముందు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు బరితెగించి అవినీతికి పాల్పడతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అందుకే స్కిల్ స్కామ్ కేసులో దర్యాప్తు, విచారణ కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

ఎంత తాగినా కిక్కే రావడం లేదు.. పెంచిన ధరలే గుర్తొస్తున్నాయి!!

స్కిల్ స్కామ్‌లో అసలు దోషి బాబే

ఆధారాలతో నిగ్గు తేల్చిన ఈడీ, సీఐడీ

- దాచాలన్నా చంద్రబాబు అవినీతి బాగోతం దాగేది కాదు. స్కిల్ స్కామ్ కేసు మూసివేతకు ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం సీఐడీ అధికారులు 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'అనే పేరుతో కుట్రకు తెరతీశారు. కానీ స్కిల్ స్కామ్ కుట్రదారు, లబ్ధిదారు చంద్రబాబేనని ఇప్పటికే ఈడీ, సిట్ ఆధారాలతో సహా నిగ్గు తేల్చాయి. సీమెన్స్ ప్రాజెక్టు పేరిట చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని పూర్తి ఆధారాలతో న్యాయస్థానంలో సమర్పించిన రిమాండ్ నివేదికలో సిట్ వెల్లడించింది.
- జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీకి ఏమాత్రం తెలియకుండా ఆ కంపెనీ పేరుతో ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా మోసగించి ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. రూ.370 కోట్ల ప్రాజెక్టు విలువను అడ్డగోలుగా రూ.3,300 కోట్లకు పెంచేశారు. లేని ఈ ప్రాజెక్టును కాగితాలపై చూపించి.. సీమెన్స్ కంపెనీ 90 శాతం నిధులు సమకూరుస్తుందని బుకాయించి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను కేటాయించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. సీమెన్స్ కంపెనీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండానే ప్రభుత్వ వాటా 10 శాతం కింద జీఎస్టీతో కలిపి మొత్తం రూ.371 కోట్లను అడ్డగోలుగా చెల్లించేశారు.
- నిబంధనలకు విరుద్ధంగా నిధులు చెల్లింపునకు అప్పటి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబే ఆదేశాలు జారీ చేశారు. ఏకంగా 13 నోట్ ఫైళ్లపై ఆయన సంతకాలు చేసి ఈ కుంభకోణాన్ని అంతా తానై నడిపించారు. అలా కొల్లగొట్టిన నిధులను షెల్ కంపెనీల ద్వారా చేరాల్సిన చోటుకు చేర్చారు.
- 2018లో కేంద్ర జీఎస్టీ అధికారులు పుణెలోని పలు షెల్ కంపెనీల్లో సోదాలు చేసి భారీగా నకిలీ ఇన్వాయిస్‌లను గుర్తించడంతో ఈ కుంభకోణం బయట పడింది. కేంద్ర జీఎస్టీ అధికారులు సమాచారం ఇచ్చినా, అప్పటి టీడీపీ ప్రభుత్వంలో ఏసీబీ అధికారులు విచారణ చేయకుండా చంద్రబాబు అడ్డుకున్నారు. 2019లో పుణెకు చెందిన ఓ సామాజిక కార్యకర్త ఈ కుంభకోణం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడంతో చంద్రబాబు అవినీతి వెలుగులోకి వచ్చింది.
- సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తుతో ఆధారాలతో సహా నిగ్గు తేలింది. ఈ అవినీతి నెట్‌వర్క్‌ను సీఐడీ అధికారులు పక్కా ఆధారాలతో ఛేదించారు. కొల్లగొట్టిన అవినీతి సొమ్ములో రూ.77.37 కోట్లను హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిల్లోని టీడీపీ ఖాతాల్లో డిపాజిట్ చేశారు. కేవైసీ నిబంధనలకు విరుద్ధంగా నిధులను డిపాజిట్ చేసినట్టు సిట్ దర్యాప్తులో బట్టబయలైంది.
- ఈ కేసులో చంద్రబాబును ఏ–1గా పేర్కొంటూ చార్జ్‌షీట్ నమోదు చేసింది. ఐపీసీ సెక్షన్లు 120(బి), 166, 167, 418, 420, 465, 468, 471, 477(ఏ), 409, 201, 109 రెడ్‌విత్ 34, 37లతోపాటు అవినీతి నిరోధక చట్టం సెక్షన్లు 13(2) రెడ్‌విత్ 13(1) (సి), (డి) కింద అభియోగాలు నమోదు చేసి 2023 సెప్టెంబరు 9న సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసింది. సీఐడీ అధికారుల రిమాండ్ నివేదికతో ఏకీభవించిన ఏసీబీ న్యాయస్థానం చంద్రబాబుకు రిమాండ్ విధించింది. ఆయన రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అనంతరం ఆరోగ్య సమస్యల కారణంగా హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అంతేగానీ చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎక్కడా ఎవరూ చెప్పక పోవడం గమనార్హం.
- ఏపీఎస్ఎస్డీసీ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. అక్రమ నిధులను షెల్ కంపెనీల ద్వారా సింగపూర్‌కు తరలించినట్టు గుర్తించింది. డిజైన్ టెక్‌కు చెందిన రూ.31.20 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఈడీ జప్తు చేసింది. చంద్రబాబుకు సన్నిహితులు, ఆ కుంభకోణంతో ప్రమేయమున్న షెల్ కంపెనీల ప్రతినిధులు సౌమ్యాద్రి శేఖర్ బోస్ అలియాస్ సుమన్ బోస్ (సీమెన్స్ కంపెనీ మాజీ ఎండీ), వికాస్ ఖన్విల్కర్ (డిజైన్ టెక్ కంపెనీ ఎండీ), ముకుల్‌చంద్ర అగర్వాల్ (స్కిల్లర్ కంపెనీ ప్రతినిధి), సురేశ్ గోయల్ (చార్టెడ్ అకౌంటెంట్)లను అరెస్టు చేసింది.
- రాజ్యాంగబద్ధ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కూడా చంద్రబాబు హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని నిర్ధారించింది. ఆ ప్రాజెక్టులో రూ.355 కోట్ల మేర ఖజానాకు గండి పడిందని నిగ్గు తేల్చింది.

Reliance
Growth is Life
SMART BAZAAR
సంక్రాంతి
వేడుకలు జరుపుకోండి
గొప్ప పొదుపులతో
పూజ కొబ్బరికాయ 1 యూనిట్
స్మార్ట్ ప్రైస్ ₹28
మార్కెట్ ధర ₹45
కినో ఆరెంజ్ 1 kg
స్మార్ట్ ప్రైస్ ₹65
మార్కెట్ ధర ₹80
లూజ్ చక్కెర స్మాల్ / లూజ్ హైదరాబాదీ బిర్యానీ బాస్మతి రైస్ 1 kg
స్మార్ట్ ప్రైస్ ₹41.5/ ₹83
మార్కెట్ ధర ₹50 / ₹95
లూజ్ ఉరద్ వాష్డ్ గోటా / లూజ్ రా పీనట్స్ 1 kg
స్మార్ట్ ప్రైస్ ₹99/ ₹135
మార్కెట్ ధర ₹104 / ₹140
కర్నూలు సోనా మసూరి రైస్ / గుడ్ లైఫ్ డైలీ రైస్ 26 kg
స్మార్ట్ ప్రైస్ ₹1049/ ₹1079
₹40.34 /kg
₹41.50 /kg
ఎమ్ఆర్‌పి ₹1650 / ₹1800
ఆదా చేసుకోండి ₹601 / ₹721
బేసన్ / మైదా / సుజీ 500 g / 1 kg
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹54 మొదలుకుని
హీరా మోతీ హోల్ వీట్ ఆటా / ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ వీట్ ఆటా 5 kg
స్మార్ట్ ప్రైస్ ₹189/ ₹299
ఎమ్ఆర్‌పి ₹290 / ₹358 | ఆదా చేసుకోండి ₹101 / ₹59
గుడ్ లైఫ్ బాదం / జీడిపప్పు (W320) 500 g
స్మార్ట్ ప్రైస్ ₹425/ ₹455
ఎమ్ఆర్‌పి ₹620 / ₹725
ఆదా చేసుకోండి ₹195 / ₹270
ఆధార్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 800 g / సన్‌ప్యూర్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 2 L
స్మార్ట్ ప్రైస్ ₹132/ ₹289
₹144.50 /kg
ఎమ్ఆర్‌పి ₹180 / ₹399
ఆదా చేసుకోండి ₹48 / ₹110
హెరిటేజ్ అగ్‌మార్క్ గ్రేడ్ స్పెషల్ ఘీ 1 L
స్మార్ట్ ప్రైస్ ₹629
ఎమ్ఆర్‌పి ₹740
ఆదా చేసుకోండి ₹111
బిస్కెట్స్ ప్యాక్ 230 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 2 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹134 మొదలుకుని /యూనిట్
ఆచి / బాంబినో / ఆశీర్వాద్ గులాబ్ జామున్ మిక్స్ 160 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
స్మార్ట్ ప్రైస్ ₹49
ఎమ్ఆర్‌పి ₹129 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹80 మొదలుకుని
శ్రీ శ్రీ పల్లి / విజయా నువ్వుల లడ్డు 150 g (సెలెక్ట్ వేరియంట్స్)
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹60 మొదలుకుని
సన్‌ఫీస్ట్ యిప్పీ! మేజిక్ మసాలా నూడుల్స్ 420 g
BUY 2 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹90 మొదలుకుని /యూనిట్
హెరిటేజ్ షెఫ్స్ చాయిస్ కర్డ్ 900 g
స్మార్ట్ ప్రైస్ ₹49
ఎమ్ఆర్‌పి ₹70
ఆదా చేసుకోండి ₹21
ప్యారాచూట్ అలోవెరా ఆయిల్ 400 ml / అడ్వాన్స్‌డ్ గోల్డ్ ఆయిల్ 500 ml + కోల్గేట్ మ్యాక్స్‌ఫ్రెష్ టూత్‌పేస్ట్ 300 g + ఫియామా సోప్ 125 g x 5 (సెలెక్ట్ వేరియంట్స్)
COMBO @ ₹549
కంబైన్డ్ ఎమ్ఆర్‌పి ₹942 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹393 మొదలుకుని
సంతూర్ స్యాండల్ అండ్ టర్మరిక్ సోప్ 125 g x 4
ఆదా చేసుకోండి ₹55
ఎమ్ఆర్‌పి ₹199 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹144 మొదలుకుని
శ్రీ రుద్ర పంచ దీపం పూజ ఆయిల్ 1 L
స్మార్ట్ ప్రైస్ ₹149
ఎమ్ఆర్‌పి ₹225 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹76 మొదలుకుని
సర్ఫ్ ఎక్సెల్ మ్యాటిక్ లిక్విడ్ 4 L (టాప్ / ఫ్రంట్ లోడ్) (సెలెక్ట్ వేరియంట్స్)
ఆదా చేసుకోండి ₹251 మొదలుకుని
ఎమ్ఆర్‌పి ₹718 మొదలుకుని | స్మార్ట్ ప్రైస్ ₹467 మొదలుకుని
cello LAOPALA
లూజ్ స్టీల్ / ఓవల్ వేర్ / మెలమైన్ డిన్నర్ సెట్ (ఎంపిక శ్రేణి)
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹39 మొదలుకుని
HOME ONE SANJEEV KAPOOR LARAH
మల్టీపర్పస్ ప్లాస్టిక్ / గ్లాస్ కంటైనర్
స్మార్ట్ ప్రైస్ ₹49 మొదలుకుని
ఎమ్ఆర్‌పి ₹99 మొదలుకుని
స్మార్ట్ స్టైల్ సేవింగ్స్
2000+ స్టైల్స్
70% వరకు తగ్గింపు
కనీసం 5% తక్కువ ఎమ్ఆర్‌పి పై ప్రతిరోజు
చక్కెర 1 kg ₹9* ప్రతిరోజు
పట్ట కూడా లభ్యం
SMART SUPERSTORE
మీకు సమీపంలో ఉన్న స్టోర్ లొకేట్ చేయడానికి స్కాన్ చేయండి
SMART BAZAAR

మార్పు అనేది విశ్వ నియమం. అంతర్గత శాంతి కోసం అస్థిరతను మనస్ఫూర్తిగా స్వీకరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధమై ఉండాలి.

– హిందూ ధర్మం

సాక్షి

శనివారం, 10 జనవరి 2026

నిష్పూచీ నిష్క్రమణలు

'అంతర్జాతీయ న్యాయం నాకు అవసరం లేదు. అధ్యక్షుడిగా నా అధికారానికి పరిమితులు విధించేదీ, దాన్ని నిరోధించేదీ నా నైతికత మాత్రమే' అని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అపహరించాక ప్రకటించారు. ఇప్పటికే ఆయన నైతికత ఎలాంటిదో రుజువైంది గనుక భిన్నరంగాల్లో విశేషంగా కృషి చేస్తున్న అంతర్జాతీయ సంస్థల నుంచి వైదొలగుతున్నామని తాజాగా ఆయన చెప్పటం ఎవరినీ ఆశ్చర్యపరచలేదు. ఈ నిర్ణయం కారణంగా మొత్తం 66 సంస్థల నుంచి అమెరికా తప్పుకుంటుంది. ఇందులో ఐక్యరాజ్యసమితికి చెందినవి 31 కాగా, ఇతర సంస్థలు 35. భావోద్వేగాలకు లోనుకావటం వల్లనో, ప్రలోభాలకు ఆశపడటం వల్లనో అనర్హుల్ని అందలం ఎక్కించిన దేశం కష్టాల్లో పడుతుంది. కానీ అమెరికా ప్రజలు చేసే తప్పు ప్రపంచాన్ని కకావికలు చేస్తుందని ఏడాది కాలంగా అందరికీ అర్థమవుతోంది. తనకు తోచిందే న్యాయం, తాను చెప్పిందే ధర్మంగా ఇంటా బయటా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని సరే... అమెరికాను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. అంతర్జాతీయ సంస్థల నుంచి బయటకు రావటానికి ఆయన చెబుతున్న కారణాలు చిత్రమైనవి. ఆ సంస్థలు అమెరికా ప్రయోజనాలను నెరవేర్చటం లేదట! నిరుడు అధికారంలోకొచ్చిన వెంటనే 2015 నాటి పారిస్ ఒప్పందం నుంచి వైదొలగారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ నుంచి బయటికొచ్చారు. నిబంధనల ప్రకారం ఈనెల 20 నుంచి అది అమలవుతుంది. తాజా నిర్ణయం వల్ల అధికంగా సమస్యలెదుర్కొనే సంస్థలు వాతావరణ పరిశోధనలకు సంబంధించినవి.

వాతావరణం గురించి, అది క్షీణిస్తున్న తీరు గురించి ఎవరైనా మాట్లాడినప్పుడల్లా అమెరికాకు చిర్రెత్తుకొస్తుంటుంది. ఇది ట్రంప్‌తోనే మొదలు కాలేదు. వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1997లో కుదిరిన క్యోటో ప్రోటోకాల్‌కు అమెరికా దూరంగా ఉండిపోయింది. ఎందుకంటే ఆ ప్రోటోకాల్ ప్రకారం ప్రతి దేశమూ ఉద్గారాల తగ్గింపునకు లక్ష్య నిర్దేశం చేసుకోవాలి. దాన్ని సాధించటానికి ప్రయత్నించినట్టు చూపాలి. ప్రపంచాన్ని కాలుష్యభరితం చేయటంలో ముందువరసలో ఉండే అమెరికాకు ఇలాంటి ఆంక్షలు నచ్చుతాయా? కనుకనే దాన్ని పూర్తిగా బేఖాతరు చేస్తూ ఆ ప్రోటోకాల్ వెలుపలే ఉండిపోయింది. నిజానికి క్యోటో ప్రోటోకాల్‌ను నీరుగార్చటానికీ, తాను చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు చెప్పుకోవటానికీ 2015లో అందరినీ మభ్యపెట్టి ప్యారిస్ ఒడంబడికకు దోహదపడింది. కానీ ఆ మరుక్షణం నుంచీ అటకెక్కించింది. ఎంతో వెనకబడిన దేశాలనుకున్నవి సైతం తమ శక్తి మేరకు ఆ ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోగా, అమెరికా చేసింది దాదాపు శూన్యం. ఉద్గారాలను పరిమితం చేయగల హరిత సాంకేతిక తపై విస్తృతమైన పరిశోధనలు జరుగుతున్నా, వాటి పర్యవసానంగా ప్రభావవంతమైన ఆవిష్కరణలు సాధ్యమైనా సక్రమంగా ఆచరణలో పెట్టింది లేదు. పోనీ దాన్ని బడుగు దేశాలకు చవగ్గా అందించాలని కోరినా ఉలుకూ పలుకూ లేదు. పాలకుడెవరైనా అమెరికా తీరు ఇంతే!

కాకపోతే ట్రంప్ వారిని మించిన ఘనుడు. అసలు వాతావరణ మార్పు అనేదే బూటకమని ఆయన వాదన. భూగోళం మరింత వేడెక్కకుండా ఉండాలంటే 2030 నాటికి అన్ని దేశాలూ 2005 నాటి కర్బన ఉద్గారాల పరిమాణంలో 33 నుంచి 35 శాతం మేర తగ్గించాలని ప్యారిస్ శిఖరాగ్ర సదస్సు నిర్ణయించింది. కానీ ట్రంప్ మూర్ఖత్వం కారణంగా ఆ లక్ష్యసాధన ఇక అసాధ్యం. ఆయన హరిత ఇంధన సాంకేతికతల్ని పూర్తిగా పక్కకు పెట్టడమే కాదు... చమురు వాడకాన్ని మరింత పెంచే చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజా నిర్ణయం వల్ల ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఇతర ముఖ్య సంస్థలు సైతం నిధుల కొరతతో నీరసిస్తాయి. ఘర్షణాత్మక ప్రాంతాల్లో పిల్లల బాగోగుల కోసం పని చేయటం, అటువంటి ప్రాంతాల్లో చోటుచేసుకునే లైంగిక నేరాల్ని అరికట్టడం వంటి అంశాల్లో పనిచేసే ప్రతినిధుల్ని అమెరికా ఉపసంహరించుకుంటుంది. భారత్, ఫ్రాన్స్‌ల చొరవతో ఏర్పాటైన అంతర్జాతీయ సౌర కూటమి(ఐఎస్ఏ) కూడా ఈ జాబితాలో ఉంది. ప్రపంచానికి తన వంతుగా లేశమాత్రమైనా మంచిచేసేది లేదని ట్రంప్ చాటుతున్నారు. కనుక ఇకపై ఈ ధూర్తదేశంతో ఎలా వ్యవహరించాలో ప్రపంచ దేశాలు నేర్చుకోక తప్పదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.సప్తమి ప.11.11 వరకు తదుపరి అష్టమి, **నక్షత్రం:** హస్త సా.6.37 వరకు తదుపరి చిత్త, **వర్జ్యం:** రా.3.11 నుండి 4.55 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.38 నుండి 8.04 వరకు, **అమృత ఘడియలు:** ప.12.14 నుండి 1.56 వరకు.

సూర్యోదయం : 6.37
సూర్యాస్తమయం: 5.38
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

అదేం పని?

నన్ను వార్తల్లో ఉంచుకోవటం నా పని కాదు. నన్ను ప్రమోట్ చేసుకోవటానికి, లేదా నా ఇమేజ్‌ను పెంచుకోటానికి నేను సమయం కేటాయిస్తూపోతే, నేను చేస్తున్న పనికి అవసరమైన శక్తి నాకు ఉండదు. ఐనా, మన గురించి మనం చెప్పుకోవటం ఏంటి!

– కల్కి కొచ్లిన్, నటి

సంగమం

సంగీతంలోని అందం ఏమిటంటే, అది అన్ని వర్గాల వారికీ స్వస్థత చేకూరుస్తుంది. ఆనందం తెస్తుంది. అందరినీ కలుపుతుంది. భిన్నాభిప్రాయాలు, పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు ఉన్న వారిని మానవత్వం అనే ఒకే తాటిపైకి సంగీతం మాత్రమే తీసుకురాగలదు.

– కె.జె. జేసుదాస్, గాయకుడు

నమ్మకం

వ్యాపారంలో నిజాయతీ మీ అత్యంత విలువైన ఆస్తి. లాభాల కోసం చూస్తూ ఆస్తిని చేజార్చుకోకండి. వ్యూహం ఎంత ముఖ్యమో, వ్యాపార విలువలు కలిగి ఉండటం అంతే ముఖ్యం. నమ్మకం పెంచుకోండి. అమ్మకాలు అవే పెరుగుతాయి.

– వినయ్ మలూ, 'ఎన్సో గ్రూప్' ఫౌండర్

ఆగొద్దు, ఆపొద్దు!

ప్రతి పతనం ఒక పాఠం. ప్రతి ఒత్తిడి ఒక పురోగతి. నేలపై జారి పడుతున్నప్పుడు కూడా మీ మీద మీరు నమ్మకం కలిగి ఉండండి. పడిపోతామన్న భయం... మీ లక్ష్యాల వైపు మిమ్మల్ని వెళ్లనివ్వకుండా ఆపకూడదు. విజయం అంటే మధ్యలోనే ఆగకపోవటం!

– అమీ పారేఖ్, స్కేటర్

సింపుల్!

మీకు విజయం కావాలా? అయితే దాని కోసం ప్రయత్నించకండి. మీరు ఇష్టపడే పనిని మనస్ఫూర్తిగా చెయ్యండి చాలు. విజయం దగ్గరకు మీరు వెళ్లటం కాదు, విజయమే మీ చెంతకు చేరుతుంది. మీరు విజేత అవటం అన్నది అత్యంత సహజంగా జరిగిపోతుంది.

– హృతిక్ రోషన్, బాలీవుడ్ నటుడు

తోడు

మీరు ఎదుర్కొనే సవాళ్లు ఎలాంటివైనా సంగీతం మీకు పోరాడే శక్తిని, అవగాహన చేసుకునే వివేకాన్ని ఇస్తుంది. సంగీతం మీకు ఓర్పును నేర్పుతుంది. పట్టుదల అవసరాన్ని అర్థమయ్యేలా చెబుతుంది. సంగీతం తోడుగా లేనిదే మీరు ముందుకు సాగలేరు.

– రాకేశ్ చౌరసియా, ఫ్లూటిస్ట్

కాలుష్యం తగ్గేలా... పరిశ్రమ పెరిగేలా!

విశ్లేషణ

అశోక్ ఝున్‌ఝున్‌వాలా

విద్యుత్ చలనశక్తి వైపు పెద్ద ఎత్తున మళ్ళడం కేవలం వాంఛనీయం కాదు, తక్షణావశ్యకమని ఢిల్లీ వాయు కాలుష్యం హెచ్చరిస్తోంది. ప్రపంచ మోటారు వాహనాల పరిశ్రమ ఇప్పటికే ఆ క్రమంలో ఉంది. ఈ శతాబ్దంలోని పరిస్థితులు దాన్ని అనివార్య పరిణామంగా మారుస్తున్నాయి. ఇదేదో వాతావరణ మార్పునకు పరిష్కారంగా తీసుకుంటున్న చర్య కాదు. పారిశ్రామిక పోటీ సామర్థ్యానికి, సాంకేతిక నాయకత్వానికి, జాతీయ ఆర్థిక స్థితిస్థాపక శక్తికి బ్యాటరీలతో నడిచే వాహనాలు నిర్ణయాత్మక శక్తిగా మారాయి.

నేటి వ్యూహాత్మక అవసరం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీలో గడచిన పదేళ్లలో మనం అడుగులు వేయడం ప్రారంభించాం. ఎక్కువ శక్తిని పొందుపరచుకునే కొత్త రకం బ్యాటరీల తయారీకి నడుం బిగించాం. కానీ, ఇతర దేశాలు నాటకీయంగా వేగం పుంజుకున్నాయి. పారిశ్రామిక ఆధిపత్యాన్ని చాటుకునేందుకు చైనా వీటిని కూడా ఒక వేదికగా చేసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈవీల సరఫరా క్రమంలో ప్రధాన విడి భాగాలపై అది పట్టు చేజిక్కించుకుంది. ఈవీలను వాడక తప్పని మార్పు ఎంత లోతైనదో అమెరికా, యూరోపియన్ యూనియన్ గ్రహించి, అసాధారణ పారిశ్రామిక విధానాలతో దానికనుగుణంగా స్పందించడం ప్రారంభించాయి. ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం, ఈయూ గ్రీన్ డీల్ ఆ కోవకు చెందినవే!

ఇపుడు కనుక నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తే, ప్రపంచానికే నాయకత్వం వహించగల ఈవీ ఎకోసిస్టంను మనం నిర్మించుకోగలం. దేశంలో రోడ్లపై కనిపించే వాహనాల్లో ఈ రెండు విభాగాలవే దాదాపు 80 శాతం. పెట్రోలు వాహనం కన్నా ఈవీని కొనడం, నడపడం దాదాపు 30 శాతం చౌకతో కూడిన పని. పట్టణాలు, నగరాలు వాటి చుట్టుపక్కల ప్రాంతాల్లో వీటిని విరివిగా వాడవచ్చు. ద్వి, త్రిచక్ర వాహనాలు విధిగా 2030 కల్లా బ్యాటరీలతో నడిచేవే ఉండాలని నిబంధన తెస్తే, పరిశ్రమకు కూడా స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుంది. కంపెనీలు పరిశోధన–అభివృద్ధి, విడి భాగాల తయారీ, బ్యాటరీల ఉత్పత్తిపై సందేహించకుండా పెట్టుబడులు పెంచుకునేందుకు వీలవుతుంది. దేశంపై చమురు దిగుమతి భారం తగ్గుతుంది. నగరాల్లో గాలి మెరుగుపడుతుంది.

◆ ఎలక్ట్రిక్ వాహనాలతో నగరాల్లో గాలి మెరుగుపడుతుంది. 2030 కల్లా విధిగా ద్వి, త్రిచక్ర వాహనాలు బ్యాటరీలతో నడిచేవే ఉండాలని నిబంధన తెస్తే, పరిశ్రమకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుంది. అలాగే విస్తృతంగా ఛార్జింగ్ సదుపాయాలను అందుబాటులోకి తేవాలి.

ఈయూ దేశాలతోపాటు, ఇండోనేషియా, థాయిలాండ్, తైవాన్ వంటి పెక్కు దేశాలు ఈవీలను ఇప్పటికే తప్పనిసరి చేశాయి.

కార్ల వైపు కూడా దృష్టి!

ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల వినియోగం వైపు మనం పూర్తిగా మళ్ళాలి. ఈ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తున్న పురోగతులకు తగ్గట్లుగా మన కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య (కఫే) నిబంధనలను మార్చుకోవాలి. కిలోమీటరుకు కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు 93.5 గ్రాములకు మించకూడదనే నియమాన్ని ఈయూ అమలుపరుస్తోంది. మన దేశంలో ఇది ఇప్పటికీ కిలోమీటరుకు 113 గ్రాములుగా ఉంది. కర్బన ఉద్గారాలు తగ్గించుకోవలసిందేనని నిబంధన తెస్తే వాహన తయారీ సంస్థలు ఇంధన సామర్థ్య లక్ష్యాల సాధనపై శ్రద్ధ పెడతాయి. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ల (ఐసీఈ)లో క్రమానుగత మెరుగుదలకు ఉపక్రమిస్తాయి. ఆర్థికంగా ఎక్కువ భారం మోపని కార్ల తయారీ వైపు కంపెనీలను నడిపించాలి. లైట్–డ్యూటీ వాహన 'కఫే' ప్రమాణాల అమలుతో యూరప్‌లో ఈవీల వాటా ఒక్క ఏడాదిలోనే 3 నుంచి 11 శాతానికి పెరిగింది.

'కఫే' నిబంధనలు కఠినతరం చేయడం వల్ల మూడు ప్రయోజనాలున్నాయి. కంపెనీలు కాలం చెల్లిన ఐసీఈ టెక్నాలజీలపై ఆధారపడే బదులు తదుపరి తరం ఈవీల తయారీలపై పెట్టుబడులు పెడతాయి. ప్రపంచ రెగ్యులేటరీ ప్రమాణాలతో భారత్ సమతూకం సాధిస్తుంది. ఫలితంగా, దేశంలోని కార్ల తయారీ సంస్థలు ఎగుమతి మార్కెట్లో పోటీ పడగలుగుతాయి. మూడవది–భారతీయ వినియోగదారులకు సరసమైన ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులోకి రావడం వేగం పుంజుకుంటుంది.

ఛార్జింగ్ అడ్డంకులు

దేశంలో ఈవీల వాడకం ఆశించినంత పెరగకపోవడానికి కారణం వాటి ధర, లేదా పనితీరు కారణం కాదు. ఆధారపడదగిన రీఛార్జి సదుపాయాలు లేకపోవడం. ఇళ్లు, ఆఫీసులు రెండింటి వద్ద ఈ సదుపాయాలు అరకొరగానే ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 60 శాతం మందికి పైగా బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్నారు. ఛార్జర్లను ఏర్పాటు చేసుకోవడం వారికి వ్యయ ప్రయాసలతో కూడిన పని. వాహనాలు ఛార్జి చేసుకోవడం భారతదేశంలో తక్షణం జాతీయ హక్కుగా మారాలి. వాహనాలను పార్కు చేసుకునే చోట ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకోనివ్వాలి. ప్రాథమిక విద్యుత్, సురక్షితా నిబంధనలతో ఆ సదుపాయాలు అందుబాటులోకి తేవచ్చు. లీగల్ ఫ్రేమ్ వర్కును కూడా మార్చుకోవాలి.

నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తరహాలో రెసిడెంట్ల సంక్షేమ సంఘాలు లేదా బిల్డింగ్ అసోసియేషన్ల నుంచి అనుమతి తీసుకోనవసరం లేకుండా ఏ పౌరుడైనా లీగల్ పార్కింగ్ స్పాట్ వద్ద ఛార్జర్ ఏర్పాటు చేసుకునేందుకు అధికారమివ్వాలి. వోల్టేజి తగ్గని విధంగా విద్యుత్ సరఫరా ఉండాలి. కొత్తగా నిర్మిస్తున్న భవనాలలో ఈవీ–రెడీ వైరింగు అమర్చాలి. స్లో, ఫాస్ట్ ఛార్జింగ్‌లకు వేర్వేరు ప్రదేశాలు నిర్ణయించాలి. రెసిడెంట్ల సంక్షేమ సంఘాలు సాముదాయిక రీఛార్జింగ్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. దాన్ని ప్రభుత్వం, పురపాలక సంస్థలు వివిధ కానుకల రూపంలో ప్రోత్సహించాలి.

దీన్ని కేవలం పర్యావరణపరమైన బాధ్యతగా భావించడం పొరపాటు. భారత్ బలమైన ప్రపంచ వస్తూత్పత్తి కేంద్రంగా అవతరించేందుకు ఇది ద్వారాలు తెరుస్తుంది. మనం శిలాజ ఇంధనాల దిగుమతిపై చాలా కాలంగా ఆధారపడుతూ వస్తున్నాం. దాన్ని తగ్గించుకోవచ్చు. ప్రజారోగ్య లక్ష్యాలను అందుకోవడంలో నగరాలకు సహాయపడినట్లు అవుతుంది. బ్యాటరీలు, పవర్ ఎలక్ట్రానిక్స్ నుంచి గ్రిడ్ల ఆధునికీకరణ, పునరుత్పాదక ఇంధన వనరుల దిశగా అధునాతన టెక్నాలజీలలో పెట్టుబడులను ఉద్దీపింపజేస్తుంది. ఈ రంగాన అగ్ర భాగాన నిలిచేందుకు భారత్ కృషి చేసి తీరాలి. ప్రపంచం గేరు మారుస్తున్నప్పుడు, ఇండియా కూడా యాక్సిలరేటర్ తొక్కాలి.

వ్యాసకర్త ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్
('ద హిందూస్థాన్ టైమ్స్' సౌజన్యంతో)

రాయలసీమ ప్రాణనాడిపై నీలినీడలు

అభిప్రాయం

ఆర్.కె. రోజా

రాయలసీమ గుండెకాయ లాంటి ఎత్తిపోతల పథకంపై నేడు నీలినీడలు ముసురుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా దశాబ్దాల దాహార్తిని తీర్చే ఈ బృహత్తర ప్రాజెక్టును పక్కనబెట్టేందుకు జరుగుతున్న కుట్రలు సీమ ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పొరుగు రాష్ట్రానికి చెందిన రేవంత్ రెడ్డి వంటి నేతలు సీమ ప్రాజెక్టులను అడ్డుకుంటుంటే, ఇక్కడి కూటమి నేతలు వారికి వత్తాసు పలకడం రాయలసీమకు చేస్తున్న ద్రోహమే అవుతుంది. '20 టీఎంసీల కోసం ఇంత రాద్ధాంతం అవసరమా?' అని కూటమి పాలకులు ప్రశ్నించడం చూస్తుంటే, ఈ ప్రాంత ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టేందుకు వీళ్లు సిద్ధమయ్యారనే అనుమానాలు బలపడుతున్నాయి.

చిత్తూరు జిల్లాకు ఎందుకీ శాపం?

'గాలేరు–నగరి', 'హంద్రీ–నీవా సుజల స్రవంతి' (హెచ్ఎన్ఎస్ఎస్) వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా చిట్టచివరి ప్రాంతం. ఏ ప్రాజెక్టు ద్వారా నీరు రావాలన్నా ఎగువ జిల్లాల అవసరాలు తీరిన తర్వాతే (అతి తక్కువ) చేరుతుంది. ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల–తిరుపతితో పాటు నగరి, పుత్తూరు పట్టణాల తాగునీటి అవసరాలు తీరాలన్నా, స్థానిక రైతాంగం సాగునీటి కలలు నెరవేరాలన్నా... గాలేరు–నగరి ప్రాజెక్టు ద్వారా 40 టీఎంసీల నీటిని తీసుకోవాల్సిందే. కానీ, ప్రస్తుతం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల కావాలంటే శ్రీశైలంలో 881 అడుగుల నీటి మట్టం ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నుంచే నీటిని ఎడమ కాలువ నుంచి తరలించేలా ఏర్పాట్లు చేసుకోవడంతో, పోతిరెడ్డిపాడుకు నీరు చేరడం గగనంగా మారుతోంది. మిగులు జలాలపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుకు వరద వచ్చిన కొద్ది రోజుల్లోనే గరిష్ఠంగా నీటిని నిల్వ చేసుకోవడం అత్యంత కీలకం. రాయలసీమ ఎత్తిపోతల పథకం లేకపోతే ఈ లక్ష్యం నెరవేరదు.

◆ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తక్కువ చేసి చూపేందుకు పాలకులు 'ముచ్చుమర్రి' పేరును తెరపైకి తెస్తున్నారు. ముచ్చుమర్రి ద్వారా హంద్రీ–నీవాకు నీరు ఇస్తామని చెప్పడం సీమ ప్రజలను తప్పుదోవ పట్టించడమే.

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తక్కువ చేసి చూపేందుకు పాలకులు 'ముచ్చుమర్రి' పేరును తెరపైకి తెస్తున్నారు. ముచ్చుమర్రి ద్వారా హంద్రీ–నీవాకు నీరు ఇస్తామని చెప్పడం సీమ ప్రజలను తప్పుదోవ పట్టించడమే! ముచ్చుమర్రి సామర్థ్యాన్ని పరిశీలిస్తే, అక్కడ నాలుగు రోజులు నిర్విరామంగా నీటిని లిఫ్ట్ చేస్తే కానీ ఒక టీఎంసీ నీరు రాదు. 40 టీఎంసీల లక్ష్యంతో రూపొందించిన హంద్రీ–నీవా ప్రాజెక్టుకు ఈ సామర్థ్యం ఏమాత్రం సరిపోదు. శ్రీశైలంలో 842 అడుగుల నీరు ఉంటేనే మల్యాల నుంచి నీటిని తీసుకోవడం వీలవుతుంది. తక్కువ నీటిని తీసుకుంటే జిల్లాల మధ్య నీటి పంపిణీలో వివాదాలు తలెత్తి, చిత్తూరు జిల్లా వంటి చిట్టచివరి ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. వాస్తవానికి ముచ్చుమర్రి పథకాన్ని దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి కేవలం కేసీ కెనాల్ స్థిరీకరణ కోసం రూపొందించారు. దానికి రిబ్బన్ కటింగ్ చేసి, అదే రాయలసీమకు శాశ్వత పరిష్కారం అని చంద్రబాబు ప్రచారం చేయడం హాస్యాస్పదం.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఒక 'వాటర్ ఇన్సూరెన్స్' పథకంగా అభివర్ణించారు. కేవలం రాజకీయాల కోసం కాకుండా, భవిష్యత్తు తరాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును రూపొందించారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా 30 వేల క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు ద్వారా 50 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుంటే, అది ఎస్ఆర్‌బీసీ ద్వారా గండికోట, వామికొండ, సర్వరాయ సాగర్ రిజర్వాయర్లకు చేరుతుంది. అక్కడి నుంచి తిరుపతి జిల్లాలోని మల్లిమడుగు వంటి చెరువులకు నీటిని మళ్లించవచ్చు. గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ముంపు సమస్యలను పరిష్కరించి, గాలేరు–నగరిని హంద్రీ–నీవా అవసరాలకు అనుసంధానించడం ద్వారా మదనపల్లి నుంచి కుప్పం వరకు నీటి భద్రత కల్పించాలన్నది జగన్ సుదూర ఆలోచన.

రాయలసీమ ప్రయోజనాల విషయంలో రాజీ పడటం అంటే ఈ గడ్డను ఎడారిగా మార్చడమే! తెలంగాణ సర్కార్ రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకుంటుంటే, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మౌనంగా ఉండటం సీమ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అవుతుంది. ముచ్చుమర్రి వంటి చిన్న ప్రాజెక్టులతో కాలక్షేపం చేయకుండా, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేని పక్షంలో అనంతపురం, చిత్తూరు జిల్లాలు శాశ్వత కరవు కోరల్లో చిక్కుకునే ప్రమాదముంది. సీమ నీటి హక్కుల కోసం పోరాడటమే తక్షణ కర్తవ్యం.

వ్యాసకర్త మాజీ మంత్రి

కోట్ల కొద్దీ ఓట్ల గల్లంతు సబబేనా?

ఇన్ బాక్స్

ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల జాబితాల్ని సవరించే కార్యక్రమం 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరిట మొదలు పెట్టింది. ఇప్పుడు నడుస్తున్న రెండవ దశలో ఒక్క ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనే రెండున్నర కోట్ల మంది పేర్లు ముసాయిదా జాబితా నుంచి మాయమయ్యాయి. ఇంకో నెల రోజుల పాటు వాటిపై పునః పరిశీలన, అప్పీల్ జరిగి అసలు జాబితా తయారవుతుంది. ఇంతవరకూ రివిజన్ జరిగిన 12 రాష్ట్రాల్లో రద్దయిన ఓట్లు కోట్లలో ఉన్నాయి. అందులో, సంఖ్యాపరంగా చూస్తే ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానం, శాతాల పరంగా అయితే 18 శాతంతో రెండో స్థానంలో ఉంది.



దొంగ ఓట్లను, అనర్హుల ఓట్లను జాబితా నుంచి తొలగించడం మంచి పనే కానీ ఈ స్థాయిలో తొలగింపుల్లో తప్పులు దొర్లవంటే నమ్మడం కష్టం. ముఖ్యంగా ఈ రివిజన్ ప్రక్రియకు కేటాయిస్తున్న టైమ్ తక్కువ. హడావిడిగా జరుగుతోంది. తొలగించబడిన అర్హులైన ఓటరు తన అర్హతను తానే నిరూపించుకుని ఓటు హక్కు పొందాల్సి ఉంటుంది. ఆ అవగాహన లేకపోయినా, సమయానికి అందుబాటులో లేకపోయినా ఆ వ్యక్తి అన్యాయంగా ఓటు హక్కు కోల్పోవడం జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియను సరళతరం చెయ్యాల్సిన అవసరం ఉంది. గడువు పెంచి, ఓటరు తాను నిరూపించుకునే బాధ్యతను తగ్గించి అధికారుల బాధ్యతను పెంచాలి.

ఈ ప్రక్రియకు సంబంధించిన వ్యాజ్యం సుప్రీంకోర్టులో నడుస్తోంది. తమ వాదనను బలపర్చుకుంటూ ఎన్నికల కమిషన్ చెప్పిందేమిటంటే... పౌరుడు కాని విదేశీ ఎవరూ పొరపాటునైనా ఓటు హక్కు పొందకుండా చూడటం తమ రాజ్యాంగ విధి అని. నిజమే, కానీ ఆ పేరుతో కార్యక్రమం హడావిడిగా జరిగి, అర్హుడైన పౌరుడికి ఆ హక్కు దూరం కావడం కూడా రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమే. లొసుగులు లేని ఓటర్ల జాబితా కోసం అనుసరించే ప్రక్రియ లోపరహితంగా, పౌరులకు సులభమైన రీతిలో ఉండాలి. ఒక పౌరుడు, ఒక ఓటు, ఒక విలువ అన్న రాజకీయ సమానత్వానికి అదే మొదటి మెట్టు.

– డా॥ డి.వి.జి. శంకరరావు । పార్వతీపురం మాజీ ఎంపీ

సాక్షి ఎడిటోరియల్ పేజీ ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

క్షయతో ఉక్కిరిబిక్కిరి

గత ఏడాది జనవరి నుంచి అక్టోబరు మధ్య టీబీ ముక్త్ అభియాన్ కింద అత్యధిక టీబీ కేసులు నమోదైన రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఏపీలో 65,695; తెలంగాణలో 72,840 కేసులు గుర్తించారు.



కాలాతీత వ్యక్తులు

జ్యోతిర్మయం

పుట్టిన జనులెల్ల భూమిలో నుండిన / బట్టునా జగంబు పట్టదెపుడు / యముని లెక్క రీతి నరుగుచు నుందురు / విశ్వదాభిరామ వినుర వేమ! 'ఈ భూమి మీద పుట్టిన వారందరూ చనిపోక తప్పదు. అలా కాకపోతే పుట్టినవారందరూ ఉండటానికి రవ్వంతైనా చోటు ఉండదు. అందుకే యముని లెక్క ప్రకారం అందరూ గిట్టక తప్పదు' అంటూ మరణం అనివార్యమన్న విషయాన్ని వేమన ఇంత సరళంగా, సూటిగా చెప్పాడు. మృత్యువు ఎవరినీ ఉపేక్షించదు. ఎవరి మీద అపేక్ష చూపదు. పండితులైనా, పామరులైనా, బాలురైనా, వృద్ధులైనా, సామాన్యులైనా, అసామాన్యులైనా భేదం చూపదు. ఈ భూమిపై ఎవరూ శాశ్వతంగా ఉండరని ఈ పద్యం చెబుతుంది.

యక్షప్రశ్నలలో యక్షుడు 'అన్నిటికంటే ఆశ్చర్యకరమైనది ఈ భూప్రపంచంలో ఏది?' అని అడిగినపుడు ధర్మరాజు...''తన చుట్టుపక్కల అందరి మరణాలను చూస్తూనే ఉన్నా మనిషి 'నేను మాత్రం చావను' అనుకుంటాడు. ఇది అత్యంత వింతైనది'' అని సమాధానం ఇస్తాడు. ఈ చావు పుట్టుకల చక్రభ్రమణం నుండి తప్పించుకోవటం ఎవరికీ సాధ్యం కాదు అని సారాంశం.

మనిషి శరీరంతో శాశ్వతంగా ఉండటం అసంభవమైన విషయం. అయితే, తను చేసిన మంచి పనుల వల్ల మరణానంతరం కూడా జనుల మనస్సులో స్థిరంగా నిలిచిపోవచ్చు. ఈ భూమిపై ఉన్న ప్రాణులందరి కన్న గొప్ప బుద్ధిజీవి అయిన మానవుడు అశాశ్వతమైన ఈ తనువు గురించీ, తప్పించుకోలేని మృత్యువు గురించీ ఆలోచించకుండా... తనలోని మానవీయ కోణం మీద దృష్టి పెట్టాలి. ప్రేమ, కరుణ, ఔదార్యం, ధార్మికత, చిత్తశుద్ధి, తోటి వారిని అర్థం చేసుకునే శక్తి ఇవి మానవీయతను పెంచే సద్గుణాలు. తనను పరిపూర్ణుడుగా చేసే ఈ మానవీయ శక్తులను మనిషి పెంపొందించుకునే ప్రయత్నం చేయాలి. తను చేసిన సత్కార్యాల వల్ల అశాశ్వతమైన దేహానికి ఒక శాశ్వతత్వాన్ని చేకూర్చితే కాలాతీత వ్యక్తి కాగలడు.

– డా॥ చెంగల్వ రామలక్ష్మి

విశాఖలో మరో ప్రభుత్వ భూమి ప్రైవేటుపరం

- ఎండాడలో ఏపీటీపీసీ స్థలం బీవోటీ విధానంలో ప్రైవేటు సంస్థకు
- 0.52 ఎకరాల్లో వాణిజ్య సముదాయాల నిర్మాణం
- 33 ఏళ్ల కాలానికి లీజు విధానంలో అప్పగించేందుకు నిర్ణయం
- బిడ్లను ఆహ్వానించిన ఏపీటీపీసీ

ఎండాడ సర్వే నంబర్-1లోని ప్రభుత్వ స్థలం (ఫైల్)

సాక్షి, అమరావతి: సంపద సృష్టిస్తామంటూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కారు ప్రభుత్వ ఆస్తులను గంపగుత్తగా ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తోంది. ఇప్పటికే విశాఖలో విలువైన భూములను లులు, సత్వా, కపిల్ చిట్స్ వంటి సంస్థలకు కేటాయించిన ప్రభుత్వం.. తాజాగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి చిరునామాగా మారిన ఎండాడలోని భూమిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేస్తోంది. ఎండాడ సర్వే నంబర్–1లో ఉన్న ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీటీపీసీ)కు చెందిన భూమిని హోటళ్లు, వాణిజ్య సముదాయాల నిర్మాణం పేరిట ప్రైవేటు సంస్థలకు ఇచ్చేస్తోంది. సుమారు 2,500 చదరపు గజాల విస్తీర్ణంలో జీ+5 నుంచి జీ+10 అంతస్తులు ఉండే విధంగా హోటళ్లు, వాణిజ్య సముదాయాలు నిర్మించి నిర్వహించుకోవడానికి ఆసక్తిగల సంస్థల నుంచి ఏపీటీపీసీ బిడ్లను ఆహ్వానించింది. 33 ఏళ్ల కాలానికి లీజు విధానంలో బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ (బీవోటీ) విధానంలో నిర్మించడానికి ప్రైవేటు సంస్థలను ఆహ్వానించింది. కాలపరిమితి తీరిన తర్వాత ఏపీటీపీసీ సమ్మతి మేరకు లీజును పొడిగిస్తామని టెండరు నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది. ఆసక్తిగల సంస్థలు ఈ నెల 19లోగా బిడ్లు దాఖలు చేయాలని సూచించింది.

కారుచౌక బేరం

ప్రస్తుతం ఎండాడ ప్రాంతంలో వాణిజ్య భవనాల అద్దె చదరపు అడుగు రూ.40పైనే పలుకుతోంది. ఇప్పుడు ఏపీటీపీసీ అభివృద్ధి చేస్తున్న 2,500 చదరపు గజాలు అంటే 22,500 అడుగుల విస్తీర్ణానికి తక్కువలో తక్కువ ఎంత కాదన్నా నెలకు రూ.9 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అద్దె లభిస్తుంది. కానీ.. చంద్రబాబు ప్రభుత్వం ఈ భూమికి కనీస అద్దెను రూ.4 లక్షలుగా నిర్ణయించింది. రూ.4 లక్షలకుపైన ఎవరు ఎక్కువకు కోట్‌చేస్తే వారికి ఈ స్థలాన్ని అప్పగిస్తారు. నిర్దేశించిన ధర కంటే ఎక్కువ కోట్‌చేసిన మొత్తంపై ఏడాదికి 3 శాతం రాయల్టీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అభివృద్ధి చేసిన స్థలంలో 10 శాతం ఏపీటీపీసీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడానికి ఇవ్వాలని, రెండు నుంచి నాలుగు కార్లకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని టెండర్ నిబంధనల్లో పేర్కొన్నారు. రూ.15 కోట్ల కనీస నెట్‌వర్త్ కలిగి, గత మూడేళ్లుగా ఏడాదికి కనీసం రూ.7 కోట్లపైన వ్యాపారం చేస్తున్న సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొనడానికి అర్హతగా నిర్ణయించారు.

ఎవరి ఆస్తి ఎవరికి ఉచితంగా ఇస్తారు?

- రైతుల పొట్టకొట్టి లాక్కున్న భూములను... కార్పొరేట్లకు ఉచితంగా ఇస్తారా?
- 99 పైసలకే భూములిచ్చే హక్కు లోకేశ్‌కు ఎక్కడుంది?
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆగ్రహం

సాక్షి, అమరావతి: 'రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేస్తోంది. ఆ భూములను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతోంది. దాన్ని సమర్థించుకునేందుకు మంత్రి లోకేశ్ 99 పైసలకే కార్పొరేట్లకు భూములిచ్చేస్తా... మీకేంటి ఇబ్బంది? అని బరితెగించి మాట్లాడుతున్నారు. రైతుల పొట్టకొట్టి బలవంతంగా లాక్కున్న పంట భూములను కార్పొరేట్లకు ఉచితంగా ఇస్తారా?' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథంతో కలిసి ఆయన శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. గతంలో తాము ఎవరికీ ఉచితంగా భూములు ఇవ్వలేదని లోకేశ్ చెప్పారని గుర్తుచేశారు. అప్పుడు మార్కెట్ రేటుకే భూములు ఇస్తున్నామని, ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయలకు భూములిచ్చారో లెక్కలతో సహా వెల్లడించారని తెలిపారు. అలాంటిది ఇప్పుడు 99 పైసలకే భూములు ఇచ్చేస్తామని చెప్పడం బరితెగింపేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ఆస్తి? ఎవరికి 99 పైసలకిస్తారు? అలా ఇవ్వడానికి లోకేశ్‌కు ఏం హక్కుంది? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. వ్యవసాయ భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు 99 పైసలకిస్తారా? అని మండిపడ్డారు.

విశాఖ రీజనల్ డెవలప్‌మెంట్ పేరుతో స్టీల్ ప్లాంట్ భూముల మళ్లింపు

కొత్తగా విశాఖపట్నం రీజనల్ డెవలప్‌మెంట్ అంటూ నీతి ఆయోగ్ ఓ రిపోర్టు తయారు చేసిందని, దానిలో విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 2,500 ఎకరాలను నక్కపల్లిలో పరిశ్రమలు పెట్టడానికి ప్రైవేట్ వ్యక్తులకు మళ్లించండి... అని స్పష్టంగా ఉందని శ్రీనివాసరావు చెప్పారు. భూములను ఇష్టానుసారం ఇస్తున్నారని ప్రశ్నించినందుకు సీపీఎం నాయకుడు అప్పలరాజును తీసుకెళ్లి డిటైన్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పలరాజుపై కేసు లేదు, కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు... ఎవరినీ కలవనీయడం లేదని ధ్వజమెత్తారు. ఈ రకంగా ఎంతమందిని నిర్బంధించి, ఎన్ని అక్రమ కేసులు పెట్టి బెదిరించి రైతుల భూములను లాక్కుంటారని శ్రీనివాసరావు ప్రశ్నించారు. 'సీపీఎం నాయకులు వేరేవారి స్క్రిప్ట్ చదువుతున్నారని మంత్రి లోకేశ్ ఆరోపించడం సరికాదు. గత ప్రభుత్వంపై మేం పోరాటాలు చేస్తే ఒప్పు.. ఇప్పుడు మీ తప్పులను నిలదీస్తే తప్పా?' అని లోకేశ్‌ను శ్రీనివాసరావు ప్రశ్నించారు. కొత్త ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుంచి 31వ తేదీ వరకు ర్యాలీల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఈ నెల 14న కొత్త ఉపాధి చట్టం ప్రతులను భోగి మంటల్లో దహనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చదరపు అడుగుకు రూ.22,989.83

- అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ భవన వ్యయం ఇది
- ఆ పనులు రూ.103.96 కోట్లకు ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగింత

సాక్షి, అమరావతి: రాజధాని ప్రాంతంలో అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) భవన నిర్మాణ పనుల టెండర్లను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. రూ.103.96 కోట్లకు ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. రాజధాని ప్రాంతంలో ఏక్యూసీసీని ఏర్పాటుచేసి.. క్వాంటమ్ కంప్యూటర్లను ఎగుమతి చేసే స్థాయికి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతూ వస్తున్నారు. ఇందుకోసం 50 ఎకరాల్లో అమరావతి క్వాంటమ్ వ్యాలీ క్యాంపస్‌ను ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగానే రెండు ఎకరాల్లో ఏక్యూసీసీ భవన నిర్మాణానికి రూ.99.62 కోట్లను అంతర్గత అంచనా విలువగా నిర్ణయించి సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. అంచనా విలువ కంటే రూ.4.34 కోట్ల అధిక ధరకు అంటే.. రూ.103.96 కోట్లకు కోట్‌చేసిన ఎల్ అండ్ టీ ఎల్–1గా నిలిచింది. ఆ సంస్థకు పనులు అప్పగించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. భూకంపాలు వచ్చినా వాటి ప్రకంపనాల ప్రభావం ఏమాత్రం పడకుండా.. వాతావరణాన్ని నియంత్రించేలా ఏక్యూసీసీ భవనాన్ని నిర్మించాల్సి ఉంటుంది. అదే నిబంధనలతో ఆ భవన నిర్మాణానికి టెండర్లు పిలిచారు. జీ+1 పద్ధతిలో 4,201 చదరపు మీటర్ల (45,220 చదరపు అడుగులు) నిర్మిత ప్రాంతంతో ఈ భవనాన్ని నిర్మించాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ లెక్కన ఆ భవన నిర్మాణ పనులను చదరపు అడుగుకు రూ.22,989.83ల చొప్పున ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించినట్లు తెలుస్తోంది. నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు ఆ స్థాయిలో నిర్ణయించడంపై నిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. ఈ భవనాన్ని ఆర్నెల్లలో పూర్తిచేసి.. మరో 24 నెలల పాటు నిర్వహించాలని టెండర్లలో షరతు విధించారు. ఈ భవన నిర్మాణ వ్యయం అక్కడికే పరిమితమవుతుందా? లేదంటే సీఆర్‌డీఏ భవన వ్యయంలా భారీగా పెరిగిపోతుందా? అన్నది తేలాల్సి ఉంది.

90 వేల మంది దివ్యాంగులను అనర్హులుగా గుర్తించాం: మంత్రి కొండపల్లి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉన్న 8 లక్షల దివ్యాంగ పింఛన్లలో ఆరు లక్షల మంది అర్హతపై రీవెరిఫికేషన్ చేయగా, 90 వేల మందిని అనర్హులుగా గుర్తించినట్టు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి మాట్లాడుతూ.. రీవెరిఫికేషన్ ప్రక్రియలో లబ్ధిదారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మరో విడత పరిశీలన జరుగుతోందన్నారు. పొదుపు సంఘాల మహిళల ఆర్థిక సాధికారిత కోసం ప్రభుత్వం మైక్రో క్రెడిట్ ప్లాన్, యాన్యువల్ క్రెడిట్ ప్లాన్‌లను వేర్వేరుగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో మహిళలకు లోన్ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చి, ''మన డబ్బులు–మన లెక్కలో'' అనే మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ లావాదేవీలు అమలు చేయనున్నట్టు వివరించారు. అలాగే, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) తరహాలో స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు త్వరలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఉపాధి కల్పన పథకం (సీఎంఈజీపీ)ని ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. రూ.20 నుంచి రూ.30 లక్షలలోపు వ్యయం అయ్యే యూనిట్లకు సబ్సిడీ ఇచ్చే విధంగా బడ్జెట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాల కింద రూ.1,900 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, అందులో రూ.438 కోట్లు విడుదల చేశామన్నారు. ఎస్సీఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.900 కోట్లు ఇవ్వాల్సి ఉండగా అందులో రూ.230 కోట్లు మాత్రమే ఇచ్చామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో విడుదల చేస్తామన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు కంటే విజయవాడ చేరుకోవడం సులభం

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

మహారాణిపేట: భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కంటే వందే భారత్‌లో విజయవాడ చేరుకోవడం సులభమని విశాఖ ఉత్తర (బీజేపీ) ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. శుక్రవారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్టు కనెక్టింగ్ రోడ్లు పూర్తవడానికి సమయం పడుతుందన్నారు. విమానాశ్రయం కంటే అదనంగా రెండు వందే భారత్ రైళ్లు వేయాలని కోరానని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వెళ్లడానికి ప్రస్తుతం రెండున్నర గంటల సమయం పడుతుందన్నారు. విశాఖ ఎయిర్ పోర్ట్ మూసివేతకు తాను వ్యతిరేకమని తెలిపారు.

వైద్య పరికరాల నిర్వహణ అత్యంత అధ్వానం

వైద్య శాఖ మంత్రికి బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు ఫిర్యాదు

సాక్షి, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో వైద్య పరికరాల నిర్వహణ అత్యంత అధ్వానంగా తయారైందని వైద్యాధికారులు ఆక్షేపించారు. విజయవాడలోని ఆరోగ్య వర్సిటీలో శుక్రవారం అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపల్స్, బోధనాస్పత్రుల సూపరింటెండెంట్‌లతో ఉన్నతాధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. బోధనాస్పత్రుల్లో ఎదురవుతున్న సమస్యలను సూపరింటెండెంట్‌లు మంత్రి సత్యకుమార్, సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, వైద్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ముందు మొరపెట్టుకున్నట్టు తెలిసింది. ఆస్పత్రుల్లో పరికరాల నిర్వహణ సంస్థ సైరిక్స్ పనితీరు అసలేం బాగోలేదని అందరూ ఫిర్యాదు చేసినట్టు సమాచారం. పాడైపోయిన పరికరాలకు సకాలంలో మరమ్మతులు చేయట్లేదని, దీంతో రోగుల వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. నైపుణ్యం లేని వారిని సంస్థ ఇంజినీర్‌లుగా నియమించిందని వారికి పరికరాల నిర్వహణ చేతకావడం లేదని పలువురు సూపరింటెండెంట్‌లు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

జోస్ ఆలుక్కాస్
A TRADITION OF FINE JEWELLERY
62 YEARS OF TRUST
ఫ్లాట్
50% తగ్గింపు
బంగారు ఆభరణాల తరుగు ఛార్జీలపై
ఈ ఆఫర్ జనవరి 18 వరకు మాత్రమే
0% తరుగు ఛార్జీలు వెండి ఆభరణాలకు
మీ పాత 22 క్యారెట్ బంగారు ఆభరణాలను అధిక లాభాలతో ఎక్స్ఛేంజ్ చేసుకోండి
అతినవీన సరికొత్త డిజైన్లు
పెరుగుతున్న బంగారం ధరల నుంచి రక్షణ పొందడానికి ఇప్పుడే అడ్వాన్స్ బుకింగ్ చేసుకోండి
వజ్రాలపై 30% తగ్గింపు
15% తగ్గింపు ప్లాటినం ఆభరణాల తరుగు ఛార్జీలపై
*నియమ నిబంధనలు వర్తిస్తాయి
ఈ మకర సంక్రాంతికి, కొత్త ఆరంభాలను సంబరంగా జరుపుకుందాం.
JOS ALUKKAS
A TRADITION OF FINE JEWELLERY
ROAD NO.4/9, BRODIPET, GUNTUR. PH: 0863-2241916
OPP: RADIO STATION, M.G. ROAD, VIJAYAWADA. PH: 0866-2475916
josalukkasonline.comలో షాపింగ్ చేయండి

క్లుప్తంగా...

అక్రమ కేసులకు బెదరం

పిన్నెల్లి సోదరులతో కాకాణి, గోపిరెడ్డి ములాఖత్

నెల్లూరు రూరల్ : చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైఎస్సార్‌సీపీ భయపడేదిలేదని.. మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పినట్లుగా పోలీసులు, అధికారులు చట్ట విరుద్ధంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. నెల్లూరు కేంద్ర కారాగారంలో ఉన్న పిన్నెల్లి సోదరులను శుక్రవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి శుక్రవారం కాకాణి ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిని అన్యాయంగా 28 రోజులుగా జైల్లో పెట్టారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీని నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో తమ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించాలనే దుర్మార్గమైన కుట్రకు తెర తీశారని ఆయన ఆరోపించారు. 19 నెలల చంద్రబాబు ప్రభుత్వ పాలన చూసి ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. గోపిరెడ్డి మాట్లాడుతూ.. లోకేశ్ రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో దుర్మార్గాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అసలు సంబంధమేలేని కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను అరెస్టుచేసి వేధించడం దుర్మార్గమన్నారు.

కోడిని కోసినా.. కేక్ కట్ చేసినా కేసు

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల మీద దేశ చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా వింత కేసులు పెడుతున్నారని ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కోడి కోసుకుని మాంసాహారంతో విందు చేసుకున్నారన్న కారణంతో కొంతమంది కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.. ఈ కేసుల విషయం తెలిసి న్యాయమూర్తి కూడా ఆశ్చర్యపోయి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. కనుమ రోజు వైఎస్సార్‌సీపీకి చెందిన కుటుంబాలు కోడి కోసుకుని తిన్నా కేసు పెడతారేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వ అహంకారపూరిత విధానాల కారణంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. పోలీసులు బరితెగించి పొలిటికల్ బాస్‌ల ఆదేశాలతో చట్టాలు ఉల్లంఘిస్తున్నారు. పోలీసులు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకుని చట్టప్రకారం వ్యవహరించాలి. లేకపోతే వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. చట్టాలను ఉల్లంఘిస్తున్న పోలీసులను న్యాయస్థానాల ముందు నిలబెడతాం.

కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్‌గా నెల్లూరు వాసి

సాక్షి, న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) డిప్యూటీ కమిషనర్‌గా నెల్లూరు జిల్లాకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏటూరు భానుప్రకాష్‌రెడ్డి నియమితులయ్యారు. జాతీయ స్థాయిలో కీలకమైన రాజ్యాంగబద్ధ సంస్థలో నెల్లూరు జిల్లా వాసికి చోటు దక్కడం, ఇదే తొలిసారి. భానుప్రకాష్‌రెడ్డి స్వస్థలం నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇందుపూరు గ్రామం. సివిల్స్‌లో సత్తా చాటిన ఆయన.. 2004 నుంచి రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారిగా సేవలందిస్తున్నారు. గతంలో డిప్యుటేషన్‌పై మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడా సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్‌గా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీచేసింది. నేడు దేశ ఎన్నికల వ్యవస్థలో భానుప్రకాష్‌రెడ్డి కీలకపాత్ర పోషించనున్నారు.

ప్రజల ఆస్తులు దోచిపెట్టడానికే పీపీపీ

ప్రపంచంలో ఎక్కడాచూడని అతిపెద్ద స్కామ్ ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణ

చంద్రబాబు సర్కార్‌పై మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆగ్రహం

సాక్షి, అమరావతి: ప్రజల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానాన్ని ఎంచుకున్నారని మేధావులు, రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో నిర్మించిన ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేట్‌కు కట్టబెడుతూ ప్రపంచంలో ఎన్నడూ చూడని అతిపెద్ద స్కామ్‌కు తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 10 వైద్యకళాశాలలను ప్రైవేటీకరిస్తున్న చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రభుత్వ వైద్యకళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలోని ధర్నాచౌక్‌లో సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు భారీ స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ సహా వివిధ రాజకీయ పార్టీలు, నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకునేవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. దీక్షలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నేత పేర్ని నాని, ప్రభుత్వ వైద్యకళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, ఎన్.తులసిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాజర్, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు పానుగంటి చైతన్య, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనకు మద్దతు తెలుపుతున్న నాయకులు

100కి 150 శాతం తప్పుడు నిర్ణయం

గత వైఎస్ జగన్ ప్రభుత్వం 17 కొత్త వైద్యకళాశాలల ఏర్పాటు చేపట్టింది. వాటిలో కొన్ని కళాశాలల నిర్మాణం పూర్తయింది. ఇప్పుడు సీఎం చంద్రబాబు 10 కళాశాలలు ప్రైవేట్‌కు ఇస్తామనడం 100కి 150 శాతం తప్పుడు నిర్ణయం. కళాశాలలు ప్రభుత్వరంగంలో ఉంటే దానికి అనుబంధంగా ఉండే బోధనాస్పత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం అందుతుంది.

– **వడ్డే శోభనాద్రీశ్వరరావు,** మాజీమంత్రి, రైతుసంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్

పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి

ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి పాడిగేదెలాగా మార్చే నీచమైన ఆలోచన కలిగిన నాయకుడు చంద్రబాబు. ఆయన ఆలోచన మార్చుకునే వరకూ ప్రజలందరు ఉద్యమం చేయాలి. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి.

– **పేర్ని నాని,** మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత

దానం చేయడానికి మీ అబ్బ సొత్తు కాదు

ప్రభుత్వ ఆస్తుల్ని ప్రైవేటుకు ఇవ్వడంపై ప్రశ్నిస్తే 99 పైసలకు భూములు ఇచ్చేస్తా మీరెవరు అడగానికి అని లోకేశ్ అంటున్నారు. ఉచితంగా దానం చేయడానికి మీ అబ్బ సొత్తు కాదు. అంతలా దానం చేసుకోవాలని ఉంటే హెరిటేజ్, ఇంకా సొంత ఆస్తులను దానం చేసుకోవాలి.

– **వి.శ్రీనివాసరావు,** సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

మోసగాడినేనని నిరూపించుకుంటున్న లోకేశ్

గత ప్రభుత్వంలో వైద్య కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ విధానం తెస్తే తీవ్రంగా ఖండించిన లోకేశ్.. తాము అధికారంలోకి రాగానే రద్దుచేస్తామన్నారు. ఇప్పుడు మొత్తం కళాశాలలనే ప్రైవేట్‌కు ఇచ్చేస్తున్నారు. తండ్రిలాగా తాను కూడా మోసగాడినే అని లోకేశ్ నిరూపించుకుంటున్నారు.

– **విజయ్‌కుమార్,** ఐఏఎస్ మాజీ అధికారి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ప్రభుత్వం ప్రైవేట్‌కు ఇస్తున్న 10 వైద్యకళాశాలలు ఉన్న ప్రాంతాల్లో ఏడు అత్యంత వెనుకబడినవే. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పీపీపీ నిర్ణయాన్ని విరమించుకోవాలి. దీనిమీద ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

– **కె.ఎస్.లక్ష్మణరావు,** మాజీ ఎమ్మెల్సీ

ప్రపంచంలో ఎక్కడా చూడని కుంభకోణం

ప్రభుత్వ రంగంలోని 10 వైద్యకళాశాలలను ప్రైవేట్‌కు దోచిపెడుతున్న ఇలాంటి కుంభకోణాన్ని ప్రపంచంలో మరెక్కడా చూసి ఉండం. సంవత్సరానికి రూ.రెండువేల కోట్ల చొప్పున మూడేళ్లు ఖర్చుచేస్తే కళాశాలలన్నీ ప్రభుత్వరంగంలోనే అందుబాటులోకి వస్తాయి.

– **వి. లక్ష్మణరెడ్డి,** జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభుత్వాన్నే ప్రైవేట్‌కు ఇచ్చేయ్

18 నెలల నుంచి ప్రభుత్వం ప్రతి మంగళవారం అప్పులు చేస్తోంది. అన్నింటికి అప్పులు చేస్తున్న చంద్రబాబు వైద్యకళాశాలల కోసం రూ.3 వేలకోట్ల నుంచి రూ.4 వేలకోట్లు ఖర్చు చేయలేరా? ఎవరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ వ్యక్తులయితేనే కళాశాలలు మెరుగ్గా నిర్వహిస్తారని చెబుతున్నారు. అలాగైతే మొత్తం ప్రభుత్వాన్నే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పేయండి. వాళ్లే బాగా ప్రభుత్వాన్ని నడుపుతారు.

– **కె.రామకృష్ణ,** సీపీఐ జాతీయ కార్యదర్శి

చంద్రబాబు తగ్గకపోతే ప్రజలే ఆయన్ని తగ్గిస్తారు

వైద్యకళాశాలల ప్రైవేటీకరణపై చంద్రబాబు తగ్గకపోతే 2029లో ప్రజలే ఆయన్ని తగ్గిస్తారు. చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయం భవిష్యత్‌లో రాజ్యాంగంపైనా ప్రభావం చూపుతుంది. ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు.

– **జి.ఈశ్వరయ్య,** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

బాబు ప్రభుత్వానికి శరాఘాతం

పది వైద్యకళాశాలలను ప్రైవేట్‌పరం చేయాలన్న నిర్ణయం చంద్రబాబు ప్రభుత్వానికి శరాఘాతం అవుతుంది. రాష్ట్రంలో వైద్య శాఖ నిర్వీర్యం అయిపోయింది. రెండేళ్లు తిరగకుండానే రూ.3 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసిన చంద్రబాబు వైద్యకళాశాలలకు నిధుల్లేవంటున్నారు.

– **మల్లాది విష్ణు,** మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు

బిగిసిన సంకెళ్లకు బెదరని పిడికిళ్లు

బాబు సర్కారుపై గళమెత్తిన విద్యార్థి దళం... నల్ల రిబ్బన్లు, ఉరితాళ్లతో నిరసన

గాంధీనగర్(విజయవాడసెంట్రల్)/లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్)/నరసరావుపేట/కర్నూలు(సెంట్రల్): : ఉక్కు సంకెళ్లు బిగిసినా సంకల్పం సడలలేదు. పిడికిలెత్తిన విద్యార్థిలోకం బెదరలేదు. సర్కారు తీరుపై గళమెత్తి గర్జిస్తోంది. రెడ్ బుక్ రాజ్యాంగ పాలనపై సమరభేరి మోగిస్తోంది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు కదంతొక్కారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని నినదించారు. అక్రమ కేసులపై కన్నెర్రజేశారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేశారు. విద్యార్థి, యువజన సంఘాల నేతలపై రౌడీషీట్లు ఓపెన్ చేసి, అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడడాన్ని ఖండించారు. శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో విద్యార్థి, యువజన సంఘాల నేతలు నల్లరిబ్బన్లతో సంకెళ్లు వేసుకుని ప్రభుత్వానికి నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రవిచంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రాజేంద్ర బాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొరివి చైతన్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.వలరాజు, పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రౌడీషీట్లు తెరిచి అక్రమ అరెస్టలకు పాల్పడడం తగదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన 'మెగా డీఎస్సీ', 'జాబ్ క్యాలెండర్', నిరుద్యోగభృతి 'ఫీజు రీయింబర్స్‌మెంట్' హామీలను అమలు చేయాలని కోరడం నేరమా! అని ప్రశ్నించారు. విశాఖలో విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ రౌడీషీట్లను ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి శివారెడ్డి, పార్టీ యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.

గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న విద్యార్థి యువజన సంఘాల నేతలు

- గుంటూరు కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేశారు.
- పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గుజ్జర్లపూడి ఆకాష్‌కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నేతలు పాల్గొన్నారు.
- చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలైనా ఇవ్వాలని.. లేదా నెలకు నిరుద్యోగ భృతి రూ.3 వేలైనా ఇవ్వాలంటూ విద్యార్థి, యువజన సంఘాల వేదిక కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఉరితాళ్లతో వినూత్న నిరసన చేపట్టింది. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్ పాల్గొన్నారు.

రాయలసీమ ఎత్తిపోతలకు ముచ్చుమర్రితో పోలికా?

- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపాటు
- 3 టీఎంసీలకు.. 0.3 టీఎంసీలకు తేడా తెలియదా?
- మిడిమిడి జ్ఞానంతో తప్పుడు మాటలు మాట్లాడతారా?
- సీమ ఎత్తిపోతలే అవసరం లేదన్న మంత్రుల వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం
- ఈ వివాదం నుంచి డైవర్షన్ కోసమే తెరపైకి రాజధాని అంశం
- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే రెండో విడత భూ సేకరణా?

సాక్షి, అమరావతి : రాయలసీమ ఎత్తిపోతలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో సీఎం చంద్రబాబు బాగోతం బట్టబయలవడంతో దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ఎదురుదాడి చేయడంపై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుతో రాయలసీమ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. అసలు రాయలసీమ ఎత్తిపోతల అవసరమే లేదన్న మంత్రుల వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మరోవైపు ముచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట్ ఒకటే అంటూ మీడియాతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రులు పచ్చి అబద్ధాలను వల్లె వేస్తున్నారని మండిపడ్డారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల సామర్థ్యం 0.3 టీఎంసీలు.. రాయలసీమ ఎత్తిపోతల సామర్థ్యం 3 టీఎంసీలు.. ఆ మాత్రం కూడా తెలియదా.. అంటూ దెప్పిపొడిచారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల కూడా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించింది కాదా? అంటూ నిలదీశారు. అవగాహన లేకుండా మిడిమిడి జ్ఞానంతో మంత్రులు చెబుతున్న అబద్ధాలను ఎల్లో మీడియా ప్రచారం చేస్తుండటాన్ని తప్పు పట్టారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా వైఎస్ జగన్‌కు మంచి పేరొస్తుందన్న అక్కసుతోనే ఆ ఎత్తిపోతలపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు విభజిత రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా ఉన్న చంద్రబాబు, రాయలసీమకు చేసిన మేలు శూన్యమని తేల్చి చెప్పారు. అన్ని ప్రాంతాలు బాగుండాలన్నదే వైఎస్ జగన్ తపన అని, తెలంగాణా వినియోగించుకున్నట్టే.. కృష్ణా జలాలతో రాయలసీమలో ప్రాజెక్టుల కింద ఆయకట్టును స్థిరీకరించడానికే రాయలసీమ ఎత్తిపోతల చేపట్టారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు కేవలం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం దాన్ని రద్దు చేయడం తీరని ద్రోహమని ఆక్షేపించారు.

రైతులకు మంచి జరగాలన్నదే మా విధానం

తన కాంట్రాక్టుల కోసం పోలవరం ప్రాజెక్టునే నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదేనని శ్రీకాంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. రాయలసీమ ఎత్తిపోతలపై చంద్రబాబు నిర్వాకం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మళ్లీ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారని.. మళ్లీ రాజధాని అంశాన్ని కొత్తగా తెరపైకి తీసుకువస్తున్నారన్నారు. రాజధానికి తాము వ్యతిరేకం కాదని, అక్కడ రైతులకు మంచి జరగాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు. తొలి విడతలో రాజధానికి భూములిచ్చిన రైతులకు న్యాయం జరగలేదని, దాంతో ఆవేదన చెందిన ఓ రైతు మంత్రి సమక్షంలో గుండె ఆగి చనిపోయారని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండో విడత భూ సేకరణకు వెళ్లడాన్ని తాము తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో విమర్శలు చేసి, రాయలసీమ ఎత్తిపోతల అంశాన్ని తప్పుదోవ పట్టించొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుని రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయడం ముమ్మాటికీ తప్పేనని పునరుద్ఘాటించారు. ఏడాదిలోగా దాన్ని పూర్తి చేసే అవకాశం ఉంది కాబట్టి.. తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయలేని పక్షంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే వాయు వేగంతో రాయలసీమ ఎత్తిపోతలను పూర్తి చేస్తుందన్నారు.

దరఖాస్తుతో.. దేవుడి భూములు!

పట్టణాల్లో విలువైన వ్యవసాయేతర దేవుడు భూముల పందేరానికి పచ్చ జెండా

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ ఆధీనంలోని వివిధ ఆలయాలు, సత్రాలు, మఠాలు, ఇతర ధార్మిక సంస్థల పేరిట ఉన్న విలువైన వ్యవసాయేతర భూములు, స్థలాలను ఎలాంటి బహిరంగ వేలం లేకుండా లీజుకు ఇవ్వడం, ఇప్పటికే ఉన్న లీజులను పొడిగించేందుకు అనుమతిస్తూ కూటమి ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. లాభాపేక్ష లేకుండా 20 ఏళ్ల పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిన సంస్థలు కేవలం దరఖాస్తు చేసుకుంటే చాలు.. ఐదేళ్ల వరకు లీజుకివ్వడం లేదంటే పాత లీజులు పొడిగించే అధికారాన్ని దేవదాయ శాఖ కమిషనర్‌కు కల్పించింది. లీజు ఐదేళ్లకు మించితే ఆ అధికారాన్ని దేవదాయ శాఖ మంత్రి చైర్మన్‌గా ఉండే ధార్మిక పరిషత్‌కు కల్పించింది. అయితే గతంలో దేవదాయ శాఖ జారీ చేసిన జీవో 426 ప్రకారం దేవాలయాలకు సంబంధించిన వ్యవసాయేతర భూములను కేవలం బహిరంగ వేలం ద్వారా మాత్రమే లీజుకు ఇవ్వాలని నిర్దేశించడం గమనార్హం.

నిన్న ఆమోదం.. నేడు జీవో..

రాష్ట్రంలో వివిధ ఆలయాల పేరిట ఉన్న లక్షల ఎకరాల దేవుడి భూములను ఎలాంటి వేలం లేకుండా ధార్మిక సంస్థల పేరిట కావాల్సిన వారికి నేరుగా పందేరం చేసేందుకు పచ్చజెండా ఊపుతూ చంద్రబాబు ప్రభుత్వం 2025 మే 2వతేదీన ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. 30 రోజుల పాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు పేర్కొంది. దాదాపు 8 నెలల తర్వాత తుది మార్గదర్శకాలను గురువారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించగా.. శుక్రవారం జీవో ఎంఎస్ నెంబరు 15 ద్వారా అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే లీజు ధరలను సైతం స్పష్టంగా వెల్లడించకపోవడం గమనార్హం. అధికారుల విచక్షణ మేరకు లీజు ధరలపై నిర్ణయం తీసుకునే అధికారం కల్పించింది.

4.67 లక్షల ఎకరాల దేవుడి భూములు...

రాష్ట్రంలో దేవదాయశాఖ పరిధిలో ఆలయాలు, సత్రాలు, మఠాలు పేరిట మొత్తం 4.67 లక్షల ఎకరాల భూములున్నాయి. అందులో పట్టణ ప్రాంతాల్లో 4,244 ఎకరాల మేరకు అత్యంత విలువైన వ్యవసాయేతర భూములున్నాయి. వీటిలో 1.55 కోట్ల చదరపు గజాలు ఖాళీ భూములుగానూ, మరో 50 వేల చదరపు గజాలు కట్టడాల రూపంలో ఉన్నాయి.

ఆధ్యాత్మిక విధ్వంసకారుడు చంద్రబాబే

- బీఆర్ నాయుడు వచ్చాక తిరుమల ప్రతిష్ట దిగజారుతోంది
- మద్యం బాటిళ్లు చూపించిన కోటి పైనే అక్రమంగా కేసు
- ఎడిట్ చేసిన సీసీ టీవీ ఫుటేజ్‌తో వైఎస్సార్‌సీపీ మీద బురద
- ఏకంగా కేబినెట్ మీటింగ్‌లో చంద్రబాబు దిశానిర్దేశం
- బాబు ఆదేశాలతోనే కోటి, మోహన్ కృష్ణ, నవీన్‌పై అక్రమ కేసులు
- దమ్ముంటే సీసీ టీవీ పూర్తి ఫుటేజీ బయటపెట్టాలి
- వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి : ఏపీలో ఆధ్యాత్మిక విధ్వంసకారుడు చంద్రబాబే అని, బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయిన నాటి నుంచి తిరుమల ప్రతిష్ట రోజురోజుకీ దిగజారిపోతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, న్యాయవాది చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్త కోటి, సోషల్ మీడియా కార్యకర్త నవీన్‌తో కలిసి శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భూమన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. తిరుమలలో తాగి పడేసిన ఖాళీ మద్యం బాటిళ్లు ఉన్నాయని వీడియో తీసి టీటీడీ నిఘా వ్యవస్థ వైఫల్యాన్ని ప్రపంచానికి తెలియజెప్పిన కోటి అనే వ్యక్తి పైనే చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసుతో పాటు దేశద్రోహం కేసు కూడా పెట్టింది. దేశద్రోహం కేసు ఎలా పెడతారని మేజిస్ట్రేట్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, బీఆర్ నాయుడి ఆదేశాలతో ఎడిటింగ్ చేసిన వీడియోలతో వైఎస్సార్‌సీపీ నాయకులను దోషులుగా చిత్రీకరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీపై బురదజల్లుతున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్‌సీపీని హిందూ వ్యతిరేక పార్టీగా ముద్ర వేయాలన్న కుటిల యత్నాలు జరుగుతూనే ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ హయాంలో టీటీడీ పవిత్రతను కాపాడితే ఏడాదిన్నరలోనే పూర్తిగా సర్వనాశనం చేశారు. దీనిపై ఎక్కడైనా చర్చకు మేం సిద్ధం.

బీఆర్ నాయుడి ప్రైవేట్ సైన్యం పనే!

నిజంగా బీఆర్ నాయుడు భక్తిపరుడే అయితే, ఆయనకు దమ్ముంటే పూర్తి నిడివి గల సీసీ టీవీ ఫుటేజ్‌లు బయటపెట్టాలి. మద్యం బాటిళ్లు కోటినే పెట్టినట్టు చూపించాలి. ఒకవేళ కోటినే వాటిని తీసుకొస్తే, భద్రతా సిబ్బంది కళ్లు గప్పి ఎలా తీసుకురాగలిగాడో కూడా చెప్పాలి. ఈ ఘటన తర్వాత పోలీసులకు తిరుమలలో 25 గోనె సంచుల్లో మద్యం బాటిళ్లు దొరికిన మాట వాస్తవమా కాదా అనేది ఆత్మసాక్షిగా ప్రమాణం చేసి బాబు ప్రభుత్వం చెప్పాలి. ఈ విషయం కూడా మాకు తెలిసినా తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లుతుందని బయటకు చెప్పలేదు. ఈ ఘటనలన్నీ చూస్తుంటే బీఆర్ నాయుడి ప్రైవేట్ సైన్యమే కొండపై మద్యం తాగి సీసాలు పడేసి ఉంటుందని అనుమానం కలుగుతోంది. ఈ నెల 4న కౌస్తుభం అతిథి గృహం పక్కన పదుల సంఖ్యలో ఖాళీ మద్యం సీసాలు కనిపించడంతో హిందువులంతా ఆందోళన చెందారు. ఈ ఘటనకు కారకులపై చర్యలు తీసుకుంటామని టీటీడీ చీఫ్ పీఆర్వో, పోలీస్ శాఖ ప్రకటనలు చేశారు. తిరుమల పవిత్రతను కాలరాసేలా బీఆర్ నాయుడి ప్రైవేట్ సైన్యం చేస్తున్న దురాగతాలను ప్రజలంతా చూస్తూనే ఉన్నారు. దీంతో ఈ విషయాన్ని పక్కదారి పట్టించడానికి చంద్రబాబు, బీఆర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. ఎస్పీ ఆఫీసు ప్రకటనకు భిన్నంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే మందు బాటిళ్లు పడేశారని, ఈ వార్తను సాక్షి విలేకరి కవర్ చేశాడని, నవీన్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో ప్రచారం చేశాడంటూ తప్పుడు కేసులు పెట్టారు. కేబినెట్ మీటింగ్‌లో చంద్రబాబే ఈ విషయాన్ని లేవనెత్తి వైఎస్సార్‌సీపీపై బురదజల్లాలని డైరెక్షన్ ఇచ్చాడు. వెంటనే ఎల్లో మీడియా 'వైఎస్సార్‌సీపీ ఆధ్యాత్మిక విధ్వంసం' అంటూ తప్పుడు కథనాలతో దుష్ప్రచారం మొదలుపెట్టింది. ఇదంతా భూమన కరుణాకర్ రెడ్డి చేశాడని కొంతమంది తప్పుడు ప్రచారం మొదలు పెట్టారు.

వాళ్లను పోలీసులు కొట్టి వేధిస్తున్నారు

41 ఏ నోటీసులు ఇవ్వడంతో మోహన్‌ కృష్ణ తన భార్య, అడ్వకేట్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కి వెళితే.. అతన్ని, కోటిని దేవలోక్ అనే సంస్థ దగ్గర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సిగ్గుచేటు (అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన వీడియోలను భూమన ప్రదర్శించారు). వారు చెప్పినట్టు వాంగ్మూలం ఇవ్వాలని, లేదంటే గోర్లు పీకుతామని, థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తామని కోటిని సీఐ శ్రీరాములు వేధించాడు. బాటిల్స్ తాను వేయలేదని చెప్పినా వినకుండా స్టేషన్‌లో హింసించారు. వైఎస్సార్‌సీపీ ధర్నాను కవర్ చేస్తున్న సాక్షి వీడియోగ్రాఫర్ మోహన్ కృష్ణను డీఎస్పీ ప్రసాద్ బండబూతులు తిడుతూ తీవ్రంగా హింసించాడు.

నన్ను అరెస్టు చేయాలని కుట్ర

నన్ను అక్రమంగా అరెస్ట్ చేయడానికి జరుగుతున్న కుట్రలో భాగంగానే మా పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారు. దానికోసం ఏకంగా చంద్రబాబే రంగంలోకి దిగాడు. న్యాయమూర్తులు ఉన్నారు కాబట్టి మేము బతికి బట్టకడుతున్నాం. లేదంటే చంద్రబాబు ప్రభుత్వం మాకు జైళ్లే ఆవాస కేంద్రాలుగా మార్చేది. నన్ను అరెస్ట్ చేసినా ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదు. కొండ మీద ఏ అరాచకం జరిగినా భూమన కరుణాకర్ రెడ్డి సైన్యం పనిచేస్తూనే ఉంటుంది.

మంత్రివర్గ 'విస్తర'ణ!

ఊపందుకున్న ఊహాగానాలు

- ఈ నెలాఖరున విస్తరణ ఉంటుందని టీడీపీ లీకులు
- రాజధాని వ్యవహారాలు చూసే కీలక మంత్రికి ఉద్వాసన
- ఆరుగురు మంత్రులపై వేటు వేస్తారని ప్రచారం
- కొత్తగా నాగబాబు, పల్లా శ్రీనివాస్, ప్రశాంతి, కళా వెంకట్రావుకు అవకాశం



సాక్షి, అమరావతి: కూటమి మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు జరుగుతాయనే ప్రచారం మళ్లీ ఊపందుకుంది. ఆరు నెలల క్రితం ఇలాంటి హడావుడే జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు టీడీపీ శిబిరం ఈ నెలాఖరులో మార్పులు ఉంటాయని లీకులు ఇస్తోంది. సుమారు పది మంది మంత్రులకు ఉద్వాసన పలుకుతారనే చర్చ జోరుగా సాగుతోంది. చంద్రబాబు కూడా మంత్రివర్గ సమావేశాల్లో తరచూ మంత్రులు సరిగా పని చేయడంలేదని, పని చేయని వారిని మార్చేస్తానని చెబుతున్న విషయం తెలిసిందే. దీంతో మంత్రుల్లో అసహనం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం, సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తుంటే దాన్ని తమపై మోపి నిందిస్తున్నారని ప్రైవేటు సంభాషణల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నింటికీ తమనే సాకుగా చూపించి ఆయన తప్పులను కవర్ చేసుకుంటున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే చంద్రబాబు మాత్రం తనదైన శైలిలో వారిపై తరచూ అసహనం వ్యక్తం చేస్తూ తాను వారిపై మండిపడినట్లు, హెచ్చరించినట్లు మీడియాకు లీకులు ఇస్తూనే ఉన్నారు. తద్వారా ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కొంతవరకూ డైవర్ట్ చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం టీడీపీ లీకులపై ఆ పార్టీలో అంతర్గతంగా ఎక్కువ చర్చ జరుగుతోంది. జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవడం తప్పనిసరి అని చెబుతున్న నేపథ్యంలోనే మంత్రివర్గ విస్తరణ ఊహాగానాలకు బలం చేకూరుతోంది. ఇప్పటికే నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. జనసేనకు 4 మంత్రి పదవుల్లో భాగంగా నాగబాబుకు ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతోంది.

వీరికి అవకాశం దక్కుతుందా?

ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పల్లా శ్రీనివాసరావును మంత్రివర్గంలో తీసుకోవడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు తనయుడు లోకేశ్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా మారడంతో మంత్రి పదవి పక్కా అని చెబుతున్నారు. నెల్లూరు జిల్లా నుంచి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి అవకాశం ఇస్తారని ఇది లాంఛనమేనని తెలుస్తోంది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో చంద్రబాబు, లోకేశ్‌కు మంచి ఆర్థిక దోస్తీ కుదరడంతో ఆయన సతీమణికి మంత్రి పదవి ఇవ్వడం ఖరారైందని సమాచారం. మార్చిన వారిని బట్టి ఆయా జిల్లాల్లో సీనియర్లు, సామాజిక సమీకరణలను బట్టి కొత్త వారికి అవకాశం దక్కే అవకాశం ఉంది. విజయనగరం జిల్లా నుంచి కళా వెంకట్రావు, చిత్తూరు జిల్లా నుంచి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పశ్చిమగోదావరి నుంచి పితాని సత్యనారాయణ పేర్లు వినిపిస్తున్నాయి. గుంటూరు, విజయనగరం, అనంతపురం జిల్లాల నుంచి పలువురికి అవకాశం దక్కనుందని ప్రచారం జరుగుతోంది.

చినబాబుతో పొసగకపోవడం సీనియర్లకు మైనస్

చంద్రబాబుకు సన్నిహితులుగా ఉంటున్నా ఆయన కుమారుడు చినబాబుతో పొసగకపోవడం పలువురు సీనియర్లకు మైనస్‌గా మారింది. ప్రస్తుతం వారు మంత్రివర్గంలో ఉన్నా గతంలో మాదిరిగా ఆయన మాట చెల్లుబాటయ్యే పరిస్థితి లేదు. దీనికితోడు అంతర్గతంగా జరిగిన పలు పరిణామాలు వారికి వ్యతిరేకంగా మారిపోయాయి. పనితీరు అధ్వానంగా ఉందనే కారణంతో కోనసీమ మంత్రి, ఉత్తరాంధ్ర మహిళా మంత్రిని, సమీకరణలు మారడంతో ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఒక మహిళా మంత్రిపైనా చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని ఆమెను తప్పిస్తారని చర్చ జరుగుతోంది.

వీరికి ఉద్వాసన తప్పదా?

టీడీపీ తరఫున మంత్రులుగా ఉన్న వారిలో రాజధాని వ్యవహారాలు చూస్తున్న కీలక మంత్రితోపాటు గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసిన సీనియర్ మంత్రి, గత ఎన్నికలకు ముందు టీడీపీలోకి ఫిరాయించిన ఇద్దరు మంత్రులు, పనికిరాని వ్యక్తిగా చంద్రబాబుతో ముద్ర వేయించుకున్న కోనసీమ మంత్రి, ఇటీవలే పలు వివాదాల్లో చిక్కుకున్న ఉత్తరాంధ్ర మహిళా మంత్రిపై వేటు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. చంద్రబాబుకు బాగా దగ్గరగా ఉండే రాజధాని వ్యవహారాలు చూసే మంత్రిని ఈసారి తప్పిస్తారనే చర్చ అంతటా కలకలం రేపుతోంది. రాజధాని రైతుల్లో ఆయనపై ఆగ్రహం వ్యక్తమవుతుండడంతో ప్రత్యామ్నాయంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఇప్పటికే అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని పనుల మంత్రిని పక్కనపెట్టి కేవలం సీఆర్‌డీఏ వ్యవహారాలు అప్పగించే యోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలిసింది.

63మంది మావోయిస్టుల లొంగుబాటు

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో 63మంది మావోయిస్టులు లొంగిపోయారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వీరిలో 18మంది మహిళలు కూడా ఉన్నారు. వీరందరూ దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ ఎదుట శుక్రవారం లొంగిపోగా ఆయన వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ మెంబర్ మోహన్ కడ్తీ, మహిళా మావోయిస్టులు ద్రౌపతి, హుంగీ అలియాస్ అంకిత తదితరులు ఉన్నారు. కాగా, రూ.8 లక్షలు, రూ.5 లక్షలు రివార్డు కలిగిన ఏడుగురు చొప్పున ఉండగా, మిగతా వారిపై రూ.2 లక్షలు, రూ.లక్ష చొప్పున రివార్డు ఉందని ఎస్పీ తెలిపారు. వీరంతా జిల్లాలోని దర్బా డివిజన్, దక్షిణ బస్తర్, పశ్చిమ బస్తర్, ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారని వెల్లడించారు.

గ్యాస్ జోన్ కూలడంతో తగ్గిన బ్లో అవుట్

6 లక్షల క్యూ.మీ. గ్యాస్ బర్న్.. రూ.10 కోట్లకు పైనే నష్టం

బ్లో అవుట్ వెల్ వద్ద కొనసాగుతున్న రెస్క్యూ టీమ్ ఆపరేషన్లు

మలికిపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఇటీవల సంభవించిన బ్లో అవుట్‌కు సంబంధించి పలు అంశాలు బయటకు వస్తున్నాయి. అధిక ఒత్తిడి కారణంగా సంభవించిన బ్లో అవుట్ సమయంలో 5 వేలకు పైగా పీఎస్ఐ (పౌండ్స్ స్క్వేర్ ఇంచెస్) ఒత్తిడితో గ్యాస్ బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెల 5న ఉదయం 11 గంటల నుంచి 6వ తేదీ తెల్లవారుజాము వరకూ గ్యాస్ ఒత్తిడి కొనసాగింది. దీని కారణంగా జోన్ నుంచి వెల్‌కు ఉన్న మార్గం మూసుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే బ్లో అవుట్ తగ్గిందని ఓఎన్జీసీ వర్గాలు భావిస్తున్నాయి. లేకుంటే బ్లో అవుట్ ఇంత తొందరగా తగ్గే అవకాశం లేదని చెబుతున్నారు. జోన్ కూలిపోయినట్లు అంచనా వేసి, బావిని ఇక శాశ్వతంగా మూసివేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భూమి లోపల సంభవించిన సాంకేతిక సమస్యలతో నేరుగా అధిక ఒత్తిడితో గ్యాస్ రావడంతో బ్లో అవుట్ సంభవించింది. ఇలా బ్లో అవుట్ అయిన బావుల నుంచి రోజుకు లక్షా 50 వేల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బర్న్ అవుతుందని అంచనా. ఈ మేరకు గత ఐదు రోజుల్లో సుమారు 6 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ బర్న్ అయినట్లు తెలుస్తోంది. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.10 కోట్లకు పైగా ఉంటుంది. కాగా, బావి వద్ద ఓఎన్జీసీ రెస్క్యూ టీమ్ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. వెల్ మౌత్ వద్దకు సిబ్బంది చేరుకున్నప్పటికీ అక్కడ మంటల తీవ్రతకు రిగ్ ఐరన్ పరికరాలు కరిగి ముద్దగా మారిపోయాయి. వీటిని ప్రత్యేక కట్టర్లతో అత్యంత జాగ్రత్తగా కట్ చేసి, వెల్ మౌత్ తెరవాల్సి ఉంటుంది. అనంతరం, బావి పరిస్థితిని అంచనా వేసి, మూసివేతకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఇంజినీర్లు చెబుతున్నారు.

అస్మదీయులను దాచేసి.. మాపైనే బాణాలా?

రెండువేల మందిలో మమ్మల్ని ప్రశ్నిస్తారా..?

- ఇసుక మాఫియా వ్యవహారంలో మంత్రి నారాయణపై సొంత పార్టీ నాయకుల ఆగ్రహం
- టెలికాన్ఫరెన్స్‌లో నెల్లూరు నాయకుల పేర్లు ప్రస్తావించడంపై అసహనం

సాక్షి టాస్క్‌ఫోర్స్: ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో మంత్రి పొంగూరు నారాయణ తీరుపై సొంత పార్టీ నాయకుల్లోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంలో అస్మదీయులను వదిలేసి టెలికాన్ఫరెన్స్‌లో తమను ప్రశ్నించడం ఏమిటని సొంత పార్టీ నాయకులు మంత్రిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వర్గాల కథనం ప్రకారం మంత్రి నారాయణ గురువారం పార్టీ కార్యకర్తల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దాదాపు రెండు వేల మంది కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ ఇసుక తవ్వకాలపై నాలుగు వీడియోలు తనకు వచ్చాయన్నారు. ఇసుక అక్రమ రవాణాలో మన పార్టీ వాళ్లే ఉన్నారని పోలీసుల విచారణలో తేలిందని కూడా పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ముగ్గురు పేర్లు పోలీసు విచారణలో బయటపడ్డాయన్నారు. అందులో నెల్లూరు టీడీపీ అధ్యక్షుడు, 4వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మామిడాల మధు, మూడో డివిజన్‌కు చెందిన మరో ఇద్దరు పేర్లు ఉన్నాయన్నారు. తస్మాత్.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ క్రమంలో మధు మాట్లాడుతూ తన ప్రమేయం ఏదీ లేదని మంత్రికి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. నిజానికి ఇసుక అక్రమ తవ్వకాల్లో ప్రధాన సూత్రధారుల్లో ఒకరు ఓ దేవాలయ చైర్మన్ పదవికి ప్రతిపాదితుల జాబితాలో ఉన్నారు. నారాయణకు అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తికి అల్లుడు కూడా ఉన్నట్లు ప్రచారం ఉంది. వారి పేర్లను ప్రస్తావించకుండా తమను టార్గెట్ చేయడం ఏమిటని టీడీపీ ముఖ్య నేతలు నారాయణపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో అందరిని సమానంగా చూస్తే బాగుంటుందని పార్టీ నేతలే గుసగుసలాడుతున్నారు. ఏదైనా అవినీతి, అక్రమాలు ఉంటే తమను పిలిచి అడగాలి కానీ, ఇలా రెండు వేల మంది పాల్గొన్న కార్యకర్తల టెలికాన్ఫరెన్స్‌లో తమను ఉద్దేశించి నారాయణ మాట్లాడ్డంపై టీడీపీ ముఖ్య నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గతంలో జరిగిన ముఖ్యనేతల టెలికాన్ఫరెన్స్‌లో కూడా మంత్రి నారాయణ ఇదే ధోరణితో అస్మదీయుల తప్పులను కప్పిపుచ్చుకుంటూ మాట్లాడారని చర్చించుకుంటున్నారు.

నవీన్‌కృష్ణకు మధ్యంతర బెయిల్

విజయవాడలీగల్: మద్యం అక్రమ కేసులో గుంటూరు జైలులో రిమాండ్‌లో ఉన్న నవీన్‌కృష్ణకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. నవీన్‌కృష్ణ తరఫున న్యాయవాది నాగేంద్రరెడ్డి హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. నవీన్‌కృష్ణ భార్య గర్భవతి కావడంతో ఆమెను చూసుకునేందుకు నెలరోజులు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో న్యాయ స్థానం పలు షరతులతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. పాస్‌పోర్టును న్యాయస్థానంలో అప్పగించడంతో పాటు ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలని సూచించింది. విచారణాధికారి కోరినప్పుడు విచారణకు రావాలని, అలాగే రూ.20వేల చొప్పున ఇద్దరు పూచీకత్తులు విజయవాడ ఏసీబీ కోర్టుకు సమర్పించాలని సూచించింది. దీంతో విజయవాడ ఏసీబీ కోర్టులో నవీన్‌కృష్ణ తరఫున దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు.

చరిత్రకు సజీవ సాక్ష్యాలు లైట్ హౌస్‌లు

- మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు
- విశాఖలో 3వ జాతీయ లైట్ హౌస్ ఫెస్టివల్ ప్రారంభం

లైట్‌హౌస్ ఫెస్టివల్‌లో పాల్గొన్న వెంకయ్యనాయుడు

ఏయూక్యాంపస్: చరిత్ర, నాగరికతలకు సజీవ సాక్ష్యాలుగా లైట్‌హౌస్ (దీప స్తంభాలు) నిలుస్తాయని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. విశాఖ బీచ్ రోడ్డులోని ఎంజీఎం పార్క్‌లో రెండు రోజులు నిర్వహించనున్న 3వ భారతీయ లైట్‌హౌస్ ఫెస్టివల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రోడ్డు మార్గం కంటే ప్రాచీనమైన సముద్రయానానికి లైట్ హౌస్‌లు దిక్సూచిగా నిలిచాయన్నారు. మత్స్యకారులు, నావికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడంలో లైట్ హౌస్‌లు ప్రధాన భూమిక పోషించాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన ఘన వారసత్వ సంపదగా నిలిచే లైట్ హౌస్‌ల ప్రాధాన్యతను చాటే విధంగా ఈ ఫెస్టివల్‌కు శ్రీకారం చుట్టారన్నారు. కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 205 లైట్ హౌస్‌లు ఉన్నాయని, వాటిలో 75 అభివృద్ధి చేసి లైట్ హౌస్ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 2014లో లైట్ హౌస్‌లను సందర్శించినవారి సంఖ్య 4లక్షలు కాగా, నేడు 20 లక్షలకు పెరిగిందని వివరించారు. ఇప్పటికే గోవా, పూరీలలో రెండు లైట్ హౌస్ ఫెస్టివల్స్ నిర్వహించి, మూడో కార్యక్రమాన్ని విశాఖలో ఏర్పాటు చేశామన్నారు. మన దేశం 2047 నాటికి అత్యుత్తమ 5 షిప్ బిల్డింగ్ దేశాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్, విశాఖ పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ అంగముత్తు, విశాఖ మేయర్ పీల శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో ఈశాన్య రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

భూములు లాక్కొని వీధిన పడేస్తారా..?

టీడీపీ కార్యాలయంలో రైతుల ని'వేదన'

టీడీపీ కార్యాలయానికి వచ్చిన పాగురుపల్లె గ్రామస్తులు

గుడుపల్లె: తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన పాపానికి దరఖాస్తు, పట్టా భూములు లాక్కుని తమను వీధిన పడేశారని చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలంలోని పాగురుపల్లె రైతులు మండిపడ్డారు. పరిశ్రమల పేరిట భూములను లాక్కోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వాపోయారు. గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయానికి వచ్చి తమ ఆవేదనను వెలిబుచ్చారు. పరిశ్రమలకు ప్రస్తుతం 115 ఎకరాలు 50 మంది రైతుల నుంచి లాక్కోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆక్రోశించారు.టీడీపీ నాయకులు ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

పోలీసులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

పిఠాపురం: శాంతిభద్రతల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న పిఠాపుర సంక్రాంతి మహోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..అభివృద్ధికి కేరాఫ్‌గా పిఠాపురాన్ని మారుస్తానన్నారు. తాను ఏ రోజూ సినిమాల్లో నటించాలని, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదని, అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదని చెప్పారు. గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. పిఠాపురంలో ఏ చిన్న ఘటన జరిగినా దానిని వైరల్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. జనసేన కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ హెడ్ క్వార్టర్ మంగళగిరి అయితే.. ఐడియలాజికల్ హెడ్ క్వార్టర్ మాత్రం పిఠాపురమేనని, ఏటా ఈ నియోజకవర్గంలోనే జనసేన ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు.

చెరువులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

నగరం: ఓ ఆర్టీసీ బస్సు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు అంతా సురక్షితంగా బయటపడ్డారు. బాపట్ల జిల్లా నగరం మండలంలోని చిరకాలవారిపాలెం రహదారి మలుపు వద్ద శుక్రవారం జరిగిన ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు.. బాపట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రేపల్లె వెళ్తుండగా చిరకాలవారిపాలెం మలుపు వద్ద అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో బస్సులో సుమారు 35 మంది ఉన్నారు. స్థానికులు అత్యవసర ద్వారం నుంచి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. బస్సు స్టీరింగ్ సమస్య వల్ల అదుపుతప్పి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

కార్గో సామర్థ్యం పెంపునకు ప్రణాళిక రూపొందించాలి

వీపీఏను సందర్శించిన కేంద్ర పోర్టుల శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్

పోర్టులో కార్యకలాపాల్ని పరిశీలిస్తున్న విజయ్‌కుమార్

సాక్షి, విశాఖపట్నం: కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి.. వాటిని అమలు చేసే దిశగా అడుగులు వేయాలని విశాఖ పోర్టు అధికారులను కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ)ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విశాఖ పోర్టు అభివృద్ధి పనులను చైర్మన్ డా.అంగముత్తు వివరించారు. కార్గో హ్యాండ్లింగ్‌లో ఇతర పోర్టుల నుంచి ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. పోర్టు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని విజయ్‌కుమార్ సూచించారు.

ఊయల చీర మెడకు చుట్టుకొని బాలిక మృతి

సత్తెనపల్లి: ప్రమాదవశాత్తు ఊయల చీర మెడకు చుట్టుకుని ఓ బాలిక మృతి చెందిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని క్రిస్టియన్ పేటకు చెందిన అంకాళ్ల రిషిత(14) గురువారం ఇంటిపై అంతస్తులో చిన్నపిల్లల కోసం కట్టిన ఊయల ఎక్కి బిస్కెట్లు తింటూ ఊగుతుండగా.. ప్రమాదవశాత్తు చీర మెడకు చుట్టుకోవడంతో స్పృహ కోల్పోయింది. హుటాహుటిన వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రిషిత పట్టణంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. కుమార్తె మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

ఐవీఎఫ్ రాజధాని.. తమిళనాడు!



ఆ రాష్ట్రాల్లో ఎక్కువగా..

గణాంకాల ప్రకారం చూస్తే.. దేశంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక వంటి కొన్ని రాష్ట్రాల్లో ఈ ఐవీఎఫ్ క్లినిక్కులు ఎక్కువగా ఉన్నాయి. మహారాష్ట్ర, కేరళలలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్నప్పటికీ క్లినిక్‌లు ఎక్కువగా లేవు.

- అమ్మకే ఒడిగా మారిన తమిళసీమ
- దేశంలోనే అత్యధిక ఐవీఎఫ్ క్లినిక్స్
- సంతానోత్పత్తి రేటు తగ్గటమే కారణం
- జాబితాలో తెలుగు రాష్ట్రాలు కూడా

దేశంలో 2026 జనవరి 6 నాటికి మొత్తం 2,650 ఐవీఎఫ్ క్లినిక్స్ ఉన్నాయి. ఇందులో 25 శాతానికిపైగా క్లినిక్స్‌తో.. భారతదేశపు ఐవీఎఫ్ క్లినిక్‌ల రాజధానిగా తమిళనాడు అవతరించిందని 'నేషనల్ ఎ.ఆర్.టి. (అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ), సరోగసీ రిజిస్ట్రీ; ఎస్.ఆర్.ఎస్. (శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్) రిపోర్ట్ - 2023 గణాంకాలు చెబుతున్నాయి. కృత్రిమ విధానంలో సంతాన భాగ్యం ప్రసాదించే చికిత్సా విధానమే ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్. దీనికి గతంలో ఎన్నడూ లేనంతగా దేశంలో ఇప్పుడు క్రేజ్ పెరిగింది. ఫలితంగా క్లినిక్కులూ పెరుగుతున్నాయి. నేషనల్ ఎ.ఆర్.టి. (అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ), సరోగసీ రిజిస్ట్రీ గణాంకాల ప్రకారం దేశంలో అత్యధిక ఐవీఎఫ్ క్లినిక్‌లు తమిళనాడులో ఉన్నాయి. ఎంత ఎక్కువగా అంటే రెండో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 361 ఉంటే.. దాదాపు వాటికి రెట్టింపుగా 669 క్లినిక్‌లు ఉండటంతో సంతాన సాఫల్య చికిత్సలకు తమిళనాడు ప్రధాన కేంద్రంగా మారింది.

- సాక్షి, స్పెషల్ డెస్క్

సామాజిక కారణాలు

తమిళనాడులో ఐవీఎఫ్ క్లినిక్‌లు అత్యధిక స్థాయిలో ఉండటానికి సామాజిక, ఆరోగ్య అంశాలను రిజిస్ట్రీ ప్రధాన కారణాలుగా చూపింది. తగ్గుతున్న జననాల రేటు, ఆలస్యంగా పెళ్లిళ్లు చేసుకోవటం, కెరీర్‌పై దృష్టి పెట్టటం వంటి వాటి వల్ల ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు (2.0) కంటే కూడా బాగా తగ్గిపోయి ఐవీఎఫ్ చికిత్సలకు డిమాండ్ పెరిగిందని విశ్లేషించింది. అంతేకాదు, తమిళనాడులో ప్రైవేట్ వైద్య రంగం అధునాతన సదుపాయాలతో ఉంది. కొత్త సాంకేతికతను వెంటవెంటనే అందిపుచ్చుకుంటోంది. అందువల్ల సంతాన సాఫల్య చికిత్సలు ఆ రాష్ట్రంలో సులువుగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపింది.



చట్టబద్ధమైన నమోదు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎ.ఆర్.టి. నియంత్రణ చట్టం, తమిళనాడులోని క్లినిక్‌లు తమ పేర్లను నమోదు చేసుకోవటంలో పారదర్శకంగా ఉండేందుకు దోహదపడుతోందని రిజిస్ట్రీ తెలిపింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడ నిబంధనల అమలు మెరుగ్గా ఉండటం వల్ల కూడా అధికారిక లెక్కల్లో క్లినిక్‌ల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. చెన్నై వంటి నగరాలు ఇప్పుడు కేవలం తమిళనాడుకే కాకుండా, దేశవ్యాప్తంగా, ఇతర దేశాల నుంచి వచ్చే వారికి కూడా 'ఫెర్టిలిటీ హబ్'గా మారాయి. నిపుణులైన డాక్టర్లు, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండటం కూడా తమిళనాడుకు ఈ గుర్తింపును తెచ్చిపెట్టిందని పేర్కొంది.

సంతానోత్పత్తి రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు

రాష్ట్రం	రేటు	క్లినిక్‌ల సంఖ్య
బిహార్	2.8	0
ఉత్తరప్రదేశ్	2.6	0
మధ్యప్రదేశ్	2.4	55
రాజస్థాన్	2.3	165
ఛత్తీస్‌గఢ్	2.2	28

ఆధారం : నేషనల్ ఎ.ఆర్.టి., సరోగసీ రిజిస్ట్రీ, ఎస్.ఆర్.ఎస్. రిపోర్ట్ 2023

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
(A Government of Andhra Pradesh Undertaking & an ISO 27001-2022 Certified Company)
VIDYUTH SOUDHA, VIJAYAWADA-520004.

"Expression of Interest (EoI)"
Ref. EoI No: APTRANSCO/TELECOM&IT/AE-EOI-03/2026
APTRANSCO invites applications from the eligible and reputed Consultant Services for Survey, Design, Planning and Automation of Substation and Transmission Line Estimation and Tender Documentation. Detailed EoI document available in www.aptransco.gov.in from 10.01.2026 at 11.00Hrs, Ph No: 9440811006, 9440684531.
RO. No : GMCC/APTRANSCO/17/26 Sd/- Chief Engineer/Telecom &IT

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద నెలకొల్పబడిన విశ్వవిద్యాలయం)
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082, తెలంగాణ, ఫోన్ : 040-23489000/9244, 040-23396552, ఫ్యాక్స్: 040-23310076, వెబ్‌సైట్: www.nims.edu.in
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Rc.No. Plng II/20/2024/TCU/Newspapers తేది: 09.01.2026
NIMSలో ప్లానింగ్ సెక్షన్ నుండి దిగువ టెండరు నోటిఫికేషన్ల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (www.eprocurement. telangana.gov.in) ద్వారా బిడ్లు కోరబడుచున్నవి.

క్ర.సం.	సేకరణ వివరణ
1	పవర్ అసిస్టెడ్ లైపోసక్షన్
2	బ్లడ్ బ్యాగ్ ట్యూబ్ సీలర్
3	డీప్ ఫ్రీజర్ - 40° C & 80° C
4	బయోకెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ కోసం వివిధ ఎక్విప్‌మెంట్స్
5	NGS ఎనాలసిస్ వర్క్ స్టేషన్ (NGS సీక్వెన్సింగ్ వర్క్ స్టేషన్)
6	ఆటోక్లేవ్స్
7	వెంటిలేటర్స్

పూర్తి టెండరు స్పెసిఫికేషన్లు, అమెండ్‌మెంట్స్, సవరణ, ప్రీ-క్వాలిఫికేషన్ ప్రమాణాలు, గడువు తేదీలు, రెగ్యులర్ అప్‌డేట్స్ మరియు పాల్గొనుట కొరకు పై వెబ్‌సైట్స్ దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
DIPR RO No. 13409-PP/CL/ADVT/1/2025-26, Dt.: 09.01.2026 సం/- ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్

SPORTS AUTHORITY OF ANDHRA PRADESH
IGMC STADIUM, LABBIPET, BANDAR ROAD, VIJAYAWADA
Tenders are hereby invited from reputed and experienced companies for the following tenders.

S. No.	Tender ID	Name of the work	Estimate Contract Value (in Rs.)
1	886673	Completion of Incomplete Kreeda Vikasa Kendra at Banaganapalli, Nandyal District (Part-1).	31,27,926/-
2	886686	-DO- (Part-2)	30,93,233/-
3	886688	-DO- (Part-3)	31,14,034/-
4	886691	-DO- (Part-4)	30,39,873/-
5	886694	-DO- (Part-5)	28,28,561/-
6	886699	-DO- (Part-6)	27,84,085/-
7	886703	-DO- (Part-7)	17,16,807/-
8	886707	Completion of Incomplete Kreeda Vikasa Kendra at Devarapalli, Gopalapuram Constituency, East Godavari District (Part-1).	31,16,844/-
9	886708	-DO- (Part-2)	31,12,325/-
10	886711	-DO- (Part-3)	31,92,271/-
11	886713	-DO- (Part-4)	31,34,493/-
12	886715	-DO- (Part-5)	22,80,274/-
13	886723	Providing Playfields in APTREIS School at Renigunta, Tirupati District (Part-1).	30,90,195/-
14	886728	-DO- (Part-2)	31,19,600/-

Bid Starting Date 10-01-2026. Bid End date: 27-01-2026. Tender documents are available on e-procurement platform tender.apeprocurement.gov.in. Tenders will be opened in the presence of company representatives who attend the evaluation. For further details contact: 8501074922.
Sd/- Vice Chairman and Managing Director
DIPR RO No.4740PP/CL/Advt/1/1/2021-22, Dt:09.01.2026

క్లుప్తంగా...

పేలవంగా 'ఆవకాయ్ అమరావతి'

వేదిక ముందు తక్కువగా ఉన్న సందర్శకులు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): తెలుగు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ భవానీ ద్వీపంలో నిర్వహిస్తున్న 'ఆవకాయ్ అమరావతి' ఉత్సవంలో భాగంగా రెండోరోజు వివిధ కార్యక్రమాలు పేలవంగా జరిగాయి. ఏపీ ప్రభుత్వం, ఏపీ టూరిజం అథారిటీ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చర్చా గోష్టులు, ఇంటర్వ్యూల్లో ఎక్కువ భాగం పరభాష (ఇంగ్లీష్)లోనే జరగటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు సంస్కృతి, సాహిత్యం సంప్రదాయ కళా ప్రదర్శనలు ఎక్కడంటూ సందర్శకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఉత్సవాన్ని తిలకించేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరులోని ప్రైవేట్ కాలేజీల నుంచి విద్యార్థులను తరలించినా వారు ద్వీపంలో కలయతిరుగుతూ ఎంజాయ్ చేయటం తప్ప కార్యక్రమాల్లో పాల్గొనలేదు. సందర్శకుల పరిస్థితి కూడా అదే తీరుగా ఉంది. దీంతో వేదిక వద్ద పట్టుమని పాతిక మంది కూడా లేకపోవడం గమనార్హం.

ఏపీ టెట్ ఫలితాల విడుదల

సాక్షి, అమరావతి: పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీటెట్ –అక్టోబర్) 2025 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఏపీ టెట్‌కు 2.71 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 2.48 లక్షల మంది హాజరయ్యారు. ప్రాథమిక కీ విడుదల అనంతరం తుది ఫలితాల్లో 97,560 (39.27%) మంది అర్హత సాధించారు. ఈ పరీక్షలకు 31,886 మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు హాజరుకాగా 15,239 మంది అర్హత పొందారు. ఫలితాలను https://tet2dsc.apcfss.in/, https://cse.ap.gov.in/ వెబ్‌సైట్ల ద్వారా, 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చని టెట్ కన్వీనర్ ఎం. వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు.

గ్రూప్-1, 2 ఫలితాల ప్రకటన ఆలస్యమవుతాయి: ఏపీపీఎస్సీ

సాక్షి, అమరావతి: గ్రూప్–1, 2 ఫలితాల ప్రకటన మరింత ఆలస్యమవుతాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) స్పష్టం చేసింది. ఫలితాలను త్వరలో వెలువరిస్తామని శుక్రవారం తెలిపింది. ఫలితాల ప్రకటనపై స్పష్టతివ్వాలని పలువురు అభ్యర్థులు కమిషన్‌ను సంప్రదిస్తున్నారని పేర్కొంది. గ్రూప్–2 స్పోర్ట్స్ కోటాపై ఇటీవల రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంతో, వాటి ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఇది ముగిసిన తరువాత ఫలితాల ప్రకటనపై స్పష్టత ఇస్తామంది. అభ్యర్థులు కమిషన్ అధికారిక వెబ్‌సైట్ https://psc.ap.gov.inని అనుసరించాలని సూచించింది.

97 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలో 97 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను లేటరల్ ఎంట్రీ విధానంలో భర్తీ చేయడానికి ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్‌బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసింది. అభ్యర్థులు ఈ నెల 12 నుంచి 27లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మెంబర్ సెక్రటరీ శేషారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అద్దె బస్సుల యజమానులతో ఆర్టీసీ చర్చలు సఫలం

సాక్షి, అమరావతి: అద్దె బస్సుల యజమానుల సంఘంతో ఆర్టీసీ చర్చలు ఫలించాయి. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఇతర ఉన్నతాధికారులు అద్దె బస్సుల యజమానులతో విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. వారి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె ప్రతిపాదనను అద్దె బస్సుల యజమానుల సంఘం ఉపసంహరించుకుంది. సంక్రాంతి సీజన్‌లో బస్సులను యథాప్రకారం నిర్వహించేందుకు అంగీకరించింది.

రాష్ట్ర పండుగగా 'జగ్గన్న తోట ప్రభల తీర్థం'

సాక్షి, అమరావతి: అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. ప్రతి ఏటా కనుమ నాడు 400 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబాజీపేట మండలంలోని మొసలపల్లి గ్రామంలో జగ్గన్నతోట ప్రాంతాన్ని ఏకాదశ రుద్రులు కొలువైన పవిత్ర క్షేత్రంగా కొలుస్తారు.

చిరంజీవి సినిమా టికెట్ల ధర పెంచుకోవడానికి అనుమతి

సాక్షి, అమరావతి: చిరంజీవి నటించిన 'మన శివశంకర వర ప్రసాద్‌గారు' సినిమా టికెట్ల ధరల పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ నెల 11న సినిమా ప్రీమియర్ షో ప్రదర్శనకు అనుమతిస్తూ టికెట్ ధరను రూ.500గా నిర్ణయించింది. అలాగే 12 నుంచి పది రోజులపాటు రోజుకు అయిదు షోల ప్రదర్శనతో పాటు టికెట్ల ధరల పెంపుదలకు అవకాశం కల్పించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ.100, మల్టీ ప్లెక్స్ థియేటర్లలో టికెట్‌పై రూ.125 పెంపునకు అనుమతినిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

వచ్చేనెల 5న 'ఏపీ జేఏసీ అమరావతి' 4వ రాష్ట్ర మహాసభలు

మహాసభల్లో ఉద్యోగుల సత్తా చాటాలి

ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపు

జేఏసీ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభలు వచ్చేనెల 5న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతాయని ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. విజయవాడ గవర్నర్‌పేటలోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో మహాసభల పోస్టర్‌ను జేఏసీ నేతలు పలిశెట్టి దామోదర్‌రావు, పొన్నూరు విజయలక్ష్మీ, సైకం శివకుమారిరెడ్డి, టీవీ ఫణి పేర్రాజు, కే సంగీతరావులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం బొప్పరాజు మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో 17 డిపార్టుమెంటు ఉద్యోగ సంఘాలతో 2017 ఫిబ్రవరి 5న జేఏసీ ఆవిర్భవించిందన్నారు. ప్రస్తుతం 96 డిపార్టుమెంట్ సంఘాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద జేఏసీగా అవతరించిందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టు–అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల హక్కులు, రాయితీల సాధన కోసం జేఏసీ నిరంతరం శ్రమిస్తుందన్నారు. మహాసభలకు మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యప్రసాద్ హాజరవుతారన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పీఆర్సీ, ఐఆర్, పెండింగ్ డీఏ బకాయిలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ వేదికగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఏపీ జేఏసీ అమరావతి అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు హాజరై జేఏసీ సత్తా చూపాలన్నారు. అలాగే, మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే, మహాసభల సందర్భంగా విజయవాడ లెనిన్ సెంటర్ నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జేఏసీ రాష్ట్ర కమిటీ ఎన్నిక కూడా జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్, అసోసియేషన్ చైర్మన్ టీవీ ఫణిపేర్రాజు మాట్లాడుతూ.. ఈ మహాసభల నాటికి 26 జిల్లాల్లో 'ఏపీ జేఏసీ అమరావతి' జిల్లా కమిటీల నిర్మాణ మహాసభలు జనవరి 20–30 లోగా పూర్తిచేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి కే సంగీతరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి. నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ణ, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య పాల్గొన్నారు.

ఆవకాయ.. అప్పడం.. అమరావతి.. ఇదేంటి!?

అమరావతి అంతర్జాతీయ రాజధాని అని చెప్పి.. ఇప్పుడు ఆవకాయ, అప్పడం అంటున్నారు

సాక్షి, అమరావతి: ''అమరావతి అంతర్జాతీయ రాజధాని అని చెప్పి..ఇప్పుడు ఆవకాయ..అప్పడం అంటున్నారు'' అంటూ సామాజిక మాధ్యమాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. కేవలం మూడు రోజుల కార్యక్రమాలకు రూ.5 కోట్లు కేటాయించినట్టు ప్రభుత్వమే ప్రకటించడంపై జనం మండిపడుతున్నారు. ఉద్యోగులకు జీతాలు పెంచడానికి.. ఇచ్చిన హామీలు అమలు చేయడానికి డబ్బులు లేవుగాని, ఇలాంటి ఆర్భాటాలకు డబ్బులుంటాయా అని ప్రశ్నిస్తున్నారు. అయినా అమరావతి.. అవకాయ అనే పేరు ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదని, వేరేచోట చేస్తే వంకాయ, ములక్కాయ అని కూడా పేర్లు పెడతారేమోనంటూ 'మీమ్స్'తో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మరోవైపు రెండో రోజుకే అమరావతి ఆవకాయ వేడుకలకు ఆదరణ కరువైందని ఆడుకుంటున్నారు. ప్రేక్షకులు లేక ప్రైవేటు పాఠశాల విద్యార్థులను బలవంతంగా తరలిస్తున్నారని సోషల్ మీడియాలో ఏకిపారేస్తున్నారు.

రాయవరంలో చంద్రబాబుకు పరాభవం

పాస్‌బుక్‌లు ఇవ్వలేదని రైతాంగం తేల్చిచెప్పింది | అయినా వారితో చేతులెత్తించడం దివాళాకోరుతనం

- రాష్ట్రంలో 'ట్రిపుల్ ఇంజన్' పేరుతో అప్పుల పాలన
- నదీ జలాలపై ఏపీ హక్కులు పక్క రాష్ట్రాలకు తాకట్టు
- 'జగన్ కోటి' రాస్తున్న టీడీపీ కూటమి నేతలు
- 22–ఏ సమస్యలు చంద్రబాబు పాలనలోనే పుట్టాయి
- గత ప్రభుత్వ హయాంలో ఆధునిక భూసర్వే వ్యవస్థ
- దానివల్ల అనేక ప్రయోజనాలు.. రైతాంగానికీ మేలు
- ఇప్పుడు బ్లాక్‌చైన్, క్లౌడ్ అంటూ చంద్రబాబు మాటలు
- పాస్‌బుక్‌లో జగన్ ఫొటో తీసేయడం తప్ప ఈ ప్రభుత్వం ఏం చేసింది?
- ఈ–సేవ సర్టిఫికెట్లపై చంద్రబాబు ఫొటో పెట్టుకోలేదా?
- మాజీ మంత్రి పేర్ని నాని మండిపాటు

సాక్షి, అమరావతి: రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పేరుతో తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబుకు పరాభవం ఎదురైందని, తమకు పాస్‌బుక్‌లు ఇవ్వలేదని రైతులు తేల్చి చెప్పినా, వారితో చేతులెత్తించడం సీఎం దివాళాకోరుతనానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జగన్ నామం జపిస్తున్నారని, ఎల్లో మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని, రామకోటి మాదిరిగా చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోజూ 'జగన్ కోటి' రాస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనంతా 'పబ్లిసిటీ పీక్. యాక్షన్ వీక్' అని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ''2018లో వేల ఎకరాల రైతుల భూములను అక్రమంగా నిషేధిత 22–ఏ జాబితాలో పెట్టింది చంద్రబాబు ప్రభుత్వమే. వైఎస్ జగన్ హయాంలో ఎకరం భూమిని కూడా ఇలా చేర్చలేదు. అన్ని రికార్డులు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. మచిలీపట్నం వస్తే చూపిస్తా. రెవెన్యూ అధికారుల ముందే చర్చకు సిద్ధం. పట్టాదారు పాస్ పుస్తకాల్లో క్యూఆర్ కోడ్, మ్యాప్, రేఖాంశాలు–అక్షాంశాలు, భూ సరిహద్దుల గుర్తింపు వంటి ఆధునిక వ్యవస్థను జగన్ ప్రభుత్వమే ప్రవేశపెట్టింది. కానీ, బ్లాక్ చైన్, క్లౌడ్ అంటూ చంద్రబాబు ప్రస్తుతం మభ్యపెడుతున్నారు. నిజానికి గతంలోని వ్యవస్థనే కొనసాగిస్తున్నారు. పట్టాదారు పాస్‌బుక్‌లపై వైఎస్ జగన్ ఫొటో తీసేయడం తప్ప వీరు కొత్తగా చేసింది ఏమీ లేదు'' అని మండిపడ్డారు. ఈ–సేవ సర్టిఫికెట్లపై తన ఫొటో వేసుకున్న చంద్రబాబు, వైఎస్ జగన్ ఫొటోపై అభ్యంతరం చెప్పడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని పేర్కొన్నారు.

''డబుల్, ట్రిపుల్ ఇంజన్ అంటూ చంద్రబాబు సినిమా డైలాగులు చెబుతున్నారు. వాటితో ప్రజలకు లాభం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో రూ.2.74 లక్షల కోట్లను వివిధ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశాం. నాడు మేం చేసిన అప్పుల్లో 90 శాతం, ఈ ప్రభుత్వం 18 నెలల్లోనే (రూ.3 లక్షల కోట్లు) చేసింది. కానీ, ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం, కార్యక్రమం అమలు చేయడం లేదు'' అని వివరించారు.

కృష్ణా డెల్టా రైతుల హక్కులపై దాడి

కృష్ణా డెల్టా రైతుల హక్కులను తాకట్టు పెడుతూ... నదీ జలాలపై ఏపీ హక్కులను పక్క రాష్ట్రాలకు గిఫ్ట్‌గా ఇచ్చే అధికారం చంద్రబాబుకు ఎవరు ఇచ్చారని పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని అన్నారు. ''రాయలసీమ గొంతు తడిపేందుకు టీఎంసీ నీరు ఇవ్వడానికి కూడా చంద్రబాబుకు మనసు రాకపోవడం బాధాకరం. పోలవరం, అమరావతి నిర్మాణాలపై మాటలే తప్ప చేతలు శూన్యం. పోలవరం నిర్మాణం పూర్తి తేదీలను పదేపదే మార్చుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. రూ.లక్షల కోట్ల ఖర్చు మాటలు చెప్పడం తప్ప అమలు చేసే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదు. ఇకనైనా చంద్రబాబు విషపూరిత రాజకీయాలు మానుకోకుంటే ప్రజలు బుద్ధి చెబుతారు'' అని హెచ్చరించారు.

బాబు, లోకేశ్, పవన్.. వారం వారం విహార యాత్రలు

''ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో పనేంటి? వాళ్ల అబ్బాయి, డిప్యూటీ సీఎంలు శుక్రవారం ఎప్పుడు చీకటి పడుతుందా? అని చూసి ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జనం సొమ్ముతో ఈ విహార యాత్రలు ఏంటి?'' అని పేర్ని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో కులం ప్రస్తావన తెచ్చింది డిప్యూటీ సీఎం పవనే కదా? మతం ఊసు ఎత్తిందీ, ప్రక్షాళన పేరుతో దుర్గ గుడి మెట్లు కడిగింది ఆయనే కదా? అసలు తన కాపురం చక్కదిద్దుకోలేక మా గురించి ఎందుకు మాట్లాడుతున్నారు? పిఠాపురంలో ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి, ఏం చేశారు? అని పేర్ని నాని ప్రశ్నించారు.

అమరావతిపై ఎవరిది డ్రామా?

''వైఎస్ జగన్ ప్రజల పక్షాన ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నారు. దాన్ని ఓర్చుకోలేక, ధానం చెప్పలేక ఆయన మాటలను వక్రీకరిస్తున్న కూటమి ప్రభుత్వం, వారి అనుకూల మీడియా విషం చిమ్ముతోంది'' అని పేర్ని నాని మండిపడ్డారు. ''వైఎస్ జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పింది ఏమిటి? అసలు విషయాన్ని వదిలి, అక్కడక్కడ పాయింట్లు పట్టుకుని నానాయాగీ చేస్తున్నారు. అమరావతిలో గతంలో భూములిచ్చిన రైతుల పరిస్థితి చూడండి. మళ్లీ 50 వేల ఎకరాలు తీసుకుంటారా? ఇది ఏపీ ప్రజలకు గుదిబండ కాదా? అన్ని లక్షల కోట్లతో అమరావతి కట్టే బదులు గుంటూరు–విజయవాడ మధ్యలో సచివాలయం, కోర్టులు, సీఎం నివాసం, గవర్నర్ బంగ్లా, ఎమ్మెల్యే క్వార్టర్లు చి జోనింగ్ చేస్తే ప్రజలే రాజధాని నిర్మాణం చేసుకుంటారు. విజయవాడ–బందరు, విజయవాడ–ఏలూరు మధ్యలో ఎక్కడో ఒకచోట కట్టేయొచ్చు కదా? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. అందులో తప్పేముంది? నిర్మాణ వ్యయం చాలా తగ్గుతుంది కదా? అది ప్రజలకే మంచిది కదా? వైఎస్ జగన్‌కు అమరావతిపై మమకారం లేకపోతే తాడేపల్లిలో ఇల్లు ఎందుకు కట్టుకుంటారు? 2014లో రాష్ట్రం విడిపోతే, 2025 వరకు చంద్రబాబుకు అక్కడ కనీసం ఇంటి స్థలం కూడా లేదు. లింగమనేని రమేష్ ఇంట్లో ఉంటున్నారు కదా?'' అని పేర్ని నాని పేర్కొన్నారు.

తప్పుల్లేని పాసు పుస్తకాలిస్తాం..

- తూర్పు గోదావరి జిల్లా రాయవరం గ్రామసభలో చంద్రబాబు
- పరనింద, ఆత్మస్తుతిలో మునిగిన ముఖ్యమంత్రి
- విసిగిపోయిన ప్రజలు.. ఖాళీ అయిన కుర్చీలు

పాసు పుస్తకాన్ని అందిస్తున్న సీఎం

రాయవరం: రైతులకు ఒక్క శాతం కూడా తప్పులేని పట్టాదారు పాసు పుస్తకాలు అందజేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో 'మీ భూమి–మీ హక్కు' పేరిట శుక్రవారం జరిగిన గ్రామసభలో బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 22.38 లక్షల మందికి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయనున్నామని చెప్పారు. బాబు ప్రసంగం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారంపై కాకుండా పరనింద... ఆత్మస్తుతిలా సాగింది. గత సీఎం వైఎస్ జగన్‌పై అనవసర, అర్థంపర్థంలేని ఆరోపణలకే తన ప్రసంగాన్ని కేటాయించడం ప్రజలకు విసుగుతెప్పించింది. ప్రజలు సీఎం ప్రసంగిస్తుండగానే వెళ్లిపోవడంతో కుర్చీలు ఖాళీ అయ్యాయి.

ఇదేనా సభా నిర్వహణ:

రైతులు రాకపోవడంతో కలెక్టర్‌పై అసహనం

కార్యక్రమంలో ఈ–కేవైసీ పూర్తి చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను 900 మంది రైతులకు ఇవ్వాల్సి ఉంది. అయితే సీఎం చంద్రబాబు ఇక్కడకు ఎంతమంది రైతులు వచ్చారని ప్రశ్నించగా, దాదాపు 20 మంది చేతులెత్తారు. వెంటనే 'ఏమయ్యా జేసీ.. ఇదేనా మీ ఆర్గనైజేషన్' అంటూ ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా ఉన్న తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘస్వరూప్‌పై అసహనం వ్యక్తం చేశారు. 'మిగిలిన వారిని తీసుకుని వచ్చే బాధ్యత మీదే కదా.. ఇది మీ లోపమా.. రాకపోవడం వారి లోపమా.. దీనిని ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా అర్థం చేసుకోవాలి' అని అన్నారు. ఇక చంద్రబాబు గ్రామసభకు ప్రోటోకాల్ పాటించకపోవడంపై స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా కార్యక్రమానికి ముందు చంద్రబాబు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో చోటుచేసుకున్న ఓఎన్జీసీ బ్లో అవుట్‌పై ఏరియల్ సర్వే జరిపారు.

రాజధాని రైతులకు హామీలు అమలు చేయమనడం తప్పా?

దొంతిరెడ్డి వేమారెడ్డి

సాక్షి, అమరావతి: ''రాజధాని అమరావతికి తొలి విడత భూములిచ్చిన రైతులకు హామీలను అమలు చేయాలని వైఎస్ జగన్ కోరితే మంత్రులు, ఎల్లో మీడియా గగ్గోలు పెడుతున్నాయి. రాజధానికి వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నాయి. లక్ష ఎకరాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటే రూ.2 లక్షల కోట్లు అప్పు తేవాలి. ఆ భారం రాష్ట్ర ప్రజల మీద పడుతుంది కాబట్టి భావితరాలు ఏం కావాలి? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. దాన్ని వదిలేసి పచ్చ మీడియా సమస్యను పక్కదోవ పట్టించింది'' అని మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ సూచిస్తే దాన్ని ప్రభుత్వం తీసుకోలేకపోతోందని ఆక్షేపించారు. అమరావతి నిర్మాణానికి అప్పునకు తమ పార్టీ అడ్డుపడుతోందన్న ఆరోపణలకు చంద్రబాబు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. విశాఖ తరహాలో ఎకరం 99 పైసలకు అమరావతిలో ఐటీ, ఇతర కంపెనీలకు ఎందుకివ్వడం లేదు? ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు రావొద్దా? అని మంత్రి లోకేశ్‌ను నిలదీశారు. ''అమరావతికి మీరు భూములు తీసుకుని 11 ఏళ్లయింది. మరో రెండేళ్ల వరకు ఏం చేస్తారో తెలియని పరిస్థితి. రైతు తన భూమిని 14–15 ఏళ్లు ఆకాశంలో పెట్టి ఎలా బతకగలడు బాబూ? ఇది సరిపోక మళ్లీ రెండో దశలో మరో 50 వేల ఎకరాలు కావాలా? అని ప్రశ్నించారు.

మరో గుండె ఆగిపోయే పరిస్థితి తేవొద్దు...

''అమరావతిని రాజధానిగా ప్రకటించకముందే ఈ ప్రాంతం అద్భుత అభివృద్ధిలో ఉంది. 24 వేల ఎకరాలలో పిచ్చి మొక్కల తొలగింపునకు రూ.36 కోట్లు, వరద నీటిని ఎత్తిపోయడానికి రూ.500 కోట్లు ఖర్చు పెట్టారు. ఇప్పుడు మరో రూ.400 కోట్లకు టెండర్లు పిలిచారు. వరద నీటిని పంపులతో ఎన్నేళ్లు ఎత్తిపోస్తారు?'' అని ప్రశ్నించారు. విజయవాడ–గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో మంచి స్థలాలున్నాయి. అక్కడ రాజధాని తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. కానీ, మీరు చేస్తున్న దాంతో సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అవుతుందో అప్పుల సిటీ అవుతుందో తెలియడం లేదు'' అని వేమారెడ్డి అన్నారు. మీ లబ్ధి కోసం రైతుల పొట్టకొట్టొద్దు. రామారావులా మరో రైతు గుండె ఆగి చనిపోయే పరిస్థితి తీసుకురావొద్దు'' అని దొంతిరెడ్డి కోరారు.

ఐఎఫ్ఆర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ త్రిపాఠీ

రక్షణ రంగం సత్తా చాటేలా ఐఎఫ్ఆర్-2026

- హాజరుకానున్న 100 దేశాలకు చెందిన ప్రతినిధులు
- వెల్లడించిన నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి
- ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని తూర్పు నౌకాదళానికి ఆదేశం
- ఐఎఫ్ఆర్, మిలాన్, ఐవోఎన్ఎస్‌పై సమీక్షించిన నౌకాదళాధిపతి

సాక్షి, విశాఖపట్నం: దేశ రక్షణ రంగం సత్తాను ప్రపంచానికి చాటిచెప్పేలా ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)–2026ను నిర్వహించాలని ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధికారులను భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి ఆదేశించారు. రెండు రోజుల విశాఖ పర్యటనలో భాగంగా చివరి రోజైన శుక్రవారం తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. విశాఖలో ఫిబ్రవరి 15 నుంచి 25 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఐఎఫ్ఆర్, మిలాన్–26, ఐవోఎన్ఎస్ కాంక్లేవ్ ఆఫ్ చీఫ్స్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠీ మాట్లాడుతూ 2001లో ముంబైలో, 2016లో విశాఖలో నిర్వహించిన తర్వాత మూడోసారి ఐఎఫ్ఆర్‌కు భారత్ ఆతిథ్యమిస్తోందని చెప్పారు.

పక్కాగా ఏర్పాట్లు

ఈసారి రికార్డు స్థాయిలో 100కి పైగా దేశాలు విన్యాసాల్లో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. అన్ని విభాగాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఈఎన్‌సీ చీఫ్‌కు సూచించారు. దేశ, విదేశాలకు చెందిన త్రివిధ దళాల ప్రతినిధులు రెండు రోజుల ముందుగానే విశాఖకు చేరుకునే అవకాశం ఉందని చెప్పారు. వారి బసకు సంబంధించి షెడ్యూల్, ప్రొటోకాల్ వివరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆపరేషన్ డిప్లాయ్‌మెంట్, సముద్ర భద్రత విషయంలో మరింత దృష్టి సారించాలన్నారు.

మనస్తాపంతోనే టీటీడీ బోర్డు సభ్యత్వానికి రాజీనామా

ఆంధ్రజ్యోతి దినపత్రిక నాపై తప్పుడు కథనాలు రాసింది

టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి వెల్లడి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): తనపై ఆంధ్రజ్యోతి పత్రిక ప్రచురించిన తప్పుడు కథనాలతో మనస్తాపం చెంది టీటీడీ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు, బోర్డు చైర్మన్‌కు పంపినట్లు తెలిపారు. రాజీనామా లేఖను మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. తనపై ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, తన వెనుక ఏదో కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల కొండపై తన పేరుతో స్థలం ఉండాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేశానన్నారు. ఈ నేపథ్యంలో గతంలోనే తనకు తిరుమలలో స్థలం కేటాయింపు జరిగిందని, తన వద్ద డబ్బులు లేక అప్పట్లో చెల్లించలేకపోయానని చెప్పారు. అయితే తనకు మళ్లీ ఆ స్థలాన్ని రీ అలాట్ చేయాలని ఈ బోర్డును కోరడంతోపాటు.. ఈ విషయాన్ని సీఎం దృష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. బోర్డు సమావేశంలో టీటీడీ సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి మాత్రమే వ్యతిరేకించగా, మెజార్టీ సభ్యులు స్థలం కేటాయింపునకు ఆమోదం తెలిపారన్నారు. అయితే బోర్డు అనుమతి ఇచ్చాక కొన్ని శక్తులు పనిగట్టుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.

నా రాజీనామాను ఆమోదించండి

'మూడు పర్యాయాలుగా స్వామి వారి సేవ చేసే అవకాశం లభించింది. గతంలో నాకు కేటాయించిన బాలాజీ నగర్ ప్లాట్ నెంబర్ 2 (ఇప్పటి వరకు ఖాళీగా ఉంది) దాన్ని రీ అలాట్‌మెంట్ చేయాలని ముఖ్యమంత్రిని కోరాను. బోర్డు నిర్ణయానికి వెళ్లిందని చెప్పారు. ఆ తర్వాత బోర్డు ఆమోదం తెలిపింది. అయితే ఆంధ్రజ్యోతి దినపత్రిక రెండు రోజులుగా తప్పుడు కథనాలు ప్రచురించింది. కనీసం నన్ను సంప్రదించకుండా కథనాలు రాయడం బాధాకరం. నేను నా అధికారాన్ని అడ్డుపెట్టుకొని శ్రీవారి సన్నిధిలో అపవిత్రం చేస్తున్నానని వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఎంత వరకు ధర్మం? ఈ క్రమంలో వాస్తవాలు తెలుసుకోకుండా నిన్న (గురువారం) జరిగిన మంత్రివర్గ సమావేశంలో బోర్డు నిర్ణయాన్ని రద్దు చేయాలని నిర్ణయించడం బాధాకరం. స్వామి వారికి సేవ చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నందుకు ఆ భగవంతుని క్షమించమని కోరుకుంటూ బోర్డు సభ్యత్వానికి రాజీనామాను ఆమోదించవలసిందిగా ప్రార్థిస్తున్నాను' అని లేఖలో పేర్కొన్నారు. తన వల్ల ప్రభుత్వానికి, బోర్డుకు అపవాదు రాకూడదని రాజీనామా చేశానని కృష్ణమూర్తి స్పష్టం చేశారు.

నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు

తీవ్ర వాయుగుండం ప్రభావంతో తీరప్రాంతంలో గాలులు

సాక్షి, అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం ప్రభావంతో నెల్లూరు, రాయలసీమలోని పలు జిల్లాల్లో రెండు రోజులపాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం గంటకు 13 కిలోమీటర్ల వేగంతో శ్రీలంక వైపు కదులుతున్నట్లు పేర్కొంది. శనివారం సాయంత్రంలోపు ఇది ట్రింకోమలీ, జాఫ్నా మధ్య తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో వచ్చే రెండు రోజులు పొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తీర ప్రాంతాల్లో గంటకు 50–60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నట్టు వెల్లడించింది.

వణికిస్తున్న చలి.. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. వాయుగుండం కారణంగా ఇప్పటికే వణికిస్తున్న చలి మరింత పెరగనుంది. విశాఖ మన్యం ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని దళపతిగూడలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 4.3 డిగ్రీలు నమోదైంది. తిరుపతి జిల్లా వాకాడు మండల సముద్రతీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. సముద్రం దాదాపు 11 మీటర్లు ముందుకు రాగా, అలలు 7 మీటర్ల ఎత్తులో ఎగసి పడుతున్నాయి.

A polynomial of degree zero is called

POLYNOMIALS

- **Degree of a Polynomial:** The degree of a polynomial p(x) in x is the highest power of x in p(x).
  Ex: The degrees of the polynomials $3x+\frac{1}{2}, 2y^2-\frac{3}{2}y+7, 5x^3-3x+7$ are 1, 2, 3 respectively.
- A polynomial of degree zero is called a constant polynomial.
  Ex: p(x) = 7, $q(x)=-\frac{3}{2}$ etc.,
- A polynomial of degree 1 is called a linear polynomial.
  Ex: $p(x) = ax + b, a \neq 0$, $q(t) = \sqrt{3}t + 5$
- A polynomial of degree 2 is called a quadratic polynomial.
  Ex: $p(x) = ax^2 + bx + c, a \neq 0$, $q(y) = 2y^2 - 3$
- A polynomial of degree 3 is called a cubic polynomial.
  Ex: $p(x) = ax^3 + bx^2 + cx + d, a \neq 0$
  $q(u) = 2u^3 - 4u^2 + 7u - 5$
- **Value of a polynomial**
  The value of the polynomial p(x) at x = k is p(k).
  Ex: The value of $p(x) = x^2 - 2x + 1$ at $x = 2$ is $p(2) = 2^2 - 2(2) + 1 = 1$
- **Zero of a polynomial:**
  A real number k is said to be a zero of the polynomial p(x) if p(k) = 0
- A linear polynomial has only one zero.
- A quadratic polynomial has at most two zeroes.
- A cubic polynomial has at most three zeroes.

Geometrical Meaning of the Zeroes of a Polynomial

- Let p(x) be any polynomial. Then, the number of those points in which the graph y=p(x) intersects the X-axis is called the number of zeroes of the polynomial, the x-coordinates of these points are called the zeroes of the polynomial p(x).
- Graph of a linear polynomial ax+b, a ≠ 0 is a straight line and it intersects X-axis at only one point.
- Graph of a quadratic polynomial $ax^2 + bx + c, a \neq 0$ is a parabola and it intersects X-axis at most two points.
- Graph of a cubic polynomial $ax^3 + bx^2 + cx + d$, a ≠ 0 intersects X-axis at most three points.

Relation between Zeroes and coefficients of a polynomial

i) If the zero of the linear polynomial ax + b, a ≠ 0 is α, then $\alpha=\frac{-b}{a}$

ii) If α, β are the zeroes of the quadratic polynomial $ax^2 + bx + c, a \neq 0$, then

sum of the zeroes $\alpha+\beta=\frac{-b}{a}$

product of the zeroes = $\alpha\beta=\frac{c}{a}$

iii) If α, β, γ are the zeroes of the cubic polynomial $ax^3 + bx^2 + cx + d, a \neq 0$ then

$\alpha+\beta+\gamma=\frac{-b}{a}, \alpha\beta+\beta\gamma+\gamma\alpha=\frac{c}{a}, \alpha\beta\gamma=\frac{-d}{a}$

- A quadratic polynomial whose zeroes are α, β is $K(x^2 - (\alpha + \beta)x + \alpha\beta)$, K is constant
- A cubic polynomial whose zeroes are α, β and γ is $K(x^3 - (\alpha+\beta+\gamma)x^2 + (\alpha\beta+\beta\gamma+\gamma\alpha)x - \alpha\beta\gamma)$, K is constant.

1 Mark Questions

1. **Create a linear polynomial with constant term 5**
Sol: 2x + 5 is the linear polynomial with constant term 5
2. **Write the general form of quadratic polynomial**
Sol: $ax^2 + bx + c, a \neq 0$
3. **The coefficient of x^3 in the polynomial $2x^4 - 5x^3 + 6x^2 + 5$ is ------** (B)
A) 5 B) –5 C) 2 D) 6
4. **Zero of the polynomial $x^2 - 5x + 6$ is ——** (B)
A) 1 B) 3 C) 5 D) 7

2 Marks Questions

1. **Create a quadratic polynomial whose zeroes are 2, 3**
Sol: If the α, β are the zeroes of the quadratic polynomial then the quadratic polynomial is $k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$
Here α = 2, β =3
Required quadratic polynomial is
$k[x^2 - (2 + 3)x + (2)(3)]$
$= k[x^2 - 5x + 6]$
2. **Check whether – 2, 4 are the zeroes of the polynomial $x^2 - 2x - 8$.**
Sol: Let the given polynomial $p(x) = x^2 - 2x - 8$
$p(-2) = (-2)^2 - 2(-2) - 8 = 0$
$p(4) = 4^2 - 2 \times 4 - 8 = 0$
We see that p(–2) = 0, p(4) = 0
∴ – 2, 4 are zeroes of $x^2 - 2x - 8$.
3. **If $p(x) = 2x^5 - 5x^4 + 3x^3 + 7x - 5$ then find**
i) degree of p(x)
ii) coefficient of x^4
Sol: i) The highest power of x in p(x) is called the degree of p(x)
∴ Degree of p(x)
$= 2x^5 - 5x^4 + 3x^3 + 7x - 5$ is 5
ii) coefficient of x^4 is – 5
4. **If $p(m) = m^2 - 3m + 1$, Find the value of p(1), p(–1).**
Sol: $p(1) = 1^2 - 3 \times 1 + 1 = -1$
$p(-1) = (-1)^2 - 3(-1) + 1 = 5$
5. **Write a quadratic polynomial, cubic polynomial in variable x in the general form.**
Sol: The general form of a quadratic polynomial is $ax^2 + bx + c, a \neq 0$.
The general form of a cubic polynomial is $ax^3 + bx^2 + cx + d, a \neq 0$
6. **The graph of y = p(x) is given in the figure. Find the number of zeroes of p(x).**



Sol: The number of zeroes are 3 as the graph intersects the X-axis at 3 points only.
7. **What are the values of $P(x)=x^2-2x-3$ at x = 3, – 1 and 2**
Sol: $P(x)=x^2-2x-3$
$P(3)=3^2-2\times3-3=9-6-3=9-9=0$
$p(-1) = (-1)^2 - 2(-1) - 3 = 1 + 2 - 3 = 3 - 3 = 0$
$P(2)=2^2-2\times2-3=4-4-3=-3$
8. **Find the sum and product of zeroes of the quadratic polynomial $6x^2 - 3 - 7x$.**
Sol: comparing $6x^2 - 7x - 3$ with $ax^2 + bx + c$
a = 6, b = –7, c = –3
sum of the zeroes $\alpha+\beta=\frac{-b}{a}=\frac{-(-7)}{6}=\frac{7}{6}$
product of the zeroes $\alpha\beta=\frac{c}{a}=\frac{-3}{6}=\frac{-1}{2}$

4 Marks Questions

1. **Find the zeroes of the polynomial $x^2 - 3$ and verify the relationship between the zeros and the coefficients.**
Sol: To find zeroes of $x^2 - 3$
$x^2 - 3 = 0, x^2 - (\sqrt{3})^2 = 0,$
$(x + \sqrt{3})(x - \sqrt{3}) = 0)$
$x + \sqrt{3} = 0, x - \sqrt{3} = 0, ; x = -\sqrt{3}, x = \sqrt{3}$
The zeroes are $-\sqrt{3}, \sqrt{3}$
Sum of zeroes $= -\sqrt{3} + \sqrt{3} = 0$
$=-\sqrt{3}+\sqrt{3}=0=\frac{-(\text{coefficient of } x)}{\text{coefficient of } x^2}$
Product of zeros $= (\sqrt{3})(-\sqrt{3})$
$=-3=\frac{-3}{1}=\frac{\text{constant term}}{\text{coefficient of } x^2}$
2. **If $p(x) = x^3 - x^2 + 7$, find the values of p(1), p(–1), p(2), p(–2)**
Sol: $p(x) = x^3 - x^2 + 7$
$p(1) = 1^3 - 1^2 + 7 = 7$
$p(2) = 2^3 - 2^2 + 7 = 11$
$p(-1) = (-1)^3 - (-1)^2 + 7 = 5$
$p(-2) = (-2)^3 - (-2)^2 + 7 = -5.$
3. **Find the zeroes of polynomial $f(x) = 6x^2 - x - 2$.**
Sol: The zeroes of f(x) are given by f(x) = 0
$\Rightarrow 6x^2 - x - 2 = 0$
$6x^2 - 4x + 3x - 2 = 0$
$2x(3x - 2) + 1(3x - 2) = 0$
$(3x - 2)(2x + 1) = 0$
$3x - 2 = 0$ or $2x + 1 = 0$
$x=\frac{2}{3}$ or $\frac{-1}{2}$
Hence the zeroes of $6x^2 - x - 2$ are $\frac{-1}{2}, \frac{2}{3}$
4. **Find a quadratic polynomial, the sum, product of whose zeroes are – 3, 2 respectively.**
Sol: Let zeroes of required polynomial are α, β given α + β = –3, αβ = 2.
The required polynomial is $K\{x^2 - (\alpha+\beta)x + \alpha\beta\}$,
where K is a constant.
$K\{x^2 - (-3)x + 2\}$
$\Rightarrow K\{x^2 + 3x + 2\}$, where K is a constant.

Continued on next page..

5. Find a quadratic polynomial if the zeroes of it are $2 - \sqrt{3}$, $2 + \sqrt{3}$.

Sol: Let the zeroes are $\alpha = 2 - \sqrt{3}$, $\beta = 2 + \sqrt{3}$

sum of zeroes $= \alpha + \beta = (2 - \sqrt{3}) + (2 + \sqrt{3}) = 4$

product of zeroes $= \alpha\beta$

$= (2 - \sqrt{3})(2 + \sqrt{3}) = 1$

$\therefore$ The required quadratic polynomial is

$K\{x^2 - (\alpha + \beta)x + \alpha\beta\}$

$= K\{x^2 - 4x + 1\}, K \neq 0$

6. If the zeroes of the polynomial $x^3 - 14x^2 + 37x - 60$ are α, β, γ then find

i) $\alpha + \beta + \gamma$ ii) $\alpha\beta + \beta\gamma + \gamma\alpha$ iii) $\alpha\beta\gamma$

Sol: Comparing the given polynomial with

$ax^3 + bx^2 + cx + d$

we get $a = 1$, $b = -14$, $c = 37$, $d = -60$

i. $\alpha + \beta + \gamma = \frac{-b}{a} = \frac{-(-14)}{1} = 14$

ii. $\alpha\beta + \beta\gamma + \gamma\alpha = \frac{c}{a} = \frac{37}{1} = 37$

iii. $\alpha\beta\gamma = \frac{-d}{a} = \frac{-(-60)}{1} = 60$

7. Find the quadratic polynomial whose zeroes are $\frac{1}{4}$ *and* -1.

Sol: Let the zeroes $\alpha = \frac{1}{4}, \beta = -1$

Sum of the zeroes $= \alpha + \beta = \frac{1}{4} + (-1) = \frac{1-4}{4} = \frac{-3}{4}$

product of the zeroes $= \alpha\beta = \left(\frac{1}{4}\right)(-1) = -\frac{1}{4}$

quadratic polynomial whose zeroes are α, β is

$k[x^2 - (\alpha + \beta)x + \alpha\beta]$, k is constant

quadratic polynomial whose zeroes are $\frac{1}{4}, -1$

is $k\left[x^2 - \left(\frac{-3}{4}\right)x + \left(-\frac{1}{4}\right)\right]$, k is constant.

$k\left(x^2 + \frac{3}{4}x + \frac{1}{4}\right)$, k is constant

$4x^2 + 3x + 4 = 0$

8. Write the answers by observing the graph

i) What is the shape of the graph

ii) How many zeroes are there for the polynomial

iii) Write the points of intersection of graph and X-axis

iv) Find the zeroes of the polynomial



Sol: (i) Parabola (ii) Two

(iii) $(-2, 0), (1, 0)$ (iv) $-2, 1$

9. Verify that 1, – 1 and 3 are the zeroes of the cubic polynomial $x^3 - 3x^2 - x + 3$ and check the relationship between zeroes and the coefficients

Sol: $P(x) = x^3 - 3x^2 - x + 3$

$P(1) = 1^3 - 3(1)^2 - 1 + 3 = 1 - 3 - 1 + 3 = 0$

$P(-1) = (-1)^3 - 3(-1)^2 - (-1) + 3$

$= -1 - 3 + 1 + 3 = 0$

$P(3) = 3^3 - 3(3)^2 - 3 + 3 = 27 - 27 - 3 + 3 = 0$

Since $P(1) = 0$, $P(-1) = 0$, $P(3) = 0$

1, –1, 3 are the zeroes of given polynomial

we take $\alpha = 1$, $\beta = -1$, $\gamma = 3$

comparing given polynomial $x^3 - 3x^2 - x + 3$ with $ax^3 + bx^2 + cx + d$,

we get $a = 1$, $b = -3$, $c = -1$, $d = 3$

$\alpha + \beta + \gamma = 1 + (-1) + 3 = 3 = \frac{-(-3)}{1} = \frac{-b}{a}$

$\alpha\beta + \beta\gamma + \gamma\alpha = (1)(-1) + (-1)(3) + (3)(1)$

$= -1 - 3 + 3 = -1 = \frac{-1}{1} = \frac{c}{a}$

$\alpha\beta\gamma = (1)(-1)(3) = -3 = \frac{-(-3)}{1} = \frac{-d}{a}$

10. The graph of $y = p(x)$ are given below. Find the zeroes of $p(x)$, in each case.



Sol: i) No zeroes, as the graph not intersect x-axis at any point

ii) The number of zeroes is 1 as the graph intersects the x-axis at the one point only.

iii) The number of zeroes is 3, as the graph intersects the x-axis at three points

iv) The number of zeroes is 2, as the graph intersects the x-axis at two points.

v) The number of zeroes is 4, as the graph intersects the x-axis at four points

vi) The number of zeroes is 3, as the graph intersect the x-axis at one point and touches x - axis at two points.

REAL NUMBERS

8 Marks Questions

1. Prove that $5\sqrt{2}$ is irrational.

Sol: Let us assume, the contrary that $5\sqrt{2}$ is rational i.e. we can find co-primes a, b $\neq 0$ such that

$5\sqrt{2} = \frac{a}{b} \Rightarrow \sqrt{2} = \frac{a}{5b}$

since 5, a, b are integers

$\frac{a}{5b}$ is rational. So $\sqrt{2}$ is rational. But, this contradicts the fact that $\sqrt{2}$ is irrational. So we conclude that $5\sqrt{2}$ is irrational.

2. Explain why $7 \times 11 \times 13 + 13$ and $7 \times 6 \times 5 \times 4 \times 3 \times 2 \times 1 + 5$ are composite numbers.

sol: $7 \times 11 \times 13 + 13 = 13(7 \times 11 \times 1 + 1)$

$= 13(77 + 1)$

$= 13 \times 78$ is a composite number as 13 and 78 are factors of it

$7 \times 6 \times 5 \times 4 \times 3 \times 2 \times 1 + 5 =$

$5(7 \times 6 \times 5 \times 4 \times 3 \times 2 \times 1 + 1)$

$= 5(1008 + 1) = 5 \times 1009$ is a composite number as 5 and 1009 are factors of it.

3. Is $5-\sqrt{3}$ is irrational? Justify your answer.

Sol: Let us assume, to the contrary, that $5-\sqrt{3}$ is rational. That is we can find co prime a and b ($b \neq 0$) such that

$5-\sqrt{3} = a/b$

Rearranging this equation, we get

$\sqrt{3} = 5 - \frac{a}{b} = \frac{5b-a}{b}$

Since and b are integers, we get $\frac{5b-a}{b}$ is rational,

But this contradicts the fact that $\sqrt{3}$ is irrational.

This contradiction has arisen because of our wrong assumption that $5-\sqrt{3}$ is rational

So, we conclude that $5-\sqrt{3}$ is irrational

8. Show that $\sqrt{3}$ is irrational.

Sol: Let us assume on the contrary that $\sqrt{3}$ is a rational number. Then there exist positive

integers a, b such that $\sqrt{3} = \frac{a}{b}$

a, b are co-prime. i.e. HCF (a, b) = 1

$\sqrt{3} = \frac{a}{b} \Rightarrow 3 = \frac{a^2}{b^2} \Rightarrow 3b^2 = a^2$

$\Rightarrow \frac{3}{a^2} \Rightarrow \frac{3}{a}$ —— (1)

($\because$ 3 is prime, if $3/a^2 \Rightarrow 3/a$)

$\therefore$ a= 3c, for some integer c

$a^2 = 9c^2$

$3b^2 = 9c^2$ ($\because a^2 = 3b^2$)

$b^2 = 3c^2$

$\Rightarrow 3/b^2 \Rightarrow 3/b$ —— (2) ($\because$ 3 is prime)

From (1), (2) we observe that a, b have at least 3 as a common factor. But this contradicts the fact that a,b are co-prime. This means that our assumption is not correct.

Hence $\sqrt{3}$ is an irrational number

Y. Vanamraj
Subject Expert
Kurnool

Daily Quiz 10

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. The probability of getting a prime number when a die is thrown once is:
   1) 1/6 2) 1/3
   3) 1/2 4) 2/3

2. What is the maximum number of parallel tangents a circle can have? ( )
   1) 3 2) 2 3) 1 4) 4

3. How many tangent lines can be drawn to a circle from a point outside the circle ( )
   1) 1 2) 2 3) 3 4) 4

4. How many lead balls of radius 2cm can be made from a ball of radius 4 cm ( )
   1) 1 2) 2
   3) 4 4) 8

5. The most frequently used measure of central tendency is ( )
   1) Mean 2) Mode
   3) Median 4) None

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
605	194
83,576	25,683

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,661	▲	181
డోజోన్స్	49,521	▲	255
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,131	▲	87
డాక్స్	25,324	▲	197
షాంఘై	3,384	▲	37
నికాయ్	38,211	▲	823

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.20	86.22
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	114.60	117.56
€	యూరో	ఎస్‌బీఐ	96.38	99.09
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	58.43	59.96
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	54.84	57.06
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	64.11	68.78
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.93	23.44
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	22.41	24.19
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.03	12.86

సిప్ సూపర్ హిట్

- ఈక్విటీ ఫండ్స్‌లోకి రూ.28,054 కోట్లు
- డిసెంబర్‌లో 6 శాతం తగ్గుదల
- గోల్డ్ ఫండ్స్‌కు డిమాండ్

న్యూఢిల్లీ: ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి డిసెంబర్‌లో నికరంగా రూ.28,054 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. నవంబర్‌లో రూ.29,911 కోట్ల పెట్టుబడులతో పోల్చి చూస్తే 6 శాతం తగ్గాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.24,690 కోట్లుగా ఉన్నాయి. ఈక్విటీ, గోల్డ్ ఈటీఎఫ్‌లు నికరంగా పెట్టుబడులను ఆకర్షించగా, డెట్ ఫండ్స్‌లో అమ్మకాలు చోటుచేసుకున్నాయి. దీంతో మొత్తం మీద మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నుంచి డిసెంబర్‌లో రూ.66,591 కోట్ల పెట్టుబడులు బయటకు వెళ్లాయి. డివిడెండ్ ఈల్డ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్స్ (ఈఎల్‌ఎస్‌ఎస్) తప్ప మిగిలిన అన్ని ఈక్విటీ ఫండ్స్‌లోకి నికరంగా పెట్టుబడులు వచ్చాయి. నవంబర్ చివరికి ఫండ్స్ నిర్వహణలోని పెట్టుబడులు (ఏయూఎం) రూ.80.80 లక్షల కోట్లుగా ఉంటే, డిసెంబర్ చివరికి రూ.80.23 లక్షల కోట్లకు తగ్గాయి. ఈ వివరాలను మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసింది.

సిప్ ద్వారా రికార్డు స్థాయి పెట్టుబడులు

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో పెట్టుబడులు డిసెంబర్‌లో సరికొత్త గరిష్టానికి చేరాయి. రూ.31,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. నవంబర్‌లో సిప్ పెట్టుబడులు రూ.29,445 కోట్లుగా ఉన్నాయి. ఫండ్స్ నిర్వహణలోని మొత్తం సిప్ పెట్టుబడులు రూ.3.34 లక్షల కోట్లకు చేరాయి.

విభాగాల వారీ పెట్టుబడులు..

- అత్యధికంగా ఫ్లెక్సీక్యాప్ విభాగంలోకి రూ.10,019 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. నవంబర్‌లో ఈ విభాగంలోకి వచ్చిన పెట్టుబడులు రూ.8,135 కోట్లుగానే ఉన్నాయి.
- మిడ్‌క్యాప్ ఫండ్స్ రూ.4,176 కోట్ల పెట్టుబడులను రాబట్టాయి. లార్జ్ అండ్ మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,094 కోట్లు వచ్చాయి.
- స్మాల్‌క్యాప్ ఫండ్స్ రూ.3,824 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. లార్జ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.1,567 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- వ్యాల్యూ ఫండ్స్ రూ.1,088 కోట్లు, మల్టీక్యాప్ ఫండ్స్ రూ.2,255 కోట్లు, ఫోకస్డ్ ఫండ్స్ రూ.1,057 కోట్ల చొప్పున పెట్టుబడులను ఆకర్షించాయి.
- గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు)లోకి పెద్ద మొత్తంలో రూ.11,647 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

వొడాఫోన్ ఐడియాకి ఊరట

న్యూఢిల్లీ: ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్న టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియాకి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. 2017–18, 2018–19 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పాత ఏజీఆర్ బాకీలను వచ్చే ఆరేళ్ల పాటు ఏటా రూ. 124 కోట్లు చెల్లించేలా వెసులుబాటునిచ్చింది. 2032 మార్చి–2035 మార్చి వరకు ఏటా రూ. 100 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మొత్తం పదేళ్లలో రూ. 1,144 కోట్లు కట్టాల్సి ఉంటుంది. మరోవైపు, 2031–32 నుంచి 2040–41 మధ్య కాలంలో మిగతా బాకీలను కట్టాల్సి ఉంటుంది. ఈ పాత బకాయిని రూ. 87,695 కోట్లకు ఫ్రీజ్ చేసి, చెల్లింపులపై పాక్షికంగా మారటోరియం ఇస్తూ డిసెంబర్ 31న కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

ఇంద్రజాల్‌కి రూ. 100 కోట్ల డిఫెన్స్ ఆర్డరు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: కౌంటర్–డ్రోన్ డిఫెన్స్ సంస్థ ఇంద్రజాల్‌కి కేంద్ర రక్షణ శాఖ నుంచి పలు ఆర్డర్లు లభించాయి. వీటి విలువ రూ. 100 కోట్లుగా ఉంటుంది. దీని కింద కీలక ఆర్మీ, నేవీ స్థావరాలను పరిరక్షించేలా మల్టీ–లేయర్డ్ అటానామస్ యాంటీ–డ్రోన్ సిస్టంలను అందించాల్సి ఉంటుంది. ఏఐ ఆధారిత అటానామస్ ఎయిర్‌స్పేస్ డిఫెన్స్‌కి సంబంధించి పరివర్తన దిశగా ఇదొక కీలక మైలురాయని సంస్థ తెలిపింది.

వెంచర్ క్యాపిటల్‌కు బై ఐపీఓకు.. హాయ్

స్టార్టప్‌ల లిస్టింగ్ స్ట్రాటజీ

- యూనికార్న్ డ్రీమ్‌కు ముందే పబ్లిక్ ఇష్యూకు రెడీ
- నిధుల కోసం ప్రయివేట్ కంటే పబ్లిక్ మార్కెట్‌కే సై

ఇటీవల కొద్ది రోజులుగా చిన్న, మధ్యస్థాయి స్టార్టప్‌లు తదుపరి దశ నిధుల సమీకరణలో పబ్లిక్ రూట్‌కే ప్రాధాన్యమిస్తున్నాయి. ప్రయివేట్ రంగ పెట్టుబడులకంటే ఐపీవోకు వెళ్లడానికే ఆసక్తి చూపుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయితే బ్రాండింగ్, టాలెంట్, టెక్నాలజీ వృద్ధికి వీలుంటుందని భావిస్తున్నాయి. వివరాలు చూద్దాం..

– సాక్షి, బిజినెస్ డెస్క్

ప్రైమరీ మార్కెట్లు రెండేళ్లుగా రికార్డు నిధుల సమీకరణ ద్వారా కదం తొక్కుతుండటంతో చిన్న, మధ్యస్థాయి స్టార్టప్‌లు లిస్టింగ్‌వైపు చూస్తున్నాయి. ఇందుకు దేశీయంగా కనిపిస్తున్న ఇన్వెస్టర్ల ఆసక్తి, అత్యధిక లిక్విడిటీ తోడ్పాటునిస్తున్నాయి. ఫలితంగా తొలి, మలిదశలలో వృద్ధి నిలుపుకునేందుకు.. తద్వారా వ్యాపార విస్తరణకు అవసరమైన నిధుల కోసం పబ్లిక్ మార్కెట్‌కు ప్రాధాన్యమిస్తున్నాయి. వెరసి ప్రయివేట్ రంగ పెట్టుబడులకంటే స్టాక్ ఎక్స్ఛేంజీలలో నమోదయ్యేందుకే చిన్న, మధ్యస్థాయి స్టార్టప్‌లు ఆసక్తిని చూపుతున్నాయి.. కాగా.. ఇంతక్రితం చాలా స్టార్టప్‌లు బిలియన్ డాలర్ల కంపెనీలు(యూనికార్న్)గా ఎదిగిన తదుపరి మాత్రమే లిస్టింగ్‌వైపు చూసేవి. అంతకుముందు పెట్టుబడుల కోసం పీఈ, తదితర ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలను ఆశ్రయిస్తుండేవి. అయితే ఇటీవల ఈ ట్రెండ్‌కు విరుద్ధంగా చాలా ముందుగానే ఐపీవో బాట పడుతుండటం గమనార్హం!

బ్రాండ్ బిల్డింగ్..

స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయితే బ్రాండ్ బిల్డింగ్‌తోపాటు.. టాలెంట్‌ను ఆకట్టుకోవడం, కొత్త టెక్నాలజీలపై గురి పెట్టడం తదితరాలకు వీలుంటుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా కంపెనీకి సరైన విలువ లభించడం, పారదర్శక పాలన, తగినంత లిక్విడిటీకి వీలుండటం ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలియజేశాయి. వెరసి రూ. 300–400 కోట్ల ఆదాయ స్థితికి చేరిన స్టార్టప్‌లు ఐపీవోకు సిద్ధపడుతున్నట్లు తెలియజేశాయి. రెండేళ్లుగా అటు ఎస్ఎంఈ, ఇటు మెయిన్ బోర్డులో రికార్డ్‌స్థాయిలో కంపెనీలు లిస్టవుతుండటం స్టార్టప్‌లకు జోష్‌నిస్తున్నట్లు వివరించాయి.

జాబితా ఇలా..

స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్‌పట్ల ఆసక్తిగా ఉన్న మధ్యస్థాయి స్టార్టప్‌ల జాబితాలో స్కిప్‌బాక్స్, మైగేట్, ఫ్యాబ్‌హోటల్స్, క్లాస్‌ప్లస్ ముందువరుసలో ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. ఐపీవో చేపట్టేందుకు వీలుగా గత నెల(2025 డిసెంబర్)లో ఫ్యాబ్‌హోటల్స్ క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. రానున్న 6 నెలల్లో లిస్టయ్యేందుకు స్కిప్‌బాక్స్ సైతం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రూ. 300–600 కోట్ల సమీకరణ ప్రణాళికలున్న స్టార్టప్‌లు అధికంగా ఐపీవో బాటవైపు చూస్తున్నట్లు ఇన్‌క్రెడ్ క్యాపిటల్ ఎండీ ప్రతీక్ ఇండ్వార్ పేర్కొన్నారు. రూ. 600–700 కోట్ల పరిమాణంలో నిధుల సమీకరణపై కన్నేసిన స్టార్టప్‌లు సైతం అధికంగా లిస్టింగ్‌కు సిద్ధపడుతున్నట్లు ప్రోజస్ గ్రూప్ గ్లోబల్ హెడ్ గజానన్ శుక్లా తెలియజేశారు.

ఇదీ తీరు

తొలి, మలి దశ స్టార్టప్‌లు ప్రధానంగా ఏంజెల్ ఫండింగ్, వెంచర్ క్యాపిటల్ సంస్థల ద్వారా నిధులు సమీకరిస్తుంటాయి. ఈ జాబితాలో సీక్వోయా, యాక్సెల్, బ్లూమ్ వెంచర్స్, కళారి, వై కాంబినేటర్, లెట్స్‌వెంచర్, ఫండ్‌ఆఫ్ ఫండ్స్ ఉన్నాయి. ఆపై ప్రయివేట్ ఈక్విటీ సంస్థలను సైతం సంప్రదిస్తుంటాయి. నిజానికి 2019లో మధ్యస్థాయి స్టార్టప్‌లు ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలకు 145 రౌండ్ల ద్వారా మైనారిటీ వాటాలు విక్రయించాయి. తద్వారా 5.7 బిలియన్ డాలర్లు సమకూర్చుకున్నాయి. తదుపరి 2020, 2022లలో నిధుల సమీకరణ మరింత పుంజుకున్నప్పటికీ 2025లో నీరసించింది. 2019 స్థాయిలోనే 152 రౌండ్ల ద్వారా 5.4 బిలియన్ డాలర్లు అందుకున్నాయి. ఇందుకు సంస్థలు పెరిగినప్పటికీ ఐపీవో బాట పట్టడం ప్రభావం చూపినట్లు నిపుణులు తెలియజేశారు.

మార్కెట్ క్రాష్

- 84,000 స్థాయి దిగువకు సెన్సెక్స్
- నిఫ్టీకి 194 పాయింట్ల నష్టం
- కొనసాగిన ట్రంప్ టారిఫ్ హెచ్చరికల భయం

ముంబై: అమెరికా టారిఫ్ విధింపు భయాలతో దేశీయ స్టాక్ మార్కెట్ అయిదో రోజూ అమ్మకాల ఒత్తిడికి లోనైంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా శుక్రవారం సెన్సెక్స్ 605 పాయింట్లు క్షీణించి 84000 స్థాయి దిగువన 83,576 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 194 పాయింట్లు కోల్పోయి 25,683 వద్ద నిలిచింది. ఉదయం సూచీలు స్వల్ప నష్టాలతో మొదలయ్యాయి. కాసేపు లాభాల్లో కదలాడి.... తిరిగి నష్టాల్లోకి జారుకొన్నాయి. ఇన్వెస్టర్లు అమ్మకాలకే ప్రాధాన్యత ఇవ్వడంతో ఏ దశలోనూ కోలుకోలేకపోయాయి. ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 779 పాయింట్లు క్షీణించి 83,402 వద్ద, నిఫ్టీ 254 పాయింట్లు పతనమై 25,623 వద్ద కనిష్టాలు తాకాయి. కాగా, ఈ వారం మొత్తం అయిదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,186 పాయింట్లు, నిఫ్టీ 645 పాయింట్లు నష్టపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధింపులపై యూఎస్ సుప్రీంకోర్టు తీర్పు వెలువడనున్న నేపథ్యంలో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి.

- రంగాల వారీగా బీఎస్‌ఈ ఇండెక్సుల్లో రియల్టీ 2.22%, సర్వీసెస్ 1.84%, వినిమయ 1.82%, విద్యుత్ 1.79%, టెలికమ్యూనికేషన్స్ 1.41%, ఆటో 1.22%, కన్జూమర్ డిస్క్రెషనరీ 1.14%, ఫైనాన్సియల్ సర్వీసెస్ 1% పతనమయ్యాయి. స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు 1.74%, 0.90% క్షీణించాయి. నష్టాల మార్కెట్లోనూ ఇంధన, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్, ఆయిల్‌అండ్‌గ్యాస్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.
- డాలర్ మారకంలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.18 వద్ద స్థిరపడింది. భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం, విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెంచాయి.

మళ్లీ వెండి మెరుపులు

రూ. 6,500 లాభం

- కేజీ రూ. 2.5 లక్షలకు
- పసిడి రూ. 1,200 ప్లస్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అనిశ్చితులతో బంగారం, వెండి ధరలు శుక్రవారం బలపడ్డాయి. ముందురోజు నష్టం నుంచి వెండి తేరుకుని రూ.6,500 లాభపడింది. కిలోకి రూ.2,50,000 స్థాయికి చేరింది. పసిడి సైతం 10 గ్రాములకు రూ.1,200 లాభపడి రూ.1,41,700 స్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్స్‌కు 1.37 శాతం పెరిగి 4,479 డాలర్లకు చేరగా, వెండి ఔన్స్‌కు 1.79 శాతం లాభపడి 78.38 డాలర్ల స్థాయిని నమోదు చేసింది. వెండి బుధవారం కిలోకి రూ.12,500 పడిపోవడం తెలిసిందే.

సాక్షి స్పోర్ట్స్

సెలెక్షన్ ట్రయల్స్‌లో జ్యోతి సురేఖ 'టాప్'

ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్–1, స్టేజ్–2 టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్లను ఎంపిక చేసేందుకు కోల్‌కతాలో సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్‌లో మహిళల కాంపౌండ్ విభాగంలో భారత స్టార్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ 15.25 పాయింట్లతో 'టాప్'లో నిలిచి భారత జట్టులో స్థానం సంపాదించింది. 2011 నుంచి సురేఖ భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

చాంపియన్ నిహాల్

కోల్‌కతా: ప్రతిష్టాత్మక టాటా స్టీల్ ర్యాపిడ్ చెస్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరీన్ రెండోసారి చాంపియన్‌గా నిలిచాడు. పది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్లపాటు జరిగిన ఈ టోర్నీలో కేరళకు చెందిన 21 ఏళ్ల నిహాల్ 6.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తో జరిగిన చివరిదైన తొమ్మిదో రౌండ్ గేమ్‌ను నిహాల్ 25 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించి టైటిల్‌ను ఖరారు చేసుకున్నాడు. ఆనంద్ 6 పాయింట్లతో రెండో స్థానాన్ని... తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ 5 పాయింట్లతో మూడో స్థానాన్ని పొందారు. 2022లోనూ నిహాల్ ఈ టోర్నీలో విజేతగా నిలిచాడు. నిహాల్‌కు 10 వేల డాలర్లు (రూ. 9 లక్షల 22 వేలు), ఆనంద్‌కు 6 వేల డాలర్లు (రూ. 5 లక్షల 41 వేలు), అర్జున్‌కు 3 వేల డాలర్లు (రూ. 2 లక్షల 70 వేలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

సెమీస్‌లో సింధు

కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ పీవీ సింధు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ అకానె యామగుచి (జపాన్)తో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు తొలి గేమ్‌ను 13 నిమిషాల్లో 21–11తో సొంతం చేసుకుంది. అనంతరం ప్రపంచ మూడో ర్యాంకర్ అకానె యామగుచి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. దాంతో సింధును విజేతగా ప్రకటించారు. ఈ గెలుపుతో ముఖాముఖి రికార్డులో యామగుచిపై సింధు ఆధిక్యం 15–12కు పెరిగింది. నేడు జరిగే సెమీఫైనల్లో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా)తో సింధు ఆడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 3–2తో ఆధిక్యంలో ఉంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో సాత్విక్–చిరాగ్ ద్వయం 10–21, 21–23తో ఫజర్ అల్ఫియాన్–షోహిబుల్ ఫిక్రీ (ఇండోనేసియా) జంట చేతిలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్లో ఓడిన సాత్విక్–చిరాగ్‌లకు 9,062 డాలర్ల (రూ. 8 లక్షల 17 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 6600 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

డిక్లెర్క్ ధమాకా

- బెంగళూరును గెలిపించిన దక్షిణాఫ్రికా బ్యాటర్
- 44 బంతుల్లో 63 నాటౌట్
- 3 వికెట్లతో ముంబై ఓటమి

డిక్లెర్క్

ముంబై: నదైన్ డిక్లెర్క్... ఇటీవల వన్డే వరల్డ్ కప్‌లో చెలరేగిన ఈ దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో తన తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటింది. బౌలింగ్‌లో నాలుగు వికెట్లతో ప్రత్యర్థిని కట్టడి చేసిన ఈ బెంగళూరు ప్లేయర్ ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చెలరేగింది. తమ జట్టుకు ఓటమి ఖాయమైన దశలో దూకుడైన బ్యాటింగ్‌తో గెలిపించింది. చివరి ఓవర్లో 18 పరుగులు అవసరం కాగా... డిక్లెర్క్ వరుసగా 6, 4, 6, 4 బాది ముగించింది. శుక్రవారం జరిగిన నాలుగో సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు 3 వికెట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ ముంబైని ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. సజన (25 బంతుల్లో 45; 7 ఫోర్లు, 1 సిక్స్), నికోలా కేరీ (29 బంతుల్లో 40; 4 ఫోర్లు) రాణించారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 49 బంతుల్లోనే 82 పరుగులు జోడించారు. డిక్లెర్క్ (4/26)కు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఆర్‌సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 157 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డిక్లెర్క్ (44 బంతుల్లో 63 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో చెలరేగింది. నేడు జరిగే రెండు మ్యాచ్‌ల్లో గుజరాత్ జెయింట్స్‌తో యూపీ వారియర్స్ (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)... ముంబై ఇండియన్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ (రాత్రి గం. 7:30 నుంచి) తలపడతాయి. స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

సజన దూకుడు...

డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ మ్యాచ్ 'మెయిడిన్ ఓవర్'తో మొదలు కావడం విశేషం. లారెన్ బెల్ వేసిన ఈ ఓవర్లో అమేలియా కెర్ (4) ఒక్క పరుగు కూడా తీయలేకపోయింది. అయితే లిన్సే స్మిత్ వేసిన తర్వాతి ఓవర్లో రెండు ఫోర్లతో కమలిని ధాటిని ప్రదర్శించింది. స్మిత్ తర్వాతి ఓవర్లో కూడా కమలిని 2 ఫోర్లు కొట్టగా, నాట్ సివర్ (4) మరో ఫోర్ కొట్టడంతో మొత్తం 13 పరుగులు వచ్చాయి. ఆరు ఓవర్లు ముగిసే సరికి ముంబై 34 పరుగులు చేసింది. పవర్‌ప్లే తర్వాత కమలిని, హర్మన్‌ప్రీత్ కౌర్ (17 బంతుల్లో 20; 1 ఫోర్, 1 సిక్స్) కలిసి మూడో వికెట్‌కు 28 పరుగులు జోడించారు. వీరిద్దరిని నాలుగు పరుగుల వ్యవధిలో అవుట్ చేసి బెంగళూరు పైచేయి సాధించింది. ఈ దశలో కేరీ, సజన కలిసి జట్టును ఆదుకున్నారు. 2, 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ల వద్ద సజన ఇచ్చిన సులువైన క్యాచ్‌లను హేమలత, సయాలీ వదిలేయడం కూడా ముంబైకి కలిసొచ్చింది. రాధ యాదవ్ వేసిన ఓవర్లో కేరీ ఫోర్ కొట్టగా, ఆ తర్వాత సజన 6, 4 బాదడంతో 15 పరుగులు లభించాయి. ఆ తర్వాత సజన మరింత చెలరేగిపోయింది. అరుంధతి, డిక్లెర్క్ వేసిన వరుస ఓవర్లలో కలిపి 9 బంతుల వ్యవధిలో ఆమె 5 ఫోర్లు బాదడం విశేషం. ఎట్టకేలకు చివరి ఓవర్లో వీరిద్దరిని ఆర్‌సీబీ నిలువరించగలిగింది. తొలి బంతికి సజన, ఐదో బంతికి కేరీని డిక్లెర్క్ అవుట్ చేయగా... ఈ ఓవర్లో 5 పరుగులే వచ్చాయి.

కీలక భాగస్వామ్యం...

ఛేదనలో బెంగళూరుకు గ్రేస్ హారిస్ (12 బంతుల్లో 25; 4 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (13 బంతుల్లో 18; 4 ఫోర్లు) చక్కటి బౌండరీలతో మెరుగైన ఆరంభాన్నే అందించారు. కేరీ వేసిన మూడో ఓవర్లో వీరిద్దరు మరింత ధాటిగా ఆడారు. స్మృతి 2 ఫోర్లు కొట్టగా, హారిస్ సిక్స్, ఫోర్ బాదింది. ఫలితంగా ఈ ఓవర్లో 20 పరుగులు లభించాయి. అయితే తొలి వికెట్‌కు 23 బంతుల్లో 40 పరుగులు జోడించిన అనంతరం ఏడు పరుగుల వ్యవధిలో ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. ఆ తర్వాత కూడా బెంగళూరు బౌలర్లు పట్టు చేజారనీయలేదు. కేవలం మూడు పరుగుల వ్యవధిలో హేమలత (7)ను అమన్‌జోత్ అవుట్ చేయగా...అమేలియా తన మొదటి ఓవర్లోనే రాధ యాదవ్ (1), రిచా ఘోష్ (6)లను వెనక్కి పంపించింది. ఆ తర్వాత డిక్లెర్క్, అరుంధతి రెడ్డి (25 బంతుల్లో 20; 2 ఫోర్లు) ఆరో వికెట్‌కు 52 పరుగులు జోడించారు. ఒకే ఓవర్లో అరుంధతి, శ్రేయాంక (1) అవుటైనా... డిక్లెర్క్ ఒంటి చేత్తో గెలిపించింది. 4, 36, 40 పరుగుల వద్ద అవుటయ్యే ప్రమాదంనుంచి తప్పించుకున్న ఆమె దీనిని పూర్తిగా వాడుకుంది.

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: అమేలియా (సి) అరుంధతి (బి) బెల్ 4; కమలిని (బి) శ్రేయాంక 32; నాట్ సివర్ (స్టంప్డ్) రిచా (బి) డిక్లెర్క్ 4; హర్మన్‌ప్రీత్ (సి) రిచా (బి) డిక్లెర్క్ 20; నికోలా కేరీ (సి) హేమలత (బి) డిక్లెర్క్ 40; సజన (సి) స్మృతి (బి) డిక్లెర్క్ 45; అమన్‌జోత్ (నాటౌట్) 0; పూనమ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 154. వికెట్ల పతనం:** 1-21, 2-35, 3-63, 4-67, 5-149, 6-154. **బౌలింగ్:** బెల్ 4-1-14-1, లిన్సే 2-0-23-0, అరుంధతి 4-0-37-0, డిక్లెర్క్ 4-0-26-4, శ్రేయాంక 4-0-32-1, రాధ 2-0-21-0.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: హారిస్ (సి) షబ్నిమ్ (బి) నాట్ సివర్ 25; స్మృతి (సి) పూనమ్ (బి) షబ్నిమ్ 18; హేమలత (ఎల్బీ) (బి) అమన్‌జోత్ 7; రిచా (సి) కేరీ (బి) అమేలియా 6; రాధ (బి) అమేలియా 1; డిక్లెర్క్ (నాటౌట్) 63; అరుంధతి (సి) అమేలియా (బి) కేరీ 20; శ్రేయాంక (బి) కేరీ 1; ప్రేమ (నాటౌట్) 8; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 157. వికెట్ల పతనం:** 1-40, 2-47, 3-62, 4-63, 5-65, 6-117, 7-121. **బౌలింగ్:** నాట్ సివర్ 4-0-47-1, షబ్నిమ్ 4-0-26-1, కేరీ 4-0-35-2, అమన్‌జోత్ 3-0-18-1, అమేలియా కెర్ 4-0-13-2, సైకా 1-0-13-0.





Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

శనివారం । 10 । జనవరి । 2026



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్:నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 557.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 49,902 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

అమ్మవారికి సారె సమర్పణ

నరసరావుపేట ఈస్ట్: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాతూరులోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవార్లకు భక్తులు సారె సమర్పించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి:తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1300, గరిష్ట ధర రూ.2900, మోడల్ ధర రూ.2000 వరకు పలికింది.

న్యూస్‌రీల్

రాయి గరుడుడు అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లోగల అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శుక్రవారం శ్రీవారిని రాయిగరుడుడుగా అలంకరించి ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చిత్రకవి శ్యాము ఆచార్యులు మాట్లాడుతూ రాయిగరుడు విశిష్టతను వివరించారు.

రేపు ఉపకార వేతనాలు పంపిణీ

గుంటూరు ఎడ్యుకేషన్: కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.61 లక్షల ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య తెలిపారు. శుక్రవారం గుంటూరులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయ, సహకారాలను అందించే ఆశయంతో 2003లో సొసైటీని ప్రారంభించినట్లు చెప్పారు. ఈనెల 11న కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న 23వ ఉపకార వేతన పంపిణీ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ, పీజీ చదువుతున్న 440 మంది విద్యార్థులకు రూ.61 లక్షలు చెక్కుల రూపంలో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా రానున్నారని చెప్పారు. సొసైటీకి రూ.కోటి విరాళాన్ని అందజేసిన కెనడాకు చెందిన ముఖ్యదాత డాక్టర్ పుట్టగుంట వేణుగోపాలరావు కుమార్తె డాక్టర్ పుట్టగుంట లక్ష్మి హాజరవుతున్నట్లు చెప్పారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్, బొప్పన ద్వారకాప్రసాద్, వడ్లమూడి గోవర్ధనరావు, నామినేని కోటేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

బీఆర్ స్టేడియం అభివృద్ధికి రూ. 14 కోట్లు మంజూరు

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

గుంటూరు వెస్ట్ (క్రీడలు): గుంటూరు నగరంలోని ప్రఖ్యాత బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.14 కోట్లు మంజూరు చేసిందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధి కోసం గతంలో రూ.170 కోట్ల క్రీడా మౌలిక వసతుల ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఖేలో ఇండియా పథకం కింద మల్టీ–స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఈ నిధులు మంజూరు చేసిందన్నారు. దీంతోపాటు దశల వారీగా నిధులను సేకరిస్తామని తెలిపారు. ఈ నిధులతో విశాలమైన స్టేడియం అభివృద్ధి చెంది ఔత్సాహిక క్రీడాకారులు అందుబాటులోకి వస్తారన్నారు.

పశ్చిమ డెల్టాకు నీటి విడుదల



దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజ్ నుంచి పశ్చిమ డెల్టాకు 2,519 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.5 అడుగుల నీటి మట్టం స్థిరంగా ఉంది. బ్యాంక్ కెనాల్ 150 క్యూసెక్కులు, తూర్పు కాలువకు 267, పశ్చిమ కాలువకు 60, నిజాంపట్నం కాలువకు 31, కొమ్మూరు కాలువకు 1,360 క్యూసెక్కులు విడుదల చేశారు.

108లో.. సమ్మె సైరన్..

ఈ నెల 12 వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్

- సమ్మెబాటలో 108 ఉద్యోగులు
- ఇప్పటికే సంబంధిత అధికారులు, కాంట్రాక్ట్ కంపెనీకి సమ్మె నోటీసులు
- డిమాండ్లను పరిష్కరించకుంటే 12 అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి
- జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులు

సమ్మె నోటీసును అందిస్తున్న 108 ఉద్యోగులు

శుక్రవారం సీఎం, డిప్యూటీ సీఎంలకు పంపిన మెమోరాండం మెయిల్



ప్రత్తిపాడు:ప్రభుత్వం మారడం..కాంట్రాక్టు సంస్థను మార్చడం.. రూ.4 వేలు జీతం పెంచామంటూ జీవో.. అందులో రూ. 2 వేలు కోత విధించడం.. అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇవ్వకపోవడం, ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం ఇలా.. చెప్పుకుంటూ పోతే సమస్యల చిట్టా చాంతాడంత. సమస్యలు సానుకూలంగా పరిష్కరించాల్సిన చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోకపోవడం, కాంట్రాక్టు సంస్థ ఉద్యోగుల విషయంలో నిర్దయగా వ్యవహరిస్తుండటంతో గత్యంతరం లేక 108 ఉద్యోగులు డిమాండ్ల సాధనకు ఆందోళనబాట పట్టారు.

12 వరకు డెడ్‌లైన్..

108 సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే సమ్మె బాట పడతామని స్పష్టం చేశారు. ఈ నెల 12 వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. అప్పటికి కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా అత్యవసర సేవలు నిలిపివేసి సమ్మె లోకి వెళ్లనున్నామని 108 ఉద్యోగులు అల్టిమేటం జారీచేశారు. ఈ మేరకు ఇప్పటికే సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థకు కూడా సమ్మె నోటీసులను పలు దఫాలుగా అందజేశారు.

గద్దెనెక్కిన నాటి నుంచి..

చంద్రబాబు ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి 108 ఉద్యోగులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సంస్థను మార్చడం మొదలు పెంచామన్న జీతం జీవోకే పరిమితమవ్వడం, వైట్ యాప్రాన్ బదులు డ్రెస్ కోడ్ మార్చడం, ఆరునెలలుగా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోకపోవడంతో వారికి సమ్మె అనివార్యంగా మారింది. ఇటీవల ఒకసారి చర్చలు జరిగినప్పటికీ, అందులో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో పరిష్కరించకుండా కాలయాపన చేస్తుండటంతో వారు మరోసారి సమ్మె బాట పట్టాలని నిర్ణయించారు.

జీతం పెంచామంటూ జీవో.. కానీ సగం కోత..

108 సిబ్బందికి రూ. 4 వేలు పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం జీవో 49ను పునరుద్ధరించింది. అయితే కాంట్రాక్టు సంస్థ ఉద్యోగులకు నాలుగు వేలు చెల్లించకుండా సగం కోత విధిస్తుంది. ఉద్యోగులకు రూ. 2 వేలు మాత్రమే చెల్లిస్తూ మిగిలిన రెండు వేలు సీటీసీ కింద మినహాయిస్తుందని ఉద్యోగులు వాపోతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే వేటు వేస్తామని నిర్వహణ సంస్థ హెచ్చరిస్తుండటంతో సిబ్బందికి ఆందోళనే మార్గమైంది.

పోలూరి వెంకటరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, సీడీ భగవాన్ తదితరులు

అంకిత భావానికి అందలం

- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి
- వైఎస్సార్ సీపీ లీగల్ విభాగం వర్కింగ్ అధ్యక్షుడు పోలూరికి సత్కారం

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్): కష్టపడి పనిచేసి.. పార్టీ పట్ల నిబద్ధతతో నిస్వార్థంగా ముందుకు సాగే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం లభిస్తుందని శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. అంకితభావంతో ముందుకు సాగే వారిని అందలమెక్కించడంలో వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుటారని, అందుకు పార్టీ లీగల్ విభాగం రాష్ట్ర జోనల్ వర్కింగ్ అధ్యక్షుడిగా పోలూరి వెంకటరెడ్డి నియామకమే నిదర్శమన్నారు. పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన పోలూరి వెంకటరెడ్డి అభినందన సభ శుక్రవారం గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో లీగల్ విభాగం జిల్లా అధ్యక్షుడు సీడీ భగవాన్ అధ్యక్షతన నిర్వహించారు. పోలూరిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఏర్పాటు కాక ముందే.. గుంటూరులో వైఎస్సార్ లీగల్ సెల్ ఏర్పాటు చేసిన ఘనత పోలూరి సొంతమన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించిన తరువాత, వైఎస్ జగన్‌ను ఒంటరి చేసి వేధిస్తున్న సమయం నుంచే ఆయన వెన్నంటి నడిచిన అతి కొద్ది మందిలో పోలూరి ఒకరని తెలిపారు. ఆ తర్వాత పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి పూర్తి అంకితభావంతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పదవులతో పని లేకుండా పార్టీ కోసమే నిస్వార్థంగా పనిచేయడం ఆయన నైజమని ప్రశంసించారు. పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత నేతలు, కార్యకర్తలపై ప్రస్తుత ప్రభుత్వం అక్రమ కేసులు, అరెస్టులతో వేధిస్తుంటే... ఇతర న్యాయవాదులతో కలిసి వారికి పోలూరి అండగా నిలుస్తున్న తీరు అభినందనీయమన్నారు.

అలంకారం కాదు.. పదవి బాధ్యత

లీగల్ విభాగం రాష్ట్ర జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనకు లభించింది అలంకారప్రాయమైన పదవి కాదని.. ఇదొక బాధ్యతన్నారు. అధికారంలో ఉన్నామన్న అహంతో వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో వేధించాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వారి తరుపున రాజీలేని న్యాయ పోరాటానికి లీగల్ సెల్ ముందుంటుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, మనోహర్ రెడ్డి, అంబటి రాంబాబు, అన్నాబత్తుని శివకుమార్, బలసాని కిరణ్‌కుమార్, నూరి ఫాతిమా, అంబటి మురళీకృష్ణ, వనమా బాల వజ్రబాబు, దొంతిరెడ్డి వేమారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, న్యాయవాదులు పోకల వెంకటేశ్వర్లు, వేముల ప్రసాద్, మంజుల, శ్యామల, వెంకటరమణ, చల్లా క్రాంతి, వినయ్, బాబూరావు, కాసు వెంకటరెడ్డి, సుదర్శన క్రాంతి, కల్లం రమణారెడ్డి, వాసం సూరిబాబు, సయ్యద్ బాబు, విన్ని, సీహెచ్ సౌజన్య, చందు చంద్రశేఖర్‌రెడ్డి, బాలాజీ చక్రవర్తి, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, షేక్ రోషన్, యక్కలూరి కోటిలింగారెడ్డి, పడాల సుబ్బారెడ్డి, బోడపాటి కిషోర్, అచ్చాల వెంకటరెడ్డి, ఓర్సు శ్రీనివాసరావు, సురసాని వెంకటరెడ్డి, షేక్ రబ్బానీ, యేరువ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి దస్త్రం ఈ-ఆఫీస్ ద్వారానే జరగాలి

- రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: ప్రతి దస్త్రం ఈ-ఆఫీస్ ద్వారానే నడవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశమందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖపై ప్రజల సానుకూల దృక్పథం పెరగాలన్నారు. పీజీఆర్‌ఎస్‌ను పక్కాగా అమలు చేయాలని వెల్లడించారు. తప్పుడు ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వకూడదన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలన్నారు. ఒకే అంశం పట్ల పలుమార్లు దస్త్రాలు తిప్పరాదని చెప్పారు. ప్రభుత్వం కొన్ని అధికారాలను తహసీల్దార్లకు బదలాయించిందని, వాటిని వినియోగించడంలో ప్రజలకు మేలు కలిగే విధంగా ఉండాలన్నారు. గృహ నిర్మాణాల వారీగా లే అవుట్ వివరాలు, ప్రస్తుతం ఉన్న లబ్ధిదారుల వివరాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కారుణ్య నియామకాలు, పింఛన్ల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. రెవెన్యూ అంశాలను పూర్తి నిర్ధారణతో పరిశీలించి పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా పునశ్చరణపై దృష్టి సారించాలన్నారు. ఆదివారం నాటికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులు డిజిటలైజేషన్ కావాలన్నారు. ముందుగా రికార్డుల జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. పత్రాన్ని పక్కాగా స్కాన్ చేయడంతో పాటు పేజీల సంఖ్య తప్పిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో షేఖ్ ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, జెడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు, డెప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, శ్రీనివాస్, పార్థసారథి పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కోడి పందేలు చట్ట రీత్యా నేరమని, వాటిలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. జిల్లా సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కోడి పందేలు, ఎడ్ల పందేలు నిర్వహించే వారిపై జంతు హింస నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని అన్నారు. శనివారం అన్ని గ్రామాల్లో దండోరా వేయించాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని చెప్పారు. పందేలు నిర్వహించే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. జంతు సంక్షేమ సంఘాల సలహాలు సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈనెల 14 నుంచి 31వ తేదీ వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పక్షోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు.

విద్యతో పేదరికాన్ని జయించవచ్చు

విద్యతో పేదరికాన్ని సులభంగా జయించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రేరణ కల్పించే 'విజయం మనదే' కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి ఒక్కరూ స్టేట్ టాపర్ కావాలన్నారు. విజయం మనదే స్టడీ మెటీరియల్‌ను, విద్యా జ్యోతి గైడ్‌ను విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

రెక్కలు రాని ప్రేమలు

- టెక్నాలజీతో తెలివిమీరుతున్న పిల్లలు
- సోషల్‌మీడియాతో హద్దులు దాటుతున్న మైనర్లు

తెనాలి: పదవ తరగతి విద్యార్థి ప్రేమపాఠాలు...ఆ పేరుతో డబ్బు వసూలు...నూతన సంవత్సరం వేడుకలకు చేయి కోసుకుంటాననీ, టీసీ తీసుకు వెళ్లిపోతానని బెదిరింపులు...ఆ ఒత్తిడి తట్టుకోలేక, డబ్బులు ఇవ్వలేక మానసిక క్షోభకు గురైన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎలుకల మందు తిని ఆసుపత్రి పాలైంది. ఏడు రోజులపాటు నరకం చూసి చివరకు మృతి చెందింది. కన్న తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చింది.

- ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని, తోటి విద్యార్థి ప్రేమవలలో పడింది...అతడు అడిగితే కాదనకుండా హోటళ్లకూ వెళ్లింది...సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలతో బెదిరించటంతో బెంబేలు పడి పోలీసులకు ఫిర్యాదుచేసింది.
- మరో ఇంజినీరింగ్ విద్యార్థిని కాలేజీకని వెళ్లి, ఇంటికి తిరిగిరాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. 42 రోజుల తర్వాత పోలీసులు తీసుకొచ్చారు. అది కూడా ప్రేమ పైత్యమేనని వెల్లడైంది.
- తెనాలిలో కొత్త సంవత్సరంలో 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యతో కొన్ని నెలల వ్యవధిలో జరిగిన పై ఘటనలు మనసున్న వారిని కలచివేస్తున్నాయి. రెక్కలు రాని పసికూనల నుంచి మైనారిటీ తీరని యువతుల వరకు పలువురు ప్రేమ మైకంలో మునిగి తేలుతున్నారు. అభం శుభం తెలియని వయసులో అబ్బాయిలతో స్నేహాలు వారి కొంపలు ముంచుతున్నాయి. జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కుటుంబాలకు తీరని కడుపుకోతను మిగుల్చుతున్నాయి.

మైనారిటీ తీరకుండానే ప్రేమపురాణాలు ..

తెనాలి నియోజకవర్గంలో గత పది నెలల్లో దాదాపు 22 మంది బాలికలు అదృశ్యమైనట్టు కేసులు నమోదయ్యాయి. ఇద్దరు పెళ్లి చేసుకుని తిరిగొచ్చారు. మిగిలిన వాటిలో ఒకటి మినహా అన్నీ తెలిశాయి. వీటిలో ఎక్కువశాతం ప్రేమ నేపథ్యమే.

- ఇంటర్ చదువుతున్న ఓ బాలిక గత అక్టోబరు–నవంబరులో కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఆ బాలిక ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.
- ఇంజినీరింగ్ ప్రథమ ఏడాది చదువుతున్న మరో యువతి ఇంటి నుంచి వెళ్లిపోవటంతో చేసేదిలేక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. రెండు రోజులకు ఆటోడ్రైవర్‌ను వివాహం చేసుకుని నవదంపతులు పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యారు. ఆ అమ్మాయి చదువు ఆగిపోయింది. తల్లిదండ్రులు ఆ వివాహాన్ని అంగీకరించలేదు.
- తెనాలి సమీప గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని ప్రేమపురాణం గురించి తల్లిదండ్రులకు తెలిసింది. నయాన భయాన చెప్పి చూశారు. మాట వినే రకంగా కాదని 'నీ ఇష్టం వచ్చినవాడిని పెళ్లి చేసుకో...ఇంజినీరింగ్ పూర్తిచేశాక' అని స్పష్టంగా చెప్పారు. సరేనని నమ్మకంగా చెప్పిన ఆ విద్యార్థిని ఓ మంచిరోజు చూసుకుని, ఆ అబ్బాయితో సహా అదృశ్యమైంది.
- టెక్నాలజీతో తెలివిమీరిన ఆ పిల్లలు, తమ ఆచూకీ ఎవరికీ తెలియకుండా సెల్‌ఫోన్లు వాడటం ఆపేశారు. ఎట్టకేలకు శ్రమపడి పోలీసులు వారి జాడ తెలుసుకున్నారు. 42 రోజుల తర్వాత ఇంటికి చేరిందా అమ్మాయి. ప్రేమ పేరుతో పెళ్లి చేసుకున్నా, చదువుతున్న ఇంజినీరింగ్ కూడా పూర్తి చేయని ఆ ఇద్దరూ 'ఏం ఉద్యోగం చేస్తారు? ఎలా జీవనం సాగిస్తారు?' అనుకుంటూ కుటుంబ సభ్యులు పడిన ఆవేదన అంతా ఇంతా కాదు.
- తెనాలికి చెందిన మరో విద్యార్థిని యూనివర్శిటీలో ఇంజినీరింగ్ చేస్తోంది. డిసెంబరు మొదటివారంలో కాలేజీకని బయలుదేరిన కుమార్తెను తండ్రి తన వాహనంపై తీసుకొచ్చి బస్టాండులో వదిలిపెట్టారు. ఆ అమ్మాయి కాలేజీకి వెళ్లకుండా ప్రేమికుడితో వెళ్లి, పెళ్లి చేసుకుని మరీ ఇంటికి రావటంతో ఆ పెద్దలకు నోటమాట రాలేదు.
- ఇక ప్రేమ పేరుతో సన్నిహితంగా ఉంటే, ఆ ఫొటోలు, వీడియోలు జీవితాంతం వెంటాడతాయని తెలిసినా కొందరు గీత దాటుతున్న దుష్టాంతాలు వెలుగుచూస్తునే ఉన్నాయి. ఇందుకు కారణాలు ఒకప్పుడు టీవీ, సినిమాలు అని చెప్పుకున్నా ఇప్పుడు ఎక్కువశాతం సోషల్ మీడియానే కారణమనే భావన వ్యక్తమవుతుంది.

ప్రేమ పేరుతో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు...



విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. బంగారు భవిష్యత్ కోసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని చేరుకునేలా కష్టపడాలి. ప్రేమ అంటూ చిన్న వయసులో భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు. ప్రేమ పేరిట మైనర్‌ను వేధించినా, ఇద్దరికీ ఇష్టమేనని ప్రేమ పేరుతో మైనర్ల వెంట పడినా పోక్సో కేసు నమోదు చేస్తాం. మైనర్‌ను పెళ్లి చేసుకున్నా నేరమే. పోక్సో యాక్టు కింద శిక్ష తప్పదు.

– బి.జనార్ధనరావు, తెనాలి డీఎస్పీ

నృసింహుని ఆలయంలో సంక్రాంతి సంబరాలు

మంగళగిరి టౌన్ : మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. దేవస్థానంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వామివారి కల్యాణ మైదానంలో 11వ తేదీన సంక్రాంతి సంబరాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గాలిపటాలు ఎగురవేత నిర్వహిస్తారని చెప్పారు. 12వ తేదీన రంగవల్లుల పోటీలు జరుగుతాయని, పాల్గొనదలచిన వారు మధ్యాహ్నం 1 గంటలోపు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. దేవస్థాన ఆవరణలో ఆ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆ రోజు నమోదు చేసుకోని వారు 13వ తేదీన శివాలయంలో జరిగే రంగవల్లుల పోటీలకు పేర్లు నమోదు చేసుకుని పాల్గొనవచ్చని అన్నారు. 14వ తేదీన దేవస్థానం ఎదుట భోగిమంటల కార్యక్రమం జరుగుతుందని, అలాగే మొట్టమొదటి సారిగా దేవస్థానంలో నైరుతిలో ఉన్న కొట్టాయి మండపంలో సామూహిక గోదా కల్యాణం నిర్వహించనున్నామని, ఇప్పటికి 50 మంది దంపతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, మరో 20 మంది దంపతులను అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. 15వ తేదీన గంగిరెద్దులు, పిట్టలదొర, హరిదాసు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 16వ తేదీన సామూహిక గోపూజ, శ్రీ స్వామివారు, అమ్మవార్ల పారువేట ఉత్సవంతో సంక్రాంతి సంబరాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. రంగవల్లుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

పేపర్ కటింగ్ అతికించి..అధిక ధరలు వసూలు

పెదనందిపాడు మండలం ఉప్పలపాడు మద్యం దుకాణంలో నిర్వాకం

ప్రత్తిపాడు: మందు బాబులు షాక్‌కు గురయ్యారు. ప్రభుత్వ జీవోతో సంబంధం లేకుండా.. ప్రకటన రాగానే మద్యంను అధిక ధరలకు విక్రయించడంతో మందుబాబులు గగ్గోలు పెట్టిన ఘటన పెదనందిపాడు మండలంలో చోటుచేసుకుంది. లక్షలు వెచ్చించి వైన్ షాపు దక్కించుకున్న ఓ మద్యం దుకాణంలో పేపర్ కటింగ్ అతికించి మందుబాబుల జేబుకు కన్నం పెట్టాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మద్యం ధరలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే అందుకు సంబంధించిన జీవో ఇంకా ఇవ్వలేదు. కానీ ఉప్పలపాడులోని మద్యం దుకాణంలో ఓ దినపత్రికలో వచ్చిన 'మద్యం ధరలు పెరిగాయి' శీర్షికన ప్రచురితమైన కథనాన్ని ప్రింట్ తీసి, దుకాణం తలుపుపై అతికించి, శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు మద్యంను విక్రయించారు. ఈ అధిక వసూళ్ల బాగోతంను ఓ వ్యక్తి వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో విషయం బయటకు పొక్కింది. ఇదే విషయమై పొన్నూరు ఆబ్కారీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో వెంటనే ప్రభుత్వం జీవో ఇచ్చే వరకు పాత ధరలకే అమ్మకాలు చేపట్టాలని లైసెన్సుదారునికి ఆదేశాలు జారీచేశామని పొన్నూరు ఆబ్కారీ సీఐ 'సాక్షి'కి తెలిపారు.

మిర్చి యార్డు సమాచారం
(శుక్రవారం ధరలు)

వచ్చిన బస్తాలు	45,460
అమ్మకాలు	52,312
నిల్వ	8,891

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–19,000
నంబరు-5	13,500–18,000
341	14,000–20,500

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	12,000–18,000
నంబరు-5	13,000–17,500
341	13,000–18,800

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,500 – 15,000
బాడిగ-355	13,000 – 18,000
దేవనూరు డీలక్స్	13,500 – 20,500
ఆర్మూర్	12,000 – 13,500
తాలుకాయలు	5,500 – 8,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	11,000–14,800
బాడిగ - 355	12,000–17,500
తాలు	5,500 – 8,000

–కొరిటెపాడు (గుంటూరు)

పసుపు ధరలు
(శుక్రవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 800

కొమ్ములు : 623 బస్తాలు

కనిష్ట :	గరిష్ట : (ధర రూ॥ల్లో)	మోడల్ :
11,000	13,715	13,715

కాయలు : 177 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,000	13,600	11,000

మొత్తం అమ్మకాలు : 600 క్వింటాళ్లు

–దుగ్గిరాల

క్లుప్తంగా

12న బీఆర్ స్టేడియంలో సంక్రాంతి క్రీడా పోటీలు

గుంటూరు వెస్ట్ (క్రీడలు): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బీఆర్ స్టేడియంలో 12వ తేదీన ఉదయం 8 గంటలకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి అఫ్రోజ్ ఖాన్ తెలిపారు. పోస్టర్‌ను శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఆర్వో షేక్ ఖాజావలి, జిల్లా అధికారులు ఆవిష్కరించారన్నారు. తాడాట, తొక్కుడు బిళ్ల, కర్రసాము, ఏడు పెంకులాట, తాడులాగుడు, గాలిపటాలు ఎగురవేత ఉంటాయన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీలో ఇరువురికి స్థానం

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాకు చెందిన ఇరువురిని పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల్లో నియమిస్తూ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లికి చెందిన బత్తుల గోవిందరాజులును వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నరసరావుపేటకు చెందిన కల్లం శ్రీకాంత్‌రెడ్డిని ఐటీ వింగ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు.

శతాబ్ది వేడుకలకు ముస్తాబు

- చదువులకు కేరాఫ్ కొండవీటి కమిటీ పాఠశాల
- 11న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శత వసంత ఉత్సవాలు

చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో కొండవీటి కమిటీ హైస్కూల్ భవనం

చేబ్రోలు: ఇక్కడ విద్యాబుద్ధులను నేర్చుకొన్న ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. మరికొందరు విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. అదే చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ విద్యాభివర్ధని సంఘం, కేసీ స్కూల్స్ ప్రత్యేకత. ఈ నెల 11వ తేదీన శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబవుతున్నది. శత వసంత ఉత్సవాలకు సిద్ధమవుతున్న కొండవీటి కమిటీ పాఠశాలకు ఘన చరిత్ర ఉంది.

అవతరణ ఇలా...

శ్రీ విద్యాభివర్ధని సంఘాన్ని మొదట తొమ్మిది మంది గ్రామపెద్దలతో గాదె హనుమారెడ్డి ప్రదానోపాధ్యాయులుగా 1925 డిసెంబర్17వ తేదీన ఏర్పాటు చేశారు. అలెగ్జాండ్రియా హిందూ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్‌గా 1925 డిసెంబర్ 25వ తేదీన ప్రాథమిక పాఠశాల స్థాపించారు. 1930లో మల్లాది గౌరీనాథశాస్త్రి హెచ్‌ఎంగా వ్యవహరించారు. అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలో మంత్రి బెజవాడ గోపాలరెడ్డి పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ శిలాఫలకం నేటికీ ఉంది. 1941లో 26 మంది సభ్యులతో ఈ సంఘం రిజిస్టర్‌బాడీగా ఏర్పాటైంది. 1954 సెప్టెంబర్ 19వ తేదీ నుంచి కొండవీటి కమిటీ ప్రాథమిక పాఠశాలగా మార్చారు. సమర యోధుడు కొత్తరెడ్డిపాలెంకు చెందిన గాదె చిన్నప్పరెడ్డి సైసైరా చిన్నప్పరెడ్డిగా పేరు గాంచారు. వీరి వంశస్థులు ఇప్పటికీ కరస్పాండెంట్‌లుగా కొనసాగుతున్నారు. తర్వాత రెండు పాఠశాలలను నిర్వహించటం ప్రారంభించారు.

ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

జాతీయస్థాయిలో గుర్తింపు

చల్లా రామకృష్ణారెడ్డి కరస్పాండెంట్‌గా ఉన్న కాలంలో సుమారు 14 ఎకరాలను ఆటస్థలానికి సమకూర్చారు. 1960– 78 మధ్య ఆయన హెచ్‌ఎంగా ఉన్న కాలంలో పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చింది. 1975లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులు ఎంపిక అయ్యారు. తరగతి గదులను మర్రి చెన్నారెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు పలువురు వాలీబాల్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన డిజిటల్ రూం, అందులో అమర్చబడిన డిజిటల్ పరికరాలను ముఖ్య అతిథులు ప్రారంభించనున్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, ప్రభుత్వ పరీక్షల కార్యాలయం రిటైర్డు డైరక్టర్ ఆర్ సురేందర్‌రెడ్డిలు సావనీర్ ఆవిష్కరించున్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో యువజనోత్సవాలు

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ హాజరు
- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి కూడా..

మాట్లాడుతున్న జస్టిస్ కృష్ణమోహన్, వేదికపై బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి

గుంటూరు లీగల్: స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కోర్టు ఆవరణలో గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్, గుంటూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, అతిథులుగా జిల్లా కోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. వీరికి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత ఆశయాలను వివరించారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు రచించిన సంక్రాంతి పాట సీడీని విడుదల చేశారు. ఈ సభకు గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంగలశెట్టి శివ సూర్య నారాయణ అధ్యక్షత వహించారు.

మంగళగిరిలో బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని పలువురు బంగారు వ్యాపారస్తులను బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. బంగారం దొంగతనం కేసులో ఓ వ్యక్తిని బాపట్ల జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ వ్యక్తి చెప్పిన సమాచారం మేరకు మంగళగిరికి బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు చేరుకున్నారు. నిందితుడు చెప్పిన సమాచారం ఇలా ఉంది.. తన సోదరి మంగళగిరిలో ఉంటుందని ఆమెకు బంగారం అమ్మమని చెప్పినట్లు తెలిసింది. ఆమె మంగళగిరిలోని పలువురు బంగారు వ్యాపారస్తులకు పెద్ద మొత్తంలో బంగారాన్ని అమ్మినట్లు పోలీసుల విచారణలో నిందితుడు చెప్పినట్లు సమాచారం. అయితే బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు మంగళగిరిలో ఉన్న బంగారం వ్యాపారస్తులను విచారించగా తాము అలాంటి వారి వద్ద నుంచి ఏ బంగారం కొనలేదని, మూడు నెలల కిందట బంగారం మెరుగు చేయించుకోవడానికి ఆ మహిళ వచ్చారని తెలిపినట్లు విశ్వాసనీయ సమాచారం.

రబీ సీజన్‌కు సరిపడా యూరియా

కొరిటెపాడు(గుంటూరు): రబీ సీజన్‌లో గుంటూరు జిల్లాలో అన్ని పంటలకు 55,840 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల చివరి నాటికి జిల్లాకు 39,422 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని తెలిపారు. ఇప్పటికే 44,127 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఈ-క్రాప్ నమోదు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని ఎం.పద్మావతి ఆదేశించారు. స్థానిక కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన గుంటూరు సబ్ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల గ్రామ వ్యవసాయ అధికారుల(వీఏఓ)కు శుక్రవారం శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గుంటూరు రూరల్ ఏవో బి.కిషోర్, ఫిరంగిపురం ఏఓ జె.వాసంతి, పెదకాకాని ఏఓ రమణ కుమార్, మేడికొండూరు ఏఓ లక్ష్మి, పత్తిపాడు ఏఓ సుగుణ బేగం, వట్టిచెరుకూరు ఏఓ సునీత, ఏడు మండలాల ఎంఈఓలు, వీఏఓలు, వీహెచ్ఓలు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ఇండోనేషియా శాస్త్రవేత్తల బృందం

ప్రొఫెసర్ విద్యా ఫాత్రియాసారికి జ్ఞాపిక అందజేస్తున్న వీసీ ఆచార్య కె.గంగాధరరావు

ఏఎన్‌యూ(పెదకాని): ఇండోనేషియాకు చెందిన నేషనల్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఏజెన్సీ(బీఆర్ఐఎన్) లోని రీసెర్చ్ సెంటర్ ఫర్ బయోమాస్–బయో ప్రొడక్ట్స్‌కు చెందిన ప్రొఫెసర్ విద్యా ఫాత్రియాసారి, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం, అమరావతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.రంగభాసియం శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీలో వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్ మెంట్) విధానాలు, బయోవ్యర్థ పదార్థాల సమర్థ వినియోగం, వాటి ద్వారా విలువైన ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. బయోవ్యర్థాలను సుస్థిరంగా వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక విలువను ఎలా సృష్టించవచ్చో ఈ చర్చలో ప్రధానంగా ప్రస్తావించారు. అనంతరం అతిథి బృందం ఎంఎస్సీ ఫారెస్ట్రీ విభాగాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఎం.ఎస్సీ ఫారెస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. మల్లికార్జున సమన్వయంతో నిర్వహించారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు వడ్డేశ్వరం బాలిక ఎంపిక

విద్యార్థిని సీహెచ్ నవీన

తాడేపల్లి రూరల్ : జాతీయస్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీలకు తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బాలిక ఎంపికయ్యింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గత డిసెంబర్‌నెలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలలో గుంటూరు జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించిందని, ఈ జట్టులో తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని సిహెచ్. నవీన జాతీయ జట్టుకు ఎంపికయ్యిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ కెప్టెన్‌గా నవీన ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

వైద్య కళాశాలలో ఫిజియాలజీ ఆధునికీకరణ

ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి దంపతులు

డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి కుటుంబం రూ.10లక్షల విరాళం

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల ఫిజియాలజీ వైద్య విభాగం ఆధునీకీకరణకు గుంటూరు వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థి, బ్రిందా హాస్పిటల్ అధినేత, బాహుబలి సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి కుటుంబం రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు. వారి విరాళంతో ఆధునికీకరించిన ఫిజియాలజీ వైద్య విభాగాన్ని శుక్రవారం డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ అనిత దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. శాస్త్రవేత్త ఆర్థర్ గైటన్ విగ్రహాన్ని డాక్టర్ శ్రీనివాసరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారీ, దాత డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్ డాక్టర్ మాధవి, అడ్మిన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ మారుతి పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సుల సంఘం కేలండర్ ఆవిష్కరించిన కలెక్టర్

గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెల్లంపల్లి పద్మ, జిల్లా కోశాధికారి పారాబత్తిన హేమలత, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం.ఆషాలత, పుల్లగూర సునీత, జి.అరుణ, ఎ.భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన నాటకోత్సవాలు

మాట్లాడుతున్న పీవీ మల్లికార్జునరావు

మాయాజాలంలోని ఓ సన్నివేశం

నగరంపాలెం (గుంటూరు వెస్ట్) : కొత్త ప్రయోగాలకు వేదికగా గుంటూరు కళాపరిషత్ 28 ఏళ్లుగా సాగుతుందని కళాపరిషత్ అధ్యక్షుడు పీవీ మలికార్జునరావు అన్నారు. గుంటూరు మార్కెట్ కూడలిలోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు రోజులపాటు జరగనున్న గుంటూరు కళాపరిషత్ 28వ వార్షిక నాటకోత్సవాలను శుక్రవారం అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన పీవీ.మల్లికార్జునరావు మాట్లాడుతూ కళాపరిషత్ సమయపాలనతో ముందుకెళ్తుందని అన్నారు. ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు, కార్యదర్శి అమ్మిశెట్టి శివలు మాట్లాడారు. సభను కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణారావు, పరిషత్ ఉపాధ్యక్షులు ధనియాల గాంధీ, కార్యదర్శి అమ్మిశెట్టి శివ, కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, పరిషత్ ప్రధాన కార్యదర్శి బి.పూర్ణ, ఉపాధ్యక్షులు నాయుడు గోపి, కార్యదర్శి గుమ్మడి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. మాయాజాలం నాటిక శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక) ఆధ్వర్యంలో ప్రదర్శించగా, ఈ నాటికకు సలీం మూలకథ సమర్పించగా, కేకేఎల్ స్వామి దర్శకత్వం వహించారు. విజయవాడ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మమ్మల్నీ బతకనీయ్యండి నాటికను ప్రదర్శించగా, సుఖమంచి కోటేశ్వరరావు రచించి దర్శకత్వం వహించారు.

గంజాయి విక్రయిస్తున్న మహిళకు జైలుశిక్ష

తాడేపల్లిరూరల్ : గంజాయి అమ్ముతూ పట్టుబడిన మహిళకు న్యాయస్థనం మూడు సంవత్సరాలు జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించింది. శుక్రవారం తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నులకపేటకు చెందిన చావల జ్యోతి గత ఏడాది మే 26వ తేదీన గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందగా అప్పటి ఎస్ఐ ప్రతాప్ తన సిబ్బందితో మహిళను అదుపులోకి తీసుకుని మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. చార్జిషీటు దాఖలు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు. గుంటూరు న్యాయస్థానం పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం మహిళకు వెయ్యి రూపాయలు జరిమానా, మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

మాదకద్రవ్యాల నివారణపై న్యాయ విజ్ఞాన సదస్సు

అవగాహన ర్యాలీలో న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ తదితరులు

గుంటూరు లీగల్: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జాతీయ యువజన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఎక్సైజ్ పోలీసులకు శుక్రవారం గుంటూరులో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వికసిత భారత్ వైపు అడుగులు వేయించే దిశగా అవగాహనా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుత సమాజంలో 10 నుంచి 17 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న విద్యార్థులు స్కూల్, కాలేజీల్లో మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. ప్రజలకు, విద్యార్థులకు మరింతగా అవగాహన కలిగించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి మాట్లాడుతూ మన సమాజంలో మాదక ద్రవ్యాలు చాప కింద నీరులా ప్రమాదకరంగా మారుతున్నాయని, మాదక ద్రవ్యాల నివారణకు ఇలాంటి అవగాహనా సదస్సులు మరింతగా ఉపయోగపడతాయని తెలిపారు. ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు, ఎల్ఏడీసీ చీఫ్ సురేష్ బాబు, డెప్యూటీ ఎస్‌బీఏ ర్యూన్సీలు యువతలో మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కలిగించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుంచి ప్రారంభించిన ర్యాలీ మెడికల్ కాలేజీ రోడ్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి జిల్లా కోర్టు వరకు కొనసాగింది.

హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు

గుంటూరు లీగల్: పల్నాడుజిల్లా సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో కుట్రతో కూడిన హత్య కేసులో నిందితులు షేక్ ఖాసిం, షేక్ జాకీర్‌లకు జీవిత ఖైదు, ఒకరిని నిర్దోషిగా పరిగణిస్తూ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ్‌చక్రవర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు షేక్ రహీమూన్, షేక్ మాలింబి, షేక్ రహిమాన్‌లను 2023 జులై 5 న సత్తెనపల్లి రూరల్ మండలం ధూళిపాళ్ల గ్రామంలో హత్య చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితులు షేక్ ఖాసీం, షేక్ జాకీర్, షేక్ సుఫియాలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం వీరిలో ఇరువురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. షేక్ సుఫియాపై నేరారోపణ రుజువు కానందున నిర్దోషిగా విడుదల చేశారు. బాధితుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండీ బర్కత్ ఆలీఖాన్ వాదనలు వినిపించారు.

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 6 క్రింద)

స్టార్ ఆల్మండ్ కింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్లకు గమనిక

సంబంధిత వివరాలు		
1.	కార్పొరేట్ డెటార్ పేరు	స్టార్ ఆల్మండ్ కింగ్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ తేది	13.07.2010
3.	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేట్ అయిన/నమోదైన అథారిటీ	ROC విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు/ లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు సం.	U74999AP2010PTC069458
5.	కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా ఉంటే) చిరునామా	7-50, కూచిపూడి, గుంటూరు జిల్లా, పిన్-522318- ఇండియా
6.	కార్పొరేట్ డెటార్‌కి సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	20.05.2020
7.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేది	05.07.2026
8.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబరు	మురళీ మోహన్ చెవుటూరి, IBBI/IPA-003/00307/2020-2021/13464
9.	బోర్డ్ వద్ద నమోదైన ప్రకారం ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-597/9, ఫ్లాట్ నం. 201, డ్రీమ్ హోమ్ వశిష్ట అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నం. 9, బగ్‌లింగంపల్లి, లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ-500029 mohan.chevuturi@gmail.com
10.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాల కోసం ఉపయోగించేందుకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నం. 1, 2వ అంతస్తు, SLV భవన్, బగ్‌లింగంపల్లి కాలనీ, లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500029 cirp.starhalmond@gmail.com
11.	క్లెయిమ్‌ల దాఖలు కోసం ఆఖరి తేది	21.01.2026
12.	ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే తెలియచేయబడిన విధంగా సెక్షన్ 21లోని సబ్ సెక్షన్ (6A)లోని క్లాజ్ (b) క్రింద ఏవైనా క్రెడిటార్స్ ఉంటే వారి తరగతులు	వర్తించదు
13.	ఒక తరగతిలో క్రెడిటార్ల అధీకృత ప్రతినిధులుగా వ్యవహరించేందుకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ పేర్లు	వర్తించదు
14.	(a) సంబంధిత ఫారాలు మరియు (b) అధీకృత ప్రతినిధుల వివరాలు లభ్యత	a) వెబ్ లింక్: https://ibbi.gov.in/en/home/downloads b) వెబ్ లింక్: https://ibbi.gov.in/en/ips-register/view-ip/1

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు 20.05.2020న స్టార్ ఆల్మండ్ కింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్‌ను ప్రారంభించేందుకు ఆదేశించారని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
స్టార్ ఆల్మండ్ కింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్స్ ఎంట్రీ నం.10లో తెలిపిన చిరునామా వద్ద గల ఇంటరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు 21.01.2026న లేదా అంతకు ముందు రుజువులతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవలసిందిగా కోరబడుతున్నారు.
ఫైనాన్షియల్ క్రెడిటార్లు రుజువులతో తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లందరూ క్లెయిమ్‌లను రుజువులతో స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా దాఖలు చేయవచ్చును.
తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే రుజువులతో క్లెయిమ్ దాఖలు చేస్తే జరిమానాలు విధించబడును.

తేది: 10.01.2026 మురళీ మోహన్ చెవుటూరి
ప్రదేశం: హైదరాబాద్ IBBI/IPA-003/00307/2020-2021/13464
M-8978844588



సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరులో గాని గుంటూరు పరిసర ప్రాంతాలలో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి హైరేంజ్ అపార్ట్‌మెంట్స్ గాని విల్లాస్ ప్రాజెక్ట్ గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్స్ గానీ డెవలప్ మెంట్‌కి అనువైనది అని మీరు అనుకుంటే మమ్మల్ని సంప్రదించండి. ఓనర్స్ మాత్రమే. Madhu infrasructure pvt limited gachibowli, hyderabad. parkvilte.in. cell: 9121286882

PLOT FOR SALE

■ గుంటూరు సిటీలో రెసిడెన్షియల్ ప్లాట్లు, లలిత సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్, అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్, ప్రముఖ కాలేజీలకు దగ్గరలో చ.గ.14వేలకే. సంప్ర॥ 9618889846

■ గుంటూరు; సిటీ పరిధిలో 1250, 1360, 3000 చ॥ గజాల తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 14,000. సంప్ర॥ 8790894569

■ అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5లక్షలు సంప్ర॥ 9515520741

■ తార్ రోడ్‌ని అనుకుని 30 అ. రోడ్లతో వెంచర్. 100 చ.గ. రూ. 1 లక్ష మాత్రమే. ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న దొనకొండలో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 83175 28192

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nr Dt. 9150011538, 9750497504

WANTED

■ మేడికొండూరులోని మా CRDA అప్రూవ్డ్ ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు రిటైర్డ్ ఉద్యోగస్తులు, గృహిణులు, LIC ఏజెంట్స్ & బ్రోకర్స్ కావలెను. మంచి కమిషన్ ఇవ్వబడును. 8885558820

■ టైటానిక్ శారీస్ + రెడిమేడ్స్ షోరూం నందు సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (M/F)(P/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం+కమిషన్ కలదు. జిన్నా టవర్ సెంటర్ దగ్గర, గుంటూరు. 08632210927

■ Jayabharat Solar Guntur Wanted Sales staff solar advisors, Attractive Salary / Commissions & incentives. Real Estate/ insurance Agents, House wives preferred Contact : 9392227337, 8977781651

■ 7Hills ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం 35సం॥లోపు, గుంటూరు. సంప్ర॥ 7288877785

■ Reuirements as Graphic Designer Sales, Teachers, Hardware Networking, Site Engineers, Telecallers. Q: Any Graduate. loc: AP & TG. 7799261057

■ ప్రముఖ సంస్థలో Warehouse Manager, Accountant గా పనిచేయుటకు Stock (in-out), అకౌంట్స్ మెయింటెన్స్ చేయగల XL, Tally లలో 2 సం॥ అనుభవం గల B.Com/ MBA అభ్యర్థులు కావలెను. ఫోన్ : 78937 32377

■ ప్రముఖ సిటీలో పెద్దవారిదగ్గర కేర్‌టేకర్స్ ఆడ, మగ వెంటనే కావలెను. వంట చేయడానికి ఆడమనిషి కావలెను. రూమ్+ భోజనం ఫ్రీ. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ 78931 20480

■ ప్రముఖ Pest Control సంస్థలో పనిచేయుటకు అనుభవం ఉన్న టెక్నీషియన్ కావలెను. Ph: 9848733026

గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటిలో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఫిరంగిపురం: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 0మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

దుగ్గిరాల: విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా దుగ్గిరాల, చింతలపూడి, చిలువూరు, రేవేంద్రపాడు, శృంగారపురం, పేరుకలపూడి, చినపాలెం, తుమ్మపూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కె.గోపి శుక్రవారం తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన అన్నారు.

విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందిస్తున్నాం

సాక్షి ఎఫెక్ట్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని కళ్లం అంజిరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదు. దీంతో శుక్రవారం 'పాఠశాలలో పని చేయని ఆర్వో ప్లాంట్!' శీర్షికన సాక్షి దినపత్రికలో కథనం వెలువడింది. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా స్పందించారు. ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. పాఠశాలలో వారం కిందట మనబడి మన భవిష్యత్ ఫేజ్–1 ద్వారా చేసిన ఆర్వో ప్లాంట్ పాడైన విషయం వాస్తవమేనని అన్నారు. మెకానిక్ వచ్చి సమస్యను పరిష్కరించి స్పేర్‌పార్ట్స్ కూడా తీసుకుని వచ్చారని తెలిపారు. మెకానిక్ రిపేరు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రెడ్డీ ల్యాబ్స్ వారు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌లో తాగునీటిని విద్యార్థులు వినియోగిస్తున్నారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సంక్రాంతి వేళ అప్రమత్తత ముఖ్యం

మంగళగిరి టౌన్: సంక్రాంతి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి పట్టణ సీఐ వీరాస్వామి సూచించారు. మంగళగిరి పట్టణంలో చోరీలను నివారించేందుకు శుక్రవారం ఆయన పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తమ విలువైన వస్తువులు, నగదు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్రాంతి సెలవులను ఆసరాగా తీసుకుని తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలు జరగకుండా ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. ఊరు వెళ్లేవారు పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా సమాచారం అందిస్తే పోలీస్ నిఘా ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను సమర్థంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామన్నారు.

రేపటి నుంచి అభినయ నాటిక పోటీలు

ఫిరంగిపురం: ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలోని కాశీ విశ్వేశ్వరస్వామి ఓపెన్ ఆడిటోరియంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు అభినయ నాటిక పరిషత్ ఆధ్వర్యంలో 20వ ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అభినయ నాటిక పరిషత్ అధ్యక్షుడు వి.బలరామకృష్ణయ్య శుక్రవారం తెలిపారు. 11న సాయంత్రం దీపం కింద చీకటి, కొత్తభూతం నాటిక, 12న గేమ్, మంచి మనసులు, 13న అమ్మచెక్కిన బొమ్మ, ఆవేశంలో ఆనందం, 14న 5జీ కపుల్స్, పాడుతా తీయగా, 15న మేఘమాల నాటిక ప్రదర్శిస్తారని చెప్పారు. అనంతరం విజేతలకు నగదు బహుమతితో పురస్కారాలు అందజేస్తామన్నారు.

చలో ఖమ్మం జయప్రదం చేయాలి

దుగ్గిరాల: సీపీఐ వందేళ్ల ప్రస్థానం.. శత వసంతాల వేడుకలకు మంగళగిరి నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు, కార్మికుల తరలిరావాలని సీపీఐ నాయకులు శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దుగ్గిరాలలోని రైలుపేటలో సంబంధిత కరపత్రాలు పంపిణీ చేసి మైకు ప్రచారం చేపట్టారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న కార్యక్రమానికి ప్రజలు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మండల, నియోజవర్గ నాయకులు పాల్గొన్నారు.

తూనికల్లో తేడా వస్తే ఉపేక్షించం

మేడికొండూరు: తూనికల్లో తేడా వస్తే ఉపేక్షించమని తూనికల కొలతల శాఖ సీఐ షేక్ జాన్ సైదా తెలిపారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ఆయన వ్యాపార కేంద్రాలపై దాడులు నిర్వహించి మాట్లాడారు. సిరిపురం మెయిన్ సెంటర్‌లోని ఒక బేకరీలో ఆయనే స్వయంగా ఒక కిలో కేకును కొనుగోలు చేశారు. అనంతరం ఆ ప్యాకెట్‌ను ఎల్రక్టానిక్ తూకం యంత్రంపై వేసి చూడగా కేజీకి 100 గ్రాములు తక్కువగా ఉందని సీఐ పేర్కొన్నారు. తూకంలో తేడాలు గమనించిన సీఐ బేకరీ యజమానిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు, క్రిమినల్ కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి

మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

వేమారెడ్డిని సత్కరిస్తున్న నూతనంగా నియమితులైన పలు విభాగాల నాయకులు

నూతనంగా నియమితులైన వారిని సత్కరిస్తున్న వేణుగోపాల సోమిరెడ్డి

తాడేపల్లి రూరల్: నూతనంగా వివిధ విభాగాలకు ఎన్నికైన నాయకులు వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం, తాడేపల్లి పార్టీ కార్యాలయాల్లో నూతనంగా నియమితులైన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా శుక్రవారం వేమారెడ్డి, సోమిరెడ్డిలను కలిశారు. ఆయా కార్యాలయాల్లో దొంతిరెడ్డి వేమారెడ్డిని, బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ ఇచ్చిన పదవిని బాధ్యతగా తీసుకుని పని చేస్తామని అన్నారు. నూతనంగా నియమితులైన వారిలో గుంటూరు జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి బేతపూడి సాంబయ్య, గుంటూరు జిల్లా దివ్యాంగుల విభాగ ప్రధాన కార్యదర్శి నూతక్కి కిరణ్‌కుమార్, జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షులు బొక్క అగస్టీన్‌లు ఉన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదాం, మంగళగిరి హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

విద్యార్థులతో జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ

దుగ్గిరాల: విద్యాజ్యోతి పుస్తకాల ద్వారా ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు డి.అరుణ అన్నారు. శుక్రవారం దుగ్గిరాల బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ

ఫిరంగిపురం: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో విజయం సాధించాలని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలంలోని పలు జిల్లా పరిషత్ పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు ఆమె స్టడీ మెటీరియల్ అందజేశారు.

ఖబరస్తాన్ ముస్లింల చరిత్రకు ప్రతీక

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఖబరస్తాన్ పరిరక్షణ కమిటీ

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణం తెనాలి రోడ్డులో ఉన్న ముస్లింల పవిత్ర ఖబరస్తాన్ కేవలం భూమి కాదని.. ముస్లింల మత విశ్వాసాలు, భావోద్వేగాలు, తరతరాల చరిత్రకు ప్రతీక అని ఖబరస్తాన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ మొహమ్మద్ యూసఫ్ పేర్కొన్నారు. 200 ఏళ్లకు పైబడిన ముస్లింల పవిత్ర ఖబరస్తాన్‌లో రహదారి విస్తరణ చేపట్టాలన్న ఎంటీఎంసీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా మంగళగిరి పట్టణంలోని ఈద్గా మసీదు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. ఖబరస్తాన్‌పై రహదారి విస్తరణ ఎట్టిపరిస్థితుల్లో తమకు ఆమోదయోగ్యం కాదని అన్నారు. రహదారి విస్తరణ చేపట్టడం ఇస్లాం ధర్మశాస్త్రానికి, వక్ఫ్ చట్టానికి పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఒకసారి వక్ఫ్‌గా నోటిఫై అయిన భూమిని దాని నిర్దిష్ట ధార్మిక ప్రయోజనాలకు తప్ప మరే ఇతర అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. అధికారులు అభివృద్ధి పేరుతో పవిత్ర స్థలాలపై దాడిచేయడం సమంజసం కాదని.. తక్షణమే ఖబరస్తాన్‌పై రహదారి విస్తరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ముస్లిం యువతరం కన్వీనర్ ఇక్బాల్, ముస్లిం యువసేన అధ్యక్షులు ఇస్మాయిల్, ఖబరస్తాన్ పరిరక్షణ కమిటీ కో కన్వీనర్ రఫి, అహలె సున్నత్వాల్ జమాత్ అధ్యక్షులు మునీర్, జమాత్ ఏ ఇస్లామీ ఉపాధ్యక్షులు నిజామ్, తబ్లిగ్ జమాత్ ఉపాధ్యక్షులు సైదా, జిలాని, బాబావలి, ఈద్గా మసీదు పెద్దలు పాల్గొన్నారు.

సమాజానికి స్ఫూర్తినిచ్చేలా పండుగలు

దేశ భక్తి చాటేలా ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: సమాజానికి గొప్ప స్ఫూర్తినిచ్చే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని విజయవాడ అమరావతి బాలోత్సవ కన్వీనర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కోడి పందాలు, జూదం, సెల్‌ఫోన్ బానిసలు, మూఢ విశ్వాసాలు, గంజాయి, మత్తు పదార్థాలు, స్త్రీల పట్ల వివక్షత, అశ్లీల చిత్రాలకు ప్రత్యామ్నాయంగా పండుగ జరుపుకోవాలని.. వివిధ కళాశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళగిరి అంబేడ్కర్ సెంటర్ నుంచి నిడమర్రు రోడ్డు అరవింద మోడల్ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యసనాలకు సంబంధించిన దిష్టి బొమ్మలను ర్యాలీగా ప్రదర్శించారు. అనంతరం అరవింద మోడల్ హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఎల్ఎం చైతన్య పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సైనికులు దేశం కోసం పోరాడే తీరు ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. కార్యక్రమంలో పలు విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలి

బ్రహ్మయ్యను సత్కరిస్తున్న మాల మహానాడు సభ్యులు

తాడికొండ: ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన బీజేపీ తాడికొండ నియోజకవర్గ అధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్యను శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తుళ్లూరులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు సరిగల శ్రీనివాసరావు, తాడికొండ అధ్యక్షులు కొప్పుల శేషగిరిరావులు పాల్గొని శాలువా, పూలమాలలతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బెజ్జం రాంబాబు, మేరిగ నాగేశ్వరరావు, కొప్పుల ఆంద్రేయప్ప మాస్టారు, కొప్పుల ప్రసాద్, కొప్పుల బాలస్వామి, కొప్పుల తంబి తదితరులు పాల్గొన్నారు.

జీతాల పెంపుపై వినతిపత్రం అందజేత

ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజినీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు శుక్రవారం పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి కిరణ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో ఇంజినీరింగ్ విభాగాల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న అవస్థలు, జీతాలకు సంబంధించి సమస్యలను వివరించామని తెలిపారు. విద్యార్హతలు, అనుభవం ఉండి.. చేస్తున్న పనికి తగ్గ జీతం ఉద్యోగులు పొందకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు ఈదులమూడి మధుబాబు, మధు షకీలా, గంజి రామమూర్తి, మల్లవరపు గణేష్ తదితరులు ఉన్నారు.

దేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్

దుగ్గిరాల: స్త్రీ విద్య, అభ్యున్నతి, మహిళా హక్కుల కోసం భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ఫాతిమా షేక్ ఎనలేని కృషి చేశారని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శుక్రవారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. స్థానికంగా ఫాతిమా షేక్ 195వ జయంతిని నిర్వహించామన్నారు. మహిళల హక్కుల కోసం ఫాతిమా సావిత్రిబాయి పూలేతో కలిసి కృషి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో షేక్ జానీ సాహెబ్, షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ జిలానీ, షేక్ అబ్దుల్ ఖాదర్, పఠాన్ మస్తాన్ వలి, బులుపాటి యేల్లేశ్వరరావు, డి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై భారీగా ట్రాఫిక్

మంగళగిరి టౌన్: మంగళగిరి నగరంలోని డాన్ బాస్కో పాఠశాల వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. సుమారు 2 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు సైతం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఇబ్బందులు పడ్డారు. భారీ వాహనాల రాకపోకల వల్లే ఎన్నడూ లేని విధంగా ఈ మధ్యకాలంలో రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య కనీసం రెండు మూడు సార్లు ట్రాఫిక్ నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. ఆయా సమయాల్లో అంబులెన్స్ వెళ్లడానికి కూడా అవకాశం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యపై శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

తాడికొండ గ్రామ పంచాయతీ సమావేశంలో రగడ

తాడికొండ: తాడికొండ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశంలో శుక్రవారం సభ్యులు, సర్పంచ్ మధ్య వివాదం ఏర్పడింది. పాలకవర్గ సమావేశంలో అన్ని బిల్లులు పెట్టేందుకు అజెండాలో ఆమోదం తెలుపగా గడ్డి మందుల బిల్లులపై సభ్యులు ప్రశ్నించారు. అయితే రూ.43 వేలకు బిల్లులు తెచ్చి రూ.1.43 లక్షల తీర్మానం పెట్టారని టీడీపీ సభ్యులు ఆరోపించారు. కాగా కొనుగోలు చేసిన మందులు ప్రస్తుతం అవసరం లేనందున వెనక్కి పంపించినట్లు కార్యదర్శి అరుణ్‌కుమార్ రసీదులు చూపించారు. దీనిపై తాము విచారణ కోరతామని టీడీపీ సభ్యులు తెలిపారు.

కార్మికుల సమస్యను పరిష్కరించాలి

తాడేపల్లి రూరల్: బ్రహ్మానందపురం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను మంత్రి నారా లోకేష్ పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని నాయకులు సుభాని, నాగేశ్వరరావు, గురవయ్య, సాంబశివరావులతో కలిసి ప్రారంభించారు. నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు గత 402 రోజులుగా దీక్షలు చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. కార్యక్రమంలో సుభాని, టి.నాగేశ్వరరావు, అంకయ్య, సూర్యప్రకాష్, ముసలా సాంబశివరావు, చిన్న నాగేశ్వరరావు, వై.సాంబశివరావు, హగ్గయ్య, శారద, శారమ్మ, రమాదేవి, సువర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు సహకరించాలి

మంగళగిరి టౌన్: విద్యుత్ టవర్ల మధ్య ఉన్న తీగలను తొలగిస్తున్నామని ప్రజలు, వాహనదారులు సహకరించాలని మంగళగిరి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.సురేష్‌బాబు శుక్రవారం తెలిపారు. ఎంటీఎంసీ పరిధిలోని యర్రబాలెం డాన్‌బాస్కో స్కూల్ వద్ద శనివారం టవర్ల మధ్య గల విద్యుత్ తీగలను తొలగించి భూగర్భ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులు జరగనున్నాయని.. దీంతో ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఆ మార్గంలో ట్రాఫిక్ మళ్లించనున్నామని అన్నారు. ప్రజలు, వాహనదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని ఆయన పేర్కొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించాలి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగు సమస్యను పరిష్కరించాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లి రూరల్ కుంచనపల్లిలో సీపీఎం తాడేపల్లి మండల, శాఖ కార్యదర్శుల విస్తృత సమావేశం నాయకులు అమ్మిశెట్టి రంగారావు నివాసం వద్ద నిర్వహించారు. ముందుగా ఇటీవల ప్రమాదానికి గురైన నాయకులు అమ్మిశెట్టి రంగారావును పరామర్శించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ.. తాడేపల్లిలో పారిశుద్ధ్యం పడక వేసిందని, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం వేగవంతమై అపార్ట్‌మెంట్‌లలో వాడిన మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వస్తోందని పేర్కొన్నారు. అపార్ట్‌మెంట్‌ల నుంచి వచ్చే మురుగు పంట కాలువల్లో కలుస్తున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు గృహ నిర్మాణం పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొండపల్లి యశోద, పల్లెకృష్ణ, కాజా వెంకటేశ్వరరావు, నాగపోగు విజయరాజు, కంచర్ల సాంబశివరావు, నల్లపు కిషోర్‌బాబు పాల్గొన్నారు.

ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

ముగ్గులు వేస్తున్న ఉపాధ్యాయిని

విద్యార్థులకు భోగి పళ్లతో సంక్రాంతి సంబరాలు

ఆక్స్‌ఫర్డ్‌లో సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ ఉండవల్లి అమరావతి రోడ్డులోని వంశీ టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పల్లెటూరు వాతావరణాన్ని తలపించే విధంగా పూరిల్లు ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల నృత్యాలు ఎలా ఉంటాయనేది చిత్రాల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయినులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంటి ముందు ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు తల్లిదండ్రుల సమక్షంలో భోగి పళ్లు పోశారు. సంక్రాంతి సందర్భంగా చేసే వంటలను పాఠశాలలో చేసి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వంశీ అకాడమీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంగళగిరి టౌన్: గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ మంగళగిరి బ్రాంచిలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంబరాల్లో భాగంగా గంగిరెద్దు ప్రదర్శన, హరిదాసు కీర్తనలు, భోగిమంటలు, భోగిపళ్లు, బొమ్మల కొలువు, కోడిపుంజుల ప్రదర్శన, గాలిపటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్రాలంకరణలో చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. రంగవల్లుల పోటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లి పోటీల్లో గెలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అమీనా బేగం సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, ప్రిన్సిపల్ చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలపతిలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

హరిదాసు వేషధారణలో పాఠశాల విద్యార్థి

తాడికొండ: మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువజామున కళాశాల ఆవరణలో భోగి మంటలు వేసి ఆటపాటలతో సందడి చేశారు. గ్రామీణ ప్రాంత వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సంక్రాంతి స్టాల్స్‌ను చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు దంపతులు పరిశీలించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటం, భజన, ఫోక్ డ్యాన్స్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ దంపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డి.వినయ్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగశ్రీనివాసరావు, డీన్‌లు డాక్టర్ కె.కిరణ్‌కుమార్, డాక్టర్ బాలమురళీ కృష్ణ, డాక్టర్ వీవీ సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటెల్ పాఠశాలలో..

మేడికొండూరు: మండల పరిధి పేరేచర్లలోని ఇంటెల్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సాంప్రదాయ దుస్తులలో బాలబాలికలు సందడిగా సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలిపటాలు ఎగురవేసే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కోనూరు జయకుమార్ మాట్లాడుతూ.. సాంప్రదాయ దుస్తుల్లో పిల్లలందరూ ముచ్చటగా ఉన్నారని తెలిపారు.

కలిసి పండుగ చేసుకుందాం..

మంగళగిరి టౌన్: అందరూ కలిసి పండుగలు చేసుకుని ఐక్యంగా ఉండాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్‌బాషా పేర్కొన్నారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో శుక్రవారం 'మన ఇల్లు.. మన సంక్రాంతి' సంబరాలను నిర్వహించారు. స్థానిక మహిళలకు రంగవల్లులు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, తాడుగు లాగుడు పోటీలలతో పాటు మన సంక్రాంతి అంశంపై డిబేట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఏపీ టిడ్కో ఎస్ఈ ఉమాశంకర శాస్త్రి, టిడ్కో సముదాయ సమన్వయ అధికారిణి ప్రభురాణి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి పట్టణంలో భోగి మంటల వద్ద సందడిగా మహిళలు

ఘనంగా ముగిసిన యువజనోత్సవాలు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రెండు రోజులుగా జరుగుతున్న యువజనోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. విద్యార్థులకు వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శదాయకమని అన్నారు. విద్యార్థులు లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నతంగా జీవించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఏపీఎంయస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, సీకే కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గంజి చిరంజీవి, కళాశాల కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిల్లపల్లి మోహనరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దామర్ల వెంకట నరసింహం, ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన ఎంఈవో–2 కృష్ణారావుకు సన్మానం

దుగ్గిరాల: మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎస్టీయూ నాయకులు నూతనంగా నియమితులైన ఎంఈవో–2 బీవీ కృష్ణారావును సన్మానించి అభినందనలు తెలిపారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొంటూ విద్యారంగంలో దుగ్గిరాల మండలాన్ని ముందుకు నడిపిస్తానని కృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.ప్రసాద్, వి.నాగేశ్వరరావు, ఎ.రాంబాబు, బ్రహ్మయ్య, విజయరాజు, దేవకుమార్, నూరల్ హుదా అన్సారీ, శ్రీనివాసరావు, భాస్కరరావు, విజయబాబు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

ఢిల్లీనే మించిన బర్నీహాట్!

కాలుష్యంలో దేశంలోనే టాప్
- తర్వాత ఢిల్లీ, గాజియాబాద్
- సగం నగరాలు కాలుష్య కోరల్లోనే
- వాటి సంఖ్య యూపీలో అత్యధికం
- తర్వాత రాజస్తాన్, గుజరాత్, ఎంపీ

న్యూఢిల్లీ: కాలుష్యం విషయంలో మన దేశంలో నంబర్‌వన్ నగరం ఏదంటే అందరికీ గుర్తొచ్చేది దేశ రాజధానే. కానీ అసోంలోని బర్నీహాట్ పట్టణం ఢిల్లీని కూడా తలదన్నింది. ఈ ఏడాది దేశంలోనే అత్యంత కలుషిత పట్టణంగా నిలిచి రికార్డు సృష్టించింది. ఢిల్లీ, గాజియాబాద్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అంతేకాదు, దేశవ్యాప్తంగా ఏకంగా 190 నగరాలు, పట్టణాలు పీఎం10 కాలుష్య సూచీ వార్షిక సురక్షిత పరిమితిని దాటేయడం ఆందోళన కలిగించే అంశం. ఇక పీఎం2.5 వార్షిక పరిమితిని మించిన నగరాల సంఖ్య అయితే ఏకంగా 1,747గా నమోదైంది! పీఎం10 వాయు నాణ్యత సూచీలో మాత్రం ఢిల్లీయే దేశంలో అత్యంత కలుషిత నగరంగా నిలిచింది! సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్‌ఈఏ) తాజా విశ్లేషణ ఈ మేరకు తేల్చింది. తర్వాతి స్థానంలో గాజియాబాద్, గ్రేటర్ నోయిడా ఉన్నట్టు పేర్కొంది. అంతేకాదు, దేశవ్యాప్తంగా ఏకంగా 44 శాతం నగరాలు దీర్ఘకాలంగా వాయు కాలుష్యంతో సతమతం అవుతున్నట్టు అది వివరించింది. కొవిడ్‌తో సర్వం పడకేసిన 2020ని మినహాయిస్తే గత ఐదేళ్లుగా ఇదే ధోరణి కొనసాగుతూ వస్తున్నట్టు వెల్లడించింది.

ఎన్‌సీఏపీ ప్రభావం అంతంతే...

కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సీఏపీ) కింద కవరైన నగరాలు దేశవ్యాప్తంగా కేవలం 4 శాతం మాత్రమే కావడం నెలకొన్న అవ్యవస్థకు అద్దం పడుతోందని సీఆర్‌ఈఏ వివరించింది. అత్యంత ప్రభావిత ప్రాంతాల్లో వాయు కాలుష్యాన్ని కనీస స్థాయికి తగ్గించే లక్ష్యంతో 2019లో కేంద్రం ఎన్‌సీఏపీని తెరపైకి తెచ్చింది. దీనికి రూ.13,415 కోట్లు కేటాయించింది. అందులో మూడొంతులకు పైగా నిధులను వ్యయం చేసింది కూడా. అయినా ఇప్పటివరకైతే ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. పైగా, ప్రస్తుతం ఎన్‌సీఏపీ కింద కవరవుతున్న నగరాలు, పట్టణాల సంఖ్య కేవలం 130 మాత్రమే. వాటిలో కూడా 28 నగరాల్లో ఇప్పటికీ కనీసం సరైన సంఖ్యలో వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయలేదు. పీఎం10 స్థాయిలను కనీసం 40 శాతం తగ్గించాలన్న లక్ష్యాన్ని కేవలం 23 నగరాలే చేరుకున్నాయి. మరో 23 నగరాల్లోనైతే పీఎం10 స్థాయిలు 2019తో పోలిస్తే ఇప్పుడు బాగా పెరగడం గమనార్హం. ''28 నగరాల్లో కాలుష్యం 21–40 శాతం తగ్గింది. 26 నగరాల్లో ఇది 20 శాతం కంటే తక్కువే'' అని నివేదిక వెల్లడించింది.

వామ్మో యూపీ!

దేశవ్యాప్తంగా 4,041 నగరాలు, పట్టణాల్లో పీఎం10, పీఎం2.5 స్థాయిలను ఉపగ్రహ డేటా ఆధారంగా సీఆర్‌ఈఏ మదింపు వేసింది. వాటిలో చాలా నగరాలు కాలుష్యాన్ని అభిలషణీయ స్థాయికి తగ్గించడంలో ఘోరంగా విఫలమైనట్టు గుర్తించింది. పీఎం2.5 సూచీపరంగా 416 కలుషిత నగరాలతో ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచింది. అవి కాలుష్యానికి చిరునామాగా మారినట్టు సీఆర్‌ఈఏ తేల్చింది. తర్వాతి స్థానాల్లో రాజస్తాన్ (158), గుజరాత్ (152), మధ్యప్రదేశ్ (143), పంజాబ్, బిహార్ (136), పశ్చిమబెంగాల్ (124) నిలిచాయి. ఇక పీఎం10 సూచీపరంగా చూస్తే 18 అత్యంత కలుషిత నగరాలతో రాజస్తాన్ తొలి స్థానంలో నిలిచింది. తర్వాత యూపీ (10), మధ్యప్రదేశ్ (5), బిహార్(4), ఒడిశా (4) ఉన్నాయి.

గతేడాది ప్రపంచంలోనే టాప్

బర్నీహాట్. అసోం, మేఘాలయ సరిహద్దుల్లో ఉండే ఓ పారిశ్రామిక పట్టణం. మితిమీరిన కాలుష్యంతో గతేడాది నుంచీ వార్తల్లో నిలుస్తూ వస్తోంది. 2024లోనైతే ప్రపంచంలోకెల్లా అత్యంత కలుషిత పట్టణంగా రికార్డుకెక్కింది. ఈ ఏడాది కూడా ఢిల్లీని తోసిరాజని దేశంలో అత్యంత కలుషిత పట్టణంగా నిలిచింది. ఇక్కడ వార్షిక సగటు పీఎం2.5 స్థాయి 100 ఎంజీగా తేలింది. గతేడాది ఇది 128.2 ఎంజీగా నమోదవడం విశేషం. అడ్డూ అదుపూ లేని విచ్చలవిడి పారిశ్రామికీకరణే బర్నీహాట్ కాలుష్యానికి ప్రధాన కారణం. ఇక్కడ ఇనుము ఉక్కు, సిమెంట్ ఫ్యాక్టరీలు, డిస్టిలరీల వంటివి పదుల సంఖ్యలో ఉన్నాయి. భారీ స్థాయిలో ఇవి విడుదల చేసే విష వాయువుల వల్ల బర్నీహాట్‌లో పీఎం10, పీఎం2.5 స్థాయిలు ఆకాశాన్నంటుతుంటాయి. పైగా రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రధాన రవాణా కేంద్రం కూడా కావడంతో ఇక్కడ వాహన కాలుష్యమూ విపరీతంగా ఉంటుంది.

28 నుంచి బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28వ తేదీ నుంచి మొదలుకానున్నాయి. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుక్రవారం ఈ విషయం వెల్లడించారు. ఏప్రిల్ 2వ తేదీ వరకు ఇవి కొనసాగుతాయన్నారు. లోక్‌సభ ఛాంబర్‌లో జరిగే ఉభయ సభల సభ్యుల ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించడం సెషన్ మొదలవుతుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేతోపాటు సాధారణ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతారని చెప్పారు. ఈ సెషన్ మొదటి దశ సమావేశాలు జనవరి 28–ఫిబ్రవరి 13వ తేదీ వరకు, రెండో దశలో మార్చి 9–ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉంటాయన్నారు. మధ్యలో ఫిబ్రవరి 13 నుంచి మార్చి 9 వరకు విరామం ఉంటుందన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆదివారం నాడు ప్రవేశపెట్టే బడ్జెట్‌ను గురించిన విషయాలను ఆయన వెల్లడించలేదు.

స్క్రామ్ ఇంజన్ పరీక్ష విజయవంతం

హైపర్‌సోనిక్ క్షిపణుల తయారీలో ముందడుగు

న్యూఢిల్లీ: అత్యాధునిక హైపర్‌సోనిక్ క్షిపణుల తయారీలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) కీలక ముందడుగు వేసింది. ఇందుకు సంబంధించిన స్క్రామ్‌జెట్ ఇంజిన్ తాలూకు దీర్ఘకాలిక క్షేత్రస్థాయి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. సంస్థకు చెందిన హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ లేబొరేటరీ ఈ ఘనతను సాధించినట్టు రక్షణ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అత్యాధునిక స్క్రామ్ జెట్ కనెక్ట్ పైప్‌లైన్ టెస్ట్ (ఎస్‌సీపీటీ) కేంద్రంలో గురువారం జరిగిన పరీక్ష సందర్భంగా ఇంజిన్ 12 నిమిషాల రన్ టైమ్‌ను సాధించినట్టు వెల్లడించింది. హైపర్‌సోనిక్ క్షిపణులు ధ్వని వేగానికి ఏకంగా ఐదురెట్ల వేగంతో దూసుకెళ్తాయన్నది తెలిసిందే.

మరో షిప్ సీజ్!

కరీబియన్ జలాల్లో పట్టుకున్న అమెరికా

వాషింగ్టన్: వెనెజువెలాకు రాకపోకలు సాగిస్తున్న చమురు నౌకలను అదుపులోకి తీసుకునే ధోరణిని అమెరికా కొనసాగిస్తూనే ఉంది. ఆ దేశానికి చెందిన దిగా భావిస్తున్న ఒలీనా అనే మరో నౌకను దిగ్బంధించినట్టు అమెరికా సైన్యం శుక్రవారం వెల్లడించింది. కరీబియన్ సముద్ర జలాల్లో శుక్రవారం తెల్లవారుజామున యూఎస్ మెరీన్స్, నేవీ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు తెలిపింది. దీన్ని హోం లాండ్ సెక్యూరిటీ విభాగం పర్యవేక్షించినట్టు వెల్లడించింది. అమెరికా సైనిక హెలికాప్టర్ ఆ నౌకపై దిగుతున్న, సైనిక సిబ్బంది డెక్‌పై సోదాలు సాగిస్తున్న వీడియోను యూఎస్ సదరన్ కమాండ్ విడుదల చేసింది. వెనెజువెలాకు చెందినవంటూ అమెరికా అదుపులోకి తీసుకున్న ఐదో నౌక ఇది. గత మూడు రోజుల్లో మూడో నౌక. అయితే ఇది నిజంగా ఆ దేశానిదేనా అన్న ప్రశ్నలకు సైనిక అధికార ప్రతినిధి నేరుగా బదులివ్వలేదు.

టీనేజీ బంధాల రక్షణకు... రోమియో–జూలియట్ క్లాజ్

కేంద్రానికి సుప్రీంకోర్టు ప్రతిపాదన

న్యూఢిల్లీ: బాలలను లైంగిక వేధింపుల బారినుంచి కాపాడేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టం విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతోందంటూ సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. నిజమైన టీనేజీ ప్రేమ బంధాలను దీని బారినుంచి కాపాడేందుకు చట్టానికి రోమియో–జూలియట్ క్లాజ్‌ను జోడించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. అంతేకాదు, పోక్సో కేసుల్లో బెయిల్ దశలోనే బాధితుల వైద్యపరమైన వయసు నిర్ధారణకు హైకోర్టులు ఆదేశించజాలవని కూడా ధర్మాసనం స్పష్టం చేయడం విశేషం. ''మా తీర్పు తాలూకు కాపీని కేంద్ర న్యాయ శాఖ కార్యదర్శికి పంపండి. నిజమైన టీనేజీ ప్రేమలకు రక్షణగా నిలిచేలా పోక్సో చట్టానికి రోమియో–జూలియట్ క్లాజ్‌ను చేర్చడమే గాక ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని ప్రతీకారాలు తీర్చుకోజూసే వారిని శిక్షించే ఏర్పాటు కూడా చేయాల్సిందిగా సూచించండి'' అని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. ఓ మైనర్ రేప్ కేసులో నిందితునికి అలహాబాద్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెట్టుకున్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

మాట్లాడితేనే ట్రేడ్ డీల్!

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఆ అవకాశం ఇప్పటికీ ఉంది

- ట్రంప్‌తో చర్చించాలని సూచిస్తే గతంలో మోదీ అంగీకరించలేదు
- అప్పట్లో భారత్ చాలా అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించింది
- భారత్‌కు ఇచ్చిన గడువు ముగిశాక ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, వియత్నాంతో ఒప్పందాలు చేసుకున్నాం
- అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ స్పష్టీకరణ



మంత్రి లుట్నిక్

న్యూయార్క్/న్యూఢిల్లీ: అమెరికా, భారత్ మధ్య అత్యంత కీలకమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ఎటూ తేలడం లేదు. ఇరుపక్షాలు తరచుగా సమావేశమై చర్చిస్తున్నా అడుగు ముందుకు పడట్లేదు. కొన్ని ముఖ్యమైన అంశాలపై అమెరికా ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్నా భారత్ ఒప్పుకోకపోవడంతో చర్చలు అసంపూర్తిగానే ముగుస్తున్నాయి. ఒప్పందం వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఇరుదేశాల మధ్య ట్రేడ్ డీల్ కుదరకపోవడం వెనుక గల అసలు కారణాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ బయటపెట్టారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడకపోవడం వల్లనే ఒప్పందం కుదరడం లేదని తేల్చిచెప్పారు. లుట్నిక్ గురువారం 'ఆల్–ఇన్ పాడ్‌కాస్ట్'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. మోదీ నేరుగా ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడితే ఒప్పందం త్వరగా కుదురుతుందని, ఆ అవకాశం ఇప్పటికీ

ఉందని స్పష్టంచేశారు. ''ఇండియా గురించి మీకొక సంగతి చెప్పాలి. మేము మొదట యూకేతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. రెండు శుక్రవారాల్లోగా తుది నిర్ణయానికి రావాలని సూచించగా, యూకే అందుకు అంగీకరించింది. ఎందుకంటే గడువు దాటితే స్టేషన్‌ను వదిలేసి రైలు మరో దేశానికి వెళ్లిపోతుందని చెప్పాం. అనుకున్నట్లుగానే గడువులోగా యూకేతో ఒప్పందం కుదిరింది. బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్.. ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడిన తర్వాత డీల్ పట్టాలకెక్కింది. మా అధ్యక్షుడు ట్రంప్ నిచ్చెన మెట్ల తరహాలో ఒక దేశం తర్వాత మరో దేశంతో ఒప్పందానికి వస్తున్నారు. తొలుత వచ్చిన వారికే తొలి ప్రాధాన్యత దక్కుతుంది. అందరికంటే ముందు వచ్చినవారితోనే గొప్ప డీల్ కుదురుతుంది. రెండో మెట్టుపై ఉంటే బెస్టు డీల్ ఉండదు. యూకే తర్వాత ఒప్పందం ఎవరితో ఉంటుందని ట్రంప్‌ను చాలామంది అడిగారు. ఆయన కొన్ని పేర్లు చెప్పారు. ఇండియా పేరును రెండుసార్లు బహిరంగంగా ప్రస్తావించారు. అనంతరం మేము ఇండియా ప్రతినిధులతో మాట్లాడాం. మీకు మూడు శుక్రవారాల దాకా గడువు ఉందని చెప్పాం. గడువులోగా ఏదో ఒకటి తేల్చాల్సిన బాధ్యత ఇండియాపైనే ఉండగా, వారు స్పందించలేదు. ట్రేడ్ డీల్‌పై చాలాదేశాలతో నేను ప్రత్యక్షంగా చర్చించా. కానీ, ఇది అచ్చంగా ట్రంప్ డీల్. నిర్ణయం తీసుకోవాల్సింది ఆయనే కదా! అందుకే ట్రంప్‌తో నేరుగా మాట్లాడాలని ఇండియా ప్రతినిధులకు సూచించా. మోదీతో మాట్లాడించాలని చెప్పా. ఎందుకో తెలియదుగానీ ఈ విషయంలో భారత్ చాలా అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించింది. ట్రంప్‌తో మోదీ మాట్లాడలేదు. మూడు శుక్రవారాలు ముగిశాక ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, వియత్నాంతో వాణిజ్య ఒప్పందాలను ప్రకటించాం'' అని లుట్నిక్ తెలియజేశారు.

భారత్ ఇప్పుడిప్పుడే దారిలోకి వస్తోంది

''ఇతర దేశాల కంటే ముందే భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదురుతుందని మేము భావించాం. అలా జరగకపోవడంతో ఇంతకముందు అంగీకరించిన ఒప్పందాన్ని వెనక్కి తీసుకున్నాం. దానిపై ఇప్పుడు ఆలోచించడం లేదు. మరోవైపు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. డీల్‌కు సిద్ధంగా ఉన్నట్లు భారత్ మాకు తెలియజేసింది. మూడు వారాల క్రితమే వెళ్లిపోయిన రైలు కోసం ఎదురు చూస్తారా? అని భారత్‌ను ప్రశ్నించా. కొన్నిసార్లు డోలాయమాన పరిస్థితి ఉండొచ్చు. ఊగుడు బల్లపై భారత్ ఇప్పుడు రాంగ్‌సైడ్‌లో ఉంది. ఇతర దేశాలు మాతో ఇప్పందాలకు ముందుకొస్తున్నాయి. త్వరగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. భారత్ ఇప్పుడిప్పుడే దారిలోకి వస్తున్నట్లు కనిపిస్తోంది. యూకే తర్వాత ఇండియాతోనే ఒప్పందం చేసుకోవాలని నేను ఆశించా. ఆ దిశగానే చర్చలు నిర్వహించా. త్వరలోనే భారత్ నిర్ణయం తీసుకుంటుందన్న విశ్వాసం ఉంది. ప్రతి దేశానికీ అంతర్గతంగా ప్రతికూల రాజకీయ పరిస్థితులు ఉంటాయి. వాటిని అధిగమించాల్సి ఉంటుంది. విదేశాలతో ఒప్పందాలకు పార్లమెంట్ ఆమోదం పొందడం సంక్లిష్టమైన విషయం'' అని లుట్నిక్ తేల్చిచెప్పారు.

అది నిజం కాదు: భారత్

ట్రంప్‌తో మోదీ మాట్లాడకపోవడంతోనే వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా మంత్రి లుట్నిక్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం ఖండించారు. రెండు దేశాలకు ప్రయోజనం చేకూరేలా ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై భారత్ ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. 2025లో మోదీ, ట్రంప్ ఎనిమిదిసార్లు మాట్లాడుకున్నారని, వేర్వేరు కీలక అంశాలపై చర్చించుకున్నారని గుర్తుచేశారు. ట్రేడ్ డీల్ విషయంలో ట్రంప్‌తో మోదీ మాట్లాడలేదనడం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. రెండు దేశాల ప్రతినిధుల మధ్య గత ఏడాది ఫిబ్రవరి 13 నుంచి చర్చలు కొనసాగుతూనే ఉన్నాయని వివరించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ కట్టుబడి ఉందన్నారు. పలు సందర్భాల్లో ఒప్పందానికి చాలా సమీపంలోకి వచ్చినట్లు రణధీర్ జైస్వాల్ తెలిపారు. ట్రేడ్ డీల్ త్వరలో కుదురుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

తృణమూల్‌ను ఓడించే కుట్ర మొదలైంది

సీఎం మమతా బెనర్జీ ఆరోపణ
- బొగ్గు కుంభకోణంలో అమిత్ షా
- ఆయనతోపాటు బీజేపీ నేతలు భారీగా లాభపడ్డారు
- పెన్‌డ్రైవ్‌లలో సాక్ష్యాధారాలున్నాయి
- సమయం వచ్చినప్పుడు బయటపెడతానని వ్యాఖ్య

మమత సారథ్యంలో సాగుతున్న ర్యాలీ

కోల్‌కతా: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీని ఓడించే కుట్ర మొదలైందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆరోపించారు. పార్టీ అంతర్గత వ్యూహాలను చోరీ చేయడానికే 'ఐప్యాక్' కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సోదాలు చేసిందని ధ్వజమెత్తారు. సోదాలు జరుగుతున్న చోటుకి స్వయంగా వెళ్తే తప్పేమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా పార్టీ నేతగా వెళ్లానని తెలిపారు. అది చట్టవిరుద్ధం కాదన్నారు. తాను ఎలాంటి పొరపాటు చేయలేదన్నారు. శుక్రవారం కోల్‌కతాలో తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె ప్రసంగించారు. బొగ్గు కుంభకోణంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతోపాటు బీజేపీ సీనియర్ నేతల హస్తం ఉందని, వారు భారీగా లాభపడ్డారని ఆరోపించారు. దీనిపై తన వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే బయటపెడతానని ప్రకటించారు. పెన్‌డ్రైవ్‌లలో సాక్ష్యాధారాలు ఉన్నాయని వెల్లడించారు. బొగ్గు కుంభకోణంలో డబ్బులు తిన్నానంటూ తనపై నిందలు వేస్తున్నారని ఆక్షేపించారు. నిజానికి ఆ డబ్బంతా జగన్నాథ్ నుంచి సువేందు అధికారికి.. ఆ తర్వాత అమిత్ షాకు చేరిందని తేల్చిచెప్పారు. అదొక అవినీతి వలయమని విమర్శించారు. సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలూ బహిర్గతం చేస్తానని వివరించారు.

మమతపై సీబీఐ విచారణకు అనుమతివ్వండి

ఐప్యాక్ ఆఫీసుల్లో సోదాలు జరుగుతున్న సమయంలో అక్కడికివచ్చి, బలవంతంగా డాక్యుమెంట్లు లాక్కెళ్లిన సీఎం మమతా బెనర్జీపై సీబీఐ విచారణకు అనుమతి ఇవ్వాలని ఈడీ అధికారులు కోరారు. ఈ మేరకు కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ విధులకు ముఖ్యమంత్రి ఆటంకం కలిగించారని వారు పేర్కొన్నారు. ఈడీ అధికారుల పిటిషన్‌పై వచ్చేవారం కోర్టులో విచారణ జరగనుంది. మరోవైపు ఈడీ సోదాలపై దాఖలైన ఇతర పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

మెగా ర్యాలీ

ఈడీ తీరును వ్యతిరేకిస్తూ శుక్రవారం కోల్‌కతాలో భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 10 కిలోమీటర్ల మేర ప్రదర్శన కొనసాగింది. మమతా బెనర్జీతోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈడీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. సినీ, టీవీ రంగాలకు చెందిన నటులు, ప్రముఖులు సైతం ఈ నిరసన ర్యాలీలో పాలుపంచుకున్నారు.

ఈడీపై ఎఫ్‌ఐఆర్ నమోదు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై బెంగాల్ పోలీసులు శుక్రవారం ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ సోదాల పట్ల ముఖ్యమంత్రి బెనర్జీ ఈడీపై పోలీసులకు రెండు వేర్వేరు ఫిర్యాదులు అందజేశారు. దాంతో కోల్‌కతా, బిధాన్‌నగర్‌లో ఈడీపై కేసులు నమోదయ్యాయి. దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈడీకి వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ సోదాలు చట్టవిరుద్ధమని మమతా బెనర్జీ వాదిస్తున్నారు.

ఎంపీ డెరిక్ ఒబ్రియాన్‌ను లాక్కెళ్తున్న పోలీసులు

హోం శాఖ కార్యాలయం వద్ద... తృణమూల్ ఎంపీల ఆందోళన

న్యూఢిల్లీ: రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ కార్యాలయం, దాని చీఫ్ నివాసంపై ఈడీ దాడులను వ్యతిరేకిస్తూ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలను ఉధృతం చేస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోదీ సర్కారు అడ్డంగా దుర్వినియోగం చేస్తోందని ఆ పార్టీ ఎంపీలు ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఢిల్లీలోని కేంద్ర హోం శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. వారిని నిలువరించే క్రమంలో పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు తరలించి మధ్యాహ్నం తర్వాత వదిలిపెట్టారు.

ఎంపీలను తోసుకుంటూ...

ఆందోళనల్లో తృణమూల్ ఎంపీలు డెరిక్ ఒబ్రియాన్, మహువా మొయిత్రా, శతాబ్దీ రాయ్, బపీ హల్దార్, సాకేత్ గోఖలే, ప్రతిమా మోండల్, కీర్తీ ఆజాద్, షర్మిలా సర్కార్ తదితరులు పాల్గొన్నారు. హోం శాఖ కార్యాలయమున్న కర్తవ్య భవన్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆగ్రహించి కార్యాలయం బయటే నిరసనలకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వారందరినీ పోలీసులు బలవంతంగా అక్కణ్నుంచి తరలించారు. ఈ సందర్భంగా ఒబ్రియాన్, మొయిత్రా, హల్దార్, గోఖలే, రాయ్ తదితర ఎంపీలను తోసుకుంటూ బలవంతంగా బస్సుల్లోకి నెట్టిన విజువల్స్ వైరల్‌గా మారాయి. దీనిపై తృణమూల్ మండిపడింది. ''అమిత్ షాకు ఇంత అహంకారమా! ప్రజాస్వామ్యం గొంతు నులిమేందుకు ఢిల్లీ పోలీసులను ఏకంగా ప్రజా ప్రతినిధుల మీదికే ప్రయోగించడమా?'' అంటూ ఎక్స్ పోస్టులో దుయ్యబట్టింది.

శబరిమల ప్రధాన పూజారి అరెస్ట్

ఆలయంలో బంగారు తాపడంలో అక్రమాల కేసు

తిరువనంతపురం: కేరళలోని శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో బంగారు తాపడం అవకతవకల కేసు కీలక మలుపు తిరిగింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఉన్ని కృష్ణన్ పొట్టికి సన్నిహితుడు, ద్వారపాలక, గర్భగుడి తలుపులకు బంగారు తాపడం పనులకు అనుమతులిచ్చిన ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) శుక్రవారం అరెస్ట్ చేసింది. అయ్యప్పస్వామి ఆలయంలో అత్యున్నత మతపరమైన, ఆచార వ్యవహారాలపై అధికారం కలిగిన తాంత్రి రాజీవరును శుక్రవారం ఉదయం గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకెళ్లి సిట్ బృందం ప్రశ్నించింది. అనంతరం మధ్యాహ్నం సమయానికి ఆయన్ను సిట్ కార్యాలయానికి తీసుకువచ్చింది. అక్కడే ఆయన్ను అరెస్ట్ చేసినట్లు ప్రకటించింది. ఉన్ని కృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వోమ్ బోర్డు(టీడీబీ) మాజీ అధ్యక్షుడు పద్మకుమార్ ఇచ్చిన వాంగ్మూలాల మేరకే రాజీవరును అరెస్ట్ చేసినట్లు సిట్ తెలిపింది. ఆయన్ను విజిలెన్స్ కోర్టులో హాజరుపర్చి రిమాండ్ కోరతామంది. బంగారం అవకతవకల కేసుపై కేరళ హైకోర్టు ఏర్పాటు చేసిన సిట్ బృందం రాజీవరుతో కలిపి ఇప్పటి వరకు 11 మందిని అరెస్ట్ చేసింది. రాజీవరు అరెస్ట్‌తో ఆలయ ప్రధాన పూజారిగా కందరు మహేశ్ మోహనరారు వ్యవహరిస్తారని టీడీబీ అధ్యక్షుడు కె.జయకుమార్ తెలిపారు. 2019లో ఆలయ గర్భగుడి తలుపులకు, ద్వారపాలకుల విగ్రహాలకు అమర్చిన బంగారు తాపడంను తొలగించి మరమ్మతుల కోసం ఉన్నికృష్ణన్ అనే దాతకు అప్పగించారు. ఆయన వాటిని చెన్నై తీసుకెళ్లారు. తిరిగి వాటిని అప్పగించే సమయానికి కనీసం 4 కిలోల వరకు బరువు తగ్గినట్లు గుర్తించారు. కేరళ హైకోర్టు ఆదేశాల మేరకే ఏర్పాటైన సిట్ బృందం..ఈ అవకతవకల వెనుక తాంత్రి రాజీవరు హస్తమున్నట్లు తేల్చింది. ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్‌కు ఆలయంలోకి ప్రవేశం కల్పించడంతోపాటు అతడికి మితిమీరిన ప్రాధాన్యం ఇచ్చినట్లు సిట్ గుర్తించింది.

మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడీ

శబరిమల ఆలయంలో బంగారంలో జరిగిన అవకతవకలపై మనీలాండరింగ్ కేసును నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం తెలిపింది. మనీలాండరింగ్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేశామంది.

హిమాచల్‌లో ఘోర ప్రమాదం.. బస్సు లోయలో పడి.. 14 మంది మృతి

నహాన్: హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు లోయలో పడిన ఘటనలో 14 మంది చనిపోగా 52 మంది గాయాలపాలయ్యారు. సిర్మౌర్ జిల్లా లోని హరిపుర్ధార్ గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ బస్సు సిమ్లా నుంచి కుప్వికి వెళుతోంది. బస్సు సామర్థ్యం 39 మంది మాత్రమే కాగా, అంతకుమించి ప్రయాణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హరిపుర్ధార్ సమీపంలో అదుపుతప్పి పల్టీలు కొట్టి రోడ్డు పక్కనున్న 500 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. బాధితుల అరుపులు, కేకలు, రోదనలతో ఆ లోయ ప్రతిధ్వనించింది. వెంటనే సమీప గ్రామస్తులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలకు ఉపక్రమించారు. కొద్దిసేపటికి పోలీసులు, ఇతర సిబ్బంది వచ్చారు. బస్సులో ఇరుక్కుని, తీవ్రగాయాలతో 14 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన మరో 52 మందిని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాగా, రోడ్డుపై పేరుకుపోయిన మంచు వల్లే బస్సు పల్టీ కొట్టి లోయలోకి జారి పడిపోయి ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

నిరసనలను కఠినంగా అణచివేస్తాం

- ట్రంప్ కోసమే వీధుల్లోకి వస్తున్నారు
- జనంపై ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ఆగ్రహం
- యువరాజు రెజా పహ్లవీ పిలుపుతో ఉద్రిక్తతలు తీవ్రరూపం
- దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఇంటర్నేషనల్ ఫోన్‌కాల్ సేవలు బంద్

దుబాయ్: ఇరాన్‌లో ప్రజాందోళనలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. కరెన్సీ విలువ దారుణంగా పడిపోవడంతో జనం నిత్యావసరాలను సైతం కొనుగోలు చేయలేని పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితుల్లో సుప్రీం నేత అలీ ఖమేనీ(86) గద్దె దిగాలంటూ పది రోజులుగా నిరసనలు కొనసాగుతుండటం తెల్సిందే. సుప్రీం నేత అలీ ఖమేనీ శుక్రవారం తన నివాసం వెలుపల చేరిన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన శాంతియుతంగా నిరసనలు దిగిన ప్రజలపై హింసాత్మక చర్యలకు దిగితే వారికి మద్దతుగా నిలబడతామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన బెదిరింపుపై మండిపడ్డారు. ఇరానియన్ల రక్తంతో చేతులు తడుపుకున్నారంటూ ట్రంప్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోసమే కొందరు వీధుల్లోకి వస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరుల వ్యవహారాల గురించి ఆలోచించడానికి బదులుగా ట్రంప్ తన దేశం గురించి ఆలోచించడం మంచిదని సలహా ఇచ్చారు.

ఇరాన్ యువరాజు పిలుపు

గురు, శుక్రవారాల్లో వీధుల్లోకి వచ్చి ఖమేనీ పాలనపై నిరసన వ్యక్తం చేయాలని ఇరాన్ మాజీ రాజకుటుంబ వారసుడు, చివరి షా కుమారుడు రెజా పహ్లవి ప్రజలకు పిలుపు ఇచ్చారు. దీంతో, రాజధాని టెహ్రాన్ వాసులు గురువారం రాత్రి పనికిరాని వస్తువులతో వీధుల్లో మంటలు వేశారు. ఖమేనీ పాలనను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. రెజా పహ్లవి తిరిగి రావాలని డిమాండ్ చేశారు. జనం పెద్ద సంఖ్యల్లో వీధుల్లోకి తరలివచ్చి ర్యాలీలు చేపట్టిన వీడియోలు, ఫొటోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవడంతో ప్రభుత్వం ఇంటర్నెట్, ఇంటర్నేషనల్ ఫోన్‌కాల్స్‌పై నిషేధం విధించింది. దీంతో, ఆందోళనల తీవ్రత బయటి ప్రపంచానికి తెలియడం లేదు. అయితే, ఇప్పటి వరకు ఇరాన్ వ్యాప్తంగా జరిగిన నిరసనల్లో కనీసం 62 మంది చనిపోయారని, మరో 2,500 మందిని అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ యాక్టివిట్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

గౌరంగ్ షా

● కళాత్మకత

వస్త్రమే చిత్రము!

ప్రాచీన నిర్మాణాలను చూసినప్పుడు వాటిలోని కళాత్మకత మన చూపును తిప్పుకోనివ్వదు. అలాంటి సమయాల్లో గత కాలపు వైభవం గొప్పదనాన్ని చర్చించుకోకుండా ఉండలేం. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో డిజైనర్ గౌరంగ్ షా టెక్స్‌టైల్ మ్యూజియం సందర్శిస్తే మనకు అలాంటి అనుభవమే ఎదురవుతుంది. దేశంలోని హస్త కళాకారుల సృజనను ఒక చోట చేర్చి మనకు అందించడంలో ఈ డిజైనర్ చేసిన కృషిని అభినందించకుండా ఉండలేం.

డిజైనర్ స్టూడియోలకు వెళ్లినప్పుడు మన చూపు మొదట గోడ మీదుగానే వెళుతుంది. గౌరంగ్ షా టెక్స్‌టైల్ మ్యూజియంకు వెళ్లినప్పుడు అక్కడ పసుపు, కుంకుమ కలిపినట్టుగా ఉండే గోడలు కొన్నిచోట్ల, తెలుపు, ముదురు గోధుమ రంగుతో రూపుకట్టిన కళాత్మకత, పెయింట్‌లా కనిపించే ఫ్యాబ్రిక్ వర్క్స్ .. ఒక్కొక్కటి కథ చెబుతున్నట్టుగా కళాకారుల లోకంలోకి తీసుకెళుతుంది. మూడు అంతస్తులలో ఉన్న ఈ మ్యూజియం ప్రతి అంతస్తులో వాల్ ఆర్ట్, వస్త్రాలను ప్రతినెలా మార్చుతూ ఉంటారు. ఇందులో భాగంగా ఒక నెల కలంకారి, మరొక నెల పటోలా తరువాత జమ్దానీ.. ఇలా పూర్తిగా ఒక థెరపీ భావన మనలో కలుగుతుంది. గత సంవత్సరం ప్రవేశపెట్టిన ఈ కళాత్మక సంపద గురించి గౌరంగ్ షా మాట్లాడుతూ...

''పాతికేళ్లుగా దేశమంతా చేనేతలతోనూ, హస్త కళాకారులతోనూ కలిసి పనిచేశాను. ఎక్కడెక్కడో మారుమూల పల్లెల్లో ఉన్న కళాకారులను కలుసుకున్నాను. కనుమరుగవుతున్న కళలకు రూపం ఇవ్వాలని ప్రయత్నించాను. అందుకు నా ఫ్యాషన్ డిజైనింగ్ చాలా ఉపయోగపడింది. ఫ్యాషన్ షోలలో మన తెలుగు రాష్ట్రాలలోని చేనేతలతో పాటు దేశవ్యాప్త చేనేతలను ప్రదర్శించాను. కొత్త డిజైన్స్, ఫ్యాబ్రిక్ మిక్సింగ్, డిజైనింగ్స్‌లో మార్పులు తీసుకువచ్చాను. వాటిలో షిబోరి డైయింగ్, బాతిక్ నమూనాలు, కలంకారి హ్యాండ్–పెయింటింగ్, బ్లాక్ ప్రింటింగ్ వంటి క్రాఫ్ట్ టెక్నిక్స్ అన్నింటినీ ఇప్పుడు ఒకేచోట పొందుపరిచాను. దేశంలోని పేరొందిన హస్తకళలు కలంకారీ, జమ్దానీ, గోటాపట్టీ, ... మొదలైన పెయింటింగ్, డైయింగ్, ఎంబ్రాయిడరీ వర్క్స్‌తో ఒక థీమ్‌గా తీసుకువచ్చాం. రాబోయేది వివాహ వేడుకల సీజన్ కాబట్టి ఇప్పుడు కంచి పట్టు థీమ్ తీసుకున్నాం.

గోడలు మాట్లాడతాయి...

ఇక్కడకు వచ్చినవారు .. చికంకారి, కాంత.. వంటి ఎంబ్రాయిడరీ శైలులతో పాటు జమ్దానీ నేత, డైయింగ్ పద్ధతులతో ప్రకృతిలోని వివిధ రకాల పూల సొగసు, రేఖాగణిత నమూనాలు చూడచ్చు. లేత రంగుల్లో బెడ్ ఫర్నిషింగ్, టేబుల్ రన్నర్స్, నేలపైన పరుచుకున్న కార్పెట్‌లు, లాంప్ షేడ్స్.. ఇవన్నీ టెక్స్‌టైల్ ఆర్ట్‌లో ఒక భాగమే. ఇక్కడకు వచ్చినవారు 'మ్యూజియంలు గత కాలపు గుర్తులను ప్రదర్శిస్తాయి. కానీ, ఇక్కడ ఉన్న వాటిని ఈ రోజులకు ఎలా అన్వయిస్తున్నారు?' అని అడుగుతుంటారు. మన చుట్టూ ఉన్న అందాలకు మరిన్ని మెరుగులు దిద్ది మరింత ఆసక్తికరంగా చూపిస్తే అది అన్ని కాలాలకు ఎవర్‌గ్రీన్‌గానే నిలుస్తుంది. ప్రతి ఫ్రేమ్‌కు పక్కనే ఆ వర్క్‌కి సంబంధించిన నోట్ కూడా ఉంటుంది. ఈ వివరాలు తెలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు కూడా ఇక్కడకు వస్తుంటారు.

కాలానికి అతీతమైన కళాత్మకత

కలంకారీ ఆర్ట్‌కు సంబంధించి 57 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో ఒక ప్యానెల్ తయారు చేయించాం. రెండు గోడలను ఆక్రమించుకున్న ఈ డిజైనింగ్‌లో మహాభారతం, రామాయణం, భాగవతాన్ని అందంగా చిత్రీకరించారు. డిజైనర్ తిరుపతి క్లస్టర్‌లో రెండు సంవత్సరాలకు పైగా ఒకే కళాకారుడు దీనిని తయారు చేశాడు. ఇది సహజ రంగుల అద్భుతమైన వస్త్రం. వంద అడుగుల పొడవుతో ఉన్న ఒకే వస్త్రంపైన పూర్తి రామాయణం చిత్రిస్తున్నారు. అది త్వరలో రాబోతోంది. గోడలకు పెట్టిన ఫ్రేమ్స్‌లో తంజావూరు, గుజరాత్ మోచి కుట్టు, పంజాబ్ పుల్కారీలు, బెంగాలీల కథా వంటివి తీసుకున్నాం. ఇక తొమ్మిది అడుగుల ఎత్తు నుండి వేలాడదీసిన పాతికపైగా చీరలది ఒక థీమ్. ఒక్కో నెల ఒక్కో థీమ్ చీరలను ఇక్కడ ఉంచుతాం. రాబోయే వివాహ వేడుకల కోసం కంచిపట్టు థీమ్ తీసుకున్నాం. ఆ పక్కనే జైపూర్ నుండి చేతితో చిత్రించిన టైల్స్, ఇతర ఫర్నిషింగ్ ఉంటుంది. ఇక రెండవ అంతస్తులో మహిళల కోసం రెడీ టు వేర్, మూడవ అంతస్తులో పురుషుల డ్రెస్సులు ఉంటాయి. ఇవే కాకుండా కాశ్మీర్ నుండి ఆంధ్ర వరకు ఉన్న నేత నైపుణ్యాలను ఇక్కడకు తీసుకువచ్చాం. ఈ కళ మూలంలో మొఘల్, కాకతీయ తోరణాలు, ఆలయ శిల్పాలు, పక్షులు, అటవీ సంపదను గుర్తుకు తెస్తాయి. అదంతా నేతలో సున్నితమైన అందాన్ని కళాకారులు తీసుకువచ్చారు. ఈ చేతిపనులన్నీ కళావశేషాలు కావు, సజీవ భాష.

కళ్లు చెదిరే కళాఖండాలు

కృష్ణలీలల ఫ్రేమ్స్‌లో పాటన్ పటోలా, పట చిత్ర, తంజావూరు వంటి విభిన్న పద్ధతులలో రూపొందాయి. ఆరి ఎంబ్రాయిడరీ, అహ్మదాబాద్‌లో రూపొందిన గణేశ కాన్వాస్‌లో మోగా సిల్క్, ఆర్గాంజా, మొఘల్ ఆర్కిటెక్చర్‌ను ఒకే ప్యానెల్‌లో వచ్చేలా చూశాం. ఉప్పాడ, వెంకటగిరి, పార్సీ గారా, పైథాని వరకు నేత పనితోపాటు దేశవ్యాప్తంగా ఏడు వేలకి పైగా కళాకారుల కుటుంబాలతో కలిసి పనిచేస్తున్నాం . ఇది మన సామూహిక జీవన కళా చైతన్యానికి వారధి'' అని తెలియజేశారు ఈ డిజైనర్.

– నిర్మలారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి
ఫొటోలు: నోముల రాజేష్‌రెడ్డి

హ్యూమర్

ఇక్కడి 'బుడుంగు' అక్కడ రీసౌండింగు

సూరేకాంతమ్మ చేతిలోని బొండాల పిండి అలా మూకుడులోకి జారగానే 'బుగుండు'మంటూ చప్పుడొచ్చింది. పక్కనున్న పెనం మీద నీళ్లు జల్లగానే ''సుయ్యి''మనే శబ్దమూ వినిపించింది.

అంతే... ఆ చప్పుళ్లు వినగానే పక్కనుంచి అంతకు మించిన గసిరింపు వినిపించింది.

ఆ ఇంటామె ఛాయాదేవి... వంటల పెద్దమ్మ సూరేకాంతమ్మ వైపు కోపంగా చూసింది. ''ఈ వంటలన్నీ మా అమ్మాయి చేత్తోనే చేయించి... పెళ్లివాళ్లతో అదే విషయాన్ని బడాయిగా చెబుదామనుకున్నా. తనక్కాబోయే అత్తగారినుంచి మార్కులవీ కొట్టేలా చేసి... నా కూతురికి ఈ సంబంధం కుదిరేలా చేద్దామనుకుంటే పొయ్యి దగ్గరికి నువ్వు తయారయ్యావా? వియ్యాల వారు నిన్నిక్కడ చూశారంటే... ఇవన్నీ మా అమ్మాయే చేసిందంటే నమ్ముతారా! వెళ్లు వెళ్లు. వెళ్లి అలా దూరంగా కూచో'' అంటూ గసిరింది ఛాయాదేవి.

అమ్మ ఛాయాదేవిలాగే... తన కూతురు కుమారికి కూడా నోటి మీద అదుపు ఉండదు. తల్లిలాగే ఆమె కూడా పెద్ద గయ్యాళే.

ముఖం మాడ్చుకుని దూరంగా వెళ్లి కూచుంది సూరేకాంతమ్మ. పక్కనే ఉన్న అంజలి దేవి ఓదార్పుగా ఆ మాటా ఈ మాటా చెబుతూ ఆమెను నవ్వించింది. అంతేకాదు... ఆ రోజు సాయంత్రం సూరేకాంతమ్మను వెంటబెట్టుకుని ''పుష్ప–2'' సినిమాకు తీసుకెళ్లింది అంజలీదేవి.

సినిమాలో ఓ సీను చూశాక సూరేకాంతమ్మ మనసులో ఓ ఐడియా మెదిలింది.

● ● ●

ఇక్కడ సూరేకాంతమ్మ గురించీ... ఆమె వంటల రుచి గురించీ చెప్పాలి.

వంటల పెద్దమ్మగా పిలిచే సూరేకాంతమ్మ వీధి చివర ఇడ్లీ బండి పెట్టుకుని బతుకు వెళ్లదీస్తూ ఉంది. 'బొండాలూ, పెసరట్లూ తిందురుగానీ రండం'టూ కస్టమర్లను ఆహ్వానిస్తూ కొసరి కొసరి మరీ వడ్డిస్తుంటుంది. ఆమె చేతి వంట చవిచూసినవాళ్లంతా బండి చుట్టూ మూగి... రుచుల్ని మెచ్చుకుంటూ... లొట్టలేస్తూ మరీ తింటుంటారు.

వంటలమ్మ సూరేకాంతమ్మ దీవెన్లు గూడా ఆమె వంటల్లాగే రుచిగా, హాయిగానే కాదు... కాస్తంత చిత్రంగా... వంటల రిలేటెడుగా ఉంటాయి.

ఉదాహరణకు... ''కొత్తగా కొట్టు పెట్టుకుంటున్నా పెద్దమ్మా... ఆశీర్వదించు'' అనగానే... ''ఇం...త పిండి కాస్తా అం...త విశాలమైన దోసె మాదిరిగా పరుచుకున్నట్టుగానే... పెనమ్మీద 'విస్తా... ఆ... ఆ... రం'గా విస్తరిస్తూ... విస్తరి నిండుగా ఉండేలా పెరిగిపోవాల్నాయనా నీ యాపారం'' అంటూ 'ఇంతా అంతా' అనేచోట ఒత్తొత్తి పలుకుతుంది.

స్టూడెంట్లలో స్ఫూర్తి నింపుతూ ''చదూకునే కుర్రాళ్లు చపాతీల్లా చతికిలపడి పోకూడదు బాబూ... పూరీల్లా పొంగుతూ నూనెమీద తేలుతూ ఉండాల్నాయనా'' అంటూ కొన్సెలింగుతో స్ఫూర్తి నింపుతుంటుంది.

''కజ్జికాయలో కొబ్బరి దాగున్న మాదిరిగా, పూర్ణం బూరె కడుపున తీపి దాచుకున్న మాదిరిగా ... మన కష్టాల్ని మన కడుపులోనే దాసుకోవాలి. యాడబడితే ఆడ అందరితోనూ చెప్పుకుంటూ ఉంటే నలుగురిలో పలుసబడతావ్ నాయనా'' అంటూ సెల్ఫ్ పిటీగాళ్లను హెచ్చరిస్తుంటుంది.

''మేమిద్దరమూ ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం... దీవించు'' అంటూ ఏవరైనా జంట వస్తే... మిరబ్బజ్జీలోని... మిరపకాయ చుట్టూ అంటుకునే పిండిలా ఇద్దరూ కలిసి బతుకులో రుచులూరిస్తూ జీవించండి'' అంటూ దీవిస్తుంది.

● ● ●

''మొన్న ఛాయాదేవిగారి ఇంటికొచ్చిన పెళ్లివాళ్లకు ఎందుకో వాళ్లమ్మాయి నచ్చలేదట. ఎవరో పెద్దావిడ వెళ్లి మా ఇంట్లో రత్నాల్లాంటి ఇద్దరమ్మాయిలున్నారనీ, వాళ్లు మహా మంచి పిల్లలనీ, వాళ్లింటి మగపిల్లలిద్దరికీ తగిన సంబంధాలనీ చెప్పిందట. ఆ పెద్దావిడ ఎవరోగానీ చేతులెత్తి మొక్కాలి. అమ్మాయిల్ని చూసుకోడానికి వాళ్లొస్తున్నారుగానీ... కాస్త సాయం రా అక్కా. అన్నట్టు.... నీ చేత్తో ఏది చేసినా అది అమృతమవ్వుద్ది. నీ నోటిదో ఏది చెబితే అది జరిగి తీరుద్ది'' అంటూ సూరేకాంతమ్మను మనస్ఫూర్తిగా ఆహ్వానించింది అంజలిదేవి.

అలా పెళ్లివాళ్లకు చెప్పింది తానే అన్న విషయాన్ని దాచేసి... నోటితో ఒక్క మాట మాత్రం అంది సూరేకాంతమ్మ. అదేమిటంటే...

''ఇక్కడ బొండా జారేస్తే 'బుడుంగు'మనే శబ్దం అక్కడికి వినిపించాలి... ఇక్కడ పెనమ్మీద నీళ్లు విసిరితే... 'సుయ్యి' మనే శబ్దం అక్కడ ప్రతిధ్వనించాలి. ఆ పెళ్లి జరిగేదే ల్యా... ఈ పెళ్లి ఆగేదేల్యా'' అంటూ ఫెళ్లున నవ్వింది సూరేకాంతమ్మ.

– యాసీన్

● బ్యూటిప్

తాజా చర్మంకోసం...

- కోడిగుడ్డులోని తెల్లసొనలో చిటికెడు ఈస్ట్ లేదా ఒక టీ స్పూను పుల్లని పెరుగు కలిపి ముఖానికి పట్టించి అరగంట తర్వాత కడగాలి.
- కోడిగుడ్డు తెల్లసొనలో ఓట్స్ పౌడర్ కాని మొక్కజొన్న పిండి కాని వేసి చిక్కటి మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. అందులో ఒక టేబుల్ స్పూను నిమ్మరసం లేదా టొమాటో రసం కలిపి ముఖానికి పట్టించి ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగాలి.

● సోషల్ మీడియా

మాఘమేళా మనోహరి!

గత సంవత్సరం ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పూసల దండలు అమ్ముకునే మోనాలిసా సోషల్ మీడియాలో రాత్రికి రాత్రే ఫేమస్ అయింది. చివరికి సినిమాల్లో కూడా ఆమెకు అవకాశాలు వచ్చాయి. తాజా విషయానికి వస్తే... ప్రయాగ్‌రాజ్ మాఘమేళా 2026లో మరో మోనాలిసా తెర మీదికి వచ్చింది. ఈ అమ్మాయి పేరు అఫ్సాన పవార్.

ఈమె కూడా పూసల దండలు అమ్ముతుంది. అందువల్ల ఆ మోనాలిసాకు, ఈ అఫ్సానాకు మధ్య ఉన్న సారూప్యతల గురించి పోస్ట్‌లు పెడుతున్నారు నెటిజనులు. మరీ ముఖ్యంగా... ఆకట్టుకునే వారి కళ్ల గురించి ప్రస్తావిస్తున్నారు.

పవార్ పూసల దండలు అమ్ముతున్న వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో, మాఘమేళాకు వచ్చిన వారిలో కొందరు ఆమెతో సెల్ఫీలు దిగుతూ కనిపించారు.

'నేను ప్రతి మేళాకు వెళుతుంటాను. ఇక్కడ నెల రోజులు ఉంటాను. ఎంతోమంది నన్ను మోనాలిసాతో పోల్చుతూ ఆమెలాగే నువ్వు కూడా చాలా అందంగా ఉన్నావు అని చెప్పడం చాలా సంతోషంగా ఉంది' అంటుంది పవార్.

'భవిష్యత్తులో కూడా ఇలాగే దండలు అమ్ముకుంటారా? ఆ మోనాలిసా మాదిరిగా సినిమాలలో నటించే అవకాశం ఏమైనా ఉందా?' అనే ప్రశ్నకు....

అందమైన నవ్వులతో పవార్ చెప్పిన జవాబు అందరినీ ఆకట్టుకుంది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందంటే...

'అందరి ఆశీస్సులు, సహకారం ఉంటే తప్పకుండా నేను కూడా ఫిల్మ్‌స్టార్ అవుతాను' అని!

● సమ్‌థింగ్ స్పెషల్

మీకు తెలుసా? లండన్ మోస!

తెలివి ఉండాలేగానీ లండన్‌కు వెళ్లి కూడా ట్రైన్‌లో సమోసాలు అమ్మి దర్జాగా బతకవచ్చు అని నిరూపించాడో బిహార్ యువకుడు. 'ట్రైన్‌లోనే కాదు బయట కూడా నా సత్తా చాటుతా' అంటూ లండన్‌లో 'ఘంటా వాలా బిహారి సమోస' పేరుతో స్టాల్ మొదలు పెట్టాడు. ఈ స్టాల్ ముందు క్యూలే క్యూలు!

ఈ సమోసాకు 'లండన్ మోస' అని పేరు పెట్టారు నెటిజనులు.

'ఒకరోజులో పదివేల సమోసాలు అమ్ముతున్నాను. ఒకప్పుడు మూడువేల సమోసాలే అమ్మేవాడిని' అని చెబుతున్నాడీ బిహారీ యువకుడు.

వైరల్ అయిన ఈ వీడియోలో ఆవురావురుమంటూ వేడి వేడి సమోసాలు తింటున్నవారు కనిపిస్తారు.

'మన వాళ్ల సంగతి సరే, ఇతర దేశాల వారు కనిపించడం లేదేంటీ' అని సందేహించారు ఒక నెటిజనుడు.

'త్వరలో...మరో వీడియోలో చూడండి. మన వాళ్ల కంటే ముందు క్యూలో నిల్చుంటారు' అన్నాడు మరో నెటిజనుడు.

'ఇతడిని సమోసాల వ్యాపారి అనడం కంటే... మార్కెటింగ్ మేధావి అనడం సబబు!'

'ఈ వీడియో చూస్తుంటే నోరు ఊరుతోంది'

'మారుమూల బిహార్ నుంచి వెళ్లి అక్కడెక్కడో లండన్ సమోసా పవర్ చూపడం అంటే మాటలు కాదు!'...ఇలాంటి కామెంట్స్ నెటిజనుల నుంచి వచ్చాయి.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
జనవరి 9న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	1,41,110	బంగారం (24 క్యారెట్లు)	1,40,900	బంగారం (24 క్యారెట్లు)	1,39,310
బంగారం (22 క్యారెట్లు)	1,29,790	బంగారం (22 క్యారెట్లు)	1,27,150	బంగారం (22 క్యారెట్లు)	1,27,700
వెండి	2,49,000	వెండి	1,27,150	వెండి	2,68,000

రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,40,900	బంగారం (24 క్యారెట్లు)	1,40,700	బంగారం (24 క్యారెట్లు)	1,39,630
బంగారం (22 క్యారెట్లు)	1,30,960	బంగారం (22 క్యారెట్లు)	1,29,440	బంగారం (22 క్యారెట్లు)	1,28,000
వెండి	2,47,000	వెండి	2,49,200	వెండి	2,68,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

లైఫ్@360

జపనీయుల్లా గుర్తు పెట్టుకుందాం..

నేటి రోజుల్లో చాలా మందికి ఏం చేయాలో సరిగా గుర్తుండడం లేదు. చేద్దాం చేద్దాం అని అనుకుంటూనే చేయాల్సిన పనులు మర్చిపోతుంటారు. ఇది చాలా మామూలు విషయమే అయినా.. అలాగే ఉంటే కొద్దికాలానికి అంటే వృద్ధాప్యం రాకమునుపే మెదడు మొద్దుబారిపోతుంది. అలా కాకుండా మెదడును చురుగ్గా ఉంచాలంటే కొన్ని ప్రత్యేక పద్ధతులు పాటించాలి. ముఖ్యంగా జపాన్ నుంచే కొన్ని విశేషమైన జ్ఞాపకశక్తిని పెంచే పద్ధతులు వచ్చాయి. ఈ జపనీస్ చిట్కాల వల్ల మెదడు చురుకుగా మారి, విషయాలు మర్చిపోకుండా గుర్తుంచుకునే శక్తిని పొందుతుంది. ఆ చిట్కాల గురించి తెలుసుకుందాం.



గ్యో

గ్యో అంటే ఒకే పనిలో పూర్తిగా ఏకాగ్రతతో నిమగ్నం కావడం. ఉదాహరణకు ఇల్లు శుభ్రం చేయడం, వస్తువులను క్రమబద్ధంగా సర్దడం లాంటి సాధారణ పనులే అయినా.. అవి మన మనసును స్థిరంగా ఉంచుతాయి. దీని వల్ల మన మెదడు దృఢంగా పని చేస్తుంది. తత్ఫలితంగా జ్ఞాపకశక్తి బలోపేతం అవుతుంది.

కన్ సాట్సూ

ఈ పద్ధతిని జపాన్‌లో సన్యాసులు, కళాకారులు ఎక్కువగా పాటిస్తారు. కన్ సాట్సూ అంటే చుట్టూ ఉన్న విషయాలను నిశ్శబ్దంగా గమనించడం. మనం ఏమీ మాట్లాడకుండా చుట్టుపక్కల ఉన్న ప్రతి చిన్న విషయాన్ని గమనిస్తే మెదడు సానుకూలంగా స్పందిస్తుంది. అన్ని విషయాలను శ్రద్ధగా గుర్తుంచుకుంటుంది. కళలతో సంబంధం ఉన్న వ్యక్తులలో ఎక్కువగా కనిపించే ఇది ఒక రకమైన మైండ్ ఫుల్ నెస్ టెక్నిక్.

నైకాన్

కాలం గడిచే కొద్దీ మన జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని అనుకుంటాం. అయితే జపనీయులు నైకాన్ అనే విధానాన్ని పాటిస్తూ.. మౌనంగా ఉండటం ద్వారా పాత జ్ఞాపకాలను తిరిగి గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నం చేస్తారు. ప్రశాంత వాతావరణంలో కూర్చొని నేను ఎవరికి ఏం ఇచ్చాను..? ఎవరి నుంచి ఏం తీసుకున్నాను..? ఎవరి వల్ల నాకు ఇబ్బంది కలిగింది..? వంటి ప్రశ్నలను మనలో మనం వేసుకుంటే పాత జ్ఞాపకాలు తిరిగి గుర్తొస్తాయని వారు చెబుతున్నారు.

చిసోకు

చిసోకు అనే ఈ పద్ధతిలో మనం నిరంతరం లక్ష్యాలవైపు పరుగులు పెట్టడం వల్ల వర్తమానాన్ని మర్చిపోతున్నామని చెబుతారు. మనకు ఉన్నది ఈ క్షణమే. దానిపైనే పూర్తిగా దృష్టి పెడితే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. అంటే భవిష్యత్ గురించి ఆందోళన చెందకుండా ప్రస్తుతం ఉన్న పనిపై దృష్టి పెట్టాలి. ఇది మన మానసిక స్థితిని ప్రశాంతంగా ఉంచుతుంది.

శిసా కాన్కో

శిసా కాన్కో అంటే ఒక విషయాన్ని చూపిస్తూ బిగ్గరగా మాట్లాడటం. అంటే శరీరానికి, మెదడుకి ఏకకాలంలో పని చెప్పడం లేదా మాటలు చెప్పడం. దీనివల్ల మన దృష్టి పూర్తి స్థాయిలో ఆ విషయంపైనే ఉంటుంది. జపాన్‌లో రైలు నడిపే ఆపరేటర్లు (మనదేశంలో అయితే ఇంజిన్ డ్రైవర్లు) ఈ విధానాన్ని ఎక్కువగా అనుసరిస్తుంటారు.

మన జ్ఞాపకశక్తి బలపడాలని, వృద్ధాప్యం మీద పడినా, మతిమరుపు లేకుండా ఉండాలంటే అనుకుంటే జపనీయులు శతాబ్దాలుగా పాటిస్తున్న ఈ చిట్కాలను అనుసరించ వచ్చు. ఇవి ఖచ్చితంగా మీ మెదడును చురుగ్గా ఉంచి మీరు మరిచిపోతున్న విషయాలను గుర్తుపెట్టుకునేలా చేస్తాయి. ప్రయత్నిస్తే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.



కొటోడమా

జపనీయులు విశ్వసించే మరో శక్తిమంతమైన టెక్నిక్ కొటోడమా. ఇది ఒక పదం లేదా వాక్యాన్ని పదే పదే పునరావృతం చేయడం. దీనివల్ల ఆ పదం మన మెదడులో నిలిచిపోతుంది. విద్యార్థులు లేదా ప్రసంగం ఇచ్చే వ్యక్తులు ఈ పద్ధతిని వాడితే వారి జ్ఞాపకశక్తి బలపడుతుంది.

ఉకెటమో

ఉకెటమో అనే ఈ భావన టోహాకు అనే జపనీస్ మతపరమైన వర్గం నుండి వచ్చింది. దీని అర్థం నిజాయితీగా అంగీకరిస్తాను. మనం ఏ అంశాన్నైనా హృదయపూర్వకంగా అంగీకరిస్తే మానసికంగా స్థిరంగా ఉండగలమని అప్పుడు మన భావోద్వేగాలు నియంత్రణలో ఉంటాయని ఇది చెబుతోంది.

మీకు తెలుసా?

డేటా-డ్రివెన్ ఫిట్‌నెస్: ఓరా రింగ్ (ఆపిల్ వాచ్ వంటి వేరబుల్ పరికరాల ద్వారా నిద్ర నాణ్యతను, హృదయ స్పందన రేటును ట్రాక్ చేస్తూ వ్యక్తిగత లక్ష్యాలను నిర్ణయించుకోవడం ఇటీవలి కాలంలో పెరిగింది.

గ్లోకేషన్స్: 2026లో కేవలం వినోదం కోసమే కాకుండా, శరీరాన్ని రీసెట్ చేసుకోవడానికి 'లాంగెవిటీ రిట్రీట్స్' వంటి యాత్రలకు డిమాండ్ పెరుగుతోంది. ఇక్కడ వ్యక్తిగత ఆరోగ్య డేటా ఆధారంగా థెరపీలు అందిస్తారు.

మెంటల్ ఫిట్‌నెస్: కేవలం శారీరక వ్యాయామమే కాకుండా, మానసిక దృఢత్వం కోసం శ్వాస వ్యాయామాలు, కోల్డ్ ప్లంజ్, సౌండ్ బాత్స్ వంటి పద్ధతులు కార్పొరేట్ వెల్నెస్ ప్రోగ్రామ్స్‌లో కూడా చోటు సంపాదించుకుంటున్నాయి.

స్లో ట్రావెల్: హడావుడిగా ఎక్కువ ప్రదేశాలు చూడటం కంటే, ఒకేచోట ఎక్కువ రోజులు ఉండి అక్కడి సంస్కృతిని, సంప్రదాయాలను అనుసరించడం, అనుభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఫైబర్ మ్యాక్సింగ్: ఇటీవలి కాలంలో ఫైబర్ అంటే పీచు పదార్థం ప్రధాన పోషక పదార్థంగా మారింది. ఇది జీర్ణక్రియకే కాకుండా హార్మోన్ల సమతుల్యతకు, మానసిక ఆరోగ్యానికి కూడా హితకరం.

అతడు అడవులను సృష్టిస్తున్నాడు!



కృష్ణకుమార్ ఓ సాధారణ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. అయితే నగరాల్లో నానాటికీ పెరుగుతున్న కాంక్రీటు జంగిల్స్, కాలుష్యం, వేడిని చూసి అందరిలాగే ఊరుకోలేదు. నగరాలలో పచ్చదనం లోపించడమే ఈ దుస్థితికి కారణం అని, అందువల్ల సహజమైన అడవులను నగరాల్లోనే పెంచాలనుకున్నాడు. అంతే! వెంటనే పర్యావరణ యోధుడిగా మారి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో 'మియావాకీ' పద్ధతి ద్వారా పట్టణ అటవీకరణను ఉద్యమంలా చేపట్టాడు.. ఈ సందర్భంగా అతని గురించి...

వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన కృష్ణకుమార్ ఎం.ఎస్.డబ్ల్యు చేశాడు. 2014 లో తన కాలేజీ రోజుల్లో, సమాజంలోని మార్పు గురించి కేవలం చర్చించడం కంటే, ఆ మార్పు మన నుంచే ప్రారంభం కావాలని 'తువక్కం' అనే సంస్థను తన స్నేహితులతో కలిసి స్థాపించారు. తువక్కం అంటే తమిళంలో 'ప్రారంభం' అని అర్థం.

2016లో వచ్చిన వార్దా తుపాను చెన్నైలోని వేలాది చెట్లను నేలకూల్చింది. అప్పటికే మొక్కలు నాటుతున్న కృష్ణకుమార్ బృందం సాధారణ పద్ధతిలో నాటే మొక్కలు పెరగడానికి ఎక్కువ సమయం పడుతుందని, అవి నగర వాతావరణాన్ని తట్టుకోలేకపోతున్నాయని గుర్తించారు. ఈ క్రమంలోనే జపాన్ వృక్షశాస్త్రవేత్త అకిరా మియావాకి రూపొందించిన 'మియావాకి పద్ధతి' గురించి విన్నారు.

మియావాకి అడవుల సృష్టి

కృష్ణకుమార్ ఈ పద్ధతిని భారతీయ వాతావరణానికి అనుగుణంగా మార్చి చెన్నై, హైదరాబాద్‌లలో విజయవంతంగా అమలు చేశారు. చెన్నైలోని షోలింగనల్లూర్, ముగలివాక్కం వంటి ప్రాంతాల్లో సుమారు 40కి పైగా మియావాకి అడవులను తువక్కం టీమ్ అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు తమిళనాడులో 65,000కు పైగా దేశీయ మొక్కలను నాటారు. అలాగే హైదరాబాద్‌లో కూడా చెరువుల సమీపంలో, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో దట్టమైన అడవులను సృష్టించారు. ఇవి నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించడానికి, భూగర్భ జలాల పెంపునకూ దోహదపడుతున్నాయి.

ఇందులోని ప్రత్యేకతలేమిటి?

సాధారణ అడవుల కంటే ఇవి పదిరెట్లు వేగంగా పెరగడమే కాదు, 30 రెట్లు దట్టంగా కూడా ఉంటాయి.

స్థానిక జాతులనే ఎంపిక చేయడం వల్ల జీవవైవిధ్యం పెరుగుతుంది. ఈ అడవుల పెంపుదలకు కేవలం 1000 చదరపు అడుగుల స్థలం కూడా సరిపోతుంది. అంతే కాదు, మొదటి 2–3 ఏళ్ల సంరక్షిస్తే చాలు, ఆ తర్వాత ఆ అడవి తనకు తానుగా ఎదుగుతుంది.

కేవలం మొక్కలు నాటడమే కాకుండా, పాఠశాల విద్యార్థులను, యువతను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేస్తున్నారు కృష్ణకుమార్ బృం. అంతేకాదు, పట్టణ అటవీకరణ వల్ల భూగర్భ జలాలు పెరగడం, ఉష్ణోగ్రతలు తగ్గడం వంటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నారు.

చెత్త కుప్పలను, ఖాళీ ప్లాట్లను పచ్చని వనాలుగా మార్చినందుకు ఐక్యరాజ్యసమితి ఇండియా నుండి 'వి-అవార్డ్' వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలెన్నో కృష్ణకుమార్‌ను వరించాయి.

కృష్ణకుమార్ నేతృత్వంలోని బృందాలు నేడు దక్షిణ భారతదేశంలోని మెట్రో నగరాల్లో పచ్చదనాన్ని నింపడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకం.

సాక్షి సినిమా

ఆలోచించుకో...

సమంత

సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. 'ఓ... బేబీ' వంటి సక్సెస్‌ఫుల్ సినిమా తర్వాత సమంత, దర్శకురాలు నందినీ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఇది. రాజ్ నిడిమోరు క్రియేట్ చేసిన ఈ సినిమాలో గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుషా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. 'దిస్ గోల్డ్ ఈజ్ బ్లడీ బోల్డ్' అంటూ 'మా ఇంటి బంగారం' సినిమా టీజర్ ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. 'ఎట్లా ఇక్కడివరకు వచ్చినం కదా... ఉండిపోదాం, అత్తగారి ఇల్లు ఇది... ఇంకోసారి ఆలోచించుకో, అందరు ఎంతో మంచివాళ్లలా ఉన్నారు' వంటి సంభాషణలు ఈ వీడియోలో ఉన్నాయి. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్.

జన నాయకన్‌కు తొలగని చిక్కులు

విజయ్

విజయ్ హీరోగా రూపొందిన 'జన నాయకన్' (జన నాయకుడు) చిత్రానికి చిక్కులు తొలగలేదు. హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందించిన ఈ చిత్రాన్ని తొలుత సంక్రాంతి సందర్భంగా ఈ నెల 9న రిలీజ్ చేయనున్నట్లు చిత్రనిర్మాత వెంకట్ కె. నారాయణ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సెన్సార్ సమస్యలు ఎదురయ్యాయి. సెన్సార్ బోర్డువారు సర్టిఫికెట్‌ను సరైన సమయానికి అందించకపోవడంతో నిర్మాత మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. ఈ చిత్రంపై విచారణ జరిపిన కోర్టులో ఇరువర్గాల తరపున వాదోపవాదాలు జరిగాయి. కాగా శుక్రవారం 'జన నాయకన్' చిత్రానికి వెంటనే సర్టిఫికెట్‌ను జారీ చేయాలని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. దీంతో సెన్సార్ బోర్డు ప్రతినిధులు ఈ తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బెంచ్‌లో రిట్ పిటిషన్ వేశారు. వీరి పిటిషన్‌ను విచారించిన మద్రాసు హైకోర్టు... ప్రత్యేక కోర్టు న్యాయవాది తీర్పుపై స్టే విధిస్తూ విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. దీంతో 'జన నాయకన్' పొంగల్‌కి వచ్చే పరిస్థితి లేదు.

– సాక్షి తమిళ సినిమా, చెన్నై

ఆస్కార్ రేసులో...

'కాంతార: చాప్టర్ 1'

'తన్వీ: ది గ్రేట్'

ఆస్కార్ అవార్డు బరిలో నిలిచిన భారతీయ సినిమాల సంఖ్య పెరుగుతోంది. ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో ఇప్పటికే హిందీ చిత్రం 'హోమ్‌బౌండ్' నామినేషన్ బరిలో ఉంది. తాజాగా ఆస్కార్ అకాడమీ విడుదల చేసిన ఆస్కార్ కన్సిడరేషన్ సినిమాల జాబితాలో రిషబ్ శెట్టి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన కన్నడ 'కాంతార: చాప్టర్ 1', అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన యానిమేషన్ మూవీ 'మహావతార్ నరసింహ', అనుపమ్ ఖేర్ దర్శకత్వంలోని హిందీ చిత్రం 'తన్వీ: ది గ్రేట్', అభిషాన్ జీవంత్ డైరెక్షన్‌లో శశికుమార్–సిమ్రాన్ నటించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ', రాధికా ఆప్టే నటించిన హిందీ చిత్రం 'సిస్టర్ మిడ్‌నైట్' చోటు దక్కించుకున్నాయి. ఇలా ఆస్కార్ కన్సిడరేషన్‌కి అర్హత సాధించిన చిత్రాలకు ఏదో ఒక విభాగంలో కానీ పలు విభాగాల్లో కానీ పోటీ పడే వీలుంటుంది. అయితే ఉత్తమ చిత్రం విభాగంలో చోటు దక్కదు. అదనపు అర్హతలు ఉన్న చిత్రాలకే ఈ అవకాశం దక్కుతుంది. ఆ విధంగానూ 'కాంతార: చాప్టర్ 1, తన్వీ: ది గ్రేట్' ఈ విభాగంలో స్థానం దక్కించుకోవడం విశేషం. ఇక... ఆస్కార్ కన్సిడరేషన్ లిస్ట్‌లో తాము నిర్మించిన రెండు చిత్రాలు 'కాంతార: చాప్టర్ 1, మహావతార్ నరసింహ' ఉండటంపట్ల హోంబలే ఫిలింస్ అధినేత విజయ్ కిరగందూర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 22న ఆస్కార్ అవార్డులకు అర్హత సాధించిన ఫైనల్ నామినేషన్ చిత్రాల జాబితాను ప్రకటిస్తారు. అమెరికాలో మార్చి 15న 24 విభాగాల్లో ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరగుతుంది.

నవ్వులు పంచే పురుష

వీరు, బుచ్చిబాబు, వైష్ణవి, పవన్ కల్యాణ్

పవన్ కల్యాణ్ బత్తుల హీరోగా, వైష్ణవి కొక్కుర, విషిక, హాసినీ సుధీర్ కథానాయికలుగా నటించిన చిత్రం 'పురుష'. వీరు ఉలవల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ముఖ్య పాత్రలు పోషించారు. బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. ఈ మూవీ టీజర్‌ని దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేసి, ''టీజర్ ఆసక్తిగా ఉంది... ఈ సినిమా విజయం సాధించాలి'' అని పేర్కొన్నారు. ''భార్యాభర్తల కథలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. పెళ్లి తర్వాత పురుషులు పడే అవస్థలు చూపిస్తూనే... భార్య ప్రాధాన్యం ఏంటి? అనేది ఈ సినిమాలో చూపిస్తున్నాం. ఫ్యామిలీ కథతో ప్రస్తుత తరానికి తగ్గట్టుగా ట్రెండీ మేకింగ్‌తో ఈ మూవీ రూపొందింది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం'' అని మేకర్స్ చెప్పారు.

అవార్డు వస్తే బోనస్

– గీత రచయిత కేకే

''నేను లిరిసిస్ట్‌గా 2012లో కెరీర్ స్టార్ట్ చేస్తే, అప్పట్నుంచి నంది అవార్డులు లేవు. మన ప్రతిభకు అవార్డులు కొలమానం కాదని భావిస్తాను. ఒకవేళ అవార్డ్స్ వస్తే అవి బోనస్'' అని చెప్పారు ప్రముఖ గీత రచయిత కేకే (కృష్ణకాంత్). నేడు (శనివారం) కేకే పుట్టినరోజు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ– ''2025లో నేను పాటలు రాసిన 22 చిత్రాల నుంచి 45 పాటలు విడుదలయ్యాయి. 2025లో నాకు చాలెంజింగ్‌గా అనిపించిన పాట 'ది రాజాసాబ్' సినిమాలోని 'సహనా సహనా'. ఇక ఎన్టీఆర్–హృతిక్ రోషన్‌గార్లు కలిసి డ్యాన్స్ చేసిన 'సలామ్ అనాలి' ('వార్ 2' సినిమా) పాట రాయడం సంతోషంగా అనిపించింది. రజనీకాంత్‌గారి 'కూలీ' సినిమాలోని 'మౌనిక' పాట తెలుగు వెర్షన్ రాశాను. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' సినిమాలోని అన్ని పాటలు రాశాను. 'మిరాయ్' చిత్రంలోని 'వైబ్ ఉంది' సాంగ్ యూట్యూబ్‌లో 130 మిలియన్ వ్యూస్ వరకు వెళ్లింది. ప్రభాస్, నాని, శ్రీవిష్ణుగార్లు నన్ను నమ్మి అవకాశం కల్పిస్తున్నారు. నేను ప్రభాస్‌గారి అభిమానిని. కెరీర్ ఆరంభంలో ఆయన సినిమాలకు పాటలు రాస్తే బాగుండు అనుకునేవాడిని. ఇప్పుడు ప్రభాస్‌గారి వరుస చిత్రాలకు (సాహో, రాధేశ్యామ్, సలార్, ఫౌజి) పాటలు రాయడం హ్యాపీ. ప్రస్తుతం ప్రభాస్‌గారి 'ఫౌజి', ఎన్టీఆర్‌గారి 'ఎన్టీఆర్ నీల్', విజయ్ సేతుపతి 'పూరీ సేతుపతి' సినిమాలతో పాటు చాలా సినిమాలకు పాటలు రాస్తున్నాను'' అని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ– ''నా పాటల్లో ఇంగ్లిష్ పదాలు తక్కువగానే ఉంటాయి. 'ది రాజాసాబ్'లో 'శరచ్చంద్రికా తేజయామిని..' పాట రాశాను. చాలామందికి ఈ పదాలు అర్థం కాలేదు. అర్థం కాలేదని తెలుగు రాయకుండాపోతే మన భాషను మర్చిపోతాం. అయితే ట్రెండ్‌నూ ఫాలో అవుతాను'' అని చెప్పారు.

అది సవాల్‌గా అనిపించింది

– ఆషికా రంగనాథ్

ఆషికా, డింపుల్

''రవితేజగారు అద్భుతమైన నటుడు. ఆయనతో కలసి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో నటించడం హ్యాపీగా ఉంది. వినోదం, భావోద్వేగాలను అద్భుతంగా పండించారు. ఈ మూవీలో మానస శెట్టిగా ఈ తరం అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్ చేశాను. నా పీఏ క్యారెక్టర్‌లో సత్య కనిపిస్తారు. రవితేజ, సునీల్‌గార్లు, వెన్నెల కిశోర్, సత్య, గెటప్ శ్రీను... అందరూ అద్భుతమైన కామెడీ టైమింగ్ ఉన్న నటులు. వాళ్ల టైమింగ్‌ని మ్యాచ్ చేయడం సవాల్ అనిపించింది'' అని ఆషికా రంగనాథ్ తెలిపారు. రవితేజ హీరోగా నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిశోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి విలేకరులతో మాట్లాడారు. ఆషికా రంగనాథ్ మాట్లాడుతూ– ''నేను చేసిన 'నా సామి రంగ'లోని పాత్రతో పోల్చుకుంటే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో చేసిన పాత్ర వైవిధ్యంగా ఉంటుంది. ప్రస్తుతం 'విశ్వంభర, సర్దార్ 2, అది నా పిల్లరా' సినిమాలు చేస్తున్నాను'' అని చెప్పారు. డింపుల్ హయతి మాట్లాడుతూ– ''కిశోర్ తిరుమలగారు ఈ కథ చెప్పగానే రవితేజగారి భార్య బాలామణి పాత్ర చేయాలనుకున్నాను. 'ఖిలాడి' మూవీ తర్వాత రవితేజగారితో మళ్లీ నటించడం ఆనందంగా ఉంది. డైరెక్టర్‌గారు ప్రతిదీ నటించి, చూపించారు. 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అందరూ రిలేట్ అయ్యే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్'' అని పేర్కొన్నారు.

సంక్రాంతికి నా సినిమా రావడం సంతోషం

– రామ్ అబ్బరాజు

''చిన్నప్పటి నుంచి సంక్రాంతికి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. అలాంటిది డైరెక్టర్‌గా తొలిసారి సంక్రాంతికి నా సినిమా రావడం చాలా ఆనందాన్నిస్తోంది'' అని రామ్ అబ్బరాజు చెప్పారు. శర్వానంద్ హీరోగా సంయుక్త, సాక్షీ వైద్య హీరోయిన్లుగా నటించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న సాయంత్రం 5:49 గంటలకు థియేటర్లలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా రామ్ అబ్బరాజు విలేకరులతో మాట్లాడుతూ– ''శర్వానంద్‌గారి 'బైకర్' సినిమా సంక్రాంతికి విడుదల కావాల్సి ఉండగా వాయిదా పడటంతో మాకు సంక్రాంతికి వచ్చే చాన్స్ దొరికింది. నేను తీసిన 'వివాహ భోజనంబు, సామజవరగమన' లానే 'నారీ నారీ నడుమ మురారి' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. 'రన్ రాజా రన్, ఎక్స్‌ప్రెస్ రాజా, మహానుభావుడు..' వంటి వినోదాత్మక చిత్రాల తర్వాత శర్వానంద్ గారు చేసిన ఎంటర్‌టైనర్ మూవీ ఇది. ఈ చిత్రంలో మంచి అతిథి పాత్ర ఉంది.. శ్రీవిష్ణు గారిని అడిగిన వెంటనే చేశారు. నా తర్వాతి సినిమాని శ్రీవిష్ణుగారితో క్రైమ్ కామెడీ జోనర్‌లో చేస్తున్నాను. నా ప్రతి సినిమాకి భాను, నందు రైటర్స్‌గా ఉన్నారు. ఇకపైనా ఇలానే కొనసాగుతుంది. ఇండస్ట్రీలో రచయితల కొరత ఉందనేది వాస్తవమే. చాలామంది డైరెక్టర్ అవ్వాలని ఇండస్ట్రీకి వస్తారు. కాకపోతే కొందరు రైటర్‌గా కొన్నాళ్లు చేసి, ఆ తర్వాత డైరెక్టర్ ప్రయత్నాలు చేస్తారు. నేను కూడా అసిస్టెంట్ డైరెక్టర్‌గానే వచ్చాను. గుణశేఖర్‌గారి 'నిప్పు' సినిమాకి పని చేశాను'' అని చెప్పారు.

వాస్తవ ఘటనలతో...

శ్రుతీహాసన్

తెలంగాణలోని వాస్తవ ఘటనల ఆధారిత కేసులను వెలుగులోకి తీసుకొచ్చిన క్రైమ్ డాక్యుమెంటరీ 'సైలెంట్ స్క్రీమ్స్'. సన్ నెక్స్ట్ నిర్మించిన ఈ డాక్యుమెంటరీకి శ్రుతీహాసన్ వాయిస్ ఓవర్ ఇచ్చారు. ''వరంగల్, ఆసిఫాబాద్, నల్గొండ జిల్లాల్లో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీ ఇది. నేరాల ప్రభావం కుటుంబాలు, సమాజంపై ఎంత లోతుగా పడుతుందో హృదయాన్ని తాకే విధంగా ఆవిష్కరిస్తుంది. మహిళలపై నేరాలు కేవలం సంఖ్యలుగా మారిపోతున్న కాలంలో, ఆ సంఖ్యల వెనక ఉన్న మనుషుల కథలను చెప్పేందుకు ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించాం. ఇది కేవలం నేరాల వివరాలకే పరిమితం కాకుండా న్యాయం కోసం సాగే పోరాటాన్ని, బాధితుల వేదనను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది. త్వరలో స్ట్రీమింగ్ కానుంది'' అని మేకర్స్ తెలిపారు.

క్లుప్తంగా...

డెయిరీ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక

సాక్షి, అమరావతి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డెయిరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేరళ రాష్ట్రం కోజికోడ్ ప్రాంతంలో సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాంక్లేవ్–2026 కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి ఉత్పత్తులను పరిశీలించి సభలో ప్రసంగించారు.

దేవదాయ శాఖలో 11 పోస్టుల భర్తీకి అనుమతి

సాక్షి,అమరావతి: దేవదాయశాఖలో ఖాళీగా ఉన్న 11 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడానికి అనుమతిస్తూ ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆరు డిప్యూటీ కమిషనర్, ఐదు అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. పోస్టుల వివరాలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు మొదలైన వివరాలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అందించాలని దేవదాయశాఖకు సూచించారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డికి కేబినెట్ ర్యాంకు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డికి కేబినెట్ ర్యాంకు హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హాస్టళ్లలో వంటకు పొరుగు సేవల సిబ్బంది

సాక్షి, అమరావతి: సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, విద్యాలయాల్లో పొరుగు సేవల సిబ్బంది నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, సాంఘిక, గిరిజన, బీసీ, మైనార్టీలతోపాటు జువైనల్ శాఖలకు చెందిన పది విభాగాల్లో పొరుగు సేవల ద్వారా వంట, పారిశుద్ధ్య సిబ్బంది నియామకానికి అనుమతిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణత పెరగాలి

సాక్షి, అమరావతి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని ప్రిన్సిపాళ్లను ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి రంజిత్‌బాషా ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 473 కళాశాలల ప్రిన్సిపల్స్‌తో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిసెంబర్‌లో జరిగిన ప్రీ–ఫైనల్ పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు.

వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లో ఏపీకి ఎటువంటి మార్పు లేదు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ వేస్ అండ్ మీన్స్ (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయం, చెల్లింపుల మధ్య తాత్కాలిక వ్యత్యాసాలను తీర్చడానికి ఆర్బీఐ నుంచి పొందే స్వల్పకాలిక రుణాలు) అడ్వాన్స్‌లో ఎటువంటి మార్పులు లేవని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. ఏపీకి రూ.2,921 వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ సౌకర్యాన్ని కల్పించినట్లు వెల్లడించింది.

ఆ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

సాక్షి అమరావతి: వైద్య కారణాలతో ఆర్టీసీ యాజమాన్యం పదవీ విరమణ చేయించిన డ్రైవర్లు, ఇతర ఉద్యోగుల విషయంలో హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 58కి అనుగుణంగా నగదు పరిహారం కావాలా ప్రత్యామ్నాయ ఉద్యోగమా అన్న దానిపై 8 వారాల్లో ప్రభుత్వానికి ఆప్షన్స్ ఇవ్వాలని వారిని ఆదేశించింది. పరిహారం కోసం వచ్చిన విజ్ఞప్తులను 3 నెలల్లో, ప్రత్యామ్నాయ ఉద్యోగం కోసం వచ్చే అభ్యర్థనలను పోస్టుల లభ్యత ఆధారంగా 6 నెలల్లో పరిష్కరించాలని ఆదేశించింది.

తెల్లరాయి.. పచ్చని దోపిడీ!

వెలికితీసిన తెల్లరాయి

ఏ ఖనిజం వెలికితీయాలన్నా గనుల శాఖ అనుమతి తప్పనిసరి. కానీ, అధికార టీడీపీ నేతలకు అవేమీ అవసరం లేదు. అధికారం అండతో ఇష్టమొచ్చినట్లు తవ్వేస్తున్నారు. అడ్డగోలు దోపిడీతో కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో లభ్యమయ్యే తెల్లరాయికి ఎలక్ట్రానిక్ పరిశ్రమల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ ఉండటంతో అక్రమంగా మైనింగ్ చేస్తూ రాష్ట్ర సరిహద్దులు దాటించేస్తున్నారు. సహజ వనరుల్ని దోచేస్తున్నా గనులశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు కనీసం అటువైపు తొంగి చూడకపోవడం విస్తుగొలుపుతోంది.

అధికార పార్టీ నేతల అండతో రెచ్చిపోతున్న వ్యాపారులు

- వలేటివారిపాలెం, లింగసముద్రం, పామూరు, సీఎస్ పురం మండలాల్లో పుష్కలంగా తెల్లరాయి నిక్షేపాలు
- ఉమ్మడి జిల్లాలో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు
- ప్రభుత్వ భూముల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న తవ్వకాలు
- నిత్యం వందల లారీల్లో చెన్నై తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- తవ్వకాలపై గ్రామస్తుల అభ్యంతరాలు
- పట్టించుకోని అధికారులు

కందుకూరు: ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని పోలినేనిచెరువు, కాకర్లపాలెం, చుండి అయ్యవారిపల్లి, చుండి, మాలకొండ తదితర గ్రామాలతో పాటు లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల, తాతాహోటల్, పెంట్రాల, యర్రారెడ్డిపాలెం, వెంగళాపురం గ్రామాలు, మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పామూరు, సీఎస్ పురం మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో తెల్లరాయి నిల్వలు అధికంగా ఉన్నాయి. కొండ ప్రాంతాలు, భూమిలో కొద్దిలోతులోనే తెల్లరాయి లభ్యమవుతోంది. చాలా కాలం నుంచి ఈ తెల్లరాయిని అక్రమంగా దోచుకునేందుకు అనేక మంది వ్యాపారులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం అధికార టీడీపీ నేతల కన్ను దీనిపై పడింది. నేతల అండదండలు సంపూర్ణంగా ఉండటంతో తెల్లరాయి అక్రమ మైనింగ్‌లో ఆరితేరిన కొందరు వ్యాపారులు రంగంలోకి దిగారు. అధికార పార్టీ నేతల అండతో చెలరేగిపోతున్నారు. అక్రమ మైనింగ్ ద్వారా పెద్ద ఎత్తున ఇష్టానుసారం తెల్లరాయి తవ్వి తరలించేస్తున్నారు. ఈ తవ్వకాల కోసం నెల్లూరు జిల్లా గూడూరు ప్రాంతం నుంచి నిపుణులైన కూలీలను వినియోగిస్తుండటం విశేషం.

అనుమతులు లేకుండానే...

సాధారణంగా ఖనిజాల మైనింగ్ చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే, తెల్లరాయి మైనింగ్ కోసం అక్రమార్కులు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. తెల్లరాయి గనులను లీజు పద్ధతిలో పొందేందుకు మొదట ఒక హెక్టార్‌కు రూ.25 వేలు దరఖాస్తు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆ దరఖాస్తులను పరిశీలించి కేబినెట్ తీర్మానం ద్వారా మైనింగ్ లీజు కేటాయిస్తారు. దాని ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించడంతో పాటు తవ్వి తీసిన తెల్లరాయిపై రాయల్టీ కూడా చెల్లించాల్సి ఉంది. దీని కోసం భారీగా ఖర్చు అవుతుండడంతో పాటు సుదీర్ఘ ప్రక్రియ కావడంతో అక్రమార్కులు అడ్డదారుల్లో మైనింగ్‌కు పాల్పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే తెల్లరాయిని అడ్డగోలుగా తవ్వేస్తున్నారు.

భారీగా ఆదాయం...

తెల్లరాయిని ప్రధానంగా ఎలక్ట్రానిక్ చిప్‌లు, సెమీ కండక్టర్లు, మొబైల్‌ఫోన్ల తయారీకి విరివిగా వాడతారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమ వర్గాల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. దీంతో మధ్య దళారులు కొందరు తెల్లరాయి మైనింగ్ వ్యాపారులను సంప్రదించి కొనుగోలు చేస్తున్నారు. దీని అమ్మకాల ద్వారా వ్యాపారులకు భారీగా ఆదాయం సమకూరుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక టన్ను తెల్లరాయిని వెలికితీయడానికి రూ.7 వేల వరకు ఖర్చవుతోంది. రాయి నాణ్యతను బట్టి వ్యాపారులు టన్ను రాయిని ప్రస్తుతం రూ.12 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. అన్ని ఖర్చులుపోను టన్నుకు రూ.3 వేల వరకు మిగులుతోందని సంబంధిత వ్యాపారులే చెబుతున్నారు. ఇలా ఒక లారీ లోడ్‌కి 30 టన్నులు పడుతుంది. రోజూ పెద్ద సంఖ్యలో లారీల్లో గుట్టుచప్పుడు కాకుండా చెన్నై తరలిపోతోంది. దీంతో అటు పరిశ్రమల నుంచి డిమాండ్ ఉండటం, ఆదాయం కూడా భారీగానే ఉండటంతో తెల్లరాయిపై అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ జేబులు నింపుకుంటున్నారు.

పోలినేనిచెరువు కేంద్రంగా...

వలేటివారిపాలెం మండలం పోలినేనిచెరువు గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని నెల్లూరుకు చెందిన కొందరు వ్యాపారులు పెద్ద ఎత్తున తెల్లరాయి తవ్వకాలకు పాల్పడుతున్నారు. గ్రామ పరిధిలో రెవెన్యూ భూముల్లో ఈ మైనింగ్ జరుగుతోంది. వీరికి నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన కీలక నేత సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు సమాచారం. దీంతో అధికారులు కూడా ఈ అక్రమ మైనింగ్ కార్యకలాపాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. దీంతో ఈ అక్రమ తవ్వకాలపై గ్రామస్తులు అభ్యంతరాలు చెబుతున్నారు. అయినాసరే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

పోలినేనిచెరువు ప్రాంతంలో అక్రమంగా జరిగిన తెల్లరాయి తవ్వకాలు

తవ్వకాలు ఆపేశాం

పోలినేనిచెరువు గ్రామ పరిధిలో తెల్లరాయి మైనింగ్ జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిన వెంటనే తవ్వకాలు నిలిపివేశాం. మరోసారి తవ్వకాలకు పాల్పడితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని కూడా హెచ్చరించాం. ప్రస్తుతం తెల్లరాయి తవ్వకాలు జరగడం లేదు. అనుమతులు లేకుండా మైనింగ్ కార్యకలాపాలు సాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– నయీంఅహ్మద్, తహసీల్దార్, వీవీ పాలెం

కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం వినతి

సాక్షి, అమరావతి: కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించాలని, అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర నిర్ణయించి కంపెనీలు కోకో గింజలు కొనేలా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వరరావు, పానుగంటి అచ్యుతరామయ్య, బోళ్ళ వెంకట సుబ్బారావు, కోనేరు సతీష్ బాబు, మున్నంగి సుబ్బారెడ్డి ప్రతినిధి బృందం శుక్రవారం వెలగపూడిలోని సీఎంఓలో వినతిపత్రం అందించింది. అనంతరం ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలు తగ్గిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోకో దిగుమతులపై సుంకాలు నామమాత్రంగా ఉండడం వలన విదేశీ కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుని దేశీయంగా రైతులకు కంపెనీలు నష్టం చేకూరుస్తున్నాయని వివరించారు. కంపెనీల వల్ల గత ఏడాది రైతులు రూ.500 కోట్లు నష్టపోయారని గుర్తు చేశారు. ఈ నెల నుంచి సీజన్ ప్రారంభమైందని, ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో కోకో గింజల కిలో ధర రూ.550లకు పైగా ఉండగా కంపెనీలు రూ.350కు కొనుగోలు ప్రారంభించి రైతులు ఆందోళన చేయడంతో రెండు రోజుల నుంచి కిలో రూ.400కు పెంచారని వివరించారు. దేశంలో కోకో పంట సాగు విస్తీర్ణంలో మన రాష్ట్రమే మొదటి స్థానంలో ఉందని చెప్పారు. కేంద్ర కోకో పరిశోధనా కేంద్రాన్ని, రాష్ట్రంలో కోకో బోర్డును ఏర్పాటు చేసేలా సర్కారు చర్యలు చేపట్టాలని కోరారు.

జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజేశ్వరికి సత్కారం

సాక్షి, అమరావతి: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 6, 7తేదీల్లో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పలు పతకాలు సాధించిన జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కె.రాజేశ్వరిని ఏపీ పశు సంవర్థక శాఖ సంచాలకుడు టి.దామోదర్‌నాయుడు అభినందించారు. రాజేశ్వరి 2వేల మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 4–100 మీటర్స్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్, జావెలిన్ త్రోలలో సిల్వర్ మెడల్స్ సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో శుక్రవారం దామోదర్‌నాయుడు, అదనపు సంచాలకుడు(ఆరోగ్యం) ఎన్.రజని కుమారి సత్కరించారు. థాయిలాండ్‌లో ఏప్రిల్‌లో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్‌లో కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

28న కేబినెట్ సమావేశం

26కల్లా ప్రతిపాదనలు పంపండి : సీఎస్

సాక్షి, అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈనెల 28వ తేదీ ఉ.10.30 గంటలకు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తీసుకువెళ్లాల్సిన ప్రతిపాదనలను 26వ తేదీ సా.4 గంటలకల్లా సాధారణ పరిపాలన శాఖ (కేబినెట్ విభాగం)కు పంపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని శాఖలకు శుక్రవారం ఆదేశాలు జారీచేశారు.

'మద్యం ధరల్లో వ్యత్యాసాలను తొలగించేందుకే ఏఆర్ఈటీ రద్దు'

సాక్షి, అమరావతి: బార్లు, మద్యం దుకాణాల్లో మద్యం ధరల్లో వ్యత్యాసంతో ఏర్పడుతున్న ప్రతికూల ప్రభావాన్ని తొలగించేందుకే 'అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను(ఏఆర్ఈటీ) తొలగించినట్టు ఎక్సైజ్ శాఖ తెలిపింది. ఏఆర్ఈటీతో గత ఏడాది బార్లలో మద్యం విక్రయాలు 50 శాతం తగ్గాయని చెప్పింది. అందుకే ఏఆర్ఈటీని రద్దు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేసిందని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. బాటిల్‌పై రూ.10 ధర పెంచినా ఇతర రాష్ట్రాలతో పోల్చితే రాష్ట్రంలో మద్యం ధరలు తక్కువగానే ఉంటాయని ఉప సంఘం నివేదించిందని చెప్పింది. ధరల పెంపుతో వచ్చే రూ.500కోట్ల అదనపు ఆదాయాన్ని కూడా ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల సంక్షేమ పథకాలకే ప్రభుత్వం వెచ్చిస్తుందని పేర్కొంది.

పీఎస్ఎల్వీ సీ62 రాకెట్ మొదటిదశను అనుసంధానం, రెండో దశను అనుసంధానం చేస్తున్న శాస్త్రవేత్తలు, మూడోదశ పనులు

షార్‌లోని ఉపగ్రహాలను క్లీన్‌రూంలో ఉపగ్రహాలను హీట్‌షీల్డ్‌లో అమర్చి హీట్‌షీల్డ్స్‌ను క్లోజ్ చేస్తున్న శాస్త్రవేత్తలు

105.. కావాలి విజయ విహారం

శ్రీహరికోట నుంచి ఈ నెల 12వ తేదీన నిర్వహించే పీఎస్ఎల్వీ సీ62 105వ ప్రయోగం విజయవంతం కావాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. విజయాల పరంపరలో ఇస్రో మరింత ఉన్నత స్థానంలో నిలవనుంది. ప్రయోగం విజయవంతమై ప్రపంచ పటంలో నిలవాలని కోరుకుందాం.

- 12న పీఎస్ఎల్వీ సీ62 ప్రయోగం
- నాలుగు దశల రాకెట్ అనుసంధానం పనుల్లో ఇస్రో శాస్త్రవేత్తలు బిజీ

సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి ఈనెల 12న ఉదయం 10.17 గంటలకు పీఎస్ఎల్వీ సీ62 రాకెట్‌ను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధం అయ్యారు. రాకెట్ ప్రయోగానికి 24 గంటలకు ముందు అంటే ఈనెల 11న ఉదయం 10.17 గంటలకు కౌంట్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించి ఈనెల 10న ఎంఆర్ఆర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో అత్యంత తేలికగా కలిగిన పీఎస్ఎల్వీ–డీఎల్ (అంటే రెండు స్ట్రాపాన్ బూస్టర్లతో) ప్రయోగాన్ని నిర్వహించేందుకు రాకెట్ అనుసంధానం పనులు పూర్తి చేసి, తుది విడత పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా భారతదేశ రక్షణ కోసం ఉపయోగించే 1,485 కిలో బరువు కలిగిన ఈఓఎస్–ఎన్1 (అన్వేషణ్) అనే ఉపగ్రహాన్ని భూమికి 600 కిలోమీటర్లు ఎత్తులోని సన్ సింక్రనస్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. దీంతో పాటు భారత్‌లోని స్టార్టప్ కంపెనీ ధ్రువ స్పేస్ సంస్థ వారు డీఎస్‌యూశాట్, సీజీయూశాట్, ఎంఓఐ–1, లాచిట్, థైబోల్ట్–3, సంస్కార్ శాట్, ఆర్బిట్ ఎయిడ్ సంస్థకు చెందిన ఆయూల్‌శాట్, బ్రెజిల్ దేశానికి చెందిన ఎడ్యుశాట్, యూశాట్, గెలాక్సీ ఎక్స్‌పోరల్, ఆర్బిటల్ టెంపుల్, ఆల్‌డీబరన్–1 అనే బుల్లి ఉపగ్రహాలు, యూకేకి చెందిన థియోస్–2, నేపాల్‌కు చెందిన మునాల్, ఫ్రాన్స్‌కు చెందిన కిడ్ అనే బుల్లి ఉపగ్రహాలను కూడా రోదసిలోకి ప్రవేశపెట్టనున్నారు. అయితే ఉపగ్రహాలు బరువు తక్కువగా ఉండడంతో రెండు స్ట్రాపాన్ బూస్టర్లతో ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. నాలుగు దశల రాకెట్ అనుసంధానం పూర్తి చేశారు. నాలుగు దశల రాకెట్ అనుసంధానం పనులకు సంబంధించి ఇమేజ్‌లను విడుదల చేశారు. పీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 64వ ప్రయోగం, పీఎస్ఎల్వీ–డీఎల్ అంటే రెండు బూస్టర్లతో చేసిన ప్రయోగాల్లో ఇది ఐదో ప్రయోగం. షార్ నుంచి 105వ ప్రయోగం కావడం గమనార్హం.

రాకెట్ నాలుగోదశలో అంటే రాకెట్‌కు శిఖరభాగాన ఉపగ్రహాన్ని అనుసంధానిస్తున్న దృశ్యం

ఖాతా ఇస్తే కటకటాలే!

కమీషన్ ఆశ చూపి సైబర్ నేరగాళ్లు పెద్ద ఉచ్చులోకి సామాన్యులనూ లాగుతున్నారు. తెలిసీ తెలియక చాలామంది కమీషన్ వస్తుందన్న ఆశతో వారికి బ్యాంకు ఖాతాలను అప్పగిస్తున్నారు. పోలీసులు ఏదైనా నేరం జరిగినప్పుడు తీగ లాగితే డొంక కదులుతోంది. తొలుత ఖాతాదారుడిని అరెస్టు చేస్తున్నారు.

కొద్దిపాటి కమీషన్ కోసం సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కి ఎందరో విలవిల

- పేదలే లక్ష్యంగా సైబర్ నేరస్తుల పన్నాగాలు
- బ్యాంక్ ఖాతా తీసుకొని బెట్టింగ్ మాఫియా కమీషన్
- ఆశపడి నగదు ఉపసంహరణకు ఖాతాదారుల అంగీకారం
- భారీ నగదు లావాదేవీలతో ఐటీ నుంచి నోటీసులు
- అనవసరంగా కేసుల్లో ఇరుక్కుంటున్న అమాయకులు
- మ్యూల్ ఖాతాల ఏజెంట్‌గా మారిన సత్తెనపల్లి యువకుడు
- కేసు దర్యాప్తు చేస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

సాక్షి, నరసరావుపేట: పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన నరేష్ అనే యువకుడు ఓ మెడికల్ దుకాణంలో పనిచేస్తున్నాడు. గతంలో మెడికల్ షాపు నిర్వహిస్తున్నప్పుడు ఉన్న బ్యాంక్ కరెంట్ అకౌంట్‌ను అదే పట్టణానికి చెందిన సుల్తాన్ అనే వ్యక్తి అడగడంతో వివరాలు ఇచ్చాడు. నిజామాబాద్‌కు చెందిన ఓ బిల్డర్ తన వద్ద సైబర్ నేరగాళ్లు రూ.4.65 లక్షలు కాజేశారని ఫిర్యాదు చేయడంతో అక్కడి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నరేష్‌ను గతేడాది నవంబర్ 3వ తేదీన అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఇప్పటివరకు బెయిల్ రాలేదు. విషయం ఏంటని కుటుంబ సభ్యులు ఆరా తీస్తే నరేష్ బ్యాంక్ ఖాతాలో రూ.లక్షలు జమ కావడం, ఆపై చెన్నైకి చెందిన సైబర్ నేరగాళ్లు ఆ మొత్తాన్ని వేరే ఖాతాలకు మళ్లించడమేనని తెలిసింది. నరేష్‌కు కమీషన్ ముట్టజెప్పారని పోలీసులు చెబుతున్నారు. కమీషన్‌కు ఆశపడి బ్యాంక్ ఖాతా ఇచ్చిన నరేష్ ప్రస్తుతం కటకటాల పాలయ్యాడు. ఇలా చాలామంది తెలిసీతెలియక సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి జైలు పాలవుతున్నారు.

తొలి అరెస్టు వారిదే...

సైబర్ నేరగాళ్లు, బెట్టింగ్ మాఫియా.. చైనా, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ వంటి దేశాలలో మకాం వేసి మన ప్రజల డబ్బులను దోచుకుంటున్నారు. డిజిటల్ అరెస్ట్ పేరిట టార్గెట్ చేసి రూ.లక్షలు దండుకుంటున్నారు. బెట్టింగ్ ఊబిలోకి దింపి సర్వం కోల్పోయేలా చేస్తున్నారు. ఈ డబ్బులను బాధితుల నుంచి తీసుకోవడానికి నేరగాళ్లకు కొన్ని బ్యాంక్ ఖాతాలు అవసరమవుతున్నాయి. దీంతో పేదరికంలో ఉన్న, ఈజీ మనీ కోసం ఆశపడే వారిని టార్గెట్ చేసుకొని వారి బ్యాంక్ ఖాతాలను సేకరిస్తున్నారు. సైబర్ బాధితుల నుంచి నగదు వాటిలో జమ చేయించుకొని వేరే ఖాతాలకు ఉపసంహరించుకోవడం లేదా బిట్‌కాయిన్స్ రూపంలోకి మార్చుకుంటున్నారు. ఈ క్రమంలో బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తొలుత బ్యాంక్ ఖాతాలు ఇచ్చిన వారి వివరాలు లభిస్తున్నాయి. దీంతో వారినే తొలుత అరెస్టు చేస్తున్నారు.

న్యాయపరమైన చిక్కుల్లో...

ఈజీ మనీకి ఆశపడి బ్యాంక్ ఖాతా వివరాలు ఇచ్చినవారు న్యాయపరమైన చిక్కులతో ఇబ్బందులకు గురవుతున్నారు. సైబర్ బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో వీరినే మొదటి నిందితులుగా చేరుస్తున్నారు. దీంతో పలువురు జైలు పాలయ్యారు. మరోవైపు భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరుగుతుండటం, విదేశీ ఖాతాలతో లావాదేవీలు నడుపుతుండటంతో ఖాతాదారులకు ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు అందుతున్నాయి. దీంతో అప్పటివరకు వస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులవుతున్నారు. ఇతరుల ఆర్థిక లావాదేవీలకు బ్యాంక్ ఖాతాలను అప్పగించి ఇబ్బందులకు గురికావద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులోపడి జైలుపాలు కావొద్దని హెచ్చరిస్తున్నారు.

ప్రత్యేక ముఠాలు ఏర్పాటు

సైబర్ నేరగాళ్లు నగదు జమ చేయించుకోవడం కోసం అవసరమయ్యే బ్యాంక్ ఖాతాలను సేకరించడానికి ప్రత్యేక ముఠాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. వీరు తమకు తెలిసిన పేదలు, యువతను లక్ష్యంగా చేసుకుని ఈ ఉచ్చులోకి లాగుతున్నారు. బ్యాంక్‌లో జమ అయ్యే నగదులో 10 శాతం వరకు కమీషన్ ఇస్తామని ఆశ చూపి వారి నుంచి బ్యాంక్ పాస్‌బుక్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లు తీసుకుంటున్నారు. ఎంత నగదు జమైంది, ఎక్కడికి ఈ నగదు బదిలీ చేస్తున్నారో సైతం ఖాతాదారులకు తెలియదు. కొందరికైతే కమీషన్ సైతం ఎగ్గొట్టిన సంఘటనలున్నాయి. మరోవైపు సైబర్ నేరగాళ్లు ఒక్కో ఖాతాకు రూ.10 వేల వంతున ఖాతాలు సేకరించే ముఠాకు అందజేస్తున్నారు. నేపాల్‌కి చెందిన వ్యక్తులకు దళారులు ఈ ఖాతాల వివరాలను ఇస్తున్నట్టు సమాచారం. సత్తెనపల్లికి చెందిన ఓ దళారి, ఇద్దరు నేపాలీ సైబర్ నేరగాళ్లపై ఇటీవల తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసులు నమోదు చేసి విచారిస్తున్నట్టు తెలిసింది.

స్నేహిత్ శుభారంభం

వడోదర: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ఫీడర్ లెవెల్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ ప్లేయర్ స్నేహిత్ సూరావజ్జుల శుభారంభం చేశాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 118వ ర్యాంకర్ స్నేహిత్ 11-5, 11-7, 11-3తో భారత్‌కే చెందిన ప్రథమ్ మద్లానిపై గెలుపొందాడు. 21 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో స్నేహిత్ తన సొంత సర్వీస్‌లో 21 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 12 పాయింట్లు సాధించాడు. భారత్‌కే చెందిన టాప్ సీడ్ మనుష్ షాతోపాటు యశాంశ్ మలిక్, ప్రియానుజ్ భట్టాచార్య, జశ్ మోడీ, దివ్యాంశ్ శ్రీవాస్తవ, ముదిత్ దాని, అంకుర్ భట్టాచార్య, పాయస్ జైన్, సార్థక్ ఆర్య, ఆకాశ్ పాల్, సానిల్ శెట్టి, సౌగాత సర్కార్ కూడా రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. పురుషుల డబుల్స్ విభాగంలో స్నేహిత్-హర్మీత్ దేశాయ్ (భారత్) జోడీ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్‌లో స్నేహిత్-హర్మీత్ ద్వయం 11-5, 11-3, 11-7తో ఉమేశ్ కుమార్-రాజీవ్ సాహు (భారత్) జంటను ఓడించింది.

మానవ్ ఠక్కర్ పరాజయం

దోహా: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) చాంపియన్స్ లెవెల్ టోర్నమెంట్ నుంచి భారత నంబర్ వన్ మానవ్ ఠక్కర్ నిష్క్రమించాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 34వ ర్యాంకర్ మానవ్ 4-11, 11-9, 8-11, 12-14తో ప్రపంచ ఐదో ర్యాంకర్ ట్రుల్స్ మోర్‌గార్డ్ (స్వీడన్) చేతిలో ఓడిపోయాడు. 28 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో మానవ్ తన సర్వీస్‌లో 16 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సాధించాడు. అంతకుముందు జరిగిన తొలి రౌండ్‌లో మానవ్ 11-8, 7-11, 9-11, 11-7, 11-8తో ప్రపంచ 17వ ర్యాంకర్ సిమోన్ గాజీ (ఫ్రాన్స్)పై సంచలన విజయం సాధించాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన మానవ్‌కు 6000 డాలర్ల (రూ. 5 లక్షల 41 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 80 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

లక్ష్యం ఒలింపిక్ స్వర్ణం

- తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటున్నా
- భారత మహిళా స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్

నిఖత్

గ్రేటర్ నోయిడా: జాతీయ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తా చాటుతున్న తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ (51 కేజీలు) 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో చాంపియన్‌గా నిలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారీ అంచనాల మధ్య బరిలోకి దిగి నిరాశ పరిచిన నిఖత్... ఈసారి ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పకడ్బందీగా సిద్ధమవుతోంది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత కాస్త విరామం తీసుకున్న ఈ బాక్సర్... గాయం నుంచి కోలుకొని రింగ్‌లో మళ్లీ మెరిపిస్తోంది. తాజాగా జరుగుతున్న జాతీయ చాంపియన్‌షిప్‌లో నిఖత్ తన పంచ్ పవర్‌తో ఫైనల్‌కు చేరింది. ఈ ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించేందుకు సిద్ధమైన ఈ నిజామాబాద్ జిల్లా బాక్సర్... సీజన్ మొత్తం ఇదే జోరు కొనసాగించాలని కృతనిశ్చయంతో ఉంది. 'క్రీడల్లో ఎత్తుపల్లాలు సహజం. ఒక అథ్లెట్ అన్నివేళలా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోవచ్చు. కానీ నమ్మకాన్ని మాత్రం కోల్పోకూడదు. కొన్నికొన్ని సార్లు అడ్డంకులు ఎదురవుతాయి. అప్పుడే మనం ఏం తప్పు చేస్తున్నాం అనేది తెలుసుకునేందుకు అవకాశం చిక్కుతుంది. దాన్ని గుర్తించి అధిగమించగలిగితే ఎదురుండదు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రయత్నించడం ముఖ్యం' అని నిఖత్ వెల్లడించింది.

ఆటుపోట్లను దాటుకుంటూ...

2024 పారిస్ ఒలింపిక్స్‌కు ముందు రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలవడంతో పాటు కామన్వెల్త్ గేమ్స్, ఆసియా క్రీడల్లో పతకాలతో నిఖత్ దుమ్మురేపింది. దీంతో విశ్వక్రీడల్లో ఆమెపై భారీ అంచనాలు ఏర్పడగా... పారిస్ ఒలింపిక్స్ ప్రిక్వార్టర్స్‌లో ఓడి రిక్తహస్తాలతో స్వదేశానికి చేరింది. ఆ తర్వాత నిఖత్‌కు మోకాలి గాయం అయింది. దాని నుంచి పూర్తిగా కోలుకున్న ఆమె గతేడాది జూలైలో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో బరిలోకి దిగి ఒలింపిక్ పతక విజేత చేతిలో ఓడింది. 'ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన బాక్సర్ చేతిలో ఓడాను. కాబట్టి చింతించాల్సిన అవసరం లేదు. కాకపోతే ఉత్తచేతులతో వచ్చినందుకు నిరాశ చెందాను' అని ఆమె వెల్లడించింది. తనకు ఎదురు దెబ్బలు సహజమే అని... జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొనే ఈ స్థాయికి చేరినట్లు 29 ఏళ్ల నిఖత్ చెప్పింది. బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్ అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న సమయంలో ఇదే బరువు కేటగిరీలో ఉన్న నిఖత్... ఎన్నో ఏళ్ల పాటు ఓపికగా ఎదురుచూసింది. ఆ తర్వాత నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ స్థాయికి చేరింది. 'నా జీవితం అంత సులువైందేమీ కాదు. చిన్నప్పటి నుంచి ఎన్నో ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డాను. అన్నీ సజావుగా సాగితే అది జీవితం ఎలా అవుతుంది. ప్రపంచ చాంపియన్ కావాలని చిన్నప్పటి నుంచి కలలు కన్నాను. దాని కోసం నా యావత్ శక్తిని ధారపోశాను. దాని వల్లే వరల్డ్ చాంపియన్‌గా ఎదగగలిగాను. ఇప్పుడు ఒలింపిక్ చాంపియన్ కావాలని అంతే తపనతో కోరుకుంటున్నా. ముందు మనపై మనకు నమ్మకం లేకుంటే... అది వాస్తవ రూపం దాల్చదు. దాని కోసం కోచ్ సన్నీ గెహ్లావత్‌తో కలిసి తీవ్రంగా శ్రమిస్తున్నా' అని నిఖత్ వివరించింది.

తప్పులను సరిదిద్దుకుంటూ...

లాస్ ఏంజెలిస్ క్రీడల్లో నిఖత్‌ను చాంపియన్‌గా నిలబెట్టేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నిస్తున్నామని సన్నీ పేర్కొన్నాడు. 'ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నాం. చిన్న చిన్న తప్పులను గుర్తించి వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. కౌంటర్ అటాక్ విషయంలో మరింత మెరుగయ్యే ప్రయత్నాలు సాగుతున్నాయి. రింగ్‌లో నిఖత్ ఎక్కువగా బ్యాక్‌ఫుట్‌ను వినియోగిస్తుంది. దాంట్లో కొన్ని మెళకువలు నేర్చుకుంటోంది. టెక్నిక్‌తో పాటు వ్యూహాలపై దృష్టి పెట్టాం' అని సన్నీ గెహ్లావత్ చెప్పాడు. 2028 ఒలింపిక్స్ సమయానికి నిఖత్ వయసు 32 ఉండనుంది కాబట్టి అందుకు తగ్గట్లు శిక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపాడు. 2026 తనకెంతో ముఖ్యమని... ఆరంభంలోనే జాతీయ చాంపియన్‌గా నిలిస్తే... ఏడాదంతా అదే జోరు కొనసాగించవచ్చని నిఖత్ వెల్లడించింది. అదంత సులువు కాకపోయినా... దేశానికి పతకాలు సాధించి పెట్టాలనే తపనే తనను ముందుకు తీసుకెళ్తుందని తెలంగాణ బాక్సర్ పేర్కొంది.

దివ్యకు మూడో స్థానం

కోల్‌కతా: టాటా స్టీల్ ర్యాపిడ్ చెస్ టోర్నీ మహిళల విభాగంలో కాటరీనా లాగ్నో (రష్యా) 6.5 పాయింట్లతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా (రష్యా) 5 పాయింట్లతో రెండో స్థానంలో... భారత గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ 4.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. దివ్యతో పాటు హైదరాబాద్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక, వైశాలి (భారత్), నానా జాగ్నిద్జె (జార్జియా), కరిస్సా యిప్ (అమెరికా) కూడా 4.5 పాయింట్లు సంపాదించారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా దివ్యకు మూడో స్థానం ఖరారైంది. హారిక నాలుగో స్థానంలో, వైశాలి ఐదో స్థానంలో, నానా జాగ్నిద్జె ఆరో స్థానంలో, కరిస్సా ఏడో స్థానంలో నిలిచారు. నేటి నుంచి రెండు రోజులపాటు పురుషుల, మహిళల విభాగాల్లో బ్లిట్జ్ ఫార్మాట్ టోర్నీ జరగనుంది.

సహజ ఓటమి

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ75 టోర్నీలో భారత మహిళల టెన్నిస్ నంబర్‌వన్, తెలంగాణ ప్లేయర్ సహజ యామలపల్లి పోరాటం ముగిసింది. థాయ్‌లాండ్‌లోని నొంతాబురి పట్టణంలో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 378వ ర్యాంకర్ సహజ 4-6, 5-7తో లీసా పిగాటో (ఇటలీ) చేతిలో ఓడిపోయింది. 1 గంట 52 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ఏడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌లో 23 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 16 పాయింట్లు సాధించింది. తన సర్వీస్‌ను ఆరుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. ఇదే టోర్నీ డబుల్స్ విభాగంలో రుతుజా భోస్లే (భారత్)-వుషువాంగ్ జెంగ్ (చైనా) జోడీకి కూడా ఓటమి ఎదురైంది. సెమీఫైనల్లో రుతుజా-వుషువాంగ్ ద్వయం 4-6, 4-6తో హాంగ్ యి కోడీ వాంగ్ (హాంకాంగ్)-యా సిన్ లీ (చైనీస్ తైపీ) జోడీ చేతిలో ఓటమి పాలైంది.

'షూటౌట్'లో ఓడిన హైదరాబాద్ తూఫాన్స్

చెన్నై: హైదరాబాద్ తూఫాన్స్ జట్టు మళ్లీ షూటౌట్‌లో ఓడిపోయింది. పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)లో శుక్రవారం జరిగిన హోరాహోరీ పోరులో 1-3తో సూర్మా హాకీ క్లబ్ చేతిలో కంగుతింది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లోనూ హైదరాబాద్... తమిళనాడు డ్రాగన్స్ చేతిలో 'షూటౌట్'లోనే ఓడింది. తాజా మ్యాచ్‌లోనూ అదే నిరాశ ఎదురైంది. దీంతో సూర్మా జట్టు లీగ్‌లో బోణీ చేయగలిగింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. సూర్మా క్లబ్ తరఫున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (20వ నిమిషంలో) రెండో క్వార్టర్‌లో గోల్ చేయగా, ఆఖరి క్వార్టర్‌లో అమన్‌దీప్ లక్రా (46వ నిమిషంలో) చేసిన గోల్‌తో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు స్కోరును సమం చేసింది. దీంతో ఫలితం తేల్చేందుకు 'షూటౌట్' అనివార్యం కాగా... తూఫాన్స్ స్ట్రయికర్లు నిరాశరచడంతో పాటు గోల్ కీపర్ బిక్రమ్‌జీత్ పేలవమైన ఆటతీరుతో హైదరాబాద్ మూల్యం చెల్లించుకుంది. తమిళనాడు డ్రాగన్స్, ఎస్‌జీ పైపర్స్‌ల మధ్య జరిగిన రెండో మ్యాచ్ కూడా 'షూటౌట్'కు దారితీయగా, డ్రాగన్స్ 5-4తో పైపర్స్‌ను ఓడించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 4-4తో సమఉజ్జీగా ఉన్నాయి. తమిళనాడు తరఫున అమిత్ రోహిదాస్ (9వ నిమిషంలో), పాల్ కుఫ్‌మన్ (17వ నిమిషంలో), టామ్ క్రెయిగ్ (18వ నిమిషంలో), సెల్వరాజ్ కనగరాజ్ (40వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. ఎస్‌జీ పైపర్స్ జట్టులో థామస్ డొమిన్ (13వ, 18వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, విలాట్ కై (38వ నిమిషంలో), ఆదిత్య అర్జున్ (59వ నిమిషంలో) చెరో గోల్ సాధించారు.

నేడు మహిళల టైటిల్ పోరు

పురుషుల లీగ్‌కు ముందే మొదలైన మహిళల హాకీ ఇండియా లీగ్‌కు నేడు తెరపడనుంది. శ్రాచీ బెంగాల్ టైగర్స్, ఎస్‌జీ పైపర్స్ మధ్య నేడు టైటిల్ పోరు జరగనుంది. బెంగాల్ 4 విజయాలతో, ఎస్‌జీ పైపర్స్ 3 విజయాలతో తుదిపోరుకు అర్హత సంపాదించాయి. రాత్రి 7.30 గంటల నుంచి జరిగే ఈ ఫైనల్ మ్యాచ్ సోనీ నెట్‌వర్క్, సోనీ లివ్ యాప్‌లో ప్రసారం అవుతుంది.

'టిక్‌టాక్'లోనూ 'ఫిఫా' ప్రపంచకప్

వీడియో కంటెంట్ భాగస్వామిగా ఎంపిక

జెనీవా: అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఫిఫా) ఈ ఏడాది జరగబోయే ఫుట్‌బాల్ ప్రపంచకప్‌ను 'టిక్‌టాక్'లోనూ చూడొచ్చని తెలిపింది. సోషల్ మీడియా వీడియో కంటెంట్ భాగస్వామిగా టిక్‌టాక్‌ను ఎంపిక చేసినట్లు 'ఫిఫా' శుక్రవారం వెల్లడించింది. ఇప్పటికే ప్రపంచకప్-2026 ప్రసార హక్కులు పొందిన బ్రాడ్‌కాస్టర్లు తమ వీడియోను టిక్‌టాక్ యాప్‌తో పంచుకోవాల్సి ఉంటుంది. ఇది పూర్తిస్థాయి డిజిటల్ స్ట్రీమ్ ప్లాట్‌ఫామ్ భాగస్వామి కాదు. టిక్‌టాక్‌లో పాపులర్ అయిన చిన్న చిన్న రీల్స్ రూపంలోనే ప్రపంచకప్ మ్యాచ్‌లు ఈ యాప్‌లో చూడొచ్చు. ఈ జూన్ 11 నుంచి జూలై 19 వరకు ఫుట్‌బాల్ ప్రపంచకప్ జరుగనుంది. ఈసారి అత్యధికంగా 48 దేశాలు (గతంలో 32) బరిలోకి దిగుతున్నాయి. మూడు దేశాలు అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా మెగా ఈవెంట్‌కు ఆతిథ్యమిస్తున్నాయి. మొత్తం వేదికలు 16 కాగా, అమెరికాలో 11, మెక్సికోలో 3, కెనడాలో 2 స్టేడియాల్లో 104 మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్క అమెరికాలోనే 170 మిలియన్ల (17 కోట్ల మంది) మంది టిక్‌టాక్ యూజర్లు ఉన్నారు. ఖతర్‌లో జరిగిన గత ప్రపంచకప్‌కు 'యూ ట్యూబ్' డిజిటల్ పార్ట్‌నర్లలో ఒకటిగా ఉంది. ఈసారి 'టిక్‌టాక్'ను యూట్యూబ్ స్థానంలో ఎంపిక చేశారు. అయితే ఎంత మొత్తానికి, ఎవరెవరు (బిడ్డర్లు) పోటీ పడ్డారనే వివరాలను 'ఫిఫా' వెల్లడించలేదు.

58 ఏళ్ల వయసులోనూ...

ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ బరిలో జపాన్ ప్లేయర్ కజుయొషి

టోక్యో: ఫుట్‌బాల్ ఆటంటే ఆషామాషీ కాదు. మైదానం మొత్తం పాదరసంలా పరిగెత్తాలి. ఫిట్‌నెస్ అసాధారణంగా ఉండాలి. ఇలాంటి ఆటలో 40 ఏళ్ల వారు ఆడటమే చాలా కష్టం. అంతెందుకు... ఫుట్‌బాలర్లతో మ్యాచ్ ఆడించే రిఫరీలు సైతం ఆ వయసు వారే ఉంటారంటే అతిశయోక్తి కాదు. ఇలాంటి చురుకైన క్రీడలో జపనీస్ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ ప్లేయర్ కజుయొషి మురా 58 ఏళ్ల వయసులో ఆడుతున్నాడు. అదే ఈ వార్తకున్న విశేషం! మన దేశంలో 58 వయసంటే రిటైర్మెంట్ వయసు! కానీ 'కింగ్ కజు'గా పిలువపడే వెటరన్ మాస్టర్ మాట్లాడుతూ 'ఏంటో నేను... వయసు పైబడే కొద్దీ మెరుగవుతూనే వున్నా. మైదానంలో మరింత చురుగ్గా ఆడగలుగుతున్నా' అని చెప్పుకొచ్చాడు. థర్డ్ డివిజన్ జె-లీగ్ క్లబ్ మారుతున్న సందర్భంగా కజుయొషి మీడియాతో మాట్లాడుతూ... కొత్త జట్టు ఫుకుషిమా యునైటెడ్ ఎఫ్‌సీ తరఫున జె-లీగ్ టోర్నీ బరిలోకి దిగుతున్నానని చెప్పాడు. వచ్చే నెలలో 59వ పడిలో ప్రవేశిస్తున్న ఈ ఫుట్‌బాల్ తాత మునుపటిలాగే అదే పట్టుదలతో మ్యాచ్‌లు ఆడేందుకు ఉత్సాహం చూపిస్తున్నానన్నాడు. ఈ వృద్ధండ ఫుట్‌బాలర్ కేవలం జపాన్‌కే పరిమితం కాలేదు. 1986లో బ్రెజిల్‌లోని శాంటోస్ తరఫున ప్రొఫెషనల్ ఫుట్‌బాల్‌కు శ్రీకారం చుట్టాడు. బ్రెజిల్ ఆల్‌టైమ్ గ్రేట్ పిలే కూడా శాంటోస్ క్లబ్‌కు ఆడాడు. బ్రెజిల్ క్లబ్‌లతో పాటు తర్వాత్తర్వాత కజుయొషి ఇటలీ, క్రొయేషియా, ఆస్ట్రేలియా, పోర్చుగల్ క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. 1990 దశకంలో జపాన్ జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగిన కజుయొషి మురా 89 మ్యాచ్‌లాడి 55 గోల్స్ కూడా చేశాడు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఫుట్‌బాల్ ఆడుతున్న అతి పెద్ద వయస్కుడు కూడా కజుయొషినే! అన్నట్లు ఈ రికార్డు తొమ్మిదేళ్ల క్రితమే తన పేర లిఖించుకున్నాడు. అంటే 2017లో 50 ఏళ్ల వయస్సున్నప్పుడే ఈ ఘనతకెక్కాడు.

ఇక నుంచి రూ. 20 లక్షలు

జాతీయ క్రీడా సమాఖ్యలకు వార్షిక నిధులు రెట్టింపు చేసిన ఐఓఏ

అహ్మదాబాద్: జాతీయ క్రీడా సమాఖ్య (ఎన్ఎస్ఎఫ్)లకు ఏటా ఇచ్చే వార్షిక నిధుల మొత్తాన్ని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) పెంచింది. గతేడాది వరకు ఐఓఏ గుర్తింపు పొందిన సమాఖ్యకు రూ. 10 లక్షలు గ్రాంటుగా ఇచ్చేది. అయితే ఈ ఏడాది నుంచి రూ. 20 లక్షలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఐఓఏ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో గ్రాంటు మొత్తాన్ని రెట్టింపు చేసే నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఐఓఏ అనుబంధ రాష్ట్ర ఒలింపిక్ సంఘాలకు ఇచ్చే గ్రాంటులను సైతం ఐఓఏ పెంచింది. రూ. 7 లక్షల స్థానంలో ఇకపై రూ. 10 లక్షలను రాష్ట్ర సంఘాలకు ఇచ్చేందుకు ఏజీఎంలో తీర్మానించినట్లు ఐఓఏ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. శుక్రవారం జరిగిన ఏజీఎంలో భారత్‌లో గత కొన్నేళ్ల క్రీడా ప్రగతిపై సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో ఐఓఏ ఆఫీస్ బేరర్లతో పాటు అందుబాటులో ఉన్న పలువురు క్రీడాకారులు, ఎన్ఎస్ఎఫ్‌లకు చెందిన ప్రతినిధులు సైతం ఈ సమీక్షలో పాల్గొన్నారు. అథ్లెట్ల గళం వినిపించేందుకు ఆయా క్రీడా సంఘాలు, సమాఖ్యల్లో అథ్లెట్లు తప్పనిసరని, అథ్లెట్స్ కమిషన్‌ను కూడా మరింత బలోపేతం చేస్తామని నిర్ణయాధికారాల్లో క్రీడాకారులు భాగస్వాములవుతారని ఐఓఏ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మూడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ ఏజీఎం జరిగింది. చివరిసారిగా 2023, మార్చిలో ఐఓఏ సర్వసభ్య సమావేశం జరిగింది. తాజా సమావేశంలో కేంద్ర ప్రభుత్వం క్రీడాపాలసీని పారదర్శకంగా అమలు చేయాలని, జవాబుదారితనాన్ని పెంచాలని కూడా తీర్మానించారు. అంతకుముందు 1996 నుంచి 2011 వరకు ఐఓఏ అధ్యక్షుడిగా పనిచేసిన సురేశ్ కల్మాడీ మృతికి సంతాపంగా ఐఓఏ సభ్యులంతా కొన్ని నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు ఐఓఏ చీఫ్‌గా కల్మాడీ చేసిన సేవల్ని కొనియాడారు. ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష మాట్లాడుతూ 'క్రీడాభివృద్ధికి సంస్కరణల్ని అమలు చేయాలి. తద్వారా మన అథ్లెట్ల అభ్యున్నతికి మనం నిబద్ధతతో కృషి చేయాలి. ప్రతీ క్రీడాకారుడి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే ఐఓఏ నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశ క్రీడా ప్రగతి కోసమే మేమంతా పాటుపడతాం' అని అన్నారు.

శ్రీలంక, పాక్ మ్యాచ్ రద్దు

దంబుల్లా: పాకిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య శుక్రవారం జరగాల్సిన రెండో టి20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. ఐసీసీ టి20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా పాకిస్తాన్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన తొలి టి20లో ఆతిథ్య లంకపై పాకిస్తాన్ విజయం సాధించింది. రెండో పోరులో గెలిచి సిరీస్ సమం చేయాలనుకున్న లంకకు చుక్కెదురైంది. మైదానం చిత్తడిగా ఉన్న కారణంగా సమయానికి మ్యాచ్ ప్రారంభం కాకపోగా... ఆ తర్వాత వర్షం దంచికొట్టడంతో ఆట సాధ్యపడలేదు. ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దు అయింది. ఇరు జట్ల మధ్య ఆదివారం ఇక్కడే మూడో మ్యాచ్ జరగనుంది.

బాలాజీ జోడీకి చుక్కెదురు

బెంగళూరు: బెంగళూరు ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో టాప్ సీడ్ శ్రీరామ్ బాలాజీ (భారత్)-నీల్ ఒబెర్‌లెట్నర్ (ఆస్ట్రియా) జోడీకి చుక్కెదురైంది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో శ్రీరామ్ బాలాజీ-నీల్ ఒబెర్‌లెట్నర్ ద్వయం 6-7 (4/7), 6-7 (3/7)తో ఆర్థర్ రేమండ్-లుకా సాంచెజ్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓటమి పాలైంది. 97 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-నీల్ రెండు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేశారు. రెండు జోడీలు తమ సర్వీస్‌ను రెండుసార్లు చొప్పున కోల్పోయాయి. అయితే టైబ్రేక్‌లో ఫ్రాన్స్ జంట పైచేయి సాధించి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది.

జర్మనీలోని హనోవర్‌లో శుక్రవారం ఉదయం భారీగా మంచు కురుస్తున్న వేళ స్ట్రీట్ కార్ పరుగులు

అర్జెంటినాలోని పటగొనియా ప్రాంత ఎల్ హోయిలో కార్చిచ్చుతో కమ్ముకున్న మంటలు, పొగ

జమ్మూకశ్మీర్‌లో మంచు కురిసిన వేళ అనంత్‌నాగ్‌లో ఓ నిర్మాణంపై పేరుకుపోయిన మంచుస్పటికాలు

తీవ్రవాదుల గుప్పిట్లో యూనస్ ప్రభుత్వం

మత ఛాందసవాదులతో కుమ్మక్కు

- బంగ్లా హిందువులకు గడ్డు రోజులు
- జమాత్ అధికారంలోకి వస్తే మైనారిటీలకు ముప్పు
- రచయిత్రి తస్లీమా నస్రిన్ సంచలన వ్యాఖ్యలు

తిరువనంతపురం: బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు, నోబెల్ విజేత మొహమ్మద్ యూనస్‌పై ప్రవాస రచయిత్రి తస్లీమా నస్రిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో యూనస్ ప్రభుత్వం మత ఛాందసవాదులతో చేతులు కలిపిందని ఆరోపించారు. ఆ దేశంలో విభజన శక్తులకు అధికారాన్ని కట్టబెడుతోందని ఆమె మండిపడ్డారు. కేరళ శాసనసభ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ పుస్తకోత్సవంలో 'శాంతి కోసం పుస్తకం'అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు.

నోబెల్.. శాంతికి కొలమానం కాదు

'నోబెల్ శాంతి బహుమతి అనేది శాంతికి కొలమానం కాదు.. అధికారం మాత్రమే దాన్ని నిర్ణయిస్తుంది'.. అని తస్లీమా వ్యాఖ్యానించారు. గతంలో హెన్రీ కిసింజర్, ఆంగ్ సాన్ సూకీ వంటి వారు నోబెల్ పొందినా, వారి హయాంలోనూ మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని ఆమె గుర్తు చేశారు. సూకీ మానవత్వం కంటే అధికారానికే ప్రాధాన్యమిచ్చి రోహింగ్యాల ఊచకోతను అడ్డుకోలేకపోయారని విమర్శించారు.

బంగ్లా మైనారిటీల దుస్థితిపై ఆవేదన

బంగ్లాదేశ్ ప్రస్తుతం అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందని, ముస్లిం మత ఛాందసవాదులు మైనారిటీలపై (ముఖ్యంగా హిందువులపై) దాడులు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సెక్యులర్ విద్యాసంస్థలు, సైన్స్ అకాడమీలను నిర్మించాల్సింది పోయి, కేవలం ఓట్ల రాజకీయం కోసం గత ప్రభుత్వాలు మసీదులు, మదరసాలను భారీగా నిర్మించాయని విమర్శించారు. ఇవే జిహాదీలను తయారు చేసే కేంద్రాలుగా మారాయని ఆమె దుయ్యబట్టారు.

రక్షణ లేని హిందూ మహిళలు

బంగ్లాదేశ్‌లో హిందూ మహిళలకు కనీస చట్టపరమైన రక్షణ లేదని, బహుభార్యాత్వం, విడాకులు, ఆస్తి హక్కుల విషయంలో వివక్ష కొనసాగుతోందని ఆమె పేర్కొన్నారు. దీని కోసం ఉమ్మడి పౌర స్మృతి అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్‌ను నిషేధించి, జమాత్-ఏ-ఇస్లామీ వంటి శక్తులు పుంజుకోవడం ఆందోళనకరమన్నారు. జమాత్ అధికారంలోకి వస్తే 'షరియా చట్టం'అమలవుతుందని, అప్పుడు మహిళలు, మైనారిటీల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తస్లీమా హెచ్చరించారు.

భారత లౌకికత్వం భేష్

భారతదేశంలో మైనారిటీల పరిస్థితి బంగ్లాదేశ్‌పై ప్రభావం చూపుతోందా?.. అన్న ప్రశ్నకు ఆమె స్పందిస్తూ.. 'భారత్‌కు దీంతో సంబంధం లేదు. 1947 నుండి బంగ్లాలో హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. భారత్ ఇప్పటికీ లౌకిక దేశంగానే ఉంది, కానీ బంగ్లాదేశ్ 1980లలోనే ఇస్లాంను అధికారిక మతంగా మార్చుకుని లౌకికత్వాన్ని కోల్పోయింది'.. అని ఆమె స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో మతాతీత రాజకీయాలు మళ్లీ రావాలంటే.. రాబోయే ఎన్నికలు పారదర్శకంగా జరగాలని, లౌకికవాద పార్టీలే అధికారంలోకి రావాలని తస్లీమా నస్రిన్ ఆకాంక్షించారు.

తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న తస్లిమా నస్రీన్

నేడు ప్రీ-బడ్జెట్ సమావేశం

- రాష్ట్రాల ఆర్థికమంత్రులతో నిర్మలా సీతారామన్ భేటీ
- నిధుల్లో వివక్షపై కేంద్ర ఆర్థికమంత్రిని ప్రశ్నించే అవకాశం

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ 2026–27 రూపకల్పనలో భాగంగా శనివారం కీలక భేటీ జరగనుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రీ-బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని 'ది అశోక్ హోటల్'లో ఈ సమావేశం జరగనుంది. బడ్జెట్‌కు ముందు రాష్ట్రాల నుంచి సూచనలు, అభిప్రాయాలు సేకరించడం సమావేశం ఉద్దేశమని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ (బడ్జెట్ విభాగం) వెల్లడించింది. జీఎస్టీ పరిహారంపై స్పష్టత, కేంద్ర ప్రాజెక్టులకు రాష్ట్రాల వాటా భారంపై చర్చ, అప్పుల పరిమితి పెంపుపై రాష్ట్రాల ఒత్తిడి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల కోసం అదనపు నిధుల డిమాండ్ తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రపంచ మార్కెట్ల ప్రభావం, ద్రవ్యోల్బణం, ఆదాయ వనరులపై కూడా కేంద్రం రాష్ట్రాల అభిప్రాయాలను తెలుసుకోనుంది. ఈ అంశాలపై రాష్ట్రాల ఆర్థిక మంత్రులు తమ డిమాండ్లపై కేంద్రాన్ని గట్టిగానే ప్రశ్నించే అవకాశముందని తెలుస్తోంది. తెలంగాణ సహా బీజేపీయేతర పాలిత రాష్ట్రాలు కేంద్రంపై నిధుల వివక్ష ఆరోపణలు చేస్తున్నాయి. త్వరలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీ–బడ్జెట్ భేటీ రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో వచ్చే సూచనలకు కేంద్రం బడ్జెట్‌లో ఎంతమేరకు ప్రాధాన్యమిస్తుందన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

నేటినుంచి గుజరాత్‌లో ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ: జనవరి 10 నుంచి 12 వరకు ప్రధాని మోదీ గుజరాత్‌లో పర్యటిస్తారు. జనవరి 10న ప్రధాని మోదీ సోమనాథ్ చేరుకుంటారు. రాత్రి 8 గంటలకు ఓంకార మంత్ర పఠనంలో పాల్గొంటారు, అనంతరం సోమనాథ్ ఆలయం వద్ద డ్రోన్ షోను వీక్షిస్తారు. జనవరి 11న సోమనాథ్ ఆలయ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వారిని స్మరిస్తూ నిర్వహించే 'శౌర్య యాత్ర'లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సోమనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. క్రీ.శ. 1026లో గజనీ మహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దాడి చేసి వెయ్యి ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జనవరి 11న మధ్యాహ్నం రాజ్‌కోట్‌లో కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల కోసం ఏర్పాటు చేసిన వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును, ట్రేడ్ షోను ప్రారంభిస్తారు. ఇక్కడ 14 కొత్త గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ ఎస్టేట్లను, మెడికల్ డివైజ్ పార్కును మోదీ ప్రకటిస్తారు. సాయంత్రం అహ్మదాబాద్ మెట్రో ఫేజ్-2 (సెక్షన్ 10-ఏ నుండి మహాత్మా మందిర్ వరకు) మిగిలిన భాగాన్ని ప్రారంభిస్తారు. జనవరి 12న ప్రధాని మోదీ, జర్మన్ చాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి.

సరిహద్దులో అనుమానాస్పద 'నానో డ్రోన్'

జమ్మూ: జమ్మూ జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో ఒక అనుమానాస్పద 'నానో డ్రోన్'కలకలం రేపింది. ఆర్.ఎస్.పురాలోని చత్రోయ్ సరిహద్దు ప్రాంతంలో పడి ఉన్న ఈ డ్రోన్‌ను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో గురువారం రాత్రి దీన్ని స్వాధీనం చేసుకున్నారు. జరిగింది. ఈ సంఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు.

బ్రిటన్ వర్సిటీలకు యూఏఈ చెక్

లండన్: బ్రిటన్ విశ్వవిద్యాలయాల్లో చదువుకునే తమ దేశ విద్యార్థులపై యూఏఈ ఆంక్షలు విధిస్తోంది. బ్రిటన్ క్యాంపస్‌లలో 'ముస్లిం బ్రదర్‌హుడ్'వంటి తీవ్రవాద గ్రూపుల ప్రభావం పెరుగుతోందన్న భయమే దీనికి కారణం. ఇకపై ప్రభుత్వ ఉపకార వేతనాలను బ్రిటన్ వర్సిటీలకు కాకుండా ఇతర దేశాలకు మళ్లించనుంది. అయితే, సొంత ఖర్చులతో చదువుకునే వారికి ఈ నిషేధం వర్తించదు. 2017–24 మధ్య బ్రిటన్‌లో యూఏఈ విద్యార్థుల సంఖ్య రెట్టింపై 8,500కి చేరింది.

ఐఈడీ డేటా ప్లాట్‌ఫాం అందుబాటులోకి

ప్రారంభించిన అమిత్ షా

గురుగ్రాం: ఉగ్రవాదులు, తీవ్రవాదులు విసురుతున్న అత్యాధునిక పేలుడు పదార్థాల (ఐఈడీ) ముప్పును దీటుగా ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన నేషనల్ డిజిటల్ ఐఈడీ డేటా ప్లాట్‌ఫాంను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ప్రారంభించారు. ఉగ్రవాదం బారినుంచి దేశాన్ని కాపాడే అత్యాధునిక రక్షణ ఛత్రంగా దీన్ని అభివర్ణించారు. ఈ నేషనల్ ఐఈడీ డేటా మేనేజ్‌మెంట్ సిస్టం (ఎన్‌ఐడీఎంఎస్)ను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఉగ్రవాద వ్యతిరేక కమెండో దళం ఎన్ఎస్‌జీ అభివృద్ధి చేసింది. ఇందుకు గాంధీనగర్‌లోని రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీ, ఐఐటీ ఢిల్లీ, జాతీయ దర్యాప్తు సంస్థ, ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ సాయం అందించాయి.పలు రకాల బాంబులను క్షుణ్నంగా అధ్యయనం చేసే అత్యాధునిక కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ పరికరాలు ఎన్‌ఐడీఎంఎస్ సొంతం. దీన్ని 2000లో ఏర్పాటైన ఎన్ఎస్‌జీ తాలూకు నేషనల్ బాంబ్ డేటా సెంటర్‌కు ఒకరకంగా అత్యాధునిక వెర్షన్‌గా చెబుతున్నారు. దేశ అంతర్గత భద్రతకు అత్యంత ముప్పుగా పరిణమించిన ఐఈడీల బారిన పడి ఏటా వేలాది మంది పౌరులు, భద్రతా సిబ్బంది మరణిస్తున్నారు.

వెలకట్టలేని ఆస్తి

ఎన్‌ఐడీఎంఎస్‌ను వెలకట్టలేని జాతీయ ఆస్తిగా అమిత్ షా అభివర్ణించారు. దేశంలో పలుచోట్ల ఉగ్రవాదులు జరుపుతున్న బాంబుపేలుళ్లను ఇది సమర్థంగా అడ్డుకుంటుందని తెలిపారు. బాంబులు, బాంబు దాడులకు సంబంధించిన కీలకమైన, సమగ్రమైన డేటాను పోలీసు, భద్రతా సిబ్బంది, ఎన్ఐఏ వంటి దర్యాప్తు సంస్థలు, ఉగ్రవాద వ్యతిరేక దళాలకు ఇది అందుబాటులోకి తెస్తుంది. అంతేగాక దర్యాప్తులను వేగవంతం చేయడంలో, నాణ్యతతో కూడిన ఫోరెన్సిక్ సాక్ష్యాల సేకరణలో సాయపడుతుంది''అని మంత్రి వివరించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో కొత్తగా ఏర్పాటవుతున్న ఎన్ఎస్‌జీ స్థావరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దేశంలో ఏ ప్రాంతానికైనా ఎన్ఎస్‌జీ కమెండోలు గంట నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలుంటుందని తెలిపారు. ఐఈడీలు, ఇతర పేలుడు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని అప్పటికప్పుడు చేరవేసే వేదికగా ఎన్‌ఐడీఎంఎస్‌ను ఎన్ఎస్‌జీ డైరెక్టర్ జనరల్ భృగు శ్రీనివాసన్ అభివర్ణించారు.

సరిహద్దులు చెరపొద్దు.. శాంతిని చంపొద్దు!

వాటికన్ సిటీ: ప్రపంచ దేశాల విదేశాంగ విధానంపై పోప్ లియో–14 సంచలన వ్యాఖ్యలు చేశారు. సార్వభౌమ దేశాలపై బలప్రయోగం చేస్తూ.. తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలనుకునే దేశాల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ చట్టాలను, ప్రపంచ శాంతిని కొన్ని దేశాలు 'పూర్తిగా తుంగలో తొక్కుతున్నాయని'ఆయన ధ్వజమెత్తారు.

యుద్ధం 'ఫ్యాషన్'అయిపోయింది..

'ప్రస్తుతం యుద్ధం చేయడం మళ్లీ ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. దేశాల మధ్య యుద్ధ కాంక్ష విపరీతంగా పెరుగుతోంది'.. అని పోప్ ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ దేశాల రాయబారులతో జరిగిన వార్షిక సమావేశంలో ఆయన ఈ ప్రసంగం చేశారు. వెనిజువెలాలో నికోలస్ మదురోను గద్దె దించడానికి అమెరికా జరిపిన సైనిక చర్య, ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న యుద్ధం వంటి పరిణామాల నేపథ్యంలో పోప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

బలప్రయోగ దౌత్యంపై ఆందోళన

చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయ దౌత్యం పోయి, ఇప్పుడు బలప్రయోగం లేదా మిత్రదేశాల కూటములతో బెదిరించే 'బల ప్రయోగ దౌత్యం'రాజ్యమేలుతోందని ఆయన మండిపడ్డారు. ఆయుధాల ద్వారా శాంతిని స్థాపించాలనుకోవడం భ్రమ అని, ఇది కేవలం సొంత ఆధిపత్యాన్ని చాటుకోవడానికి చేసే ప్రయత్నమేనని పోప్ స్పష్టం చేశారు. ఇది ప్రపంచ శాంతికి పునాది అయిన చట్టబద్ధమైన పాలనను తీవ్రంగా దెబ్బ తీస్తుందని హెచ్చరించారు.

ఆయుధాల నీడలో శాంతి భ్రమ

- దౌత్యం కాదది.. దౌర్జన్యం
- పెద్దన్నల పెత్తనంపై పోప్ నిప్పులు

శాంతియుత పరిష్కారం కనుగొనాలి

వెనిజువెలాలో.. ప్రజల ఉమ్మడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శాంతియుత రాజకీయ పరిష్కారం కనుగొనాలని పిలుపునిచ్చారు. ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని, శాశ్వత పరిష్కారం కోసం అంతర్జాతీయ సమాజం వెనకడుగు వేయకూడదని కోరారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి 'ద్వి-దేశ పరిష్కారం'ఒక్కటే మార్గమని అభిప్రాయపడ్డారు. పాలస్తీనియన్లకు తమ సొంత గడ్డపై జీవించే హక్కు ఉందని నొక్కి చెప్పారు. కేవలం విదేశాంగ విధానమే కాకుండా గర్భస్రావం, సరోగసీకి వ్యతిరేకంగా క్యాథలిక్ చర్చి వాణిని వినిపిస్తూనే.. ఐక్యరాజ్య సమితి వంటి బహుళపక్ష వేదికలు బలహీనపడుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా వాటికన్ దౌత్యపరమైన ప్రసంగాలు ఇటాలియన్ లేదా ఫ్రెంచ్ భాషల్లో సాగుతాయి. అయితే, ఈసారి పోప్ లియో తన ప్రసంగంలోని అధిక భాగాన్ని ఆంగ్లంలో కొనసాగించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

12న భారత్‌కు జర్మనీ చాన్సలర్

న్యూఢిల్లీ: జర్మనీ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు రానున్నారు. చాన్సలర్‌గా ఆయనకు ఇది తొలి పర్యటన. భారత్–జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. రక్షణ, సాంకేతికత, విద్య, హరిత అభివృద్ధిపై ప్రధాని మోదీతో కీలక చర్చలు జరపనున్నారు.

రాజ్‌కోట్‌లో వరుస భూ ప్రకంపనలు

రాజ్‌కోట్: గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు వరుసగా 12 నుంచి 21 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 1.4 నుంచి 3.8 వరకు నమోదైంది. ఉపలేటా, ధోరాజీ, జెట్‌పూర్ తాలూకాల ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటికి వచ్చి పొలాల్లో తలదాచుకున్నారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని రాజ్‌కోట్ కలెక్టర్ ఓం ప్రకాష్ తెలిపారు.

కోర్టు పైనుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య

న్యూఢిల్లీ: పని భారం తట్టుకోలేక పోతున్నానంటూ ఢిల్లీలోని ఓ కోర్టు దివ్యాంగ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సాకేత్ కోర్టు భవన సముదాయంలో ఘటన చోటుచేసుకుంది. హరీశ్‌సింగ్ మహర్(43) మూడు నెలల క్రితం కోర్టు పరిపాలన విభాగంలో క్లర్కుగా చేరారు. శుక్రవారం ఉదయం 10.24 గంటల సమయంలో కోర్టు భవనం పైనుంచి కిందికి దూకారు. తీవ్ర గాయాలతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆయన వద్ద సూసైడ్ నోట్ పోలీసులకు లభ్యమైంది. తన ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని అందులో పేర్కొన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేకనే చనిపోతున్నట్లు స్పష్టం చేశారు. దివ్యాంగులకు తేలికగా ఉండే బాధ్యతలను అప్పగించాలని ఆయన అధికారులకు సూచించారు. ఘటన నేపథ్యంలో కోర్టు ఉద్యోగులు విధులను బహిష్కరించారు. ముగ్గురు చేసే పనిని ఒక్కరే చేయాల్సి వస్తోందని, కోర్టులో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

వీధి కుక్కల దాడిలో వృద్ధుడు మృతి

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వీధి కుక్కలు మరో ప్రాణం బలితీసుకున్నాయి. మంగళవారం రాత్రి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ద్వారకా సెక్టార్–19లో రాజు అనే 60 ఏళ్ల వ్యక్తి రోడ్డుపై నడిచి వెళ్తుండగా కుక్కల గుంపు అరుస్తూ వెంబడించింది. భయంతో ఆయన గోడదూకి పార్కులోకి వెళ్లారు. అయినా సరే, కుక్కలు వదల్లేదు. పార్కులోపలున్న రాజును చుట్టుముట్టి, కొరికి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆయన్ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే రాజు కన్నుమూశాడు. రాజుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. వీధి కుక్కల బెడదపై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

అమెరికాలో మరో ఇద్దరిపై కాల్పులు

'ఐస్'కు వ్యతిరేకంగా ర్యాలీలు

వాషింగ్టన్: అమెరికాలో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ–ఐస్) అధికారుల వేధింపుల పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. మినియాపోలీస్‌లో బుధవారం అధికారి కాల్పుల్లో ఓ మహిళ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఒరెగాన్‌లోని పోర్ట్‌లాండ్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు గాయపడ్డారు. వీరిలో ఒక మహిళ, ఒక పురుషుడు ఉన్నారు. కారులో ఉన్న వారిద్దరిపై అధికారులు కాల్పులు జరిపారు. ఆసుపత్రి ఎదుటే ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం బాధితుల ఆరోగ్య పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. ఈ కాల్పులపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని అధికారులు ప్రకటించారు. మినియాపోలీస్, పోర్ట్‌లాండ్‌లో జరిగిన కాల్పులు సంఘటనలు దేశవ్యాప్తంగా సంచలనాత్మకంగా మారాయి. 'ఐస్'అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ జనం వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. మినియాపోలీస్‌లో వందలాది మంది జనం గురువారం రాత్రి నిరసన ర్యాలీలు నిర్వహించారు. 'కిల్లర్ ఐస్'అంటూ మండిపడ్డారు. ఐస్ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేయాలని పోర్ట్‌లాండ్ మేయర్ కీత్ విల్సన్ సూచించారు. పోర్ట్‌లాండ్‌లో శుక్రవారం ఉదయం జనం ఆందోళనకు దిగారు. ఐస్ కార్యాలయాన్ని దిగ్బంధించగా కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.

అత్యాధునిక ఒరెష్నిక్ సహా 36 క్షిపణులు.. 242 డ్రోన్లు..!

- ఉక్రెయిన్‌లో మరోసారి రష్యా విధ్వంసం
- నలుగురు మృతి, 22 మందికి గాయాలు

కీవ్: ధ్వని కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించే ఒరెష్నిక్ సహా పదుల సంఖ్యలో క్షిపణులు, వందలాదిగా డ్రోన్లతో రష్యా మరోసారి ఉక్రెయిన్ రాజధాని కీవ్ లక్ష్యంగా దాడులకు దిగింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కీవ్ వాసులకు కంటిపై కునుకులేకుండా చేసింది. నగరవ్యాప్తంగా భారీగా పేలుళ్లు, నివాస భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. వీధుల్లో ఎక్కడ చూసినా క్షిపణి, డ్రోన్ శకలాలు, భవన శిథిలాలు, కాలిపోయిన వాహనాలే కనిపించాయి. అధ్యక్షుడు పుతిన్ నివాసంపై గత వారం జరిగిన దాడికి ప్రతీకారం తీర్చుకున్నామంటూ రష్యా ప్రకటించుకుంది. ఇటీవలే సైన్యంలోకి తీసుకున్న శక్తివంతమైన ఒరెష్నిక్ క్షిపణి సైతం ప్రయోగించినట్లు చెప్పుకుంది. కాగా, రష్యా జరిపిన దాడుల్లో కీవ్‌లో వైద్య సహాయకుడు సహా నలుగురు చనిపోయారు. మంటలను అదుపు చేసేందుకు వెళ్లిన ఐదుగురు ఫైర్ సిబ్బంది సహా 22 మందికి పైగా గాయాలపాలయ్యారని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. దాదాపు నాలుగేళ్లుగా కొనసాగిస్తున్న యుద్ధంతో ఆర్థికంగా దెబ్బతిన్న రష్యాపై మరింత కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా ప్రయత్నాలు వేగవంతం చేయడం, రెండు రోజుల క్రితం రష్యా చమురు నౌకను అమెరికా బలగాలు ఆధీనంలోకి తీసుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో భారీ దాడి జరగడం గమనార్హం. పశ్చిమ ఉక్రెయిన్‌లోని లివీవ్ ప్రాంతంలో ఉన్న భారీ భూగర్భ సహజ వాయువు నిల్వ కేంద్రంపై ఈ దాడి జరిగినట్లు సమాచారం. లివీవ్ ప్రాంతం పోలండ్ సరిహద్దులో ఉంటుంది. పశ్చిమ దేశాల సైనిక సాయం అంతా ఈ మార్గం ద్వారానే ఉక్రెయిన్‌కు చేరుతుంది. అక్కడ దాడి చేయడం ద్వారా సరఫరా గొలుసును దెబ్బతీయాలని రష్యా భావిస్తోంది. నవంబర్‌లో నీప్రో నగరంపై మొదటిసారి ఒరెష్నిక్ క్షిపణిని రష్యా వినియోగించింది.

రష్యా దాడితో దెబ్బతిన్న కీవ్‌లోని ఓ భవనం

లివివ్ ప్రాంతంలో పడిన ఒరెష్నిక్ క్షిపణి శకలం

ఒరెష్నిక్ క్షిపణి ఎంత ప్రమాదకరం?

ఒరెష్నిక్ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించిన అంశాలు యూరప్ దేశాల్లో కొత్త భయాందోళనలను సృష్టిస్తున్నాయి. ఇది ధ్వని కంటే 10 రెట్లు వేగంతో ప్రయాణిస్తుంది. అంటే గంటకు సుమారు 12,350 కిలోమీటర్లు. పుతిన్ వర్ణించినట్లుగా, ఇది ఆకాశం నుంచి ఒక ఉల్క మాదిరిగా లక్ష్యంపై పడి విధ్వంసం సృష్టిస్తుంది. ఈ స్థాయిలో వేగంగా వచ్చే క్షిపణిని అడ్డుకునే సామర్థ్యం ప్రస్తుతం అమెరికా తయారీ పేట్రియాట్ సహా పాశ్చాత్య దేశాల వద్ద లేనేలేదని రష్యా అంటోంది.

రైల్వే శాఖను సొంత జాగీరులా మార్చారు!

- లాలూ ఫ్యామిలీ ఓ 'క్రిమినల్ ఎంటర్‌ప్రైజ్'లా పనిచేసింది
- ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో ఢిల్లీ కోర్టు సంచలన వ్యాఖ్యలు
- లాలూ, రబ్రీ, తేజస్వీ, తేజ్ ప్రతాప్, మీసా భారతి సహ 46 మందిపై అభియోగాలు
- డిశ్చార్జ్ పిటిషన్లను తోసిపుచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'రైల్వే ల్యాండ్ ఫర్ జాబ్స్'కుంభకోణం కేసులో ఆర్జేడీ అధినేత, మాజీ రైల్వే మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో లాలూ ప్రసాద్‌తో పాటు ఆయన భార్య రబ్రీ దేవి, కుమారులు తేజస్వీ యాదవ్, తేజ్ ప్రతాప్ యాదవ్, కుమార్తె మీసా భారతి సహ మొత్తం 46 మందిపై కోర్టు శుక్రవారం అధికారికంగా అభియోగాలు ఖరారు చేసింది. ఈ సందర్భంగా ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గొగ్నే లాలూ కుటుంబం తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైల్వే మంత్రిత్వ శాఖను లాలూ తన సొంత జాగీరులా మార్చుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

నేర సామ్రాజ్యంలా కుటుంబం..

కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు లాలూ కుటుంబానికి ఇబ్బందికరంగా మారాయి. 'లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబ సభ్యులు ఒక నేర సామ్రాజ్యంలా వ్యవహరించారు. ప్రభుత్వ ఉద్యోగాలను ఎరగా చూపి, అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకునేందుకు భారీ కుట్ర పన్నారు' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో లాలూ కుటుంబం ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని, వారిని ఈ కేసు నుంచి విముక్తి చేయాలన్న విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోలేమని తేల్చిచెప్పారు. లాలూ యాదవ్‌పై అవినీతి నిరోధక చట్టంతో పాటు ఐపీసీలోని పలు సెక్షన్ల కింద అవినీతి ఆరోపణలు ఉండగా, కుటుంబ సభ్యులు రబ్రీ, తేజస్వీ, తేజ్ ప్రతాప్, మీసా భారతిలపై మోసం, నేరపూరిత కుట్ర అభియోగాలు ఉన్నాయి.

పోలో ఆడుతూ మరణించిన సుల్తాన్ ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

రాజపుత్ర వంశాలు (క్రీ.శ. 760 - 1142)

రాజపుత్ర వంశానికి చెందిన రాజులు బెంగాల్, బిహార్ ప్రాంతాలను పాలించారు. వాస్తవానికి వీరు రాజపుత్రులు కారు. 'పాల' వంశస్థులు. ఈ వంశ స్థాపకుడు గోపాలుడు. వీరిలో 'దేవపాలుడు' గొప్పవాడు. ఇతడు తూర్పు ఈశాన్య దేశాలైన జావా, సుమత్రాతో సత్సంబంధాలు కొనసాగించాడు. ఈ వంశీయులు సుమారు 400 ఏళ్ల పాలించారు. వీరిలో చాలా మంది బౌద్ధమతాన్ని అనుసరించారు. ధర్మపాలుడు విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ఉద్ధంతపురం, జగద్దల విశ్వవిద్యాలయాలను పాల రాజుల కాలంలోనే ఏర్పాటు చేశారు. వీరు అనేక విహారాలను పునర్నిర్మించారు.

గూర్జార ప్రతీహారులు - 'కనౌజ్' (క్రీ.శ. 800 -1036)

ఈ వంశస్థాపకుడు నాగభట్టు. మహేంద్రపాలుడు గొప్పవాడు. ఇతడి ఆస్థానంలో రాజశేఖరుడు అనే ప్రముఖ కవి ఉండేవాడు. మహేంద్రపాలుడు అరబ్ సైన్యాలపై విజయం సాధించాడు. అరబ్ బాటసారి సులేమాన్ మిహిరభోజుడి సామ్రాజ్యం గురించి వర్ణించాడు. మిహిరభోజుడి కుమారుడు మహేంద్రపాలుడు. ఇతడి తర్వాత ప్రతీహారుల సామ్రాజ్యం క్షీణించింది.

గహాద్వాల్ వంశం - కనౌజ్ (క్రీ.శ. 1080-1194)

ఈ వంశ స్థాపకుడు చంద్రదేవుడు (1085–1100). ఈ పాలకుల్లో గొప్పవాడు జయచంద్రుడు. మహమ్మద్ ఘోరీ 1193లో జయచంద్రుడిని ఓడించడంతో అవమానం భరించలేక అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. గహద్వాలులు శతాబ్ద కాలం పాటు తురుష్క దండయాత్రల నుంచి మధ్యదేశాన్ని రక్షించారు.

చందేలులు - బుందేల్ ఖండ్ క్రీ.శ. 916-1203

చందేలుల రాజధాని ఖజురహో. ఈ వంశ మూలపురుషుడు జయశక్తి. క్రీ.శ. 950 ప్రాంతంలో యశోవర్మ స్వతంత్రంగా చందేల రాజ్యాన్ని స్థాపించాడు. చందేల రాజుల్లో విద్యాధరుడు ప్రసిద్ధుడు. మధ్యప్రదేశ్‌లోని 'ఖజురహో' దేవాలయాలను నిర్మించింది వీరే. అల్లావుద్దీన్ ఖిల్జీ 1309లో చందేలులను తుదముట్టించి బుందేల్‌ఖండ్‌ను ఢిల్లీ సామ్రాజ్యంలో కలిపాడు.

కాలచూరులు (క్రీ.శ. 950 - 1195)

కాలచూరి వంశస్థుల రాజధాని త్రిపుర (మధ్యప్రదేశ్). ఈ వంశ స్థాపకుడు కోకల్లుడు (845 – 880). కాలచూరుల్లో గంగయదేవుడు ప్రసిద్ధుడు. ఇతడికి 'విక్రమాదిత్య', 'త్రికళింగాధిపతి' అనే బిరుదులు ఉన్నాయి. క్రీ.శ. 1212లో చందేల త్రైలోక్యమల్లుడు కాలచూరి చివరి పాలకుడైన విజయసింహుడిని ఓడించాడు.

చౌహానులు క్రీ.శ. 973-1192

వీరినే చహమాణులు అని కూడా అంటారు. ఈ వంశానికి మూలకర్త సింహరాజు. వీరి రాజధాని 'శాకంబరి'. అజయరాజు అజ్మీర్‌ను నిర్మించాడు. సోమదేవ మహాకవి విశాలదేవుడి ఆస్థానంలో ఉండేవాడు. ఇతడు 'లలిత విగ్రహరాజ' నాటకాన్ని రచించాడు. ఈ వంశస్థుల్లో మూడో పాలకుడైన పృథ్వీరాజు చాలా గొప్పవాడు. పృథ్వీరాజ్ చౌహాన్ 1191లో మహమ్మద్ ఘోరీని మొదటి 'తరైన్' యుద్ధంలో ఓడించి క్షమించి వదిలేశాడు. కానీ మహమ్మద్ ఘోరీ మళ్లీ దండెత్తి వచ్చి పృథ్వీరాజ్‌ను 1192లో రెండో తరైన్ యుద్ధంలో ఓడించాడు.

గుజరాత్ చాళుక్యులు (క్రీ.శ. 974-1238)

గుజరాత్ చాళుక్య వంశస్థుల రాజధాని 'అన్హిల్‌వాడ్' (గుజరాత్). వీరినే సోలంకీలు అంటారు. ఈ వంశస్థాపకుడు మూలరాజు. మొదటి భీమరాజు కాలంలో (1022–64) ఘజనీ మహమ్మద్ 1024లో సోమనాథ ఆలయాన్ని ధ్వంసం చేశాడు. భీమరాజు మనవడైన జయసింహుడి కాలంలో సోలంకీ రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉంది. జైనకవి హేమచంద్రుడు ఇతడి మంత్రి. జయసింహుడి తర్వాత సామంతులైన వాఘేల వంశస్థులు సోలంకీలను జయించి రాజ్యాన్ని ఆక్రమించారు.

పరమారులు - మాల్వా, మధ్యప్రదేశ్ (క్రీ.శ. 974 - 1233)

పరమార వంశ స్థాపకుడు 'సియక'. వీరిలో ముంజరాజు గొప్పవాడు. ఇతడినే 'వాక్పతి రాజు'గా వ్యవహరిస్తారు. ఇతడి ఆస్థానంలో ధనంజయ, హలాయుధ, ధనిక, పద్మ గుప్త తదితర మహాకవులు ఉండేవారు. వాక్పతిరాజు 'ముంజేశ్వరం' తటాకాన్ని నిర్మించాడు. ఇతడి కుమారుడైన భోజరాజుకు ఈ వంశంలో మంచి పేరు ఉంది. భారతదేశ చరిత్రలో ఇతడికి ప్రత్యేక స్థానం ఉంది. భోజరాజుకు 'కవిరాజ మాళ్వా చక్రవర్తి' అనే బిరుదు ఉంది. ఇతడు ధార్ నగరాన్ని నిర్మించాడు.

సేన వంశస్థులు (క్రీ.శ 1119 -1190)

వీరు బెంగాల్‌ను పాలించారు. సేన వంశీయుల్లో లక్ష్మణసేనుడు ప్రసిద్ధుడు. ఇతడు విజయ యాత్రలు చేసి పూరీ, కాశీ, ప్రయాగలో విజయస్తంభాలు స్థాపించాడు. ఇతడు స్వయంగా కవి. ఇతడి ఆస్థానంలో పంచరత్నాలు అనే ప్రసిద్ధ కవులు ఉండేవారు. వీరిలో థోయి, జయదేవుడు ముఖ్యమైనవారు. జయదేవుడి 'గీత గోవిందం' ప్రసిద్ధి చెందిన రచన.

కర్కోటక వంశం (క్రీ.శ. 630-955)

ఈ వంశం కశ్మీర్ ప్రాంతాన్ని పాలించింది. 'కర్కోటక వంశ' స్థాపకుడు దుర్లభవర్ధనుడు. కల్హణుడి 'రాజ తరంగిణి' వీరి చరిత్రకు ప్రధాన ఆధారం. ఈ వంశంలో ముక్తాపీడ లలితాధిత్య గొప్పరాజు. ఇతడు కశ్మీర్ రాజ్యాన్ని ఆసియాలోని పెద్ద రాజ్యాల్లో ఒకటిగా రూపొందించాడు. 'మార్తాండ', 'సూర్య' దేవాలయాలను నిర్మించాడు.

లోహారులు (క్రీ.శ. 939 -1339)

ఈ రాజ్యస్థాపకుడు పర్వగుప్తుడు. కశ్మీర్‌ను పరిపాలించిన లోహారులందరిలో 'రాణి దిడ్డా'కు ప్రత్యేక స్థానం ఉంది. 1139లో షామీర్ (షామ్స్ ఉద్దీన్) అనే ముస్లిం వీరుడు 'శ్రీ సంస్థినా' బిరుదుతో కశ్మీర్‌ను ఆక్రమించాడు. లోహారుల కాలంలో సంస్కృతం రాజభాషగా ఉండేది. బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాబల్యం ఉండేది.

షాహీలు (క్రీ.శ. 883-1026)

షాహీలు కాబూల్, పంజాబ్ ప్రాంతాలను పాలించారు. వీరినే హిందూషాహీలుగా వ్యవహరిస్తారు. రాజ తరంగిణి, అల్‌బెరూనీ గ్రంథం వీరి చరిత్రకు ముఖ్యమైన ఆధారాలు. వీరి రాజధాని కాబూల్. అల్‌బెరూనీ ఈ వంశంలో మొదటి వారిని హిందూ తురుష్కులుగా పేర్కొన్నాడు. కుషాన్ వంశంలో చివరి రాజు 'లగితూర్మానే'ను అతడి మంత్రి కల్లర్ తొలగించి, హిందూషా వంశాన్ని స్థాపించాడు. షాహీ రాజ్యాన్ని ముస్లింలు ఆక్రమించారు. అరబ్బు యాత్రికుడైన అల్‌బెరూనీ భారతదేశంలో 'కితాబ్–ఉల్–హింద్' గ్రంథం రాశాడు.

అరబ్బుల దండయాత్రలు (క్రీ.శ. 712)

అరబ్బులు సింధూ ప్రాంతంపై దండయాత్ర చేశారు. భారతదేశంపై దండయాత్రల వల్ల అరబ్బులకు పరిమిత ఫలితాలు లభించాయి. ఎడారి వల్ల సింధూ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలపైకి దాడి చేయడానికి వీలు కలుగలేదు. అరబ్బుల పాలనలో సింధ్, గుజరాత్ రాష్ట్రాలు విదేశీ వాణిజ్యాన్ని విస్తృతంగా సాగించి ఐశ్వర్యవంతమయ్యాయి. అరబ్బుల ద్వారా ఐరోపా దేశాలకు భారతీయ సంస్కృతి వ్యాపించింది.

మహమ్మద్ ఘజనీ దండయాత్రలు (క్రీ.శ. 1000–27): ఇతడు భారతదేశంపై 17 సార్లు దండెత్తాడు. ఘజనీ 1026లో సోమ్‌నాథ్ దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. ఇది గుజరాత్‌లోని కథియవార్‌లో ఉంది. ఇతడు రాజపుత్ర రాజ్యాల సిరిసంపదలను కొల్లగొట్టాడు. వారి సైన్యాలు చాలా వరకు క్షీణించాయి. ఘజనీ మహమ్మద్ భారతదేశంలో ముస్లిం రాజ్యస్థాపనకు అనుకూల పరిస్థితులను కల్పించాడు.

మహమ్మద్ ఘోరీ దండయాత్రలు (క్రీ.శ. 1175 –1206): ఇతడిని భారతదేశంలో తురుష్క అఫ్గాన్ సామ్రాజ్య స్థాపకుడిగా పేర్కొంటారు. ఘోరీ మరణానంతరం అతడు జయించిన భూభాగాలన్నింటితో అతడి బానిస అయిన కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీలో స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించాడు. మహమ్మద్ ఘోరీ.. పృథ్వీరాజ్ చౌహాన్‌తో 1191లో మొదటి, 1192లో రెండో తరైన్ యుద్ధాలు చేశాడు. బిహార్, బెంగాల్‌ను జయించడంలో భక్తియార్ ఖిల్జీ (1197) అనే అఫ్ఘాన్ సాహసయోధుడు ఘోరీకి సహాయపడ్డాడు. ఘోరీని 1206లో పంజాబ్‌లోని భోఖర్లు అనే తెగకు చెందినవారు హత్య చేశారు.

ఢిల్లీ సుల్తాన్‌లు (క్రీ.శ. 1206-1210)

కుతుబుద్దీన్ ఐబక్: ఇతడు భారతదేశంలో తురుష్క – అఫ్గాన్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు ఇల్బారీ వంశానికి చెందిన తురుష్కుడు. ఇతడు 1206లో ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఢిల్లీకి మొదటి ముస్లిమ్ సుల్తాన్ ఇతడే. ఇతడిని బానిస వంశ స్థాపకుడిగా పేర్కొంటారు. 1210లో ఇతడు 'పోలో' ఆడుతూ గుర్రంపై నుంచి పడి మరణించాడు. ఐబక్ 'కుతుబ్ మినార్' నిర్మాణాన్ని ప్రారంభించగా, ఇల్‌టుట్ మిష్ పూర్తి చేశాడు. కుతుబుద్దీన్ ఐబక్‌కు 'లక్‌బక్ష్' అనే బిరుదు ఉంది.

ఇల్‌టుట్ మిష్ (క్రీ.శ. 1211–1236): ఇల్‌టుట్‌మిష్ తురుష్కుల్లో ఇల్బారీ తెగకు చెందినవాడు. రాజ్య రక్షణ కోసం ఇతడు 40 మందితో బానిసల దళం (చిహల్‌గనీ) ఏర్పాటు చేశాడు. ఇల్‌టుట్‌మిష్ మంగోలుల దాడుల నుంచి భారతదేశాన్ని కాపాడాడు. స్వతంత్రంగా అరబ్బీ నాణేలను ముద్రించడం ప్రారంభించాడు. వెండి టంకా, రాగి జిటాల్ ఇతడి కాలం నుంచే వాడుకలోకి వచ్చాయి. తురుష్క సామ్రాజ్యాన్ని స్థిరపరిచాడు. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు.

సుల్తాన్ రజియా (క్రీ.శ. 1236–1240): ఈమె ఇల్‌టుట్ మిష్ కుమార్తె. యాకుబ్‌ఖాన్ అనే అబిసీనియన్‌ను వివాహం చేసుకున్నారు. ఈమె మధ్య యుగానికి చెందిన మొదటి, చివరి సుల్తానా (రాణి). ఇల్‌టుట్ మిష్ తన కుమారులు అసమర్థులవ్వడం వల్ల కూతురైన రజియాను వారసురాలిగా ప్రకటించాడు. ఈమె మంచి పాలనాదక్షురాలు. ఈమె కాలంలో చిహల్‌గనీలు బలవంతులై ఆమెను ఎదిరించారు. వీరిని అడ్డుకునే ప్రయత్నంలో రజియా ప్రాణాలను కోల్పోయారు.

సుల్తాన్ నసీరుద్దీన్ మహమ్మద్ (క్రీ.శ. 1246 – 1265): ఇతడు ఇల్‌టుట్ మిష్ కుమారుడు. అసమర్థుడు. భోగలాలసుడు. అమీర్‌ల చేతిలో కీలుబొమ్మగా మారాడు.

సుల్తాన్ ఘియాసుద్దీన్ బాల్బన్ (క్రీ.శ. 1265 –1285): ఇతడు సుల్తాన్ నసీరుద్దీన్‌కు 1246–65 మధ్య ప్రధానమంత్రిగా సర్వాధికారాలు చెలాయించాడు. ఇతడి మరణానంతరం సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. 40 మంది బానిసల దళాన్ని రద్దు చేశాడు. శత్రువుల రహస్యాలు తెలుసుకునేందుకు గూఢచార దళాన్ని ఏర్పాటు చేశాడు. సాష్టాంగపడి సుల్తాన్ పాదాలను లేదా సింహాసనాన్ని ముద్దు పెట్టుకోవడం లాంటి పారశీక రాచ మర్యాదలను బాల్బన్ ప్రవేశపెట్టాడు. సర్దార్లను అణచివేయడానికి మద్యపానం, జూదం, అతిగా మాట్లాడటం లాంటివాటిని నిషేధించాడు.

- వెనిస్ యాత్రికుడైన 'మార్కోపోలో' భారతదేశాన్ని సందర్శించాడు. రాణి రుద్రమదేవి ఆస్థానానికి వచ్చాడు.

ఖిల్జీ వంశం (క్రీ.శ. 1290-1320)

ఇది ఢిల్లీని పాలించిన రెండో తురుష్క వంశం. వీరి పాలనా కాలం క్రీ.శ. 1290–1320.

జలాలుద్దీన్ (క్రీ.శ. 1290–1296): ఇతడు బాల్బన్ కొలువులో చేరిన ఖిల్జీ వంశానికి చెందిన తురుష్క తెగకు చెందిన వ్యక్తి. 1290లో బానిస వంశ చివరి పాలకుడైన కైకోబాద్‌ను వధించి ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఇతడి అన్న కొడుకు అల్లా ఉద్దీన్ ఖిల్జీ. జలాలుద్దీన్ తన కూతురిని అల్లా ఉద్దీన్‌కు ఇచ్చి వివాహం చేశాడు. ఇతడి కాలంలో ఇస్లామ్ మతాన్ని స్వీకరించిన మంగోలులు నయా ముస్లింలుగా చెలామణి అయ్యారు. వీరు ప్రభుత్వానికి బెడదగా తయారయ్యారు.

అల్లాఉద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296–1316): ఇతడు 1299లో గుజరాత్‌ను జయించాడు. కాకతీయ, యాదవ, హోయసాల, పాండ్య రాజ్యాలపై అల్లా ఉద్దీన్ సేనాని మాలిక్‌కపూర్ దండెత్తి జయించాడు. 1312లో మాలిక్‌కపూర్ దేవగిరి రాజైన శకదేవుడిని వధించి ఆ రాజ్యాన్ని ఢిల్లీ రాజ్యంలో కలిపాడు. 1303లో మంగోలుల దాడుల నుంచి రక్షించుకోవడానికి దుర్గాలను నిర్మించాడు.

భూకంపాల రాకను మొదటగా గుర్తించే జీవి?

- ఏనుగులు, తిమింగలాలు 20 Hz కంటే తక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులు చేస్తూ సహచర జీవులు చనిపోయినప్పుడు బాధపడతాయి.
- మానవుడి కంటే కుక్క గ్రహణ శక్తి 40 రెట్లు అధికంగా ఉంటుంది. అందువల్ల నేర పరిశోధనలో దీన్ని ఉపయోగిస్తారు.
- గబ్బిలాలు అతిధ్వనులను ఉత్పత్తి చేయడం ద్వారా ప్రయాణిస్తాయి.
- శూన్య ప్రదేశంలో, విశ్వాంతరాళంలో, వాతావరణ రహిత ప్రాంతంలో 'ధ్వని వేగం' శూన్యం.
- భూకంప తీవ్రతను కొలిచే పరికరాలు–రిక్టర్ స్కేలు, భ్రామక పరిమాణ స్కేలు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఫిజికల్ సైన్స్

ప్రకంపన స్థితిలో ఉన్న వస్తువు నుంచి వెలువడే శబ్దాన్ని 'ధ్వని' అంటారు. ధ్వని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'అకౌస్టిక్స్' అంటారు.

ధ్వని ప్రసారానికి..

1) కంపించే గుణం ఉన్న కణాలు

2) స్థితిస్థాపకత, జడత్వ స్వభావం ఉన్న యానకం అవసరం.

ధ్వని ప్రసారం జరిగే పదార్థాలు: ఇనుము, రాగి, అల్యూమినియం, ఉక్కు మొదలైనవి.

ధ్వని ప్రసారం జరగని పదార్థాలు: రబ్బర్, పొట్టు, దూది, దుస్తులు మొదలైనవి.

యానకం: శక్తి స్వరూపం ప్రయాణించడానికి వీలైన భౌతిక అంశాన్ని యానకం అంటారు.

» రాబర్ట్ బాయిల్ శూన్యంలో ధ్వని ప్రయాణించదని గంటజాడీ ప్రయోగం ద్వారా వివరించాడు. ఇతడిని రసాయన శాస్త్ర పితామహుడిగా పేర్కొంటారు.

» చంద్రుడిపై వాతావరణం లేనందువల్ల అక్కడ ధ్వని వేగం శూన్యం.

» చంద్రుడి శాస్త్రీయనామం సెలిని. చంద్రుడి గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని సెలినాలజి అంటారు.

పౌనపున్యం: ఒక సెకన్ కాలంలో చేసే కంపనాల సంఖ్యను 'పౌనపున్యం' అంటారు.

పౌనపున్యం = 1/ T

ప్రమాణాలు: sec–1, cycle/sec, Hz.

» పౌనపున్యం ఆధారంగా ధ్వనులు 3 రకాలు. అవి: 1) పరశ్రావ్యాలు, 2) శ్రవ్య అవధి ధ్వనులు, 3) అతిధ్వనులు

పరశ్రావ్యాలు: 20 హ్జ కంటే తక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను పరశ్రావ్యాలు అంటారు. ఈ ధ్వనులను వినగలిగే జీవులు పాము, తిమింగలం.

» ఖడ్గమృగాలు 5Hz పౌనపున్యం ఉన్న ధ్వనులను విడుదల చేస్తూ భావవ్యక్తీకరణ చేసుకుంటాయి.

» భూకంపాల రాకను మొదటగా పసిగట్టే జీవి పాము.

» భూకంపాలను అంచనా వేసే పరికరాలు – భూకంపలేఖిని, భూకంపదర్శిని.

» భూకంపలేఖినిని ఉపయోగించి సెస్మిక్ తరంగాలను కొలుస్తారు.

సెస్మిక్ తరంగాలు: భూ అంతర్భాగంలోని కదలికలు భూ ఉపరితలంపై తరంగాలను విడుదల చేస్తాయి. వీటినే సెస్మిక్ తరంగాలు అంటారు.

» భూకంప తీవ్రతను కొలిచే పరికరాలు – రిక్టర్ స్కేలు, భ్రామక పరిమాణ స్కేలు.

» భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో మట్టి, కలప వినియోగించి నిర్మాణాలు చేయాలి.

» తెలంగాణ రాష్ట్రంలో భూకంపం సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతం – హైదరాబాద్.

శ్రవ్య అవధి: 20Hz & 20,000 Hz (20 KHz) పౌనపున్యం ఉన్న ధ్వనులను శ్రవ్య అవధి (లేదా) శ్రవ్యాలు అంటారు. మానవుడు వినగలిగే ధ్వనులు ఇవే.

» చిన్నపిల్లలు వినగలిగే శ్రవ్య అవధి – 30,000 Hz.

» వృద్ధులు వినగలిగే ధ్వని అవధి 10 KHz - 12 KHz.

» చెవి వెలుపలి భాగమైన 'పిన్నా' ధ్వని కంపనాలను గ్రహిస్తుంది. ఈ కంపనాలు చెవిలోపలి కర్ణభేరికి తాకి కంపింపజేసినప్పుడు మనం ధ్వనిని వినగలుగుతాం.

» మానవ శరీరంలో అతిచిన్న ఎముక 'స్టెపిస్', అతిపెద్ద ఎముక ఫీమర్ (తొడ ఎముక).

అతిధ్వనులు: 20,000 హ్జ కంటే ఎక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను 'అతిధ్వనులు' అంటారు. ఈ ధ్వనులను వినగలిగే జీవులు – కుక్క, గబ్బిలం, ఏనుగు.

» కుక్క వినగలిగే ధ్వని పౌనపున్య అవధి – 50,000 Hz (50 KHz).

» గబ్బిలం వినగలిగే ధ్వని పౌనపున్య అవధి 1,00,000 Hz.

అతిధ్వనుల అనువర్తనాలు:

1. పాలు, నీటిలోని బ్యాక్టీరియాను నశింప జేయడానికి ఉపయోగిస్తారు. పాలను 62°C నుంచి 67°C వరకు వేడిచేసి బ్యాక్టీరియాను నశింపజేస్తారు.

» పాల స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పరికరం 'లాక్టోమీటర్'.

» పాలలో రైబోఫ్లోవిన్ ఉండటం వల్ల పసుపు వర్ణంలో కనిపిస్తాయి.

2. సముద్రాల లోతును కొలవడానికి ఉపయోగించే సోనార్ పరికరం అతిధ్వనుల ఆధారంగా పనిచేస్తుంది. సోనార్‌ను కనుగొన్న శాస్త్రవేత్త – నిక్సన్.

   SONAR → Sound Navigation and Ranging

3. సోల్డరింగ్ (Pb + Sn), వెల్డింగ్‌లలో; చేపలను ఆకర్షించడానికి, దోమలను పారదోలడానికి అతిధ్వనులను వాడతారు.

4. స్కానింగ్ ప్రక్రియలోనూ అతిధ్వనులను ఉపయోగిస్తారు. శరీర భాగాలను స్కానింగ్ చేయడాన్ని 'సోనోగ్రఫీ' అంటారు.

5. విరిగిన దంతాలను తొలగించడం, కీళ్ల నొప్పుల నివారణ, కిడ్నీలోని రాళ్లను కరిగించడంలోనూ వీటిని వినియోగిస్తారు.

   కిడ్నీలోని రాళ్ల రసాయన నామాలు..

   1. కాల్షియం ఆగ్జలేట్ స్ఫటికాలు

   2. కాల్షియం ఫాస్ఫేట్ స్ఫటికాలు

6. వస్తువులను కావాల్సిన ఆకారాల్లో కోయడం, రంధ్రాలు చేయడంలో అతిధ్వనులు ఉపయోగిస్తారు.

7. వస్తువులను శుభ్రపరచడానికి, కంటిలోని శుక్లాలను తొలగించడానికి వీటిని వినియోగిస్తారు.

తరంగాలు–రకాలు

ప్రసార స్వభావం ఆధారంగా తరంగాలు రెండు రకాలు.

1. **యాంత్రిక తరంగాలు:** యానక ప్రమేయం ఆధారంగా ప్రయాణించే తరంగాలను 'యాంత్రిక తరంగాలు' అంటారు.

   ఉదా: ధ్వని తరంగాలు.

2. **విద్యుత్ అయస్కాంత తరంగాలు:** యానక ప్రమేయం లేకుండానే ప్రయాణించే తరంగాలను 'విద్యుత్ అయస్కాంత తరంగాలు' అంటారు.

ఉదా: కాంతి తరంగాలు, రేడియో తరంగాలు, మైక్రో తరంగాలు.

యాంత్రిక తరంగాలు ప్రధానంగా రెండు రకాలు.

1. **పురోగామి తరంగాలు:** అలజడి ప్రారంభమైన బిందువు నుంచి తరంగాలు ముందు దిశల్లో చలిస్తూ మళ్లీ వెనక్కి రాని తరంగాలను 'పురోగామి తరంగాలు' అంటారు.

   ఉదా: ఒక తాడు చివరను పట్టుకొని లాగి వదిలినప్పుడు ఏర్పడే తరంగాలు, నిశ్చల స్థితిలో ఉన్న నీటిలో రాయిని వేసినప్పుడు ప్రయాణించే తరంగాలు.

పురోగామి తరంగాలు రెండు రకాలు. అవి:

ఎ) **అనుదైర్ఘ్య తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు సమాంతరంగా కంపిస్తూ ఉంటే వాటిని 'అనుదైర్ఘ్య తరంగాలు' అంటారు.

ఉదా: వాయు పదార్థాల్లో ధ్వని తరంగాలు, స్ప్రింగ్‌లో ఏర్పడే తరంగాలు.

వీటిలో i) సంపీడనం, ii) విరళీకరణం ఉంటాయి.

» కణాల సాంద్రత గరిష్టంగా ఉండే బిందువును 'సంపీడనం' అంటారు. రెండు వరుస సంపీడనాల మధ్య దూరం .

» కణాల సాంద్రత కనిష్టంగా ఉండే బిందువును 'విరళీకరణం' అంటారు. రెండు వరుస విరళీకరణాల మధ్య దూరం .

బి) **తిర్యక్ తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు లంబంగా కంపిస్తూ ఉంటే వాటిని 'తిర్యక్ తరంగాలు' అంటారు.

ఉదా: కాంతి తరంగాలు, ద్రవ పదార్థాల్లో ఏర్పడే తరంగాలు.

తిర్యక్ తరంగాల్లో శృంగాలు, ద్రోణులు ఏర్పడతాయి.

» తరంగ ప్రసార దిశకు పైభాగాన ఏర్పడే బిందువును 'శృంగం' అంటారు. రెండు వరుస శృంగాల మధ్యదూరం .

» తరంగ ప్రసార దిశకు దిగువన ఏర్పడే బిందువును 'ద్రోణి' అంటారు. రెండు వరుస ద్రోణుల మధ్యదూరం .

2. స్థిర తరంగాలు: రెండు స్థిర బిందువుల మధ్య బంధించిన తరంగాలను స్థిరతరంగాలు అంటారు.

ఉదా: మూసి ఉన్న గొట్టాల్లో ఏర్పడే తరంగాలు.

స్థిర తరంగాల లక్షణాలు:

i) ఒకే కంపన పరిమితి,

ii) ఒకే తరంగదైర్ఘ్యం,

iii) ఒకే పౌనపున్యం కలిగి ఉంటాయి.

» స్థిర తరంగాల్లో అస్పందన, ప్రస్పందన స్థానాలు ఉంటాయి.

» అత్యల్ప స్థానభ్రంశం ఉన్న బిందువును 'అస్పందన స్థానం', గరిష్ఠ స్థానభ్రంశం ఉన్న బిందువును 'ప్రస్పందన స్థానం' అంటారు.

» రెండు వరస అస్పందన లేదా ప్రస్పందన **బిందువుల మధ్య దూరం** = $\lambda/2$.

» అస్పందన, ప్రస్పందన బిందువుల మధ్య దూరం = $\lambda/4$

గతంలో అడిగిన ప్రశ్నలు

1. **అకౌస్టిక్స్ అనేది దేనికి సంబంధించిన అధ్యయనం?**
   ఎ) ఉష్ణం
   బి) అంతరిక్ష ప్రయాణం
   సి) ధ్వని డి) కాంతి
2. **కిందివాటిలో ధ్వని అతి నెమ్మదిగా దేనిలో ప్రయాణిస్తుంది?**
   ఎ) గాలి బి) గాజు
   సి) నీరు డి) చెక్క
3. **రెండు క్రమానుసార బిందువుల మధ్య దూరం ఒకే దిశలో ఉంటే అది దేన్ని సూచిస్తుంది?**
   ఎ) తరంగదైర్ఘ్యం బి) కంపన పరిమితి
   సి) కాంతి తీవ్రత డి) పౌనపున్యం
4. **ధ్వని దేని ద్వారా ప్రయాణించదు?**
   ఎ) శూన్యం బి) ఉదజని
   సి) నీరు డి) ఉక్కు
5. సముద్రం లోతును కొలిచే పరికరం ఏది?
   ఎ) రాడార్ బి) సోనార్
   సి) లేజర్ డి) పైవేవీకావు
6. మహాసముద్రాల లోతులు కొలవడానికి వేటిని ఉపయోగిస్తారు?
   ఎ) ఆల్ట్రాసోనిక్ కిరణాలు
   బి) పరశ్రావ్యాలు
   సి) ఆల్ట్రాసోనిక్ ధ్వనులు
   డి) హైడ్రో కెమెరా
7. కిందివాటిలో దేనిలో ధ్వని వేగంగా ప్రయాణిస్తుంది?
   ఎ) గాలి బి) నీరు
   సి) ఉక్కు డి) శూన్యం
8. చంద్రునిపై ధ్వని లేకపోవడానికి కారణం?
   ఎ) వాతావరణం లేకపోవడం
   బి) కాంతి లేకపోవడం
   సి) స్వయం ప్రకాశం కానందువల్ల
   డి) పైవన్నీ
9. నీటి ఉపరితలంపై ఏర్పడే అలలు ఏ రకమైనవి?
   ఎ) తిర్యక్ తరంగాలు బి) దైర్ఘ్య తరంగాలు
   సి) స్థిర తరంగాలు
   డి) పురోగామి తరంగాలు
10. గబ్బిలాలు రాత్రివేళలో వేటి సహాయంతో సంచరిస్తాయి?
    ఎ) పరారుణ కిరణాలు
    బి) అతిధ్వని తరంగాలు
    సి) అతినీలలోహిత కిరణాలు
    డి) పైవేవీకావు
11. భూకంప తీవ్రతను కొలిచే సాధనాన్ని ఏమంటారు?
    ఎ) టోక్యోమీటరు బి) స్టీరియోస్కోప్
    సి) ఎపిటియోస్కోప్ డి) సిస్మోగ్రాఫ్
12. ధ్వని కిరణాలు వేటికి ఉదాహరణ?
    ఎ) అనుదైర్ఘ్య తరంగాలు
    బి) తిర్యక్ తరంగాలు
    సి) విద్యుత్ తరంగాలు
    డి) స్థిర తరంగాలు
13. ధ్వనివేగం ఏ పదార్థాల్లో అధికం?
    ఎ) ద్రవ బి) ఘన
    సి) వాయు డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) డి; 3) ఎ; 4) ఎ; 5) బి; 6) సి; 7) సి; 8) ఎ; 9) ఎ; 10) బి; 11) డి; 12) ఎ; 13) బి.

సైక్లోన్ అనేది ఏ భాష నుంచి వచ్చింది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పర్యావరణం

పర్యావరణ సమస్యలు

భారీ ప్రాణ, ఆస్తి, పర్యావరణ నష్టాన్ని కలిగించే ఆకస్మిక ప్రమాదమే విపత్తు. వీటి ద్వారా భారీ స్థాయిలో నష్టం సంభవిస్తుంది. విపత్తు రకం, తీవ్రత, సంభవించే ప్రాంతంపై నష్ట తీవ్రత ఆధారపడి ఉంటుంది. తరచు సంభవించే విపత్తుల వల్ల ఒక దేశ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య స్థితిగతులు పూర్తిగా అస్తవ్యస్తమ వుతాయి. శీతోష్ణస్థితి మార్పు ప్రభావంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వరదలు, తుపాన్లు, కరవు లాంటి విపత్తుల తీవ్రత పెరిగింది.

పోటీ పరీక్షల్లో.. విపత్తు, విపత్తు రకాలు, తాజా సంఘటనలు

(ఉదా: మక్కా తొక్కిసలాట, నేపాల్ భూకంపం), వాటి గల కారణాలు, నిర్వహణ వ్యవస్థలు, ఒప్పందాలు, సమావేశాలపై ఎక్కువగా ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది.

విపత్తులు ప్రధానంగా రెండు రకాలు..

1. సహజ (Natural)
2. మానవ జనిత (Anthropogenic)

వీటిని భారీ, స్వల్ప అనే రెండు రకాలుగా విభజిస్తారు.

సహజ భారీ విపత్తులు: వరద, తుపాను, కరవు, భుకంపం, సునామీ, అగ్నిపర్వతాల విస్ఫోటం.

సహజ స్వల్ప విపత్తులు: అత్యల్ప శీతాకాల ఉష్ణోగ్రతలు, అధిక వేసవి ఉష్ణోగ్రతలు, కొండ చరియలు, మంచు చరియలు విరిగిపడటం.

మానవ జనిత భారీ విపత్తులు: యుద్ధాలు, భారీ అగ్ని ప్రమాదాలు, వ్యాధుల ప్రబలత, శీతోష్ణస్థితి మార్పు ప్రభావాలు.

మానవ జనిత స్వల్ప విపత్తులు: రోడ్డు, రైళ్ల, విమాన ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు, ఆహార విషపూరితం కావడం, తొక్కిసలాట, పర్యావరణ కాలుష్యం.

విపత్తు నిర్వహణ చక్రం

ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు ద్వారా మాత్రమే విపత్తుల ద్వారా జరిగే నష్టాన్ని తగ్గించడం వీలవుతుంది. సాధారణంగా విపత్తు నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి.

1. విపత్తు పూర్వ నిర్వహణ (Pre - Disaster Management)
2. విపత్తు స్పందన (Disaster Response)
3. విపత్తు అనంతర నిర్వహణ (Post - Disaster Management)

విపత్తు పూర్వ నిర్వహణ

ఇందులో నిర్మూలన, సంసిద్ధత ముఖ్య అంశాలు.

నిర్మూలన: విపత్తు సంభవించే ప్రాంతాన్ని ముందుగానే గుర్తించి, భవిష్యత్తులో విపత్తు రాకుండా చేపట్టే చర్యలను నిర్మూలనగా పిలుస్తారు. సక్రమైన నిర్మూలన చర్యల ద్వారా విపత్తు సంభవించే పరిస్థితులను పూర్తిగా అరికట్టడానికి వీలవుతుంది. నిర్మూలన చర్యల ద్వారా విపత్తు నష్టం తగ్గుతుంది.

ఉదా: రుతుపవనాలకు ముందు నదులు, కాలువలు, రిజర్వాయర్లలో పూడికతీత కార్య క్రమాలు నిర్వహించడం. రైల్వేట్రాక్‌ల తనిఖీ. కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో అటవీకరణను ప్రోత్సహించడం.

సంసిద్ధత: విపత్తు పూర్వ నిర్వహణలో ఇది చాలా కీలకం. ఇందులో భాగంగా విపత్తు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అనేక నివారణ చర్యలను తీసుకోవాలి.

ఉదా:

» వరద సంభవించే ప్రమాదమున్న ప్రాంతాల్లో వేగవంతమైన హెచ్చరిక జారీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.

» విపత్తు ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టే అంచనా వ్యవస్థలను ఆధునిక సాంకేతికత సహాయంతో ఏర్పాటు చేయాలి.

» సంసిద్ధతలో ప్రభుత్వరంగ సంస్థలు, ఎన్‌జీవోలు, సాంకేతిక బృందాలు, స్వయం సహాయక బృందాలు పాల్గొనాలి.

విపత్తు స్పందన

విపత్తు సంభవించిన సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ 'స్పందన' అంటారు. విపత్తు సమయంలో నష్టాన్ని నివారించడానికి 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్'(ఈఆర్‌ఎస్) ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికీ హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ, సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే (సెర్చ్ అండ్ రెస్క్యూ) సేవలన్నీ ఈఆర్‌ఎస్ లో భాగంగా ఉంటాయి.

విపత్తు అనంతర నిర్వహణ

విపత్తు సంభవించిన తర్వాత నిర్వహించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలన్నింటినీ కలిపి 'విపత్తు అనంతర నిర్వహణ' అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, దెబ్బతిన్న కమ్యూనికేషన్స్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన, ఆరోగ్య సేవలు మొదలైనవి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్య అంశాలు. విపత్తు రకం, తీవ్రతను బట్టి పునరావాసం, పునరుద్ధరణ సమయం ఉంటుంది. ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలపాటు కొనసాగుతాయి.

భారత్‌లో విపత్తు నిర్వహణ వ్యవస్థ

భారతదేశంలో 2005కు ముందు ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీలేదు. 1994లో జపాన్‌లోని యొకొహోమ నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా 'విపత్తు సంసిద్ధత'ను చర్చించారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతోన్న పేద దేశాల్లో విపత్తు నిర్వహణ చాలా పేలవంగా ఉందని ఈ సదస్సులో గుర్తించారు. కాబట్టి ప్రతి సభ్యదేశం తమ పౌరుల రక్షణ కోసం విపత్తు నివారణ, నిర్మూలన, సంసిద్ధత చర్యలను నిర్వహించాలి. దీంతో విపత్తు ద్వారా సంభవించే నష్టాన్ని తగ్గించాలని నిర్ణయించారు. దీని కోసం అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో సహకరించుకోవాలని సూచించారు. ఇదే సదస్సులో 1991–2000 దశకాన్ని 'ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచురల్ డిజాస్టర్ రిడక్షన్'గా గుర్తించారు. యొకొహోమ సదస్సు స్ఫూర్తితో 1999లో భారత్ ఒక 'హై పవర్డ్ కమిటీ'(హెచ్‌పీసీ)ని ఏర్పాటు చేసింది. 2001 జనవరిలో గుజరాత్‌లో సంభవించిన భూకంపం తర్వాత జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు, నిర్మూలన చర్యలను సూచించడానికి ఒక జాతీయ కమిటీ ఏర్పాటు చేశారు. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబర్ 23న భారత ప్రభుత్వం 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టా'న్ని తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా దేశంలో

విపత్తుల నిర్వహణకు మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారు. జాతీయ స్థాయిలో విపత్తు నిర్వహణ విధానాలను రూపొందించి, మార్గదర్శకాలను విడుదల చేసే లక్ష్యంతో 'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ' (ఎన్‌డీఎంఏ) ఏర్పాటైంది. ప్రధాని ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి యంత్రాంగం ఎన్‌డీఎంఏ విధులను నిర్వహిస్తుంది. రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఎంఏ) ఏర్పాటైంది. అదేవిధంగా జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ (డీడీఎంఏ) కృషి చేస్తుంది.

విపత్తు నిర్వహణపై పూర్తి స్థాయిలో పరిశోధనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా లు, సూచనలు ఇవ్వడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్‌ఐడీఎం)ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. యొకొహోమ సదస్సు అనంతరం 1995లో నేషనల్ సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్‌సీడీఎం)ను ఏర్పాటు చేశారు. దీన్నే 2003 అక్టోబర్ 16న ఎన్‌ఐడీఎంగా అభివృద్ధి చేశారు.

ఎన్‌ఐడీఎం ప్రధాన విధులు

» విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం.

» విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం

» జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలను రూపొందించడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలివ్వడం.

» విపత్తు నిర్వహణలో శిక్షణతోపాటు ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సులను రూపొందించి నిర్వహించడం. దేశంలో, దేశం వెలుపల విపత్తు నిర్వహణపై సెమినార్‌లను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహను కల్పించడం.

» పాఠశాల, కళాశాల స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులకు విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం.

జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్)

విపత్తు సంభవించిన సమయంలో తక్షణ సహాయ కార్యక్రమాలను అందించి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని వేగవంతంగా రక్షించే ఉద్దేశంలో జాతీయ విపత్తు నిర్వహణలో భాగంగా 2006లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డీఆర్‌ఎఫ్) ఏర్పాటైంది.

ఇందులో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్‌ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్‌ఎఫ్), ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)లకు చెందిన 8 బెటాలియన్లు ఉన్నాయి. పై వాటికి అదనంగా సశస్త్ర సీమాబల్‌కు చెందిన రెండు బెటాలియన్లు ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో 1149 సిబ్బంది ఉంటారు..

మాదిరి ప్రశ్నలు

1. 1994 లో వరల్డ్ కాన్ఫరెన్స్ ఆన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సదస్సు జరిగిన యొకొహోమ నగరం ఏ దేశంలో ఉంది?
   ఎ) చైనా
   బి) తైవాన్
   సి) జపాన్
   డి) దక్షిణ కొరియా
2. దేశంలో ఏటా వరదకు గురయ్యే ప్రమాదమున్న ప్రాంతం?
   ఎ) 80 మిలియన్ హెక్టార్లు
   బి) 45 మిలియన్ హెక్టార్లు
   సి) 100 మిలియన్ హెక్టార్లు
   డి) 150 మిలియన్ హెక్టార్లు
3. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ఏ నగరంలో ఉంది?
   ఎ) చెన్నై బి) హైదరాబాద్
   సి) బెంగుళూరు డి) విశాఖపట్నం
4. హుద్‌హుద్ తుపాను ఏ రకమైన విపత్తు?
   ఎ) పెను తుపాను
   బి) తీవ్ర పెను తుపాను
   సి) సూపర్ సైక్లోన్ డి) అల్పపీడనం
5. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఐఎన్‌సీవోఐఎస్) ఏ నగరంలో ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) గోవా డి) ముంబై
6. విపత్తు నిర్వహణలో ఏయే అంశాలు ఉంటాయి?
   ఎ) నివారణ బి) సంసిద్ధత
   సి) నిర్మూలన డి) పైవన్నీ
7. 1999లో ఏ రాష్ట్ర తీరంలో ప్రమాదకర భారీ సూపర్ సైక్లోన్ సంభవించింది?
   ఎ) ఒడిశా బి) ఆంధ్రప్రదేశ్
   సి) తమిళనాడు డి) మహారాష్ట్ర
8. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) హొనోలులు బి) గోవా
   సి) జకార్తా డి) మాల్దీవులు
9. సైక్లోన్ అనేది ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) గ్రీకు బి) లాటిన్
   సి) జపనీస్ డి) ఫ్రెంచ్
10. హిందు మహాసముద్రంలో తుపానుకు తొలిసారిగా ఎప్పుడు నామకరణం చేశారు?
   ఎ) 2001 బి) 2002
   సి) 2003 డి) 2004
11. కుండ్స్ అనే భూగర్భ ట్యాంకులను ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?
   ఎ) మేఘాలయ బి) మధ్యప్రదేశ్
   సి) రాజస్థాన్ డి) తెలంగాణ
12. ఏ దేశంలోని తియాంజిన్ అనే ప్రాంతం లో 2015 ఆగస్టు 12న సయనైడ్ లీకేజి ఘటన జరిగింది?
   ఎ) జపాన్ బి) చైనా
   సి) దక్షిణ కొరియా
   డి) ఉత్తర కొరియా
13. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికెట్ కోర్సును అందించేది?
   ఎ) ఇగ్నో
   బి) బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ
   సి) నలందా ఓపెన్ యూనివర్సిటీ
   డి) వర్ధమాన్ మహావీర్ యూనివర్సిటీ
14. గుజరాత్ తీరంలో సునామీ సంభవించిన సంవత్సరం?
   ఎ) 1945 బి) 1962
   సి) 2004 డి) 2006

సమాధానాలు

1) సి	2) బి	3) ఎ	4) బి
5) ఎ	6) డి	7) ఎ	8) ఎ
9) ఎ	10) డి	11) సి	12) బి
13) ఎ	14) ఎ		

When the needle enters the red zone..

BANK EXAMS

ENGLISH

Directions (Q. No.1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. She didn't (1)/ even take the trouble (2)/ to find out how to (3)/ spelling my name. (4)/ No error (5)

2. The escaped prisoners (1)/ were even tually trapped (2)/ in an underground garage (3)/ as recaptured. (4)/ No error (5)

3. He was (1)/ weakly, (2)/ cowardly and (3)/ treacherous. (4)/ No error (5)

4. The director transposes (1)/ Shakes peare's play (2)/ to 16th century Venice (3)/ to present day England. (4)/ No error (5)

5. We need to (1)/ ensure a smooth transition (2)/ between the old system (3)/ and new. (4)/ No error (5)

6. I think you'll have to (1)/ tweak these figures (2)/ a little before you shown (3)/ them to the boss. (4)/ No error (5)

7. These days it seemed (1)/ we must all submit (2)/ to the tyranny (3)/ of the motor car. (4)/ No error (5)

8. The political situation remains (1)/ highly unstable in many remote areas (2)/ even though the curfew (3)/ is lifted. (4)/ No error (5)

9. If society (1)/ is to exist as a unity, (2)/ its members may have (3)/ shared values. (4)/ No error (5)

10. The universal geriatric problems (1)/ projected in the movie (2)/ catched the attention of (3)/ the people across the world. (4)/ No error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ceremony was transmitted ____ by satellite to ____ 50 countries.
1) open; above 2) online; around
3) streaming; almost
4) live; over
5) latest; approximately

12. The police reforms will ensure greater ____ and ____.
1) law; care 2) security; safe
3) transparency; accountability
4) trepidation; tumult
5) flexibility; reach

13. She had set a ____ for him and he had walked straight into it.
1) goal 2) objective
3) vision
4) mission 5) trap

14. A restaurant has to ____ the tricky path between maintaining ____ and keeping prices down.
1) treat; quantity
2) meet; demand
3) tread; quality
4) expect; stock
5) maintain; inventory

15. The aircraft is designed to ____ turbulent conditions.
1) withstand 2) resist
3) change 4) modify
5) oversea

Directions (Q. No. 16 - 20): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? Mark (5) No correction required as your answer, if there is no error.

16. The city's crime rate is a serious turn down to potential investors.
1) Turn on 2) turn in
3) turn off 4) turn up
5) no correction required

17. The rise in violent crime will may go unchecked.
1) must go 2) would go
3) must not go 4) shall go
5) No correction required

18. Planes passed overhead with unceasing regularity.
1) over sky 2) over and above
3) outcast 4) over flown
5) No correction required

19. My son's 13 but he's younger for his age.
1) youngest 2) youth
3) older 4) young
5) No correction required

20. When the needle enters the red zone the engine is indicator hot.
1) too 2) much
3) becomes 4) left
5) No correction required

Directions (Q. No. 21-25): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

For decades, Chinese economic policymakers have drawn praise for keeping their economy growing strongly through turbulence, such as the Asian financial crisis of 1997-1998 and the worldwide financial tumult of 2008. But investors have begun to lose faith in Beijing's economic manage ment. As China's economy slowed, the government decided to deploy the stock market to ease the pain. State-run media talked up stocks, and individual investors responded by buying shares and igniting a 150 per cent run-up in the Shanghai Composite stock index in the year through June. The hope was that Chinese companies could issue shares into a rising market and use the proceeds to shrink debts. But the stock bubble burst June 12. Shanghai stocks plummeted 37 per cent. The government sought futilely to intervene, suspending trading in hundreds of compa nies and banning big investors from selling stakes for six months. The intervention undermined Beijing's pledge to give market forces a bigger say in the economy and left policymakers looking clumsy and ineffectual.

On August 12, China surprised investo rs by marking down the value of its currency, the yuan. The government said it was responding to market forces: Investors had signaled that the yuan was overvalued. But skeptics worried that the devaluation was a desperate move to jolt the economy - a sign that the economy was weaker than thought. The move followed a report that exports had plunged in July. A cheaper yuan gives Chinese companies a price advantage in foreign markets. Since the devaluation, China has intervened to keep the yuan from falling too fast, confusing markets and renewing doubts about Beijing's commit ment to market forces.

Chinese economic statistics have long been viewed as dubious. Premier Li Keqiang once acknowledged that the statistics on economic output were "man-made" and worthless. China watchers tended to shrug off the uncertainty as long as it was clear that the economy was booming. But now there's concern about what's really happening. Economists are looking at alternative measures of economic performance, such as electricity consum ption. The London firm Consensus Economics asked several economists for forecasts based on the unconventional measures. These forecasters saw the Chinese economy growing just 5.3 per cent in the year up to the fourth quarter of 2015. Conventional forecasts have the economy growing closer to 7 per cent.

21. The Chinese economic policy makers have drawn praise during
1) The government's intervention which suspended trading
2) Selling of stock prices and upkeeping the market value
3) Undermining the value of the stock and trading stopped by the government
4) Tough times like Asian financial crisis and the worldwide financial tumult
5) individual investors responded by buying shares and igniting a 150 per cent run-up

22. What led the investors to lose faith in the Beijing's economy?
1) Praise for keeping their economy growing strongly through turbulence
2) qState-run media boosted the sales by investing in more stocks
3) The government suspending trading in hundreds of companies and banned big investors from selling stakes for six months
4) Chinese companies issued shares into a rising market
5) individual investors bought shares and reinvested

23. The effect of government's intervention
1) Damaged the promise to give the market forces a bigger say in the economy
2) policy makers looked cooperative and favourable
3) effective measures to curb the slowdown boosted confidence
4) stock brokers had visualized a steady decline
5) there is an uprise in the sale of stocks

24. Devaluation of the currency
1) Was to respond to the stock and inventory
2) was in response to market forces
3) was a desperate move to jolt the economy
4) Was to respond positively to international market
5) To bring back the faith in the international trade

25. The result of devaluation of Yuan as stated in the passage is
1) exports had plunged after the move of devaluation
2) in confusing markets and renewing doubts about Beijing's commitment
3) to surprise investors by marking down the value of its currency
4) to go for alternative measures of economic performance
5) to burst the bubble of uncertainity prevalent in the minds of the investors

Directions (Q. No. 26-33): Choose the word which is MOST SIMILAR in meaning to the word given from the five options.

26. Turbulence
1) Turmoil 2) Stability
3) Confident 4) Organize
5) Segregate

27. Deploy
1) Cluster 2) Entangle
3) Install 4) Huddle
5) Disperse

28. Booming
1) Thriving 2) Striving
3) Demotivated 4) Annoyed
5) Provoked

Directions (Q. No. 29-30): Choose the word which is MOST OPPOSITE in meaning to the word given from the five options.

29. Shrink
1) Shrivel 2) Contract
3) Microscope 4) Minimize
5) Nurture

30. Dubious
1) Hesitant 2) Whisper3) Summarize 4) Certain
5) Unsure

Answers

1) 4	2) 4	3) 2	4) 3	5) 4
6) 3	7) 1	8)5	9) 3	10) 3
11) 4	12) 3	13) 5	14) 3	15) 1
16) 3	17) 3	18) 5	19) 4	20) 1
21) 4	22) 3	23) 1	24) 2	25) 1
26) 1	27) 3	28) 1	29) 5	30) 4

పోలో ఆడుతూ మరణించిన సుల్తాన్ ఎవరు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

రాజపుత్ర వంశాలు (క్రీ.శ. 760 - 1142)

రాజపుత్ర వంశానికి చెందిన రాజులు బెంగాల్, బిహార్ ప్రాంతాలను పాలించారు. వాస్తవానికి వీరు రాజపుత్రులు కారు. 'పాల' వంశస్థులు. ఈ వంశ స్థాపకుడు గోపాలుడు. వీరిలో 'దేవపాలుడు' గొప్పవాడు. ఇతడు తూర్పు ఈశాన్య దేశాలైన జావా, సుమత్రాతో సత్సంబంధాలు కొనసాగించాడు. ఈ వంశీయులు సుమారు 400 ఏళ్లు పాలించారు. వీరిలో చాలా మంది బౌద్ధమతాన్ని అనుసరించారు. ధర్మపాలుడు విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ఉద్ధంతపురం, జగద్దల విశ్వవిద్యాలయాలను పాల రాజుల కాలంలోనే ఏర్పాటు చేశారు. వీరు అనేక విహారాలను పునర్నిర్మించారు.

గూర్జార ప్రతీహారులు - 'కనౌజ్' (క్రీ.శ. 800 -1036)

ఈ వంశస్థాపకుడు నాగభట్టు. మహేంద్రపాలుడు గొప్పవాడు. ఇతడి ఆస్థానంలో రాజశేఖరుడు అనే ప్రముఖ కవి ఉండేవాడు. మహేంద్రపాలుడు అరబ్ సైన్యాలపై విజయం సాధించాడు. అరబ్ బాటసారి సులేమాన్ మిహిరభోజుడి సామ్రాజ్యం గురించి వర్ణించాడు. మిహిరభోజుడి కుమారుడు మహేంద్రపాలుడు. ఇతడి తర్వాత ప్రతీహారుల సామ్రాజ్యం క్షీణించింది.

గహాద్వాల్ వంశం - కనౌజ్ (క్రీ.శ. 1080-1194)

ఈ వంశ స్థాపకుడు చంద్రదేవుడు (1085–1100). ఈ పాలకుల్లో గొప్పవాడు జయచంద్రుడు. మహమ్మద్ ఘోరీ 1193లో జయచంద్రుడిని ఓడించడంతో అవమానం భరించలేక అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. గహద్వాలులు శతాబ్ద కాలం పాటు తురుష్క దండయాత్రల నుంచి మధ్యదేశాన్ని రక్షించారు.

చందేలులు - బుందేల్ ఖండ్ క్రీ.శ. 916-1203

చందేలుల రాజధాని ఖజురహో. ఈ వంశ మూలపురుషుడు జయశక్తి. క్రీ.శ. 950 ప్రాంతంలో యశోవర్మ స్వతంత్రంగా చందేల రాజ్యాన్ని స్థాపించాడు. చందేల రాజుల్లో విద్యాధరుడు ప్రసిద్ధుడు. మధ్యప్రదేశ్‌లోని 'ఖజురహో' దేవాలయాలను నిర్మించింది వీరే. అల్లావుద్దీన్ ఖిల్జీ 1309లో చందేలులను తుదముట్టించి బుందేల్‌ఖండ్‌ను ఢిల్లీ సామ్రాజ్యంలో కలిపాడు.

కాలచూరులు (క్రీ.శ. 950 - 1195)

కాలచూరి వంశస్థుల రాజధాని త్రిపుర (మధ్యప్రదేశ్). ఈ వంశ స్థాపకుడు కోకల్లుడు (845 – 880). కాలచూరుల్లో గంగయదేవుడు ప్రసిద్ధుడు. ఇతడికి 'విక్రమాదిత్య', 'త్రికళింగాధిపతి' అనే బిరుదులు ఉన్నాయి. క్రీ.శ. 1212లో చందేల త్రైలోక్యమల్లుడు కాలచూరి చివరి పాలకుడైన విజయసింహుడిని ఓడించాడు.

చౌహానులు క్రీ.శ. 973-1192

వీరినే చహమాణులు అని కూడా అంటారు. ఈ వంశానికి మూలకర్త సింహరాజు. వీరి రాజధాని 'శాకంబరి'. అజయరాజు అజ్మీర్‌ను నిర్మించాడు. సోమదేవ మహాకవి విశాలదేవుడి ఆస్థానంలో ఉండేవాడు. ఇతడు 'లలిత విగ్రహరాజ' నాటకాన్ని రచించాడు. ఈ వంశస్థుల్లో మూడో పాలకుడైన పృథ్వీరాజు చాలా గొప్పవాడు. పృథ్వీరాజ్ చౌహాన్ 1191లో మహమ్మద్ ఘోరీని మొదటి 'తరైన్' యుద్ధంలో ఓడించి క్షమించి వదిలేశాడు. కానీ మహమ్మద్ ఘోరీ మళ్లీ దండెత్తి వచ్చి పృథ్వీరాజ్‌ను 1192లో రెండో తరైన్ యుద్ధంలో ఓడించాడు.

గుజరాత్ చాళుక్యులు (క్రీ.శ. 974-1238)

గుజరాత్ చాళుక్య వంశస్థుల రాజధాని 'అన్హిల్‌వాడ్' (గుజరాత్). వీరినే సోలంకీలు అంటారు. ఈ వంశస్థాపకుడు మూలరాజు. మొదటి భీమరాజు కాలంలో (1022–64) ఘజనీ మహమ్మద్ 1024లో సోమనాథ ఆలయాన్ని ధ్వంసం చేశాడు. భీమరాజు మనవడైన జయసింహుడి కాలంలో సోలంకీ రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉంది. జైనకవి హేమచంద్రుడు ఇతడి మంత్రి. జయసింహుడి తర్వాత సామంతులైన వాఘేల వంశస్థులు సోలంకీలను జయించి రాజ్యాన్ని ఆక్రమించారు.

పరమారులు - మాల్వా, మధ్యప్రదేశ్ (క్రీ.శ. 974 - 1233)

పరమార వంశ స్థాపకుడు 'సియక'. వీరిలో ముంజరాజు గొప్పవాడు. ఇతడినే 'వాక్పతి రాజు'గా వ్యవహరిస్తారు. ఇతడి ఆస్థానంలో ధనంజయ, హలాయుధ, ధనిక, పద్మ గుప్త తదితర మహాకవులు ఉండేవారు. వాక్పతిరాజు 'ముంజేశ్వరం' తటాకాన్ని నిర్మించాడు. ఇతడి కుమారుడైన భోజరాజుకు ఈ వంశంలో మంచి పేరు ఉంది. భారతదేశ చరిత్రలో ఇతడికి ప్రత్యేక స్థానం ఉంది. భోజరాజుకు 'కవిరాజ మాళ్వా చక్రవర్తి' అనే బిరుదు ఉంది. ఇతడు థాన్ నగరాన్ని నిర్మించాడు.

సేన వంశస్థులు (క్రీ.శ. 1119 -1190)

వీరు బెంగాల్‌ను పాలించారు. సేన వంశీయుల్లో లక్ష్మణసేనుడు ప్రసిద్ధుడు. ఇతడు విజయ

యాత్రలు చేసి పూరీ, కాశీ, ప్రయాగలో విజయస్తంభాలు స్థాపించాడు. ఇతడు స్వయంగా కవి. ఇతడి ఆస్థానంలో పంచరత్నాలు అనే ప్రసిద్ధ కవులు ఉండేవారు. వీరిలో భోయి, జయదేవుడు ముఖ్యమైనవారు. జయదేవుడి 'గీత గోవిందం' ప్రసిద్ధి చెందిన రచన.

కర్కోటక వంశం (క్రీ.శ. 630-955)

ఈ వంశం కశ్మీర్ ప్రాంతాన్ని పాలించింది. 'కర్కోటక వంశ' స్థాపకుడు దుర్లభవర్ధనుడు. కల్హణుడి 'రాజ తరంగిణి' వీరి చరిత్రకు ప్రధాన ఆధారం. ఈ వంశంలో ముక్తాపీడ లలితాదిత్య గొప్పరాజు. ఇతడు కశ్మీర్ రాజ్యాన్ని ఆసియాలోని పెద్ద రాజ్యాల్లో ఒకటిగా రూపొందించాడు. 'మార్తాండ', 'సూర్య' దేవాలయాలను నిర్మించాడు.

లోహారులు (క్రీ.శ. 939 -1339)

ఈ రాజ్యస్థాపకుడు పర్వగుప్తుడు. కశ్మీర్‌ను పరిపాలించిన లోహారులందరిలో 'రాణి దిడ్డా'కు ప్రత్యేక స్థానం ఉంది. 1139లో షామీర్ (షామ్స్ ఉద్దీన్) అనే ముస్లిం వీరుడు 'శ్రీ సంస్థిన' బిరుదుతో కశ్మీర్‌ను ఆక్రమించాడు. లోహారుల కాలంలో సంస్కృతం రాజభాషగా ఉండేది. బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాబల్యం ఉండేది.

షాహీలు (క్రీ.శ. 883-1026)

షాహీలు కాబూల్, పంజాబ్ ప్రాంతాలను పాలించారు. వీరినే హిందూషాహీలుగా వ్యవహరిస్తారు. రాజ తరంగిణి, అల్‌బెరూనీ గ్రంథం వీరి చరిత్రకు ముఖ్యమైన ఆధారాలు. వీరి రాజధాని కాబూల్. అల్‌బెరూనీ ఈ వంశంలో మొదటి వారిని హిందూ తురుష్కులుగా పేర్కొన్నాడు. కుషాన్ వంశంలో చివరి రాజు 'లగితూర్మాన్'ను అతడి మంత్రి కల్లర్ తొలగించి, హిందూషా వంశాన్ని స్థాపించాడు. షాహీ రాజ్యాన్ని ముస్లింలు ఆక్రమించారు. అరబ్బు యాత్రికుడైన అల్‌బెరూనీ భారతదేశంలో 'కితాబ్-ఉల్-హింద్' గ్రంథం రాశాడు.

అరబ్బుల దండయాత్రలు (క్రీ.శ. 712)

అరబ్బులు సింధూ ప్రాంతంపై దండయాత్ర చేశారు. భారతదేశంపై దండయాత్రల వల్ల అరబ్బులకు పరిమిత ఫలితాలు లభించాయి. ఎడారి వల్ల సింధూ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలపైకి దాడి చేయడానికి వీలు కలుగలేదు. అరబ్బుల పాలనలో సింధ్, గుజరాత్ రాష్ట్రాలు విదేశీ వాణిజ్యాన్ని విస్తృతంగా సాగించి ఐశ్వర్యవంతమయ్యాయి. అరబ్బుల ద్వారా ఐరోపా దేశాలకు భారతీయ సంస్కృతి వ్యాపించింది.

మహమ్మద్ ఘజనీ దండయాత్రలు (క్రీ.శ. 1000–27): ఇతడు భారతదేశంపై 17 సార్లు దండెత్తాడు. ఘజనీ 1026లో సోమ్‌నాథ్ దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. ఇది గుజరాత్‌లోని కథియవార్‌లో ఉంది. ఇతడు రాజపుత్ర రాజ్యాల సిరిసంపదలను కొల్లగొట్టాడు. వారి సైన్యాలు చాలా వరకు క్షీణించాయి. ఘజనీ మహమ్మద్ భారతదేశంలో ముస్లిం రాజ్యస్థాపనకు అనుకూల పరిస్థితులను కల్పించాడు.

మహమ్మద్ ఘోరీ దండయాత్రలు (క్రీ.శ. 1175 –1206): ఇతడిని భారతదేశంలో తురుష్క అఫ్గాన్ సామ్రాజ్య స్థాపకుడిగా పేర్కొంటారు. ఘోరీ మరణానంతరం అతడు జయించిన భూభాగాలన్నింటితో అతడి బానిస అయిన కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీలో స్వతంత్ర ముస్లిం రాజ్యాన్ని స్థాపించాడు. మహమ్మద్ ఘోరీ.. పృథ్వీరాజ్ చౌహాన్‌తో 1191లో మొదటి, 1192లో రెండో తరైన్ యుద్ధాలు చేశాడు. బిహార్, బెంగాల్‌ను జయించడంలో భక్తియార్ ఖిల్జీ (1197) అనే అఫ్గాన్ సాహసయోధుడు ఘోరీకి సహాయపడ్డాడు. ఘోరీని 1206లో పంజాబ్‌లోని భోఖర్లు అనే తెగకు చెందినవారు హత్య చేశారు.

ఢిల్లీ సుల్తాన్‌లు (క్రీ.శ. 1206-1210)

కుతుబుద్దీన్ ఐబక్: ఇతడు భారతదేశంలో తురుష్క – అఫ్గాన్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు ఇల్బారీ వంశానికి చెందిన తురుష్కుడు. ఇతడు 1206లో ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఢిల్లీకి మొదటి ముస్లిమ్ సుల్తాన్ ఇతడే. ఇతడిని బానిస వంశ స్థాపకుడిగా పేర్కొంటారు. 1210లో ఇతడు 'పోలో' ఆడుతూ గుర్రంపై నుంచి పడి మరణించాడు. ఐబక్ 'కుతుబ్ మినార్' నిర్మాణాన్ని ప్రారంభించగా, ఇల్‌టుట్ మిష్ పూర్తి చేశాడు. కుతుబుద్దీన్ ఐబక్‌కు 'లక్‌బక్ష్' అనే బిరుదు ఉంది.

ఇల్‌టుట్ మిష్ (క్రీ.శ. 1211–1236): ఇల్‌టుట్‌మిష్ తురుష్కుల్లో ఇల్బారీ తెగకు చెందినవాడు. రాజ్య రక్షణ కోసం ఇతడు 40 మందితో బానిసల దళం (చిహల్‌గనీ) ఏర్పాటు చేశాడు. ఇల్‌టుట్‌మిష్ మంగోలుల దాడుల నుంచి భారతదేశాన్ని కాపాడాడు. స్వతంత్రంగా అరబ్బీ నాణేలను ముద్రించడం ప్రారంభించాడు. వెండి టంకా, రాగి జిటాల్ ఇతడి కాలం నుంచే వాడుకలోకి వచ్చాయి. తురుష్క సామ్రాజ్యాన్ని స్థిరపరిచాడు. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు.

సుల్తాన్ రజియా (క్రీ.శ. 1236–1240): ఈమె ఇల్‌టుట్ మిష్ కుమార్తె. యాకుబ్‌ఖాన్ అనే అబిసీనియన్‌ను వివాహం చేసుకున్నారు. ఈమె మధ్యయుగానికి చెందిన మొదటి, చివరి సుల్తానా (రాణి). ఇల్‌టుట్ మిష్ తన కుమారులు అసమర్థులవ్వడం వల్ల కూతురైన రజియాను వారసురాలిగా ప్రకటించాడు. ఈమె మంచి పాలనాదక్షురాలు. ఈమె కాలంలో చిహల్‌గనీలు బలవంతులై ఆమెను ఎదిరించారు. వీరిని అడ్డుకునే ప్రయత్నంలో రజియా ప్రాణాలను కోల్పోయారు.

సుల్తాన్ నసీరుద్దీన్ మహమ్మద్ (క్రీ.శ. 1246 – 1265): ఇతడు ఇల్‌టుట్ మిష్ కుమారుడు. అసమర్థుడు. భోగలాలసుడు. అమీర్‌ల చేతిలో కీలుబొమ్మగా మారాడు.

సుల్తాన్ ఘియాసుద్దీన్ బాల్బన్ (క్రీ.శ. 1265 –1285): ఇతడు సుల్తాన్ నసీరుద్దీన్‌కు 1246–65 మధ్య ప్రధానమంత్రిగా సర్వాధికారాలు చెలాయించాడు. ఇతడి మరణానంతరం సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. 40 మంది బానిసల దళాన్ని రద్దు చేశాడు. శత్రువుల రహస్యాలు తెలుసుకునేందుకు గూఢచార దళాన్ని ఏర్పాటు చేశాడు. సాష్టాంగపడి సుల్తాన్ పాదాలను లేదా సింహాసనాన్ని ముద్దు పెట్టుకోవడం లాంటి పారశీక రాచ మర్యాదలను బాల్బన్ ప్రవేశపెట్టాడు. సర్దార్లను అణచి వేయడానికి మద్యపానం, జూదం, అతిగా మాట్లాడటం లాంటివాటిని నిషేధించాడు.

- వెనిస్ యాత్రికుడైన 'మార్కోపోలో' భారతదేశాన్ని సందర్శించాడు. రాణి రుద్రమదేవి ఆస్థానానికి వచ్చాడు.

ఖిల్జీ వంశం (క్రీ.శ. 1290-1320)

ఇది ఢిల్లీని పాలించిన రెండో తురుష్క వంశం. వీరి పాలనా కాలం క్రీ.శ. 1290–1320.

జలాలుద్దీన్ (క్రీ.శ. 1290–1296): ఇతడు బాల్బన్ కొలువులో చేరిన ఖిల్జీ వంశానికి చెందిన తురుష్క తెగకు చెందిన వ్యక్తి. 1290లో బానిస వంశ చివరి పాలకుడైన కైకోబాద్‌ను వధించి ఢిల్లీ సుల్తాన్‌గా ప్రకటించుకున్నాడు. ఇతడి అన్న కొడుకు అల్లాఉద్దీన్ ఖిల్జీ. జలాలుద్దీన్ తన కూతురిని అల్లా ఉద్దీన్‌కు ఇచ్చి వివాహం చేశాడు. ఇతడి కాలంలో ఇస్లామ్ మతాన్ని స్వీకరించిన మంగోలులు నయా ముస్లింలుగా చెలామణి అయ్యారు. వీరు ప్రభుత్వానికి బెడదగా తయారయ్యారు.

అల్లాఉద్దీన్ ఖిల్జీ (క్రీ.శ. 1296–1316): ఇతడు 1299లో గుజరాత్‌ను జయించాడు. కాకతీయ, యాదవ, హోయసాల, పాండ్య రాజ్యాలపై అల్లాఉద్దీన్ సేనాని మాలిక్‌కపూర్ దండెత్తి జయించాడు. 1312లో మాలిక్‌కపూర్ దేవగిరి రాజైన శకదేవుడిని వధించి ఆ రాజ్యాన్ని ఢిల్లీ రాజ్యంలో కలిపాడు. 1303లో మంగోలుల దాడుల నుంచి రక్షించుకోవడానికి దుర్గాలను నిర్మించాడు.

భూకంపాల రాకను మొదటగా గుర్తించే జీవి?

- ఏనుగులు, తిమింగలాలు 20 Hz కంటే తక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులు చేస్తూ సహచర జీవులు చనిపోయినప్పుడు బాధపడతాయి.
- మానవుడి కంటే కుక్క గ్రహణ శక్తి 40 రెట్లు అధికంగా ఉంటుంది. అందువల్ల నేర పరిశోధనలో దీన్ని ఉపయోగిస్తారు.
- గబ్బిలాలు అతిధ్వనులను ఉత్పత్తి చేయడం ద్వారా ప్రయాణిస్తాయి.
- శూన్య ప్రదేశంలో, విశ్వాంతరాళంలో, వాతావరణ రహిత ప్రాంతంలో 'ధ్వని వేగం' శూన్యం.
- భూకంప తీవ్రతను కొలిచే పరికరాలు-రిక్టర్ స్కేలు, భ్రామక పరిమాణ స్కేలు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఫిజికల్ సైన్స్

ప్రకంపన స్థితిలో ఉన్న వస్తువు నుంచి వెలువడే శబ్దాన్ని 'ధ్వని' అంటారు. ధ్వని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'అకౌస్టిక్స్' అంటారు.

ధ్వని ప్రసారానికి..

1) కంపించే గుణం ఉన్న కణాలు

2) స్థితిస్థాపకత, జడత్వ స్వభావం ఉన్న యానకం అవసరం.

ధ్వని ప్రసారం జరిగే పదార్థాలు: ఇనుము, రాగి, అల్యూమినియం, ఉక్కు మొదలైనవి.

ధ్వని ప్రసారం జరగని పదార్థాలు: రబ్బర్, పొట్టు, దూది, దుస్తులు మొదలైనవి.

యానకం: శక్తి స్వరూపం ప్రయాణించడానికి వీలైన భౌతిక అంశాన్ని యానకం అంటారు.

- రాబర్ట్ బాయిల్ శూన్యంలో ధ్వని ప్రయాణించదని గంటజాడీ ప్రయోగం ద్వారా వివరించాడు. ఇతడిని రసాయన శాస్త్ర పితామహుడిగా పేర్కొంటారు.
- చంద్రుడిపై వాతావరణం లేనందువల్ల అక్కడ ధ్వని వేగం శూన్యం.
- చంద్రుడి శాస్త్రీయనామం సెలిని. చంద్రుడి గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని సెలినాలజి అంటారు.

పౌనపున్యం: ఒక సెకన్ కాలంలో చేసే కంపనాల సంఖ్యను 'పౌనపున్యం' అంటారు.

పౌనపున్యం = 1/ T

ప్రమాణాలు: sec–1, cycle/sec, Hz.

- పౌనపున్యం ఆధారంగా ధ్వనులు 3 రకాలు. అవి: 1) పరశ్రావ్యాలు, 2) శ్రవ్య అవధి ధ్వనులు, 3) అతిధ్వనులు

పరశ్రావ్యాలు: 20 ఫ్ర కంటే తక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను పరశ్రావ్యాలు అంటారు. ఈ ధ్వనులను వినగలిగే జీవులు పాము, తిమింగలం.

- ఖడ్గమృగాలు 5Hz పౌనపున్యం ఉన్న ధ్వనులను విడుదల చేస్తూ భావవ్యక్తీకరణ చేసుకుంటాయి.
- భూకంపాల రాకను మొదటగా పసిగట్టే జీవి పాము.
- భూకంపాలను అంచనా వేసే పరికరాలు – భూకంపలేఖిని, భూకంపదర్శిని.
- భూకంపలేఖినిని ఉపయోగించి సెస్మిక్ తరంగాలను కొలుస్తారు.

సెస్మిక్ తరంగాలు: భూ అంతర్భాగంలోని కదలికలు భూ ఉపరితలంపై తరంగాలను విడుదల చేస్తాయి. వీటినే సెస్మిక్ తరంగాలు అంటారు.

- భూకంప తీవ్రతను కొలిచే పరికరాలు – రిక్టర్ స్కేలు, భ్రామక పరిమాణ స్కేలు.
- భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో మట్టి, కలప వినియోగించి నిర్మాణాలు చేయాలి.
- తెలంగాణ రాష్ట్రంలో భూకంపం సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతం – హైదరాబాద్.

శ్రవ్య అవధి: 20Hz & 20,000 Hz (20 KHz) పౌనపున్యం ఉన్న ధ్వనులను శ్రవ్య అవధి (లేదా) శ్రవ్యాలు అంటారు. మానవుడు వినగలిగే ధ్వనులు ఇవే.

- చిన్నపిల్లలు వినగలిగే శ్రవ్య అవధి – 30,000 Hz.
- వృద్ధులు వినగలిగే ధ్వని అవధి 10 KHz - 12 KHz.
- చెవి వెలుపలి భాగమైన 'పిన్నా' ధ్వని కంపనాలను గ్రహిస్తుంది. ఈ కంపనాలు చెవిలోపలి కర్ణభేరికి తాకి కంపింపజేసినప్పుడు మనం ధ్వనిని వినగలుగుతాం.
- మానవ శరీరంలో అతిచిన్న ఎముక 'స్టెపిస్', అతిపెద్ద ఎముక ఫీమర్ (తొడ ఎముక).

అతిధ్వనులు: 20,000 ఫ్ర కంటే ఎక్కువ పౌనపున్యం ఉన్న ధ్వనులను 'అతిధ్వనులు' అంటారు. ఈ ధ్వనులను వినగలిగే జీవులు – కుక్క, గబ్బిలం, ఏనుగు.

- కుక్క వినగలిగే ధ్వని పౌనపున్య అవధి – 50,000 Hz (50 KHz).
- గబ్బిలం వినగలిగే ధ్వని పౌనపున్య అవధి 1,00,000 Hz.

అతిధ్వనుల అనువర్తనాలు:

1. పాలు, నీటిలోని బ్యాక్టీరియాను నశింప జేయడానికి ఉపయోగిస్తారు. పాలను 62°C నుంచి 67°C వరకు వేడిచేసి బ్యాక్టీరియాను నశింపజేస్తారు.

- పాల స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పరికరం 'లాక్టోమీటర్'.
- పాలలో రైబోఫ్లావిన్ ఉండటం వల్ల పసుపు వర్ణంలో కనిపిస్తాయి.

2. సముద్రాల లోతును కొలవడానికి ఉపయోగించే సోనార్ పరికరం అతిధ్వనుల ఆధారంగా పనిచేస్తుంది. సోనార్‌ను కనుగొన్న శాస్త్రవేత్త – నిక్సన్.

SONAR → Sound Navigation and Ranging

3. సోల్డరింగ్ (Pb + Sn), వెల్డింగ్‌లలో; చేపలను ఆకర్షించడానికి, దోమలను పారదోలడానికి అతిధ్వనులను వాడతారు.
4. స్కానింగ్ ప్రక్రియలోనూ అతిధ్వనులను ఉపయోగిస్తారు. శరీర భాగాలను స్కానింగ్ చేయడాన్ని 'సోనోగ్రఫీ' అంటారు.
5. విరిగిన దంతాలను తొలగించడం, కీళ్ల నొప్పుల నివారణ, కిడ్నీలోని రాళ్లను కరిగించడంలోనూ వీటిని వినియోగిస్తారు.

కిడ్నీలోని రాళ్ల రసాయన నామాలు..

1. కాల్షియం ఆగ్జలేట్ స్ఫటికాలు
2. కాల్షియం ఫాస్ఫేట్ స్ఫటికాలు

6. వస్తువులను కావాల్సిన ఆకారాల్లో కోయడం, రంధ్రాలు చేయడంలో అతిధ్వనులు ఉపయోగిస్తారు.
7. వస్తువులను శుభ్రపరచడానికి, కంటిలోని శుక్లాలను తొలగించడానికి వీటిని వినియోగిస్తారు.

తరంగాలు–రకాలు

ప్రసార స్వభావం ఆధారంగా తరంగాలు రెండు రకాలు.

1. **యాంత్రిక తరంగాలు:** యానక ప్రమేయం ఆధారంగా ప్రయాణించే తరంగాలను 'యాంత్రిక తరంగాలు' అంటారు.
   ఉదా: ధ్వని తరంగాలు.
2. **విద్యుత్ అయస్కాంత తరంగాలు:** యానక ప్రమేయం లేకుండానే ప్రయాణించే తరంగాలను 'విద్యుత్ అయస్కాంత తరంగాలు' అంటారు.

ఉదా: కాంతి తరంగాలు, రేడియో తరంగాలు, మైక్రో తరంగాలు.

యాంత్రిక తరంగాలు ప్రధానంగా రెండు రకాలు.

1. **పురోగామి తరంగాలు:** అలజడి ప్రారంభమైన బిందువు నుంచి తరంగాలు ముందు దిశల్లో చలిస్తూ మళ్లీ వెనక్కి రాని తరంగాలను 'పురోగామి తరంగాలు' అంటారు.
   ఉదా: ఒక తాడు చివరను పట్టుకొని లాగి వదిలినప్పుడు ఏర్పడే తరంగాలు, నిశ్చల స్థితిలో ఉన్న నీటిలో రాయిని వేసినప్పుడు ప్రయాణించే తరంగాలు.

పురోగామి తరంగాలు రెండు రకాలు. అవి:

ఎ) **అనుదైర్ఘ్య తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు సమాంతరంగా కంపిస్తూ ఉంటే వాటిని 'అనుదైర్ఘ్య తరంగాలు' అంటారు.

ఉదా: వాయు పదార్థాల్లో ధ్వని తరంగాలు, స్ప్రింగ్‌లో ఏర్పడే తరంగాలు.

వీటిలో i) సంపీడనం, ii) విరళీకరణం ఉంటాయి.

- కణాల సాంద్రత గరిష్ఠంగా ఉండే బిందువును 'సంపీడనం' అంటారు. రెండు వరుస సంపీడనాల మధ్య దూరం .
- కణాల సాంద్రత కనిష్ఠంగా ఉండే బిందువును 'విరళీకరణం' అంటారు. రెండు వరుస విరళీకరణాల మధ్య దూరం .

బి) **తిర్యక్ తరంగాలు:** యానకంలోని కణాలు తరంగ ప్రసార దిశకు లంబంగా కంపిస్తూ ఉంటే వాటిని 'తిర్యక్ తరంగాలు' అంటారు.

ఉదా: కాంతి తరంగాలు, ద్రవ పదార్థాల్లో ఏర్పడే తరంగాలు.

తిర్యక్ తరంగాల్లో శృంగాలు, ద్రోణులు ఏర్పడతాయి.

- తరంగ ప్రసార దిశకు పైభాగాన ఏర్పడే బిందువును 'శృంగం' అంటారు. రెండు వరుస శృంగాల మధ్యదూరం .
- తరంగ ప్రసార దిశకు దిగువన ఏర్పడే బిందువును 'ద్రోణి' అంటారు. రెండు వరుస ద్రోణుల మధ్యదూరం .

2. స్థిర తరంగాలు: రెండు స్థిర బిందువుల మధ్య బంధించిన తరంగాలను స్థిరతరంగాలు అంటారు.

ఉదా: మూసి ఉన్న గొట్టాల్లో ఏర్పడే తరంగాలు.

స్థిర తరంగాల లక్షణాలు:

i) ఒకే కంపన పరిమితి,
ii) ఒకే తరంగదైర్ఘ్యం,
iii) ఒకే పౌనపున్యం కలిగి ఉంటాయి.

- స్థిర తరంగాల్లో అస్పందన, ప్రస్పందన స్థానాలు ఉంటాయి.
- అత్యల్ప స్థానభ్రంశం ఉన్న బిందువును 'అస్పందన స్థానం', గరిష్ఠ స్థానభ్రంశం ఉన్న బిందువును 'ప్రస్పందన స్థానం' అంటారు.
- రెండు వరస అస్పందన లేదా ప్రస్పందన **బిందువుల మధ్య దూరం** = λ/2.
- అస్పందన, ప్రస్పందన బిందువుల మధ్య దూరం = λ/4

గతంలో అడిగిన ప్రశ్నలు

1. అకౌస్టిక్స్ అనేది దేనికి సంబంధించిన అధ్యయనం?
   ఎ) ఉష్ణం
   బి) అంతరిక్ష ప్రయాణం
   సి) ధ్వని డి) కాంతి
2. కిందివాటిలో ధ్వని అతి నెమ్మదిగా దేనిలో ప్రయాణిస్తుంది?
   ఎ) గాలి బి) గాజు
   సి) నీరు డి) చెక్క
3. రెండు క్రమానుసార బిందువుల మధ్య దూరం ఒకే దిశలో ఉంటే అది దేన్ని సూచిస్తుంది?
   ఎ) తరంగదైర్ఘ్యం బి) కంపన పరిమితి
   సి) కాంతి తీవ్రత డి) పౌనపున్యం
4. ధ్వని దేని ద్వారా ప్రయాణించదు?
   ఎ) శూన్యం బి) ఉదజని
   సి) నీరు డి) ఉక్కు
5. సముద్రం లోతును కొలిచే పరికరం ఏది?
   ఎ) రాడార్ బి) సోనార్
   సి) లేజర్ డి) పైవేవీకావు
6. మహాసముద్రాల లోతులు కొలవడానికి వేటిని ఉపయోగిస్తారు?
   ఎ) అల్ట్రాసోనిక్ కిరణాలు
   బి) పరశ్రావ్యాలు
   సి) అల్ట్రాసోనిక్ ధ్వనులు
   డి) హైడ్రో కెమెరా
7. కిందివాటిలో దేనిలో ధ్వని వేగంగా ప్రయాణిస్తుంది?
   ఎ) గాలి బి) నీరు
   సి) ఉక్కు డి) శూన్యం
8. చంద్రునిపై ధ్వని లేకపోవడానికి కారణం?
   ఎ) వాతావరణం లేకపోవడం
   బి) కాంతి లేకపోవడం
   సి) స్వయం ప్రకాశం కానందువల్ల
   డి) పైవన్నీ
9. నీటి ఉపరితలంపై ఏర్పడే అలలు ఏ రకమైనవి?
   ఎ) తిర్యక్ తరంగాలు బి) దైర్ఘ్య తరంగాలు
   సి) స్థిర తరంగాలు
   డి) పురోగామి తరంగాలు
10. గబ్బిలాలు రాత్రివేళలో వేటి సహాయంతో సంచరిస్తాయి?
    ఎ) పరారుణ కిరణాలు
    బి) అతిధ్వని తరంగాలు
    సి) అతినీలలోహిత కిరణాలు
    డి) పైవేవీకావు
11. భూకంప తీవ్రతను కొలిచే సాధనాన్ని ఏమంటారు?
    ఎ) టోక్యోమీటరు బి) స్టీరియోస్కోప్
    సి) ఎపిటియోస్కోప్ డి) సిస్మోగ్రాఫ్
12. ధ్వని కిరణాలు వేటికి ఉదాహరణ?
    ఎ) అనుదైర్ఘ్య తరంగాలు
    బి) తిర్యక్ తరంగాలు
    సి) విద్యుత్ తరంగాలు
    డి) స్థిర తరంగాలు
13. ధ్వనివేగం ఏ పదార్థాల్లో అధికం?
    ఎ) ద్రవ బి) ఘన
    సి) వాయు డి) పైవన్నీ

సమాధానాలు

1) సి; 2) డి; 3) ఎ; 4) ఎ; 5) బి; 6) సి; 7) సి; 8) ఎ; 9) ఎ; 10) బి; 11) డి; 12) ఎ; 13) బి.

సైక్లోన్ అనేది ఏ భాష నుంచి వచ్చింది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పర్యావరణం

పర్యావరణ సమస్యలు

భారీ ప్రాణ, ఆస్తి, పర్యావరణ నష్టాన్ని కలిగించే ఆకస్మిక ప్రమాదమే విపత్తు. వీటి ద్వారా భారీ స్థాయిలో నష్టం సంభవిస్తుంది. విపత్తు రకం, తీవ్రత, సంభవించే ప్రాంతంపై నష్ట తీవ్రత ఆధారపడి ఉంటుంది. తరచు సంభవించే విపత్తుల వల్ల ఒక దేశ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య స్థితిగతులు పూర్తిగా అస్తవ్యస్తమ వుతాయి. శీతోష్ణస్థితి మార్పు ప్రభావంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వరదలు, తుపాన్లు, కరవు లాంటి విపత్తుల తీవ్రత పెరిగింది.

పోటీ పరీక్షల్లో.. విపత్తు, విపత్తు రకాలు, తాజా సంఘటనలు

(ఉదా: మక్కా తొక్కిసలాట, నేపాల్ భూకంపం), వాటి గల కారణాలు, నిర్వహణ వ్యవస్థలు, ఒప్పందాలు, సమావేశాలపై ఎక్కువగా ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది.

విపత్తులు ప్రధానంగా రెండు రకాలు..

1. సహజ (Natural)
2. మానవ జనిత (Anthropogenic)

వీటిని భారీ, స్వల్ప అనే రెండు రకాలుగా విభజిస్తారు.

సహజ భారీ విపత్తులు: వరద, తుపాను, కరవు, భూకంపం, సునామీ, అగ్నిపర్వతాల విస్ఫోటం.

సహజ స్వల్ప విపత్తులు: అత్యల్ప శీతాకాల ఉష్ణోగ్రతలు, అధిక వేసవి ఉష్ణోగ్రతలు, కొండ చరియలు, మంచు చరియలు విరిగిపడటం.

మానవ జనిత భారీ విపత్తులు: యుద్ధాలు, భారీ అగ్ని ప్రమాదాలు, వ్యాధుల ప్రబలత, శీతోష్ణస్థితి మార్పు ప్రభావాలు.

మానవ జనిత స్వల్ప విపత్తులు: రోడ్డు, రైళ్ల, విమాన ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు, ఆహార విషపూరితం కావడం, తొక్కిసలాట, పర్యావరణ కాలుష్యం.

విపత్తు నిర్వహణ చక్రం

ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు ద్వారా మాత్రమే విపత్తుల ద్వారా జరిగే నష్టాన్ని తగ్గించడం వీలవుతుంది. సాధారణంగా విపత్తు నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి.

1. విపత్తు పూర్వ నిర్వహణ (Pre - Disaster Management)
2. విపత్తు స్పందన (Disaster Response)
3. విపత్తు అనంతర నిర్వహణ (Post - Disaster Management)

విపత్తు పూర్వ నిర్వహణ

ఇందులో నిర్మూలన, సంసిద్ధత ముఖ్య అంశాలు.

నిర్మూలన: విపత్తు సంభవించే ప్రాంతాన్ని ముందుగానే గుర్తించి, భవిష్యత్తులో విపత్తు రాకుండా చేపట్టే చర్యలను నిర్మూలనగా పిలుస్తారు. సక్రమైన నిర్మూలన చర్యల ద్వారా విపత్తు సంభవించే పరిస్థితులను పూర్తిగా అరికట్టడానికి వీలవుతుంది. నిర్మూలన చర్యల ద్వారా విపత్తు నష్టం తగ్గుతుంది.

ఉదా: రుతుపవనాలకు ముందు నదులు, కాలువలు, రిజర్వాయర్లలో పూడికతీత కార్య క్రమాలు నిర్వహించడం. రైల్వేట్రాక్‌ల తనిఖీ. కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో అటవీకరణను ప్రోత్సహించడం.

సంసిద్ధత: విపత్తు పూర్వ నిర్వహణలో ఇది చాలా కీలకం. ఇందులో భాగంగా విపత్తు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అనేక నివారణ చర్యలను తీసుకోవాలి.

ఉదా:

- » వరద సంభవించే ప్రమాదమున్న ప్రాంతాల్లో వేగవంతమైన హెచ్చరిక జారీ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.
- » విపత్తు ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టే అంచనా వ్యవస్థలను ఆధునిక సాంకేతికత సహాయంతో ఏర్పాటు చేయాలి.
- » సంసిద్ధతలో ప్రభుత్వరంగ సంస్థలు, ఎన్‌జీవోలు, సాంకేతిక బృందాలు, స్వయం సహాయక బృందాలు పాల్గొనాలి.

విపత్తు స్పందన

విపత్తు సంభవించిన సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ 'స్పందన' అంటారు. విపత్తు సమయంలో నష్టాన్ని నివారించడానికి 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్'(ఈఆర్‌ఎస్) ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికీ హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ, సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే (సెర్చ్ అండ్ రెస్క్యూ) సేవలన్నీ ఈఆర్‌ఎస్ లో భాగంగా ఉంటాయి.

విపత్తు అనంతర నిర్వహణ

విపత్తు సంభవించిన తర్వాత నిర్వహించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలన్నింటినీ కలిపి 'విపత్తు అనంతర నిర్వహణ' అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, దెబ్బతిన్న కమ్యూనికేషన్స్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన, ఆరోగ్య సేవలు మొదలైనవి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్య అంశాలు. విపత్తు రకం, తీవ్రతను బట్టి పునరావాసం, పునరుద్ధరణ సమయం ఉంటుంది. ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలపాటు కొనసాగుతాయి.

భారత్‌లో విపత్తు నిర్వహణ వ్యవస్థ

భారతదేశంలో 2005కు ముందు ఒక సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీలేదు. 1994లో జపాన్‌లోని యొకొహోమ నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా 'విపత్తు సంసిద్ధత'ను చర్చించారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతోన్న పేద దేశాల్లో విపత్తు నిర్వహణ చాలా పేలవంగా ఉందని ఈ సదస్సులో గుర్తించారు. కాబట్టి ప్రతి సభ్యదేశం తమ పౌరుల రక్షణ కోసం విపత్తు నివారణ,

నిర్మూలన, సంసిద్ధత చర్యలను నిర్వహించాలి. దీంతో విపత్తు ద్వారా సంభవించే నష్టాన్ని తగ్గించాలని నిర్ణయించారు. దీని కోసం అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ స్థాయిలో సహకరించుకోవాలని సూచించారు. ఇదే సదస్సులో 1991–2000 దశకాన్ని 'ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచురల్ డిజాస్టర్ రిడక్షన్'గా గుర్తించారు. యొకొహోమ సదస్సు స్ఫూర్తితో 1999లో భారత్ ఒక 'హై పవర్డ్ కమిటీ'(హెచ్‌పీసీ)ని ఏర్పాటు చేసింది. 2001 జనవరిలో గుజరాత్‌లో సంభవించిన భూకంపం తర్వాత జాతీయ విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు, నిర్మూలన చర్యలను సూచించడానికి ఒక జాతీయ కమిటీ ఏర్పాటు చేశారు. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబర్ 23న భారత ప్రభుత్వం 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టా'న్ని తీసుకొచ్చింది. ఈ చట్టంలో భాగంగా దేశంలో

విపత్తుల నిర్వహణకు మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారు. జాతీయ స్థాయిలో విపత్తు నిర్వహణ విధానాలను రూపొందించి, మార్గదర్శకాలను విడుదల చేసే లక్ష్యంతో 'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ' (ఎన్‌డీఎంఏ) ఏర్పాటైంది. ప్రధాని ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి యంత్రాంగం ఎన్‌డీఎంఏ విధులను నిర్వహిస్తుంది. రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఎంఏ) ఏర్పాటైంది. అదేవిధంగా జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ (డీడీఎంఏ) కృషి చేస్తుంది.

విపత్తు నిర్వహణపై పూర్తి స్థాయిలో పరిశోధనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా లు, సూచనలు ఇవ్వడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్ఐడీఎం)ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. యొకొహోమ సదస్సు అనంతరం 1995లో నేషనల్ సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్(ఎన్‌సీడీఎం)ను ఏర్పాటు చేశారు. దీన్నే 2003 అక్టోబర్ 16న ఎన్ఐడీఎంగా అభివృద్ధి చేశారు.

ఎన్ఐడీఎం ప్రధాన విధులు

- » విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం.
- » విపత్తు నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం
- » జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలను రూపొందించడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలివ్వడం.
- » విపత్తు నిర్వహణలో శిక్షణతోపాటు ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సులను రూపొందించి నిర్వహించడం. దేశంలో, దేశం వెలుపల విపత్తు నిర్వహణపై సెమినార్‌లను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహను కల్పించడం.
- » పాఠశాల, కళాశాల స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులకు విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం.

జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్)

విపత్తు సంభవించిన సమయంలో తక్షణ సహాయ కార్యక్రమాలను అందించి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని వేగవంతంగా రక్షించే ఉద్దేశంలో జాతీయ విపత్తు నిర్వహణలో భాగంగా 2006లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డీఆర్‌ఎఫ్) ఏర్పాటైంది.

ఇందులో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ)లకు చెందిన 8 బెటాలియన్లు ఉన్నాయి. పై వాటికి అదనంగా సశస్త్ర సీమాబల్‌కు చెందిన రెండు బెటాలియన్లు ఉన్నాయి. ఒక్కో బెటాలియన్‌లో 1149 సిబ్బంది ఉంటారు..

మాదిరి ప్రశ్నలు

1. 1994 లో వరల్డ్ కాన్ఫరెన్స్ ఆన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సదస్సు జరిగిన యొకొహోమ నగరం ఏ దేశంలో ఉంది?
   ఎ) చైనా
   బి) తైవాన్
   సి) జపాన్
   డి) దక్షిణ కొరియా
2. దేశంలో ఏటా వరదకు గురయ్యే ప్రమాదమున్న ప్రాంతం?
   ఎ) 80 మిలియన్ హెక్టార్లు
   బి) 45 మిలియన్ హెక్టార్లు
   సి) 100 మిలియన్ హెక్టార్లు
   డి) 150 మిలియన్ హెక్టార్లు
3. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ఏ నగరంలో ఉంది?
   ఎ) చెన్నై బి) హైదరాబాద్
   సి) బెంగుళూరు డి) విశాఖపట్నం
4. హుద్‌హుద్ తుపాను ఏ రకమైన విపత్తు?
   ఎ) పెను తుపాను
   బి) తీవ్ర పెను తుపాను
   సి) సూపర్ సైక్లోన్ డి) అల్పపీడనం
5. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సిస్టం(ఐఎన్‌సీఓఐఎస్) ఏ నగరంలో ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) గోవా డి) ముంబై
6. విపత్తు నిర్వహణలో ఏయే అంశాలు ఉంటాయి?
   ఎ) నివారణ బి) సంసిద్ధత
   సి) నిర్మూలన డి) పైవన్నీ
7. 1999లో ఏ రాష్ట్ర తీరంలో ప్రమాదకర భారీ సూపర్ సైక్లోన్ సంభవించింది?
   ఎ) ఒడిశా బి) ఆంధ్రప్రదేశ్
   సి) తమిళనాడు డి) మహారాష్ట్ర
8. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) హొనోలులు బి) గోవా
   సి) జకార్తా డి) మాల్దీవులు
9. సైక్లోన్ అనేది ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) గ్రీకు బి) లాటిన్
   సి) జపనీస్ డి) ఫ్రెంచ్
10. హిందు మహాసముద్రంలో తుపానుకు తొలిసారిగా ఎప్పుడు నామకరణం చేశారు?
    ఎ) 2001 బి) 2002
    సి) 2003 డి) 2004
11. కుండ్స్ అనే భూగర్భ ట్యాంకులను ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు?
    ఎ) మేఘాలయ బి) మధ్యప్రదేశ్
    సి) రాజస్థాన్ డి) తెలంగాణ
12. ఏ దేశంలోని తియాంజిన్ అనే ప్రాంతం లో 2015 ఆగస్టు 12న సయనైడ్ లీకేజి ఘటన జరిగింది?
    ఎ) జపాన్ బి) చైనా
    సి) దక్షిణ కొరియా
    డి) ఉత్తర కొరియా
13. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికెట్ కోర్సును అందించేది?
    ఎ) ఇగ్నో
    బి) బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ
    సి) నలందా ఓపెన్ యూనివర్సిటీ
    డి) వర్ధమాన్ మహావీర్ యూనివర్సిటీ
14. గుజరాత్ తీరంలో సునామీ సంభవించిన సంవత్సరం?
    ఎ) 1945 బి) 1962
    సి) 2004 డి) 2006

సమాధానాలు

1) సి	2) బి	3) ఎ	4) బి
5) ఎ	6) డి	7) ఎ	8) ఎ
9) ఎ	10) డి	11) సి	12) బి
13) ఎ	14) ఎ		

When the needle enters the red zone..

BANK EXAMS

ENGLISH

Directions (Q. No.1-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. Mark (5) as your answer, if there is 'No error'.

1. She didn't (1)/ even take the trouble (2)/ to find out how to (3)/ spelling my name. (4)/ No error (5)
2. The escaped prisoners (1)/ were eventually trapped (2)/ in an underground garage (3)/ as recaptured. (4)/ No error (5)
3. He was (1)/ weakly, (2)/ cowardly and (3)/ treacherous. (4)/ No error (5)
4. The director transposes (1)/ Shakespeare's play (2)/ to 16th century Venice (3)/ to present day England. (4)/ No error (5)
5. We need to (1)/ ensure a smooth transition (2)/ between the old system (3)/ and new. (4)/ No error (5)
6. I think you'll have to (1)/ tweak these figures (2)/ a little before you shown (3)/ them to the boss. (4)/ No error (5)
7. These days it seemed (1)/ we must all submit (2)/ to the tyranny (3)/ of the motor car. (4)/ No error (5)
8. The political situation remains (1)/ highly unstable in many remote areas (2)/ even though the curfew (3)/ is lifted. (4)/ No error (5)
9. If society (1)/ is to exist as a unity, (2)/ its members may have (3)/ shared values. (4)/ No error (5)
10. The universal geriatric problems (1)/ projected in the movie (2)/ catched the attention of (3)/ the people across the world. (4)/ No error (5)

Directions (Q. No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ceremony was transmitted ____ by satellite to ____ 50 countries.
    1) open; above 2) online; around
    3) streaming; almost
    4) live; over
    5) latest; approximately
12. The police reforms will ensure greater ____ and ____.
    1) law; care 2) security; safe
    3) transparency; accountability
    4) trepidation; tumult
    5) flexibility; reach
13. She had set a ____ for him and he had walked straight into it.
    1) goal 2) objective
    3) vision
    4) mission 5) trap
14. A restaurant has to ____ the tricky path between maintaining ____ and keeping prices down.
    1) treat; quantity
    2) meet; demand
    3) tread; quality
    4) expect; stock
    5) maintain; inventory
15. The aircraft is designed to ____ turbulent conditions.
    1) withstand 2) resist
    3) change 4) modify
    5) oversea

Directions (Q. No. 16 - 20): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? Mark (5) No correction required as your answer, if there is no error.

16. The city's crime rate is a serious turn down to potential investors.
    1) Turn on 2) turn in
    3) turn off 4) turn up
    5) no correction required
17. The rise in violent crime will may go unchecked.
    1) must go 2) would go
    3) must not go 4) shall go
    5) No correction required
18. Planes passed overhead with unceasing regularity.
    1) over sky 2) over and above
    3) outcast 4) over flown
    5) No correction required
19. My son's 13 but he's younger for his age.
    1) youngest 2) youth
    3) older 4) young
    5) No correction required
20. When the needle enters the red zone the engine is indicator hot.
    1) too 2) much
    3) becomes 4) left
    5) No correction required

Directions (Q. No. 21-25): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

For decades, Chinese economic policymakers have drawn praise for keeping their economy growing strongly through turbulence, such as the Asian financial crisis of 1997-1998 and the worldwide financial tumult of 2008. But investors have begun to lose faith in Beijing's economic management. As China's economy slowed, the government decided to deploy the stock market to ease the pain. State-run media talked up stocks, and individual investors responded by buying shares and igniting a 150 per cent run-up in the Shanghai Composite stock index in the year through June. The hope was that Chinese companies could issue shares into a rising market and use the proceeds to shrink debts. But the stock bubble burst June 12. Shanghai stocks plummeted 37 per cent. The government sought futilely to intervene, suspending trading in hundreds of companies and banning big investors from selling stakes for six months. The intervention undermined Beijing's pledge to give market forces a bigger say in the economy and left policymakers looking clumsy and ineffectual.

On August 12, China surprised investors by marking down the value of its currency, the yuan. The government said it was responding to market forces: Investors had signaled that the yuan was overvalued. But skeptics worried that the devaluation was a desperate move to jolt the economy - a sign that the economy was weaker than thought. The move followed a report that exports had plunged in July. A cheaper yuan gives Chinese companies a price advantage in foreign markets. Since the devaluation, China has intervened to keep the yuan from falling too fast, confusing markets and renewing doubts about Beijing's commitment to market forces.

Chinese economic statistics have long been viewed as dubious. Premier Li Keqiang once acknowledged that the statistics on economic output were "man-made" and worthless. China watchers tended to shrug off the uncertainty as long as it was clear that the economy was booming. But now there's concern about what's really happening. Economists are looking at alternative measures of economic performance, such as electricity consumption. The London firm Consensus Economics asked several economists for forecasts based on the unconventional measures. These forecasters saw the Chinese economy growing just 5.3 per cent in the year up to the fourth quarter of 2015. Conventional forecasts have the economy growing closer to 7 per cent.

21. The Chinese economic policy makers have drawn praise through
    1) The government's intervention which suspended trading
    2) Selling of stock prices and upkeeping the market value
    3) Undermining the value of the stock and trading stopped by the government
    4) Tough times like Asian financial crisis and the worldwide financial tumult
    5) individual investors responded by buying shares and igniting a 150 per cent run-up
22. What led the investors to lose faith in the Beijing's economy?
    1) Praise for keeping their economy growing strongly through turbulence
    2) qState-run media boosted the sales by investing in more stocks
    3) The government suspending trading in hundreds of companies and banned big investors from selling stakes for six months
    4) Chinese companies issued shares into a rising market
    5) individual investors bought shares and reinvested
23. The effect of government's intervention
    1) Damaged the promise to give the market forces a bigger say in the economy
    2) policy makers looked cooperative and favourable
    3) effective measures to curb the slowdown boosted confidence
    4) stock brokers had visualized a steady decline
    5) there is an uprise in the sale of stocks
24. Devaluation of the currency
    1) Was to respond to the stock and inventory
    2) was in response to market forces
    3) was a desperate move to jolt the economy
    4) Was to respond positively to international market
    5) To bring back the faith in the international trade
25. The result of devaluation of Yuan as stated in the passage is
    1) exports had plunged after the move of devaluation
    2) in confusing markets and renewing doubts about Beijing's commitment
    3) to surprise investors by marking down the value of its currency
    4) to go for alternative measures of economic performance
    5) to burst the bubble of uncertainty prevalent in the minds of the investors

Directions (Q. No. 26-33): Choose the word which is MOST SIMILAR in meaning to the word given from the five options.

26. **Turbulence**
    1) Turmoil 2) Stability
    3) Confident 4) Organize
    5) Segregate
27. **Deploy**
    1) Cluster 2) Entangle
    3) Install 4) Huddle
    5) Disperse
28. **Booming**
    1) Thriving 2) Striving
    3) Demotivated 4) Annoyed
    5) Provoked

Directions (Q. No. 29-30): Choose the word which is MOST OPPOSITE in meaning to the word given from the five options.

29. **Shrink**
    1) Shrivel 2) Contract
    3) Microscope 4) Minimize
    5) Nurture
30. **Dubious**
    1) Hesitant 2) Whisper3) Summarize 4) Certain
    5) Unsure

Answers

1) 4	2) 4	3) 2	4) 3	5) 4
6) 3	7) 1	8)5	9) 3	10) 3
11) 4	12) 3	13) 5	14) 3	15) 1
16) 3	17) 3	18) 5	19) 4	20) 1
21) 4	22) 3	23) 1	24) 2	25) 1
26) 1	27) 3	28) 1	29) 5	30) 4